
ఈనాడు అనంతపురం

మంగళవారం 2 జనవరి 2018 | 16 పేజీలు

11న ముఖ్యమంత్రి పర్యటన



● ధర్మవరంలో జన్మభూమికి హాజరు ● కృష్ణమ్మకు జలహారతి

ఈనాడు - అనంతపురం

జిల్లాలో నిర్వహించే జన్మభూమి కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరుకానున్నారు. జన్మభూమి చివరి రోజైన 11న ధర్మవరంలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారని అధికారులకు సమాచారం అందింది. ఆ రోజునే ధర్మవరం చెరువులో జలహారతి కార్యక్రమంలోనూ పాల్గొనను న్నారు. ధర్మవరం, బుక్కపట్నం చెరువులు నిండితే ముఖ్యమంత్రి జిల్లాకు వచ్చి జలహారతి కార్యక్రమంలో పాల్గొంటారని గతంలో భావించారు. కానీ కుదరలేదు. తాజాగా జిల్లాకు వస్తున్న నేపథ్యంలో కృష్ణమ్మకు జలహారతి ఇవ్వనున్నారు. మరోవైపు ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో కలెక్టర్ వీరపాండియన్ సోమవారం ధర్మవరంలో వేదిక, తదితరాలను పరిశీలించారు.

మునగక ముందే తేల్చండి!



ఉలికల్లు.. చుట్టూ నీళ్లు

ఉల్లికల్లు(శింగనమల): ఇళ్ల చుట్టూ నీళ్లు.. ఎప్పుడు మునిగి పోతుందో తెలియని దుస్థితి.. చాగల్లు జలాశయం నిర్మాణంతో ఉల్లికల్లు గ్రామంలోకి నీళ్లు చేరాయి. గతేడాది అక్టోబరులో కురిసిన భారీ వర్షాలకు రిజర్వాయర్ నీటి మట్టం పెరిగి గ్రామంలోకి వచ్చేశాయి. గ్రామం ముంపునకు గురవుతుందని పలుమార్లు గ్రామస్థులు ఉన్నతాధికారులకు తెలిపినా పట్టించుకున్న పాపాన పోలేదు. మొత్తం 620 కుటుంబాల్లో 2,800 మంది జీవిస్తున్నారు. రెండు ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. గ్రామం ముంపునకు గురవుతుందని గత నాలుగేళ్లగా అభివృద్ధి పనులను నిలిపేశారు. ప్రస్తుతం ఎవరైనా మృతి చెందితే పూడ్చేందుకు శ్మశాన వాటిక లేదంటే పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో ఊహించవచ్చు.



● చాగల్లు కింద మరో రెండు ముంపు గ్రామాలు
● పరిహారంపై మల్లగుల్లాలు

ఈనాడు - అనంతపురం

'గతేడాది అక్టోబరులో కురిసిన భారీ వర్షాలకు చాగల్లు జలాశయానికి తొలిసారిగా ఒక టీఎంసీ నీరు చేరింది. అప్పటివరకు జలాశయం కింద ముంపునకు గురయ్యే గ్రామాలకు ఎలాంటి ఇబ్బంది ఉండేది కాదు. ఒక్కసారిగా భారీగా నీరు చేరడంతో ముప్పు తప్పదని ఉలికల్లు, దేవునుప్పలపాడు గ్రామాల ప్రజలు గుర్తించారు. తమకు పరిహారం ఇవ్వాలని కోరుతున్నారు. అయితే జలాశయం నిర్మించిన పదేళ్ల తర్వాత పరిహారం ఎలా ఇవ్వాలో తెలియక అధికారులు కుస్తీ పడుతున్నారు.'

పెన్నా నదిపై పెద్దపప్పూరు మండలంలో చాగల్లు జలాశయాన్ని నిర్మించారు. 1.5 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో దీని నిర్మాణానికి 2007లో శ్రీకారం చుట్టారు. అప్పట్లో ముంపునకు గురయ్యే గ్రామాలకు సంబంధించి సర్వే చేసి పరిహారం కూడా ఇచ్చారు. అదే సమయంలో శింగనమల మండలంలోని ఉల్లికల్లు గ్రామంలోనూ కొన్ని ఇళ్లు ముంపునకు గురయ్యే అవకాశం ఉందని సర్వేలో తేల్చారు. వాస్తవానికి మిగతా 7లో ▶



కప్పు అందుకుంటున్న సీనియర్స్ విజేత ఆర్ట్స్ కళాశాల జట్టు



జూనియర్స్ విజేత ఎస్ఎస్‌బీఎన్ కళాశాల జట్టు

జయ కేతనం!

నారాయణ విద్యాసంస్థల సహకారంతో నిర్వహిస్తున్న స్ప్రైట్ సమర్పించు 'ఈనాడు ఛాంపియన్ క్రికెట్ కప్ 2017' పోటీలు ముగిశాయి. సోమవారం జరిగిన తుది పోరులో సీనియర్స్ విభాగంలో ఆర్ట్స కళాశాల, జూనియర్స్ విభాగంలో ఎస్ఎస్‌బీఎన్ కళాశాల జట్లు విజయం సాధించాయి. కలెక్టరు వీరపాండియన్, ఎస్కేయూ రిజిస్ట్రార్ కృష్ణయ్య, జిల్లా స్పాన్సర్, బిట్ కళాశాల ఛైర్మన్ చంద్రమోహన్ తదితరులు హాజరై విజేతలకు కప్పులు అందజేశారు. - వివరాలు.. 3లో..

ప్రజల చెంతకు పాలన

నేటి నుంచి జన్మభూమి-మాఊరు



వాహనంలో మందుల తరలింపు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ప్రజల వద్దకు వెళ్లడానికి జిల్లా యంత్రాంగం సిద్ధమైంది. ఈనెల 2 నుంచి 11వ తేదీ వరకు ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించనున్నారు. జిల్లాలో 1003 పంచాయతీలతో పాటు 373 మున్సిపల్ వార్డుల్లో గ్రామసభలు నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. రోజుకో అంశంపై చర్చించేలా ప్రణాళికలు రూపొందించారు. ఇప్పటికే గత జన్మభూమిలో వచ్చిన అర్జీలు, మీకోసంలో అందిన ఫిర్యాదులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. రుణమాఫీ పరిష్కార వేదికను ముందుగా నిర్వహించి, రైతుల నుంచి సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకుంది. మొత్తం 177 గ్రామసభలకు 89 మంది జిల్లాస్థాయి అధికారులను ప్రత్యేకాధికారులుగా నియమించారు. జిల్లాలో 1376 వైద్యఆరోగ్య శిబిరాలు, 1376 పశువైద్య శిబిరాలు నిర్వహించనున్నారు. వాటికి సంబంధించి మందులను ప్రభుత్వం మంజూరు చేసింది. గ్రామసభలో తొలుత ప్రార్థనా గీతం ఆలాపన, జన్మభూమి ప్రతిజ్ఞ, ముఖ్యమంత్రి సందేశం, అజెండా అంశాలు, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై చదివి వినిపిస్తారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తారు. అలాగే గ్రామీణ క్రీడలు, కళలకు ప్రాధాన్యం ఇస్తారు. ఈనెల 10న గ్రామ పంచాయతీల్లో మిగతా 7లో ▶

చలి గుప్పెట్లో అనంత!



చలికి రక్షణగా.. ముసుగు

● వణికిస్తున్న శీతల గాలులు
● 14.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
● తనకల్లు, మడకశిరలో అతి తక్కువ

పొంచిఉన్న జబ్బులు

చలి మాటున పలు రకాల రుగ్మతలు ప్రబలే ప్రమాదం ఉంది. చర్మవ్యాధులు, మూత్ర పిండాల సమస్య, ఉదరకోశ, శ్వాసకోశ జబ్బులు, ఆస్తమా వంటి రోగాలతో బాధపడే వారి పరిస్థితి మరీ దారుణంగా ఉంది. చలి కాలంలో చిన్నపిల్లలు, వృద్ధులు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

అనంతపురం(వైద్యం), న్యూస్‌టుడే: జిల్లాలో చలి తీవ్రత ఒక్కసారిగా పెరిగింది. ప్రజలను గజగజ వణికిస్తోంది. ఉదయం.. సాయంత్రం వేళల్లో బయటకు వెళ్లాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. గతేడాది కంటే ఈదఫా చలి తీవ్రత పెరిగింది. పగటి ఉష్ణోగ్రత సాధారణంగా ఉన్నా.. రాత్రి ఉష్ణోగ్రత గణనీయంగా పడిపోయింది. సోమవారం తెల్లవారుజామున జిల్లా సగటు ఉష్ణోగ్రత 14.5 డిగ్రీలుగా నమోదైంది. గత నాలుగు రోజుల కిందట జిల్లా సగటు ఉష్ణోగ్రత 12.5 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. దీన్నిబట్టి చలి ప్రభావం ఏ స్థాయిలో ఉందో అవగతం అవుతోంది. పది రోజులుగా శీతల గాలులు పెరిగాయి. 15.9 నుంచి 16.6 డిగ్రీల మధ్యన ఉష్ణోగ్రత నమోదవుతూ వస్తోంది. తనకల్లు మండలంలో 8.2, మడకశిరలో 8.4 డిగ్రీల మేర ఉష్ణోగ్రత ఉంది. అగళి, రొద్దం, నల్లమాడ, కనగానపల్లి, సోమందేపల్లి మండలాల్లో 10 డిగ్రీల లోపే నమోదైంది. జిల్లాలో అన్ని మండలాల్లోనూ 8.2 నుంచి 15.4 డిగ్రీల మధ్యలోనే ఉష్ణోగ్రత ఉంది. అనంత నగరంలో 13.3 డిగ్రీల మిగతా 7లో ▶



ఇంటి నుంచే నేరాలు.. ఆపై హత్యలు

● రాజమహేంద్రవరం మౌజన్ హత్య కేసు నిందితుడి నేపథ్యమిది ● చివరకు పోలీసులకు చిక్కిన మణిరత్నం

గుంతకల్లు, న్యూస్‌టుడే : రాష్ట్రంలో కలకలం రేపిన రాజమహేంద్రవరం మసీదు మౌజన్ హత్యకేసులో నిందితుడు..గుంతకల్లు వాసి.. ఇంటి నుంచే నేరాలు ఆరంభించి, డబ్బుల కోసం హత్యలకు పాల్పడుతున్న కిరాతకుడు..వ్యసనాలకు బానిసై, తల్లి తండ్రి దూరమై, భార్యను కోల్పోయి, పలు కేసుల్లో నిందితుడిగా ఉంటూ పోలీసులకు దొరక్కుండా తప్పించుకుంటున్నాడు. అతని పేరు మణిరత్నం.. గుంతకల్లు శ్రీలంక కాలనీవాసి..ప్రస్తుతం రాజమహేంద్రవరం పోలీసుల అదుపులో ఉన్నాడు.. ఈ నేరగాడి నేపథ్యం వివరాలను గుంతకల్లు గ్రామీణ సి.ఐ. గురునాథ్‌బాబు తెలిపారు. మణిరత్నంను గుంతకల్లు గ్రామీణ పోలీసులు లక్ష్మినారాయణ, ఇజ్రాయల్ ఉరవకొండలో ఉన్నట్లు సమాచారం తెలుసుకొని రాజమండ్రి పోలీసులకు ఆదివారం అప్పగించినట్లు సి.ఐ. పేర్కొన్నారు. ఇతన్ని పోలీసులు రాజమండ్రికి తీసుకెళ్లారు..

ఇదీ నేరచరిత్ర : మణిరత్నం ఇంటి నుంచే నేరాలు ప్రారంభించాడు. గుంతకల్లు సహకార స్పిన్నింగ్ మిల్లు మూతపడిన తరువాత ఉపాధి కోల్పోయిన ఇతని కుటుంబం శ్రీలకంక కాలనీలో పాడి పశువులను పోషిస్తూ జీవించేది. ఇది పదిపదిహేనేళ్ల క్రితం మాట. ఇతని తండ్రి త్యాగరాజు మిల్లులో పనిచేసేవాడు. మణిరత్నం తాగుడుకు బానిసయి ఇంట్లో గేదెలను అమ్మేశాడు. ఇతని వేధింపులు తాళలేక తల్లీతండ్రి కాట్పాడికి వెళ్లిపోయారు. భార్య కూడా చనిపోయింది. ఒక సోదరుడు ఉన్నాడు.



మణిరత్నం

ఇతను రాజమండ్రిలో నివాసం ఉంటున్నాడు. గత పదేళ్ల నుంచి సంఘ వ్యతిరేక శక్తిగా మారాడు. 2011లో ఓ వ్యక్తిని గుంతకల్లు రైల్వే ఆసుపత్రివద్ద, 2013లో ఆలేరు రోడ్డులో మరో వ్యక్తిని హత్య చేశాడని ఒకటో పట్టణ పోలీసులు కేసులు నమోదు చేశారు. డబ్బు కోసమే ఈ హత్య చేసినట్లు పోలీసులు నిర్ధరించారు. ఇతనిపై మొత్తం ఆరు కేసులు నమోదయ్యాయి. ఈ భయంతోనే గత నాలుగేళ్ల నుంచి ఇతర ప్రాంతాల్లో ఉంటున్నాడు. వేటకొడవళ్లు, తుపాకులు కలిగి ఉన్నట్లు కేసులు కూడా నమోదయినట్లు పోలీసులు వివరించారు. డబ్బుకోసం ఎంతటి నేరం చేయడానికయినా వెనుకాడక, ప్రస్తుతం సైకోగా మారాడని పోలీసులు వివరించారు. ఇతను మరికొన్ని నేరాలు చేసినా అవి పోలీసు స్టేషన్‌వరకు రాలేదని చెబుతున్నారు. రెండు రోజుల క్రితం రైలులో వచ్చి గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో దిగి ఉరవకొండకు ఆర్టీసీ బస్సులో వెళ్లినట్లు గ్రామీణ పోలీసులు తెలుసుకొన్నారు. రాజమండ్రిలో జరిగిన మౌజన్ హత్యకేసులో ఇతనికి ప్రమేయం ఉంటుందని భావించి అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు పోలీసులు పేర్కొన్నారు.

నేపథ్యం..: శ్రీలంక కాలనీ ఉండే తండ్రి త్యాగరాజును రాష్ట్ర ప్రభుత్వం 1982లో గుంతకల్లు ఆంధ్రా సహకార నూలుమిల్లులో ఉద్యోగ అవకాశం కల్పించింది. మిల్లు మూతపడనంతవరకు కుటుంబం సజావుగా సాగింది. ఆ తరువాత త్యాగరాజు నానా తంటాలు పడాల్సి వచ్చింది. రెండు గేదెలను తెచ్చుకొని వాటి సహాయంతో పాలవ్యాపారం చేసేవాడు. తాగుడుకు బానిసైన మణిరత్నం గేదెలను అమ్ముకోవడం, వ్యసనాల కారణంగా తల్లిదండ్రులు గుంతకల్లు వదిలిపోవాల్సి వచ్చింది. అమ్మనాన్న దూరమవడం, భార్య చనిపోవడంతో సైకోగా మారి చిల్లర డబ్బుకోసం కూడా హత్యలు చేయడం ప్రారంభించాడు.



సంఘటన పరిశీలిస్తున్న సీఐ, ఎస్ఐ

ఆత్మీయుల వద్దకు వెళ్తూ అనంత లోకాలకు..

కొత్తచెరువు, న్యూస్‌టుడే: ఆత్మీయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపాలన్న ఆశతో..ఎంతో ఉత్సాహంగా బయల్దేరిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు నారాయణాచారి(65) ఊహించని ప్రమాదంలో అనంతలోకాలకు చేరుకున్నారు. ఈ సంఘటన సోమవారం కొత్తచెరువులో చోటుచేసుకుంది. నారాయణాచారి ఉదయాన్నే స్థానిక మిత్రులకు శుభాకాంక్షలు తెలిపాడు. తరువాత పూలహారాలు, మిఠాయిలు తీసుకుని నల్లమాడలో ఆత్మీయుల వద్దకు ద్విచక్రవాహనంపై బయల్దేరాడు. అక్కమ్మగారి కొండ దగ్గరకు చేరుకోగానే రోడ్డు మలుపులో ఎదురుగా వచ్చిన మరో ద్విచక్రవాహనం బలంగా ఢీకొంది. దీంతో కాలువిరిగి, తలకు బలమైన గాయాలు తగలడంతో సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. ద్విచక్రవాహనంతో ఢీకొన్న యువకుడు నాగిరెడ్డిపల్లి సూరి తీవ్రంగా గాయపడ్డంతో జిల్లా కేంద్రానికి తరలించారు. ద్విచక్రవాహనాలు నుజ్జుగా మారిన దృశ్యం ప్రమాద తీవ్రతకు అద్దం పడుతోంది. ఏడేళ్ల క్రితం పదవీ విరమణపొందిన నారాయణాచారికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఊహించని ప్రమాదంలో ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన సావిత్రమ్మ, కుమారుడు రాఘవ సంఘటనా స్థలానికి చేరుకుని కన్నీరు మున్నీరుగా విలపించడం అందరిని కంటతడి పెట్టించింది. సి.ఐ రవికుమార్, ఎస్.ఐలు రాజేష్, వెంకటేశ్వర్లు ప్రమాద సంఘటనా స్థలాన్ని పరిశీలించి కారణాలను విశ్లేషించారు. మృతదేహాన్ని పెనుకొండకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



హత్యా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్సై ప్రసాద్,ఇతర అధికారులు

యువరైతు దారుణ హత్య

రేణుకానగర్(సోమందేపల్లి), న్యూస్‌టుడే: నూతన సంవత్సరాన్ని పురస్కరించు కొని.. ఆదివారం అర్ధ రాత్రి పొలంలో ఓ యువరైతు మిత్రులతో కలిసి విందు చేసుకొన్నాడు. సోమవారం తెల్లవారుజామున అతను శవమై కనిపించాడు. ఈ సంఘటనకు సంబంధించి ఎస్సై ప్రసాద్ కథనం మేరకు వివరాలు.. మండలంలోని రేణుకానగర్ గ్రామానికి చెందిన సాకమ్మ, నారాయణప్ప దంపతులకు ఐదు మంది కుమార్తెలు, ఒక కుమారుడు నరసింహమూర్తి(28) ఉన్నారు. 15 ఏళ్ల కిందట నరేష్ అనే అనాథ శిశువును తెచ్చుకుని వారు పెంచుకుంటున్నారు. పిల్లలు చిన్న వయస్సులో ఉండగానే నారాయణప్ప మృతి చెందారు. కూలీ పనులు చేస్తూ సాకమ్మ అందరినీ పెంచారు. కుమార్తెలకు పెళ్లిళ్లు చేశారు. నరసింహమూర్తి తమకున్న 1.20 ఎకరాల్లో బోరుబావిని తవ్వించి, వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. రోజుమాదిరిగా ఆదివారం రాత్రి నరసింహమూర్తి తన పొలానికి కాపలకు వెళ్లారు. కొత్త సంవత్సరం కావడంతో గుడ్డంనాగేపల్లికి చెందిన ఇద్దరు వ్యక్తులు, స్థానికుడు నరసింహమూర్తితో కలిసి విందు చేసుకొన్నారు. అనంతరం గుడ్డంనాగేపల్లికి చెందిన ఇద్దరు వ్యక్తులు వెళ్లిపోయారు. రైతు, స్థానికుడు ఇద్దరు ద్విచక్ర వాహనంపై బయటకు వెళ్లారు. రెండు గంటలకు పొలం వద్ద వదిలిపోవడంతో రైతు నరసింహమూర్తి అక్కడే నిద్రకు ఉపక్రమించారు. సోమవారం తెల్లవారుజామున గ్రాసం కోసం వెళ్లిన ఓ యువకుడు టార్పాలిన్‌లో రక్తపుమడుగులో పడి ఉన్న రైతు నరసింహమూర్తి మృతదేహాన్ని గుర్తించి బాధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. తలపై కొట్టడంతో తీవ్ర గాయాలతో రక్తపు మడుగులోనే మృతి చెందినట్లు ఆనవాళ్లున్నాయని ఎస్సై ప్రసాద్ తెలిపారు. గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు కక్ష్య పెంచుకొని ఈ అఘాయిత్యానికి పాల్పడ్డారని, గతంలోను రెండుమార్లు ప్రయత్నించారని హతుడి తల్లి సాకమ్మ, నరేష్ ఆరోపించారు. పోలీసులు శవ పంచనామా కోసం మృతదేహాన్ని పెనుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ హత్యతో నూతన సంవత్సరం మొదటి రోజు గ్రామంలో విషాదం అలుముకొంది. హతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీనివాసులు, ఎస్సై ప్రసాద్ వివరించారు.

వైద్యానికి వస్తూ గాయాలపాలు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: సత్యసాయి విమానాశ్రయం వద్ద బొలేరో వాహనం అదుపు తప్పి బోల్తాపడడంతో ఐదుగురు గాయపడ్డారు. సోమవారం ఉదయం 6 గంటలకు కదిరికి చెందిన అస్లాం బాషాను సత్యసాయి ఆసుపత్రిలో చికిత్సకు వాహనంలో తీసుకొస్తున్నారు. ఆసుపత్రి చేరుకునే సమయంలో విమానాశ్రయ మలుపు వద్ద వాహనం చెట్టుకు ఢీ కొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో అస్లాంబాషాతో పాటు జహిరుద్దీన్, ఫజుల్ రహిమాన్, షంషాద్, ఉస్మాన్ తీవ్రంగా గాయపడ్డారు. సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ప్రథమ చికిత్సల అనంతరం, మెరుగైన వైద్య సేవలకు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని సీఐ ఆంజనేయులు తెలిపారు. ప్రమాదాలు జరగకుండా మలుపులు వద్ద వేగ నియంత్రణ సూచికలను ఏర్పాటు చేస్తామని సీఐ చెప్పారు.



గాయపడిన షంషాద్, ఉస్మాన్

వేర్వేరు ఘటనల్లో ఇద్దరు ఆత్మహత్య

రామగిరి, న్యూస్‌టుడే: కుటుంబ కలహాలతో ఆత్మహత్య యత్నానికి పాల్పడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సాకే ఎరుకుల శంకరయ్య (35) మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని కుంటిమద్ది గ్రామంలో చోటుచేసుకుంది. రామగిరి ఎస్సై విజయ్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు కుంటిమద్ది గ్రామానికి చెందిన శంకరయ్య తాగుడుకు బానిస కావడంతో భార్య గొడవపడి ఇటీవలే పుట్టింటికి వెళ్లింది. ఆమెను తిరిగి కాపురానికి రావటానికి నిరాకరించడంతో మనస్తాపంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. అతడికి భార్య ముత్యాలమ్మ, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నట్లు గ్రామస్థులు తెలిపారు.

ఉదిరిపికొండలో మరొకరు

ఉదిరిపికొండ (కూడేరు): ఉదిరిపికొండ గ్రామానికి చెందిన వడ్డే లాలేప్ప కుమారుడు వడ్డే రాము (27) ఉరివేసుకొని సోమవారం మృతి చెందాడు. స్థానిక పోలీసుల వివరాల మేరకు... లాలెప్పకు మూడో కుమారుడైన రాముకు ఐదేళ్ల క్రితం వివాహమైంది. అప్పుల బాధ తాళలేకపోవటంతో కొత్త సంవత్సరం కూడా సంతోషం కరవైంది. దీంతో మనస్తాపానికి లోనై ఇంట్లో ఎవరూ లేని సమయంలో తలుపులు వేసి మధ్యాహ్నం 2.30 గంటలకు సిమెంటు దూలానికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన ఇంటి గమనించిన కుటుంబీకులు తలుపులు బద్దలు కొట్టారు. అంతలోనే మృతిచెందాడని బోరున విలపించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సవరణ

1-1-2018వ తేది ఈనాడు 2వ పేజిలో ప్రచురించిన ఎ.పి.సర్వశిక్ష అభియాన్ ఆర్.సి.నం.455/బి3/ఎపి., ఎస్.ఎస్.ఎ/ టి.ఎల్.ఎం./2017 ప్రకటనలో టెండర్ షెడ్యూలు కొనుగోలు మరియు పొందుటకు ఆఖరి తేది: 7-1-2018 సాయంత్రం: 5-00 గంllలకు అని సవరించి చదువుకొనగలరు.

చెరువులో మునిగి బాలుడి మృతి

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం చెరువునీటిలో మునిగి అభిరామ్(15) అనే బాలుడు సోమవారం మృతి చెందాడు. పట్టణంలోని పార్థసారథినగర్‌కు చెందిన అభిరామ్ ఓ మెకానిక్‌షాప్‌లో పని చేస్తున్నాడు. నూతన సంవత్సరం కావడంతో తోటిస్నేహితులతో కలసి చెరువు వద్దకు వెళ్లాడు. ఈత రాని అభిరామ్ చెరువులో దిగడంతో నీటిలో మునిగి మృతి చెందాడు. తోటి యువకులు కేకలు వేయడంతో స్థానికులు వచ్చి అభిరామ్‌ను వెలికితీశారు. ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు పేర్కొన్నారు. బాలుడి సోదరుడు నాగభూషణ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



మృతి చెందిన అభిరామ్

చికెన్ ధరలు

బ్రాయిలర్ -	కేజీ
కోడిమాంసం -	రూ. 160
కోడిమాంసం(స్కిన్‌లెస్) -	రూ.190
బోన్‌లెస్ -	రూ.320
హోల్‌సేల్ లైవ్ -	రూ 88
నాటుకోడి (లైవ్) -	రూ.320
నాటుకోడి మాంసం -	రూ.420
మటన్ ధరలు	
పొట్టేలు మాంసం -	కేజీ రూ.500
గొర్రె మాంసం -	కేజీ రూ.400
చేపలు ధరలు	
సాధారణ చేపలు	రూ.120
కట్ల రూహు చేపలు	రూ.130
బాంగ్డా చేపలు-	రూ.200
బోన్‌లెస్ చేపలు-	రూ.220
చిన్న టైగర్ రొయ్యలు-	రూ.240
పీతలు -	రూ.170
కోడిగుడ్లు	
డజను గుడ్లు(12) -	రూ.53
హోల్‌సేల్(100) -	రూ.410

మార్కెట్‌లో పట్టుగూళ్ల ధరలు

హిందూపురం, (న్యూస్‌టుడే):

రకము:	బైవోల్టిన్	క్రాస్‌బీడింగ్ (సిబి)
కనిష్ఠధర:	335.00	302.00
గరిష్ఠ ధర:	667.00	377.00
సగటు ధర:	575.00	347.00

అనంతపురం

- గంగ... ఒక్క క్షణం
- గౌరి.... జుమాంజీ
- గాయత్రి.. 2 కంట్రీస్
- గౌతమి... ప్రాజెక్ట్ జెడ్
- త్రివేణి... టైగర్ జిందాహై
- తరంగిణి... ఒక్క క్షణం
- తేజస్విని... జవాన్
- శాంతి... హలో
- సుధ.. 2 కంట్రీస్
- స్వప్న... సర్వానిక్ రాయ్
- ఎస్వీ సినిమ్యాక్స్.. ఎంసీఏ
- నీలిమ... ఉన్నది ఒకటే జిందగీ



జూనియర్ రన్నర్స్ శ్రీసత్యసాయి జూనియర్ కళాశాల, అనంతపురం



సీనియర్ రన్నర్స్ ఎస్ఎస్‌బీఎన్ కళాశాల, అనంతపురం

ఈసీసీ కప్ విజేత ఆర్ట్స్ కళాశాల

● జూనియర్స్ విజేత ఎస్ఎస్‌బీఎన్ ● ముగిసిన స్ప్రైట్ సమర్పించు 'ఈనాడు ఛాంపియన్' జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: వరుసగా ఏడేళ్లు ఓటమి లేకుండా విజయాల పరంపర కొనసాగించిన ఎస్ఎస్‌బీఎన్ డిగ్రీ కళాశాల జట్టుకు ఈసారి చుక్కెదురైంది. తుది పోరులో ఊహించని ఓటమి ఎదురైంది. సీనియర్స్ విభాగంలో ఏడేళ్ల నిరీక్షణ తర్వాత 'ఈనాడు క్రికెట్ ఛాంపియన్-2017'గా ఆర్ట్స్ కళాశాల అవతరించింది. ఏటా ఫైనల్లో పరాజయం పాలైన ఆర్ట్స్ కళాశాల జట్టు ఈసారి విజయకేతనం ఎగురవేసి సంచలనం సృష్టించింది. నూతన సంవత్సరం రోజున మరపురాని విజయాన్ని అందుకోవడంతో ఆ జట్టులో ఆనందం పెల్లుబికింది. నారాయణ విద్యాసంస్థల సహకారంతో స్ప్రైట్ సమర్పించు 'ఈనాడు క్రికెట్ ఛాంపియన్-2017' తుది పోటీలు సోమవారం అనంత క్రీడా గ్రామం బి-మైదానంలో జరిగాయి. తొలుత సీనియర్స్ విభాగంలో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఎస్ఎస్‌బీఎన్ డిగ్రీ కళాశాల జట్టు భార్గవ్ (30) ఒంటరి పోరాటంతో నిర్ణీత 10 ఓవర్లలో 8 వికెట్లకు 58 పరుగులు చేసింది. ఆర్ట్స్ కళాశాల జట్టు అద్భుతమైన ఫీల్డింగ్ చేశారు. ముగ్గురు క్రీడాకారులను రనౌట్ చేశారు. ఆర్ట్స్ కళాశాల బౌలరు జగన్ (3/8) దెబ్బకు ఎస్ఎస్‌బీఎన్ బ్యాట్స్‌మెన్లు విలవిల్లాడారు. అనంతరం స్వల్ప విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ఆరంభించిన ఆర్ట్స్ కళాశాల జట్టు కూడా ఆపసోపాలు పడి 9.5 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి లక్ష్యాన్ని అందుకుంది. ఐదో ఓవర్‌లో రెండు బౌండరీలతో 11 పరుగులు రాబట్టడంతో విజయానికి బాట పడింది. అప్పటివరకు మందకొడిగా సాగుతున్న బ్యాటింగ్ ఒక్కసారిగా పుంజుకుంది. చివరి ఓవర్‌లో ఆరు బంతులకు ఐదు పరుగులు చేయాల్సి ఉండగా.. ఐదో బంతికి హరినాథ్ బౌండరీ కొట్టి విజయాన్ని అందించాడు. ఏడేళ్ల నిరీక్షణ అనంతరం ఆర్ట్స్ కళాశాల జట్టు ట్రోఫీ అందుకోవడం విశేషం.



క్రీడాకారులకు అందించిన బహుమతులు, ధ్రువీకరణ పత్రాలు



కలెక్టర్‌ను సన్మానిస్తున్న బిట్స్ ఛైర్మన్ చంద్రమోహన్



36 పరుగులు సాధించిన హరికృష్ణ (ఆర్ట్స్ కళాశాల)



49 పరుగులు చేసిన గురురాఘవేంద్ర (ఎస్ఎస్‌బీఎన్)



మూడు వికెట్లు తీసిన జగన్ (ఆర్ట్స్ కళాశాల)



మాట్లాడుతున్న కలెక్టర్ వీరపాండియన్

సచిన్, విరాట్‌ను ఆదర్శంగా తీసుకోండి

సాధారణ ఆటగాళ్లగా ప్రవేశం చేసిన సచిన్ తెందూల్కర్, విరాట్‌కోహ్లి దేశం గర్వించే ఉత్తమ ఆటగాళ్లుగా ఎదిగారని కలెక్టర్ వీరపాండియన్ పేర్కొన్నారు. అలాంటి ఆటగాళ్లను ఆదర్శంగా తీసుకుని కఠోరంగా పరిశ్రమిస్తే ఆ స్థాయికి ఎదగడానికి అవకాశముందని ఆయన అభిప్రాయపడ్డారు. సోమవారం అనంత క్రీడాగ్రామంలో జరిగిన 'ఈనాడు ఛాంపియన్' క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాల నుంచి వచ్చిన క్రీడాకారులు నిత్యసాధన ద్వారా తమ ఆశయాలను నెరవేర్చుకోవాలన్నారు. అతి తక్కువ సమయంలోనే దేశ జట్టుకు ఆడిన వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ కృష్ణయ్య మాట్లాడుతూ ఆటలతో అనేక ప్రయోజనాలున్నాయన్న విషయం చాలామంది విద్యార్థులు ఇప్పటికీ గ్రహించకపోవడం విచారకరమన్నారు. ఆటలు ఆడని విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. గెలుపోటములను సమానంగా స్వీకరించే స్థైర్యం ఒక్క క్రీడల నుంచే అలవడుతుందన్నారు. క్రీడలతో పాటు యోగ సాధన చేస్తే ఆనందమయ జీవితం సొంతమవుతుందన్నారు. 'ఈనాడు' సంస్థల ద్వారా నిర్వహిస్తున్న క్రీడా పోటీలతో ఎంతోమంది గ్రామీణ క్రీడాకారులు వెలుగులోకి వస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా స్పాన్సర్, బిట్ కళాశాల ఛైర్మన్ చంద్రమోహన్ మాట్లాడుతూ 'ఈనాడు' నిర్వహించే పోటీలకు మున్ముందు మరింత సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ చదువుతో పాటు విద్యార్థులకు ఆటలు కూడా చాలా అవసరమన్నారు. 'ఈనాడు' క్రికెట్ పోటీలకు తమవంతు సహకారం అందిస్తామన్నారు. 'ఈనాడు' అనంతపురం యూనిట్ మేనేజరు కిశోర్‌కుమార్ మాట్లాడుతూ ఈసారి జూనియర్, సీనియర్ విభాగం పోటీల్లో 75 జట్లు పాల్గొన్నాయన్నారు.

ప్రాంతీయ స్థాయి పోటీల్లోనూ ఇదే తరహా ప్రతిభను చాటి రాయలసీమ రాకర్స్‌గా రాష్ట్రస్థాయికి అర్హత సాధించాలన్నారు. ప్రాంతీయ స్థాయి పోటీలకు ఈసారి అనంతపురం ఆతిథ్యమిస్తుందని తెలిపారు. అనంతరం విజేతలకు ట్రోఫీలు, నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీటీ డాక్టర్ సయ్యద్, అంపైర్లు, స్కోరర్లు, క్యూరేటర్లు పాల్గొన్నారు.

జూనియర్స్ విభాగంలో మారని ఫలితం

జూనియర్స్ విభాగంలో జరిగిన ఫైనల్ పోటీలో ఎస్ఎస్‌బీఎన్ జూనియర్ కళాశాల జట్టు సత్యసాయి జూనియర్ కళాశాల జట్టును 13 పరుగుల తేడాతో ఓడించింది. టాస్ గెలిచిన సత్యసాయి కళాశాల జట్టు బౌలింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేపట్టిన ఎస్ఎస్‌బీఎన్ జట్టు గురురాఘవేంద్ర (48), కిశోర్‌కుమార్ (27) బ్యాటింగ్‌లో చెలరేగడంతో 10 ఓవర్లలో 3 వికెట్లకు 81 పరుగులు సాధించింది. అనంతరం బ్యాటింగ్ చేసిన సత్యసాయి జూనియర్ కళాశాల జట్టు 10 ఓవర్లలో 2 వికెట్లకు 68 పరుగులు మాత్రమే చేసింది. జట్టులోని తేజవర్ధన్ (37*) బ్యాటింగ్‌లో రాణించినా జట్టును ఓటమి నుంచి గట్టెక్కించలేకపోయాడు. ఒక సిక్స్ కొట్టి అలరించాడు.



వికెట్ పడిందిలా..





విజేతల ఆనందోత్సాహం

హిందూపురం

ఘనంగా బహుజనుల దినోత్సవం

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: బహుజనుల దినోత్సవాన్ని సోమవారం ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా స్థానిక బీఎస్పీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. పార్టీ సమన్వయకర్త శ్రీరాములు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు అనుచరులు బ్రిటీష్ వారిని తరిమికొట్టి బహుజనులకు స్వేచ్ఛ ప్రసాదించారన్నారు.

5 నుంచి గాయత్రీ మహాయజ్ఞం

హిందూపురంఅర్బన్: అమరావతి సమీపంలోని మంగళగిరిలో నిర్వహించే అశ్వమేథ గాయత్రీ మహాయజ్ఞానికి ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని స్థానిక గాయత్రీ పరివార్ ప్రతినిధులు తెలిపారు. 5 నుంచి 8 వరకు మంగళగిరిలోని ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాల ప్రాంగణంలో కొనసాగుతుందన్నారు. హరిద్వార్, ఉత్తరాఖండ్‌కు చెందిన వారు మహాయజ్ఞం నిర్వహిస్తున్నట్లు వివరించారు.


మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘనికి శుభాకాంక్షలు తెలుపుతున్న తెదేపా నాయకులు


బీసీ కార్పొరేషన్ ఛైర్మన్ రంగనాయకులతో నాయకులు


అంబికా లక్ష్మీనారాయణకు శుభాకాంక్షలు తెలియజేస్తూ..


పురం ఆస్పత్రిలో పండ్లు అందజేస్తున్న హెచ్‌డీసీ ఛైర్మన్ వెంకటస్వామి

కొంగొత్త స్వాగతం

నూతన సంవత్సర వేడుకలు నియోజకవర్గవ్యాప్తంగా ఘనంగా జరుపుకొన్నారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త ఏడాదిని స్వాగతిస్తూ ఆదివారం అర్ధరాత్రే నుంచే అన్ని ప్రాంతాల్లో జనం సందడి చేశారు. యువత ద్విచక్రవాహనాల్లో తిరుగుతూ కేరింతలు కొట్టారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాలయాలు, సంస్థలు, కార్యాలయాలు, ఆస్పత్రుల్లో కేకులు కత్తిరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రజాప్రతినిధుల ఇళ్ల వద్ద సందడి నెలకొంది. నాయకులు, కార్యకర్తలు, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. ఆలయాలు, ప్రార్థన మందిరాల్లో ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

–హిందూపురం బృందం, న్యూస్‌టుడే


న్యూజెరూసలెం ప్రార్థనామందిరంలో కేక్ కోస్తున్న ఫాదర్ రంగరాజు


మున్సిపల్ ఛైర్‌పర్సన్ లక్ష్మి, కమిషనర్ భాగ్యలక్ష్మి తదితరులు


యువతుల ఆనందోత్సాహం


బాలాజీ డిగ్రీకళాశాలలో...


పెనుకొండ ఎమ్మెల్యే పార్థసారథికి శుభాకాంక్షలు చెబుతున్న జడ్పీటీసీ సూర్యనారాయణ తదితరులు


లేపాక్షిలో కేక్ కోస్తున్న ఎంపీపీ హనోక్ తదితరులు


చిలమత్తూరు ఎంపీపీ నౌజియాభాను..


ఓం క్రియేషన్స్ ఆర్ట్ స్కూల్లో బెలూన్లతో చిన్నారుల సందడి

వ్యవసాయ సహకార సంఘం కాలమానిని విడుదల

కోడూరుతోపు(చిలమత్తూరు), న్యూస్‌టుడే: వ్యవసాయ సహకార సంఘం నూతన సంవత్సర కాలమానిని సింగిల్‌విండో అధ్యక్షుడు నరసింహారెడ్డి విడుదల చేశారు. సోమవారం కోడూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జరిగిన కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు మాట్లాడుతూ రైతులకు ఎక్కువ రుణాలు అందించామన్నారు. ఎలాంటి ఇబ్బందులున్నా తెలియజేయాలని వివరించారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు జయశంకర్‌రెడ్డి, అశ్వర్థప్ప, జింక సజ్జప్ప, అదెమ్మ, శంకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ఆదినారాయణప్ప, ఆదినారాయణరెడ్డి, వైకాపా జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు జగన్‌మోహన్‌రెడ్డి, నాగభూషణాచారి, తదితరులు పాల్గొన్నారు.


విడుదల చేస్తున్న సంఘం ప్రతినిధులు

లేపాక్షి ఉత్సవాలకు సన్నాహాలు

హిందూపురం, న్యూస్‌టుడే: నలుదిశలా తెలుగు కీర్తి చాటేలా లేపాక్షి ఉత్సవాలు నిర్వహించేందుకు ఉన్నతాధికారులు కసరత్తు చేస్తున్నారు. కలెక్టర్ వీరపాండియన్ ఛైర్మన్‌గా, సంయుక్త కలెక్టర్లు కన్వీనర్లుగా ఫిబ్రవరి 24, 25 తేదీల్లో వేడుకలు జరగనున్నాయి. ఇప్పటి నుంచే బృహత్తర ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ప్రభుత్వం అవసరమైన నిధులు సైతం ఇప్పటికే మంజూరు చేసింది. 2016లో జరిగిన ఉత్సవాలతో లేపాక్షి ప్రాముఖ్యతను వెలుగులోకి తేవడంతో పర్యాటకుల సంఖ్య ఘననీయంగా పెరిగింది. ప్రస్తుతం ప్రతి శని, ఆదివారాల్లో 5వేల మంది వస్తున్నారు. పర్యాటకులకు సకల సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు అడుగులు వేస్తున్నారు. ప్రధానంగా కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ, మహారాష్ట్రల నుంచి ఆయా ప్రముఖులు రానున్నారు.

15 కమిటీలకు నిర్వహణ బాధ్యతలు



కమిటీలకు నిర్వహణ బాధ్యతలు... ఉత్సవాల్లో భాగంగా 15 కమిటీలకు నిర్వహణ బాధ్యతలు అప్పగించనున్నారు. ఇప్పటినుంచే పనులు శరవేగంగా సాగుతున్నాయి. జిల్లా అధికారులు ఉత్సవాలపై సమావేశాలు సైతం నిర్వహించారు. ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు వీరయ్య, అధికారులతో తరచూ సమీక్షిస్తున్నారు. ఉత్సవాల సమయానికి పనులు పూర్తయ్యేలా అధికారులు ముందుకు సాగుతున్నారు.

హక్కుల సాధనకు పోరాటం

పాండురంగనగర్(హిందూపురంగ్రామీణం): కురబలు ఐక్యంగా ఉంటూ హక్కుల సాధనకు పోరాటం చేయాలని హిందూపురం నియోజకవర్గ కురుబల సంఘం ప్రతినిధి రామలింగప్ప పేర్కొన్నారు. సంఘం అధ్యక్షుడు శ్రీరాములు ఆధ్వర్యంలో స్థానిక కనకదాస కళ్యాణమంటపంలో సోమవారం కురుబ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నాయకులు, సభ్యుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కురబలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ఇందుకు సంబంధించిన వనరులు, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సమావేశంలో చర్చించారు. సమావేశంలో నాయకులు రమణ, అన్నాయప్ప, నాగరాజు, శేఖర్, వెంకటరమణప్ప, కుళ్లాయప్ప, రెడ్డప్ప, నాగరాజు, జనార్దన, రాజగోపాల్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రామలింగప్ప

హిందూపురం

కూరగాయల ధరలు(కిలో/రూ.ల్లో)(నిన్నటివి)

హిందూపురం అర్బన్: వంకాయలు 20, పచ్చిమిరప(బళ్లాపురం)60-80, బీరకాయలు 40, గోరుచిక్కుడు 40, బెండకాయ 40, బీన్స్ 40, టమోటా 5-8, ముల్లంగి 20, కోస్ 30, కాలీఫ్లవర్ 25, ఉల్లిపాయలు 50, వెల్లుల్లి 60, ఆలుగడ్డలు 20, బీట్‌రూట్ 40, కాకర 40, క్యారెట్ 60-80, సొరకాయలు 30, క్యాప్సికమ్ 60, పచ్చిబఠాణి 30, ఎండుకొబ్బరి 150, గుమ్మడికాయ 30.

సినిమాలు

గురునాథ్: హలో , విష్ణు: ఎంసీఏ,
శ్రీనివాస్: మళ్లీ రావా అమృత్ మహల్: టైగర్ జిందా హై ,
లక్ష్మి: 2 కంట్రీస్, బాలాజీ: ఒక్క క్షణం

దాతలు ఇచ్చారు.... పక్కన పెట్టారు

జీతాలు ఇవ్వకపోవడంతో నిలిచిన నీటి ట్యాంకర్లు

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం.... నిబంధనల అడ్డంకితో దాతలు ఇచ్చిన ట్యాంకర్లు వృథాగా పడి ఉన్నాయి. మరోవైపు ఏడు నెలలు కష్టపడినా వేతనాలు అందక వాహనచోదకులు ఇబ్బంది పడుతున్నారు. పట్టణంలో నీటి సమస్యను పరిష్కరించడానికి గత వేసవిలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ లక్ష్మి చొరవ తీసుకొని దాతల నుంచి ఉచితంగా 16 నీటి ట్యాంకర్లు మున్సిపాలిటీకి అందేలా చేశారు. 7 నెలల క్రితం వాటిని దాతల సమక్షంలో ప్రారంభించారు. వీటిని నడపడానికి మున్సిపాలిటీల్లో చోదకులు లేకపోవడంతో ప్రైవేటు చోదకులు తీసుకొన్నారు. వారితోనే ఇప్పటి వరకు నడిపించారు. వేతనాలు మాత్రం చెల్లించలేదు. వారికి నెలకు రూ.12 వేలు వేతనం ఇస్తామని చెప్పి విధుల్లోకి తీసుకొన్నారు. ఏ పద్దు కింద చెల్లించాలి, ఎవరి అనుమతితో చెల్లించాలి అనే అనుమానాలతో ఇవ్వకుండా అధికారులు వేచిచేసే ధోరణి కనబరిచారు. విసుగుచెందిన చోదకులు నెలరోజుల నుంచి విధుల్లోకి రాకుండా నిలిచిపోయారు. ట్యాంకర్లతో నీటి సరఫరా నిలిచిపోయింది.

వృథాపై అసంతృప్తి

ప్రస్తుతం మున్సిపాలిటీల్లో డ్రైవింగ్ వచ్చిన పది మందితో పది ట్యాంకర్లను నడిపిస్తున్నా, మిగిలిన 6 పూర్తిగా నిలిచిపోయాయి. వాటిని మున్సిపల్ కార్యాలయం వద్ద వృథాగా వదిలేశారు. నీటి సమస్య తగ్గిపోవడం, ప్రైవేటు ట్యాంకర్లు అందుబాటులో ఉండటంతో వారి వేతనాల గురించి పట్టించుకోవడం లేదు. మరోవైపు ట్యాంకర్లను వృథాగా వదిలేయడంపై దాతలు అసంతృప్తిగా ఉన్నారు. ఇదే విషయమై మున్సిపల్ ఇంజినీర్ రమేష్‌ను వివరణ కోరగా గతంలో మున్సిపల్ కమిషనర్ చేసిన చిన్న పాటి తప్పిదంతో సమస్య తలెత్తిందని, కలెక్టర్ అనుమతితో వేతనాల చెల్లింపునకు చర్యలు తీసుకొంటామన్నారు. జన్మభూమి కార్యక్రమం ముగియగానే సాధారణ నిధుల నుంచి వేతనాలు చెల్లిస్తామని పేర్కొన్నారు. ట్యాంకర్లు నిలిచినా పీఏబీఆర నుంచి పూర్తిస్థాయిలో నీరు వస్తుండటంతో పట్టణంలో ఇబ్బంది లేదన్నారు.



నిలిచిన నీటి సరఫరా ట్యాంకర్లు

గంగమ్మకు ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

చిలమత్తూరు, న్యూస్‌టుడే: ఏట్టిగడ్డ గంగమ్మకు సోమవారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఉదయం సుప్రభాత సేవ, పంచామృతాభిషేకాలు, కుంకుమార్చన, మహామంగళారతి, వివిధ పూలతో అలంకరించారు. నూతన సంవత్సరం మొదటిరోజు కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చారు.

నేటి నుంచి జన్మభూమి-మాఊరు ప్రారంభం

లేపాక్షి, న్యూస్‌టుడే: మండలవ్యాప్తంగా మంగళవారం నుంచి 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు ఎంపీడీవో సులోచన తెలిపారు. మంగళవారం కొండూరు, నాయనిపల్లిలో గ్రామసభతో పాటు వైద్య, పశువైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు. 3న కల్లూరు, బిసలమానేపల్లి, 4న కోడిపల్లి, 5న పులమతి, 6న మానేపల్లి, 7న శిరివరం, 8న చోళసముద్రం, 9న కంచిసముద్రం, 10న మైదుగోళం, 11న లేపాక్షి పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహిస్తామన్నారు. వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

కుక్కల దాడిలో గొర్రెల మృతి

శాసనకోట(పరిగి),న్యూస్‌టుడే: పరిగి మండలం శాసనకోటలో ఆదివారం రాత్రి కుక్కలదాడిలో గొర్రెలు మృత్యువాతపడ్డాయి. గ్రామానికి చెందిన నరసింహప్ప గొర్రెల పెంపకాన్ని చేపడుతూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం రాత్రి రొప్పంలోని మందపై కుక్కలు దాడి చేసి 11 గొర్రెలను చంపివేశాయి. పరిహారం అందించి ఆదుకోవాలని బాధిత రైతు ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులను విన్నవించారు. ఊటుకూరు పశువైద్యాధికారిణి డా.సరిత గ్రామానికి వెళ్లి మృతిచెందిన గొర్రెలను పరిశీలించారు. సాయం అందేలా చూస్తామని స్థానిక సర్పంచి శారదమ్మ, ఎంపీటీసీ శ్రీనివాసులు హామీ ఇచ్చారు.

పీఆర్టీయూ దైనందిని ఆవిష్కరణ

లేపాక్షి, న్యూస్‌టుడే: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం పీఆర్టీయూ నూతన సంవత్సర కాలమానిని, దైనందినిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ హనోక్, ఎంఈఓ నాగరాజునాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు, విద్యారంగ పరిరక్షణలో పీఆర్టీయూ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ ప్రతినిధులు నాగసాయినాథ్, శ్రీనివాసరెడ్డి, షేక్షావలి, సత్యనారాయణ, సుధాకర్‌రెడ్డి, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



కాలమానిని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, ఎంఈఓ తదితరులు

కార్యకర్తల సంక్షేమానికి చర్యలు

మడకశిర, న్యూస్‌టుడే: కార్యకర్తల సంక్షేమానికి తెదేపా ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని మడకశిర ఎమ్మెల్యే ఈరన్న, ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. పట్టణంలోని యాదవ కళ్యాణ మండపంలో సోమవారం నియోజకవర్గ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకెళుతున్నారన్నారు. వ్యవసాయ, మహిళా సంఘాల రుణాలు మాఫీ చేశారన్నారు. కార్యకర్తల సంక్షేమానికి అవసరమైన నిధులు, ఆస్పత్రుల్లో చికిత్సకు ఖర్చుచేసిన మొత్తాలను సీఎం సహాయనిధి నుంచి ఇస్తున్నారని తెలిపారు. కార్యకర్తలకు అన్ని విధాలా సాయం చేసేందుకు కొత్త కార్యక్రమాలు తీసుకొస్తున్నారన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు కోట్లాది రూపాయలు ఇచ్చారని పేర్కొన్నారు. అభివృద్ధిని ఓర్వలేక కాంగ్రెస్, వైకాపాలు విమర్శలు చేస్తున్నాయని, ప్రజలు వాటిని నమ్మరన్నారు. తొలుత పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి అక్కడి నుంచి ద్విచక్రవాహనాల్లో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నారాయణరెడ్డి, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, సర్పంచులు, పట్టణ అధ్యక్షులు, వివిధ మండలాల నుంచి వచ్చిన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేను కార్యకర్తలు సన్మానించారు.

వైభవంగా పడిపూజ

అగళి, న్యూస్‌టుడే: అగళి శంకరలింగేశ్వరస్వామి ఆలయంలో అయ్యప్పమాలధారులుస్వాములు పడిపూజ మహోత్సవాన్ని సోమవారం రాత్రి వైభవంగా జరుపుకొన్నారు. పురవీధుల్లో స్వామి వారి రథాన్ని ఊరేగించారు. వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు, భజనలు చేశారు. పంచామృతాభిషేకం, మహామంగళారతి, తీర్థ ప్రసాద వినియోగం చేశారు. బుధవారం శబరిమలకు బయలుదేరనున్నట్లు భక్తులు వివరించారు.



చిన్నారుల నృత్యప్రదర్శన

అలరించిన ఆటపాట

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: పాంచజన్య బ్రిలియంట్ పాఠశాలలో సోమవారం కిండర్‌గార్టెన్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. విద్యార్థుల నృత్యాలు, ఆటపాటలు కనువిందు చేశాయి. పాఠశాల అధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లోనే కాక అన్ని రంగాల్లో ప్రావీణ్యత చాటాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి నందకుమార్, ఏవో భాస్కర్, శశికళ, అనిత, షబానా, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

పర్యాటకుల సందడి



పర్యాటకులతో కిటకిటలాడిన ఆలయ వీధి

లేపాక్షి, న్యూస్‌టుడే: వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పర్యాటకులతో లేపాక్షి సోమవారం కిటకిటలాడింది. ఉదయం నుంచే ఆలయం వీధిలో సందడి నెలకొంది. ఇతర రాష్ట్రాల నుంచి అధికసంఖ్యలో పర్యాటకులు తరలివచ్చి ఆలయాన్ని సందర్శించారు. వీరభద్రస్వామి, దుర్గాదేవి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేయించి అనంతరం ఆలయ ప్రాంగణంలోని ఉద్యానవనాల్లో సేదతీరారు. వాహనాల పార్కింగ్‌ను నందివిగ్రహం వెనుకవైపు, ఆలయం తూర్పు ద్వారం వద్ద ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బంది తలెత్తలేదు.



తాండవేశ్వరునికి పూజలు చేస్తున్న మహిళలు



ఏడు శిరస్సుల నాగేంద్రుని దర్శించుకుంటున్న పర్యాటకులు

సేంద్రియసాగు శ్రేయస్కరం

హిందూపురం గ్రామీణం,న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో సేంద్రియసాగు పెంపొందేందుకు యువరైతులు కృషిచేయాలని ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవసాయ విభాగం జిల్లా సమన్వయకర్త జి.శ్రీనివాస్ పేర్కొన్నారు. చిన్నమార్కెట్‌లోని ఆర్ట్‌ఆఫ్‌లివింగ్ సమాచార కేంద్రంలో సోమవారం సంస్థ సేవాకర్తలు, యువరైతులతో ఆయన మాట్లాడారు. వ్యవసాయ విభాగం కమిటీని ఏర్పాటుచేసి యువరైతులను గుర్తించి సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై చైతన్యం కల్పించామన్నారు. రసాయనిక ఎరువులు విరివిగా ఉపయోగిస్తే తెగుళ్ల ప్రభావంతో పంట దిగుబడి తగ్గుతోందన్నారు.

CLASSIFIEDS

AGRIBUSINESS

MUSHROOMS

ఫ్రెష్ పుట్టగొడుగుల డీలర్‌షిప్. మష్రూమ్స్ పెంపకం ద్వారా రోజూ ఇంట్లో పనిచేస్తూ 10 వేలు ఆపై ఆదాయం. శిక్షణ ఇచ్చి మష్రూమ్స్ కొంటాం. విత్తనాలు లభించును. ✆ 9966158007.

BUSINESS SERVICES

ATP విజయనగర్ కాలనీ H.P. పెట్రోల్ బంకు నందు క్రెడిట్ కార్డ్స్, డెబిట్ కార్డ్స్ స్వైప్ చేసి అమౌంట్ ఇవ్వబడును. సంప్ర॥ 9966712149, 7396778592.

BUSINESS OFFER

థర్మాకోల్ & పేపర్‌ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారీ మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్, (నో ఛార్జెస్). స్కై ఇంజినీరింగ్, ఉప్పల్, Hyd - 84980 27965.

40 సంవత్సరాలు చరిత్ర కలిగిన MNC (Multi National Company) లో Distributor లుగా గొప్ప అవకాశం. (For Health & Wealth) (No Investment) ✆ 84285 75969.

EDUCATION

SPOKEN ENGLISH

మీ ఇంట్లో ఉంటూ ప్రతిరోజు 1 గం॥ ఫోన్ ద్వారా ఇంగ్లీష్ నేర్చుకోవాలనుకుంటున్నారా? (5 am to 11 pm). మీ ఇంట్లోనే హోమ్ ట్యూషన్ లేదా ఇన్స్టిట్యూట్‌లో ట్రైనింగ్ కొరకు ✆ 9440741997. (sin: 2006)

HEALTH CARE

AYURVEDIC

స్వర్ణమేధ: స్వర్ణభస్మం మేధ్య రసాయనాలతో కూడిన స్వర్ణమేధను ఈ నెల 07-12-2017 గురువారం పుష్యమి నక్షత్రం రోజున వేయించండి. పిల్లల్లో జ్ఞాపకశక్తి, మేధాశక్తి, రోగనిరోధకశక్తిని పెంపొందించండి. తరచూ వచ్చే జలుబు, దగ్గు, శ్వాస సంబంధ ఇబ్బందులు, జ్వరం, ఇన్‌ఫెక్షన్‌లను నివారిస్తుంది. వివరాలకు సంప్ర॥ గోకుల్ ఆయుర్వేదిక్ హాస్పిటల్స్, కమలానగర్, అనంతపురం. సెల్: 9885412444.

సిగరెట్లు, మందు త్రాగడం మాన్పించడానికి ఆయుర్వేద మందులు లభించును. అమూల్య ఆయుర్వేద హాస్పిటల్, సెల్: 9440785957.

MARRIAGE SERVICES

తేది 11-02-18న ఆదివారం, తిరుపతిలో శ్రీవెంకట గాయిత్రి బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక జరుగును. crkseshagirirao @gmail.com ✆ 94402 71154, 81212 23163.

REAL ESTATE

HOUSE FOR SALE

అపార్ట్‌మెంట్ ధరలకే ఇండిపెండెంట్ ఇండ్లు. తారు రోడ్లు, ఇరువైపుల చెట్లు, వీధి దీపాలు, డ్రైనేజీ, నీటి వసతితో కూడిన సదుపాయాలతో పూర్తి వాస్తు మోడ్రన్ ఎలివేషన్స్‌తో 50 ఇండ్లు గృహసముదాయము, ATP. కళ్యాణదుర్గం రోడ్‌లో కలదు. 9063552577, 8978672705.

TO-LET

ఇండిపెండెంట్ హౌస్ 3 బెడ్‌రూము ఇల్లు బాడుగకు కావలెను. Rent: 15,000 నుండి 18,000 లోపు. తూర్పు, ఉత్తరం ఫేసు ప్రాధాన్యత. ఏరియాలు అరవింద్‌నగర్, రామ్‌నగర్, మారుతీనగర్, కోవూరునగర్, శ్రీనగర్ కాలనీ. సంప్ర॥ 9966641335.

JOBS

రాజు రోడ్ గీతా రెసిడెన్సీ నందు పనిచేయుటకు రిసెప్షనిస్టు కావలెను. కంప్యూటర్ నాలెడ్జ్ ఉన్న వారికి ప్రాధాన్యత. మంచి జీతం ఇవ్వబడును. సంప్ర: 9948266888.

ప్రముఖ హోర్డింగ్ సంస్థకు ఆయా జిల్లాలలో వర్క్ సూపర్‌వైజర్లు కావలెను. (ఇంటర్/ITI Civil). అనుభవముబట్టి జీతము. ✆ 99634 71011. మెయిల్: kalyaniadsresumes.1986 @gmail.com

బిర్లాపైప్స్ నందు పనిచేయుటకు సేల్స్ మేనేజర్, కంప్యూటర్ ఆపరేటర్, ఆఫీసుబాయ్స్ కావలెను. 2 సంవత్సరముల అనుభవం పైపు రంగంలో ఉండాలి. Ph: 7780233847.

ఖాదీ గ్రామోద్యోగ్ (KVIC, Govt. of India) ఆధ్వర్యంలో పని చేయుటకు సేల్స్ ఆఫీసర్స్ మరియు ఏజెన్సీ నిర్వహించు నైపుణ్యం కలిగిన వ్యక్తులు కావలెను. ✆ 95335 55588

MUDAR Indian Export నందు Lady Office Staff with M.S.Office & Internet Knowledge, English & Hindi Language are invited to attend personal interview with prior appointment. Ph: 9393710640.

SVR రియల్ ఎస్టేట్ నందు పనిచేయుటకు తాడిపత్రి, పెద్దపప్పూరు, పెద్దవడుగూరు, యాడికి చుట్టుపక్కల గ్రామాలవారీగా మార్కెటింగ్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. కమీషన్ + ఇన్సెంటివ్ + భోజనవసతి కలదు. రిటైర్డ్ ఉద్యోగులు, LIC ఏజెంట్స్ & నిరుద్యోగులకు సువర్ణ అవకాశం. Ph: 7013623545, 9347325599.

సిద్దప్ప జ్యువెలర్స్ పాతవూరు షాపు నందు పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ కావలెను sal:6000 Time 10.00am to 2.00pm, 3.30pm to 8.30 pm, ATP. 9440011394, 7569281888.

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం.లు వృద్ధులకు సేవచేయడాన్కి, పిల్లలను చూసోకవడాన్కి 100 మంది ఆడ/మగవారు కావలెను. జీతం:10 వేలు. భోజనం+వసతి ఫ్రీ. ✆ 7032025222

శ్రీసత్యసాయిబాబా అకాడమి నందు వర్కుచేయుటకు బిజినెస్ ప్రమోటర్స్, రిసెప్షనిస్టు, ఫ్యాకల్టీలు కా॥ (సాప్ స్యాస్, ఆటోక్యాడ్, C++, జావా, ఒరాకిల్) Ph: 7675831587, 8790221889.

Bajaj Life Insurence నందు ఫుల్‌టైమ్ & పార్ట్‌టైమ్ ఉద్యోగాల కొరకు అన్ని మండలాల నుంచి అభ్యర్థులు కావలెను. వయస్సు 25 సం॥ నుండి 65 సం॥ వరకు Ph: 8019345996.

Wanted Cashier Sales Executive, Karigar. Walk in to Tanishq Jewellery, R.F.Road, Anantapur. Contact Cell Number: 9441719143.

MAX ఇన్సురెన్స్ కంపెనీ నందు ఏజెంట్‌గా పనిచేయుటకు 25 సం॥ నుండి 60 సం॥ లోపు గృహిణులు మరియు రిటైర్డ్ అయినవారు కావలెను. జీతము: 5000+కమీషన్స్ ఇవ్వబడును. సంప్రదించండి. 7386356284.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలన



అధికారులకు సూచనలు ఇస్తున్న కలెక్టర్

ధర్మవరం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నెల 11వ తేదీన ధర్మవరంలో నిర్వహించే జన్మభూమి సభకు రానున్నారు. కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ వీరపాండియన్ అధికారులతో కలిసి సోమవారం పరిశీలించారు. ధర్మవరం మండలం కుణుతూరు వద్ద హెలీప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. ధర్మవరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానాన్ని పరిశీలించారు. ముఖ్యమంత్రి ధర్మవరం చెరువుకు చేరిన కృష్ణాజలాలకు జలహారతి ఇస్తారని అధికారులు తెలిపారు. మోటుమర్ల వరకు చెరువు ఉండటంతో ఆ ప్రాంతంలో జలహారతి నిర్వహించేందుకు ఏర్పాట్లను అధికారులు పరిశీలన చేశారు. హైందవి బి.ఎడ్ కళాశాల ప్రాంతాన్ని అధికారుల బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. ఆర్డీవో కార్యాలయంలో అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఆయన వెంట జేసీ రమామణి, జేసీ-2 ఖాజామొహిద్దీన్, ఐసీడీఎస్ పీడీ వెంకటేశం, ఏపీఎంఐపీ పీడీ వెంకటేశ్వర్లు, ధర్మవరం ఆర్డీవో బాలానాయక్, తహసీల్దార్ మహబూబ్ బాషా, ఉప తహసీల్దార్ నారాయణమూర్తి, తదితర అధికారులు ఉన్నారు.

బీఎస్ఎన్ఎల్ భారీ మేళా

అనంతపురం (అరవిందనగర్)న్యూస్‌టుడే: బీఎస్ఎన్ఎల్ సంస్థలోకి కొత్తగా వినియోగదారులను ఆకర్షించడానికి వీలుగా ఈనెల 2 నుంచి 6వ తేదీ వరకు ఉచితంగా సిమ్‌కార్డులను పంపిణీ చేయడానికి జిల్లాలో భారీ మేళా నిర్వహిస్తున్నట్లు డీజీఎం విశ్వనాథ్ తెలిపారు. ఇతర మొబైల్ కంపెనీల నుంచి బీఎస్ఎన్ఎల్‌లోకి రావడానికి మొబైల్ నంబర్ పోర్టబులిటీ కింద దరఖాస్తు చేసిన వారికి కూడా ఉచితంగా సిమ్‌కార్డులు ఇస్తామన్నారు. మైక్రోమాక్స్ భారత్ -1 మొబైల్ ఫోన్‌కు ఉచిత సిమ్ , ప్లాన్ -97 కింద జిల్లాలోని 38 రిటైల్ మైక్రోమాక్స్ మొబైల్ దుకాణాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. ఎక్స్‌పీరియల్ ల్యాండ్‌లైన్ -49, అన్‌లిమిటెడ్ బ్రాడ్‌బ్యాండ్ 249 ప్లాన్ గడువును మార్చి 31 వరకు పొడిగించినట్లు డీజీఎం తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వినియోగదారులకు సూచించారు.

ఉచిత ఫోన్‌కాల్స్ వేళల మార్పు : ల్యాండ్‌లైన్ వినియోగదారులకు ఇదివరకున్న రాత్రి ఉచిత కాల్స్ సమయంలో కొంత మార్పు చేసిందని చెప్పారు. జనవరి 1 నుంచి రాత్రి 10.30 నుంచి ఉదయం 6 గంటలకు మార్చారని డీజీఎం తెలిపారు.

నేడు ప్రైవేట్ ఓపీ వైద్యం బంద్

అనంతపురం(వైద్యం), న్యూస్‌టుడే: జాతీయ వైద్య కమిషన్ బిల్లును వ్యతిరేకిస్తూ ఈనెల 2వ తేదీ ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల దాకా అన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో ఓపీ వైద్యసేవలన్నీ బంద్ చేస్తున్నామని భారత వైద్యుల సంఘం(ఐఎంఎ) జిల్లా కార్యదర్శి డాక్టర్ మనోరంజన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎంసీఐని రద్దు చేసి.. దీని స్థానంలో ఎన్ఎంసీని అమల్లోకి తెస్తోంది. దీంతో వైద్య రంగంలోకి మాఫియా ప్రవేశించే ప్రమాదం ఉంది. ఈ బిల్లును వ్యతిరేకిస్తూ మంగళవారం జిల్లాంతటా నిరసన తెలియజేస్తున్నామని చెప్పారు. నిర్దేశించిన వేళల్లో ఓపీ సేవలన్నీ బంద్ చేస్తున్నట్లు చెప్పారు. కేవలం అత్యవసర చికిత్స మాత్రమే చేస్తామన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు.

నిస్వార్థంతో సేవ చేయాలి

❒ విశ్రాంత న్యాయమూర్తి సుబ్రహ్మణ్యకుమార్

ఆర్కేనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: నిస్వార్థంతో మానవ సేవ చేయడంలో పరమాత్మ దాగి ఉందని విశ్రాంత మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి సుబ్రహ్మణ్యకుమార్ తెలిపారు. అనంతలోని రామచంద్రనగర్‌లో న్యాయవాది ప్రభాకర్‌రెడ్డి అనాథ పిల్లలతో కలిసి సోమవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత న్యాయమూర్తి సుబ్రహ్మణ్యకుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత పిల్లలతో కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా విశ్రాంత న్యాయమూర్తి మాట్లాడుతూ దయాగుణం ఉన్నచోట భగవంతుడు ఉంటారని మహర్షులు చెప్పారన్నారు. ప్రభాకర్‌రెడ్డి నిస్వార్థంతో అనాథ బాలలతో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనాథల వెనుక సమాజం ఉందనే ధైర్యాన్ని ఇవ్వడం అసలైన మానవత్వమన్నారు. న్యాయవాది ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ తన కుమార్తె వివాహం రోజున అనాథలకు దుస్తులు పంపిణీ చేయాలనే ఆలోచనతో ఆశ్రమానికి వెళ్లామన్నారు. వారినే ముఖ్య అతిథులుగా తన కుమార్తె వివాహానికి ఆహ్వానించినట్లు గుర్తు చేశారు. 100 మంది అనాథలకు ఒకొక్కరికి రూ.5 వేలు డిపాజిట్ చేయించినట్లు తెలిపారు. ఇదే స్ఫూర్తితో మదనపల్లెలో 12 వివాహాలు జరిపించినట్లు తెలిసి సంతోషపడ్డానన్నారు. మదనపల్లె సాహితీ వేదిక తనకు కళాభారతి అవార్డును అందజేసినట్లు గుర్తు చేశారు.



చిన్నారితో కేక్ కోయిస్తున్న విశ్రాంత న్యాయమూర్తి సుబ్రహ్మణ్యకుమార్, న్యాయవాది ప్రభాకర్‌రెడ్డి



డైనందిని, కాలమానిని ఆవిష్కరిస్తున్న ట్రాన్స్‌కో ఎస్ఈ అప్పారావు, ఇంజినీర్లు

విద్యుత్తు సంస్థలను ప్రైవేట్ పరం చేయవద్దు

అనంతపురం(విద్యుత్తు), న్యూస్‌టుడే: విద్యుత్తు సంస్థలను ప్రైవేట్ పరం చేయవద్దని విద్యుత్తు ఇంజినీర్ల సంఘం నాయకులు తెలిపారు. సోమవారం అనంతపురంలోని జేఎన్‌టీయూ రోడ్డులోని సంఘం కార్యాలయంలో విద్యుత్తు ఇంజినీర్ల సంఘం 2018 డైరీ, క్యాలెండర్‌లను ట్రాన్స్‌కో ఎస్ఈ అప్పారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు యాజమాన్యం చర్యలు తీసుకోవాలన్నారు. నిబంధనలకు అనుగుణంగా పదోన్నతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణరెడ్డి, నాయకులు చంద్రశేఖర్, షంషుద్దీన్, మధుసూదన్, గిరిధర్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రమేష్‌నారాయణకు పురస్కారం



డాక్టర్ రమేష్‌నారాయణ

సాయినగర్, న్యూస్‌టుడే : ప్రముఖ రచయిత, అనువాదకులు, విశ్రాంత ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్‌నారాయణ వ్యాసరచనకు రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి లభించింది. ఆధ్యాత్మిక పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా రచించిన ఉమర్ ఖయ్యూమ్ మహాకావ్యంపై తులనాత్మక వ్యాసరచనపై రాష్ట్రస్థాయి పోటీలు జరిగాయి. నగరానికి చెందిన రమేష్‌నారాయణ రచన ప్రథమ బహుమతి పొందింది. ఈనెల 23న భీమవరంలో జరిగే ఆధ్యాత్మిక, సాహితీ సదస్సులో డాక్టర్ ఉమర్ అలీషా నుంచి సత్కారం అందుకోనున్నారు. రమేష్ నారాయణకు నగరంలోని సాహితీవేత్తలు, కవులు, రచయితలు, జిల్లా రచయితల సంఘ సభ్యులు, అధ్యాపకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

సావిత్రిబాయిపూలే అవార్డులకు ఎంపిక

అనంతపురం విద్య: జిల్లాలోని పలువురు ఉపాధ్యాయినులను సావిత్రిబాయి పూలే అవార్డులకు ఎంపిక చేశారు. ఈనెల 3న విశాఖలో నిర్వహించే కార్యక్రమంలో రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అవార్డులు ప్రదానం చేయనున్నారు. జిల్లా నుంచి కురుగుంట కేజీబీవీ తెలుగు సీఆర్‌టీ ఝాన్సీ, తాడిపత్రి ఆంగ్లం సీఆర్‌టీ విజయవాణి, అమడగూరు ప్రత్యేక అధికారిణి శిరీష, హిందూపురం ఎంజీఎమ్ మున్సిపల్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జీవరత్నమ్మ, బుక్కరాయసముద్రం వెంకటాపురం జడ్పీహెచ్ఎస్ పాఠశాల సహాయకులు విజయలక్ష్మి, పెద్దవడుగూరు మిడుతూరు ఎస్జీటీ శైలజ, శింగనమల ఐఈఆర్‌టీ అక్కమ్మ ఎంపిక అయ్యారని పీఓ సుబ్రహ్మణ్యం, ఏఎంఓ జయచంద్ర తెలిపారు.



అనంత నగరంపై మంచు..

చలి గుప్పెట్లో అనంత!

(మొదటి పేజీ తరువాయి)

ఉష్ణోగ్రత నమోదైనట్లు రేకులకుంట వాతావరణ శాస్త్రవేత్త మల్లీశ్వరి 'న్యూస్‌టుడే'కు తెలియజేశారు. రానున్న వారం రోజులపాటు చలి తీవ్రత ఉంటుందని ఆమె చెప్పారు.

సాధారణం కంటే తక్కువే

దక్షిణ అండమాన్ వద్ద ఏర్పడిన అల్పపీడనం బలహీనపడి.. అల్పపీడన ద్రోణిగా రూపాంతరం చెందడమే శీతల గాలులు వీయడానికి కారణమని వాతావరణ శాస్త్రవేత్తలు ప్రకటించారు. సాధారణ ఉష్ణోగ్రతల కంటే 4 నుంచి 6 డిగ్రీలు తక్కువగా నమోదు అవుతోంది. రాత్రిపూట మరింత తగ్గుతోంది. జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో రాత్రిళ్లు మంచు కురుస్తోంది. ఉదయం 8 గంటలైనా చలి ప్రభావం తగ్గడం లేదు. పొద్దు పొడిచినా శీతల గాలులు ఏమాత్రం తగ్గడం లేదు. సాయంత్రం 5 గంటలకే చలి వణికిస్తోంది. ఇక అర్ధరాత్రి నుంచి తీవ్ర రూపం దాలుస్తోంది. తెల్లవారుజామున జనం బయటకు రాలేకపోతున్నారు. ఉదయం నడక, యోగాకు వెళ్లేవారు.. ట్యూషన్లకు వెళ్లే విద్యార్థులు భయపడుతున్నారు. ఉదయం 8 గంటల నుంచే పాఠశాలలు మొదలవుతున్నాయి. విధిలేని పరిస్థితిలోనే తల్లిదండ్రులు తమ పిల్లలను బడికి పంపిస్తున్నారు. చలికి తట్టుకునే ఉన్ని దుస్తులు ధరించాల్సి వస్తోంది. రాత్రిళ్లు తలుపులు, కిటికీలు.. ఇలా అన్ని బంధించుకున్నా చలి వదలడం లేదు. ప్రస్తుతం పది, ఇంటర్, డిగ్రీ వార్షిక పరీక్షలు ముంచుకొస్తున్నాయి. తెల్లవారుజామున నిద్రలేచి చదవడానికి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

ఆన్‌లైన్‌లో ప్రశ్నపత్రం

అనంతపురం విద్య,న్యూస్‌టుడే: ఇంటర్ ప్రయోగపరీక్షలు, మానవతా విలువలు, నైతిక ప్రవర్తన, పర్యావరణ విద్య ప్రశ్నపత్రం ఆన్‌లైన్లో ఉంటుందని ఆర్ఐఓ సురేష్‌బాబు పేర్కొన్నారు. సోమవారం వృత్తివిద్య జూనియర్ కళాశాలలో జిల్లాలోని అన్ని యాజమాన్య పరిధిలోని ప్రధానాచార్యులకు సమావేశం నిర్వహించారు. ఈనెల 28న ఇంటర్ ద్వితీయ సంవత్సరం ప్రయోగ పరీక్షలు ఉంటాయి. ప్రయోగ పరీక్షల ప్రశ్నపత్రం సంబంధిత ప్రధానాచార్యుల మెయిల్‌కు అరగంట ముందుగా వస్తుందన్నారు. ఈనెల 25తర్వాత నిర్వహించే పర్యావరణ విద్య, మానవతావిలువలు, నైతికత ప్రశ్నపత్రం కూడా ఆన్‌లైన్లో అందితే వాటిని విద్యార్థులకు అందజేయాల్సి ఉంటుందన్నారు. ఈ ఏడాది ఇంటర్ ప్రథమ సంవత్సర విద్యార్థులకు గ్రేడింగ్ విధానం అమల్లోకి రానుందన్నారు. పరీక్షల అన్ని రకాల అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వృత్తివిద్య అధికారి చంద్రశేఖర్‌రావు,రాష్ట్ర ప్రధానాచార్యుల సంఘ కార్యదర్శి రాజారాం, పూర్వ ఆర్ఐఓ వెంకటేశులు, వృత్తివిద్య కళాశాల ఇన్‌ఛార్జి ప్రధానాచార్యులు మల్లికార్జున పాల్గొన్నారు.

మునగక ముందే తేల్చండి!

(మొదటి పేజీ తరువాయి)

జలాశయ పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 269వ కాంటూరు వరకు ఉంది. దీంతో ఉల్లికల్లు గ్రామంలోని 140 ఇళ్లు ముంపునకు గురయ్యే అవకాశం ఉందని గుర్తించారు. ఈ మేరకు భూసేకరణ కింద ఆయా ఇళ్లకు పరిహారం ఇవ్వాలని భావించారు. అయితే గ్రామస్థులు మాత్రం గ్రామమంతటినీ భూసేకరణ పరిధిలో చేర్చాలని కోరారు. అలా కుదరదని అప్పట్లో అధికారులు తేల్చేశారు. దీంతో ఉల్లికల్లు గ్రామానికి పరిహారం అంశం క్రమంగా తెరమరుగైపోయింది. తాజాగా గతేడాది ఎంపీఆర్ ఉత్తర కాలువ నుంచి చాగల్లు జలాశయానికి నీరు విడుదల చేశారు. ఇదే సమయంలో భారీ వర్షాలు కురవడంతో జలాశయంలోకి ఎగువ నుంచి పెద్దఎత్తున నీరు వచ్చి చేరింది. గతంలో జలాశయంలో అర టీఎంసీ వరకే నీటిని నిల్వ చేశారు. ఈసారి ఒక టీఎంసీ చేరింది. ఫలితంగా ఉల్లికల్లు గ్రామం ముంపునకు గురైంది.

ఇప్పుడెలా..?

గ్రామంలో కొన్ని ఇళ్లు ముంపునకు గురికావడం.. అదే సమయంలో నీరు వచ్చినప్పుడు పాములు, జెర్రెలు, తేళ్లు వంటివి రావడంతో గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. జలాశయ పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 1.5 టీఎంసీలు ఎప్పుడైనా నింపితే కష్టమేనని అంతా భావించారు. దీంతో పరిహారం ఇస్తే, మరో చోటుకు వెళతామంటూ గ్రామస్థులు ముందుకొచ్చారు. గతంలో మాదిరిగా కాకుండా ఎన్ని ఇళ్లు మునుగుతాయో.. వాటికి పరిహారం ఇచ్చినా చాలని కొందరు కోరుతుంటే.. అందరికీ పరిహారం వచ్చే చూడాలని నేతలు భావిస్తున్నారు. ఇటీవల నీటిపారుదలశాఖ నిపుణుల బృందం జలాశయాన్ని పరిశీలించేందుకు వచ్చినప్పుడు.. గ్రామ ప్రజలు తమ సమస్యను నిపుణుల ముందు ఉంచారు. దీంతో గ్రామంలో అన్ని ఇళ్లను సేకరణ జాబితాలో చేర్చాలని వారు సూచించినట్లు తెలిసింది. అయితే గతంలో అందరికీ పరిహారం ఇవ్వాల్సిన అవసరం లేదని తేల్చేసి, తాజాగా ఎలా పరిహారం ఇవ్వాలన్న దానిపై ఇంజినీర్లు పునరాలోచనలో పడ్డారు.

మరో గ్రామానిదీ అంతే..

చాగల్లు కింద పెద్దపప్పూరు మండలంలోని దేవనుప్పలపాడు గ్రామం వరకు వెనుకజలాలు వస్తున్నాయి. ఇక్కడ పది ఇళ్లలోపే కాంటూరు పరిధిలోకి వస్తున్నాయి. అయితే పూర్తి నీటి నిల్వ ఎంత ఉంటుందో, దానికి అదనంగా మరో 100 మీటర్ల మేర అదనంగా భూసేకరణ జరిపి ఉంచాలని ఇంజినీర్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో గ్రామానికి ఎంత మేరకు పరిహారం ఇవ్వాలనేది కూడా పరిశీలించనున్నారు. సర్వే చేసి, త్వరలో పరిహారం విషయంలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. దీనికి కూడా ఉన్నతాధికారుల నుంచి అనుమతులు రావాల్సి ఉంది. అలాగే జలాశయంలో నిల్వచేసిన నీటి వల్ల పక్కనే ఉన్న పెద్దయక్కలూరు గ్రామంలోకి ఊటనీరు చేరుతుండటం, పంట పొలాలను ముంచుతుండటంతో.. తమకు కూడా పరిహారం ఇవ్వాలని అక్కడి రైతులు కోరుతున్నారు. అయితే అది సాధ్యం కాదని అధికారులు చెబుతున్నారు. వచ్చే సీజన్ నాటికి ఊట నీరు పూర్తిగా ఆగిపోతుందని ఇంజినీర్లు అంచనా వేస్తున్నారు.

పునరావాసం ఒట్టిమాటే

పెద్దపప్పూరు: చాగల్లు జలాశయం పైభాగంలో ముంపు జలాలు దగ్గరగా చేరడంతో దేవనుప్పలపాడు గ్రామ ప్రజలు తీవ్ర కష్టాలు అనుభవిస్తున్నారు. జలాశయం దిగువన ఊట జలం గ్రామంలోకి చేరుతోంది. ఈ గ్రామంలో 1500 మంది జనాభా నివసిస్తున్నారు. ఇళ్లల్లోకి నీరు ఊరుతుండటంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికే గ్రామాన్ని చుట్టుముట్టిన నీటితో దోమలవ్యాప్తి అధికంగా ఉంది. పునరావాసం కల్పించాలని కోరుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు.

తక్కువ తూకాలపై రెండు కేసులు

అనంతపురం (అరవిందనగర్) న్యూస్‌టుడే: పుట్టపర్తి, కొత్తచెరువు పట్టణాల్లోని మిఠాయి దుకాణాల్లో సోమవారం తనిఖీలు చేసి విక్రేతలపై రెండు కేసులు నమోదు చేశామని తూనిక,కొలతల శాఖ తనిఖీ అధికారి శంకర్ తెలిపారు. కిలో కేకు తూకం వేయగా 300 గ్రాములు తక్కువ ఉన్నట్లు చెప్పారు. కిలో కేకును రూ. 250 వంతున విక్రయిస్తున్నట్లు గుర్తించామన్నారు. అంతకు ముందు రోజు అనంతపురం నగరంలో తక్కువ తూకంతో కేకు విక్రయిస్తున్న వ్యాపారుల మీద నమోదు చేసిన కేసులతో సహ ఈ రోజు పుట్టపర్తి, కొత్తచెరువులో నమోదు చేసిన వాటిని తమ శాఖ రాష్ట్ర కంట్రోలరుకు నివేదించామన్నారు. తక్కువ తూకంతో కేకు విక్రయిస్తున్న ఈ వ్యాపారులకు కంట్రోలరు ఆదేశాల మేరకు అపరాధరుసుం విధిస్తామని చెప్పారు.

ప్రజల చెంతకు పాలన

(మొదటి పేజీ తరువాయి)

ఉదయం 6.30-7.30 గంటల మధ్య 5కె పరుగు, అదేరోజు గుంతకల్లులో జిల్లాస్థాయి 5కె పరుగు నిర్వహించనున్నారు. జన్మభూమి చివరిరోజు ఈనెల 11న మండల కేంద్రాల్లో గ్రామసభలు విధిగా నిర్వహించి, ఆస్తులు పంపిణీ చేయాలని కలెక్టర్ వీరపాండియన్ ఆదేశాలు జారీ చేశారు.

ఆస్తుల పంపిణీ

జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా జిల్లాలో రూ.129.19 కోట్ల ఆస్తుల పంపిణీకి జిల్లా యంత్రాంగం సిద్ధం చేసింది. అందులో 1,29,234 మంది విద్యార్థులకు రూ.30.36 కోట్ల ఉపకార వేతనాలు, చంద్రన్న బీమా పథకం కింద 402 మందికి రూ.6.17 కోట్లు, 28,630 మందికి రూ.3.43 కోట్లు పింఛన్, 44,643 మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు రూ.64.5 కోట్లు, 13,159 ఇళ్లకు రూ.19.739 కోట్లు మంజూరు ఉత్తర్వులు ఇస్తారు. 1500 యూనిట్ల పరికరాలు, 9,816 తెల్ల రేషన్‌కార్డులు, 6,698 ఇంటి పట్టాలు పంపిణీ చేయనున్నారు. .

పర్యవేక్షణకు సీనియర్ అధికారులు

జన్మభూమి కార్యక్రమ పర్యవేక్షణకు ఐదుగురు సీనియర్ అధికారులను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. వారిని రెవెన్యూ డివిజన్‌కొకరు చొప్పున నియమించారు. అనంతపురం రెవెన్యూ డివిజన్‌కు ఎ.భరత్‌కుమార్, పెనుకొండకు ఆర్.యశోదబాయి, ధర్మవరానికి కె.వి.రమణ, కళ్యాణదుర్గం హరిజనహర్‌లాల్, కదిరికి ఎస్.ఎస్.శరవణన్‌ను నియమించారు.

నోడల్ అధికారుల నియామకం

ఈనాడు, అనంతపురం: జన్మభూమి కార్యక్రమంపై పర్యవేక్షణకు ప్రత్యేకంగా నోడల్ అధికారులను నియమించారు. జిల్లాకు ఏడుగురిని నియమించారు. ఒక్కొక్కరికి రెండు నియోజకవర్గాల బాధ్యతలు ఇచ్చారు. రాయదుర్గం, కళ్యాణదుర్గానికి పంచాయతీరాజ్‌శాఖ ఇంజినీరింగ్ ఇన్ చీఫ్ (ఈఎన్‌సీ) వెంకటేశ్వరరావు, ఉరవకొండ, గుంతకల్లుకు నీటిపారుదల శాఖ రాయలసీమ నాణ్యత నియంత్రణ విభాగం సీఈ జలంధర్, తాడిపత్రి, శింగనమలకు ర.భ.శాఖ గ్రామీణ రోడ్ల సీఈ సోమశేఖర్, అనంతపురం అర్బన్, ధర్మవరానికి అనంతపురం పోలీసు శిక్షణ కళాశాల ప్రిన్సిపల్ వెంకటరామిరెడ్డి, రాప్తాడు, పెనుకొండ నియోజకవర్గాలకు వ్యవసాయ, మేనేజిమెంట్ ట్రైనింగ్ డైరెక్టర్ రవికుమార్, హిందూపురం, మడకశిరకు జలవనరుల శాఖ ప్రాజెక్టు సీఈ సుధాకర్ బాబు, పుట్టపర్తి, కదిరికి అనంతపురం కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు భరత్‌కుమార్‌లను నియమిస్తూ ప్రభుత్వ సాధారణ పరిపాలన విభాగం ఉత్తర్వులు జారీ చేసింది.

5,320 మంది రైతులు అర్హులు

ముగిసిన రుణమాఫీ పరిష్కార వేదిక

జిల్లా వ్యవసాయం, న్యూస్‌టుడే : గత నాలుగు రోజులుగా రాప్తాడు, అనంతపురంలో నిర్వహించిన రుణమాఫీ పరిష్కార వేదిక సోమవారం ప్రశాంతంగా ముగిసింది. సోమవారం కదిరి రెవెన్యూ డివిజన్ పరిధిలోని 10 మండలాల రైతులు అనంతపురం మార్కెట్‌యార్డుకు వచ్చారు. డివిజన్ నుంచి మొత్తం 1940 అర్జీలు వచ్చాయని జేడీఏ శ్రీరామ్మూర్తి తెలిపారు. పరిష్కార వేదికలో అనర్హుల నుంచే వినతులు అధికంగా అందాయి. సమస్యలున్న అర్హులైన రైతులు మండలానికి 100 చొప్పున 6 వేల మంది మాత్రమే తేలారు. రుణమాఫీ అయి చనిపోయిన వారు, కుటుంబాల నుంచి విడిపోయిన వారు, ఒకేసారి రూ.50 వేల రుణమాఫీ అయినవారు, మూడో విడతలో ఇంకా సొమ్ము పడలేదని వచ్చినవారే అధికంగా ఉన్నట్లు రైతు సాధికార సంస్థ సాంకేతిక బృందం గుర్తించింది. రుణమాఫీ కాలేదని నిత్యం కార్యాలయాల చుట్టూ రైతులు తిరుగుతుండడంతో సమస్యలు పెద్ద సంఖ్యలో ఉన్నాయని వ్యవసాయాధికారులు కూడా భావించారు. పరిష్కార వేదికను ఏర్పాటు చేసి అర్జీలు తీసుకోవడం మొదలుపెట్టారు. రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కాని అర్హులు తక్కువే ఉన్నారని తేలింది. జిల్లాలో మొత్తం 10,904 అర్జీలు వచ్చాయి. ఇందులో 5,320 మాత్రమే సమస్యలున్నట్లు గుర్తించగా, మరో 5,584 వినతులకు రకరకాల కారణాలున్నాయి. వాటిలో రూ.50 వేలు ఒకేసారి రుణమాఫీ అయిన వారు 4,063 మంది ఉన్నారు. సాయం వస్తుందన్న ఆశతో మళ్లీ ఇచ్చుకున్నారు. రేషన్‌కార్డు, పట్టాదారు పాసుపుస్తకం, బ్యాంకుఖాతాలు ఆధారాల్లేనివి 1638, పంటపై కాకుండా స్వంతంగా బంగారం రుణాలు తీసుకున్నవారు 519, సమాచారం లేనివారు 1335, చనిపోయిన వారివి 300, బాండ్లు పోగొట్టుకున్న వారు 848, విడిపోయిన కుటుంబ సభ్యుల నుంచి 344, పంట విస్తీర్ణం సరిపోనివి 321, పండ్లతోటల రైతుల నుంచి 48, మూడో విడత రుణమాఫీ ఇంకా పడనివారు నుంచి 1257, అసలు పడలేదని 31, ఇతర రాష్ట్రాల్లో ఉన్నవారు 69, ఇతర సమస్యలపై 131 అర్జీలు వచ్చాయని జేడీఏ వివరించారు. అర్హులుగా గుర్తించిన రైతులకు పదిహేను రోజుల్లో రుణమాఫీ సొమ్ము జమ చేస్తారని జేడీఏ తెలిపారు.

రైతు సాధికార సంస్థకు ప్రత్యేక అభినందనలు

గత నాలుగు రోజులుగా రాప్తాడు, అనంతపురం మార్కెట్‌యార్డుల్లో రుణమాఫీ పరిష్కారవేదికకు రైతు సాధికార సంస్థ అధికారులు, సాంకేతిక సిబ్బందికి జేడీఏ శ్రీరామ్మూర్తి ప్రత్యేకంగా అభినందించారు. పెద్ద సంఖ్యలో రైతులు పరిష్కార వేదికలకు వచ్చినా ఎంతో ఓపికతో జిల్లా రైతులకు, జిల్లా వ్యవసాయశాఖకు సాంకేతిక సిబ్బంది మంచి సేవలందించారని జేడీఏ తెలిపారు. వ్యవసాయశాఖ ఏడీఏలు, ఎంపవోలు, ఏఈవోలు, ఎంపీఈవోలకు జేడీఏ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.



వివరాలు నమోదు చేసుకుంటున్న రైతులు

అనంత ఆణిముత్యం.. బళ్లారి రాఘవ



❒ రంగస్థల కళాకారుడిగా ప్రపంచవ్యాప్త గుర్తింపు

❒ నేటి నుంచి రాష్ట్రస్థాయి సాంస్కృతిక వేడుకలు

అనంత సాంస్కృతికం, న్యూస్‌టుడే: కళ అజరామరం. అనంతం. అనన్యం. తరతరాలుగా కళకు, కళాకారులకు ఏమాత్రం వన్నె తగ్గలేదు. సంగీత, నృత్య నాటక, చలనచిత్ర రంగాలకు చెందిన ఎందరో కళాకారులు, కళామతల్లి ముద్దుబిడ్డలు తారలుగా వెలుగొందుతున్నారు. అనంతపురం జిల్లాకు చెందిన ఎందరో మహనీయులు కళామతల్లికి సేవ చేసుకుని పునీతులయ్యారు. అనంతపురం పేరును చరిత్రలో అగ్రభాగాన నిలిపారు. అటువంటి కళాకారుల్లో జిల్లాకు చెందిన బళ్లారి రాఘవ ముఖ్యుడు. కరవుకు నిలయమైన అనంత కళాకారుల భాండాగారమే అన్న సందేశాన్ని అందజేసిన మహనీయుడు.



బళ్లారి రాఘవపేరిట స్టాంపు

ప్రపంచానికి చాటిన నాటక ఖ్యాతి

నాటకరంగానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపును తీసుకువచ్చిన బళ్లారి రాఘవ తెలుగుతోపాటు తమిళం, కన్నడ, హిందీ, ఆంగ్లభాషల్లో మొత్తం 60నాటకాలలో పాత్రలు ధరించారు. సారంగధర, అర్జున, దశరథ, హిరణ్యకశ్యప, నల, కీచక, సుమాలీ, దుర్యోధన, హరిశ్చంద్ర, యమ, విప్రనారాయణ, కుంభసేన, శివాజీ, పఠాన్‌రుస్తుం, రామదాసు, రాణాప్రతాప్, చాణక్య, కర్ణ, ఉస్మాన్‌ఖాన్, దుర్గాదాసు, శక్తిసింహ, శ్రీధర, మోహన ఒథెల్లో, హామ్లెట్, షైలాక్, మెక్‌బెత్, లియర్ తదితర ప్రాత్రలు పోషించారు. రంగస్థల నాటకాల్లో అప్పట్లోనే స్త్రీపాత్రలు ధరించి మెప్పించారు. వ్యాసాలు, ఉపన్యాసాలు, చర్చాగోష్ఠి, దేశదేశాల పర్యటనలతో నాటకరంగం ఆధునికీకరణకు కృషి చేసిన రాఘవ ఎన్నో సత్కారాలు, సన్మానాలు, పురస్కారాలు, బిరుదులు అందుకున్నారు. భారతప్రభుత్వం ఆయనపేరిట స్టాంపును విడుదల చేసింది.

12వ ఏట రంగస్థలంపై..

1880 ఆగస్టు రెండో తేదీన నరసింహచార్యులు, శేషమ్మ దంపతులకు జన్మించిన రాఘవ ఇంటి పేరు తాడిపత్రి అయినా బళ్లారిలో ఉండటంతో బళ్లారి రాఘవగా పేరొందారు. ఆంధ్రనాటక పితామహుడిగా బిరుదుపొందిన ధర్మవరం రామకృష్ణమాచార్యులు రచించిన నాటకాలను సరసవినోదిని సభ, సుమనోరమ సభ ద్వారా ప్రదర్శించేవారు రాఘవ. 12వ ఏటా రంగస్థలంపై అడుగుపెట్టారు. 1907లో తన 27 ఏళ్ల వయసులో 70ఏళ్ల వృద్ధుడి పాత్రను ధరించి మెప్పించారు. 1909లో బెంగళూరు కేంద్రంగా ఏర్పరిచిన 'అమెచ్యూర్ డ్రమటిక్ అసోసియేషన్' వారి ఆహ్వానంతో పాటు ఇతర నాటక సంఘాల కోరికపై రంగూన్, బెంగళూరు, మైసూరు, మద్రాసు, హైదరాబాద్, బాంబే, సిమ్లా, కలకత్తా తదితర ప్రాంతాలతో పాటు ఆంధ్రదేశమంతటా నాటకాలు ప్రదర్శించేవారు.

నేటి నుంచి ఉత్సవాలు

నాటకరంగానికి అంతర్జాతీయ స్థాయిలో అనంత ఖ్యాతిని ఆర్జించి పెట్టిన కళాప్రపూర్ణ బళ్లారి రాఘవను స్మరించుకునేందుకు ప్రజానాట్యమండలి సభ్యులు నేటి నుంచి బళ్లారి రాఘవ స్మారక రాష్ట్రస్థాయి సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించనుంది. మూడు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాల్లో సభలు, కళాప్రదర్శనలు, కళాకారుల ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మంగళవారం ఉదయం స్థానిక లలిత కళాపరిషత్తులో జిల్లాలోని ప్రముఖులు పాల్గొని కార్యక్రమాలను ప్రారంభించనున్నారు.



సాంస్కృతిక వేడుకల ప్రచారచిత్రాల విడుదల

సంప్రదాయం... ఆకర్షణీయం

❒ పురాతన పద్ధతుల్లో వస్త్రాల తయారీ

❒ మహిళలకు చేయూతనిస్తున్న భవానీ చేనేత సంఘం

కాలక్రమేణ ఖాదీ వస్త్రాలు ఉనికి కోల్పోయాయి. వివిధ రకాలు విపణిలోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో సంప్రదాయ ఖాదీ వస్త్రాలు తయారుచేసి వాటి వినియోగం పెంచేందుకు చెన్నేకొత్తపల్లిలో భవానీ చేనేత సంఘం ఏర్పాటైంది. కుటుంబీకుల ఆదరణకు నోచుకోని దివ్యాంగులు, సమాజంలో అవహేళనకు గురవుతున్న మహిళలు, కుటుంబానికి ఆధారమైన వ్యక్తులు దూరమవడంతో పోషణకు ఇబ్బంది పడుతున్న వారికి చేయూత అందిస్తోంది.

– న్యూస్‌టుడే, చెన్నేకొత్తపల్లి



సహజసిద్ధ రంగుల అద్దకం

టింబక్టు కలెక్టివ్ సంస్థ 2007లో చేనేత శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. మహిళలు, యువతులు తర్ఫీదు పొంది స్వశక్తితో ముందుకు సాగేలా ప్రోత్సహించింది. శిక్షణ పొందిన కొందరు మహిళల కోరిక మేరకు 2011లో భవానీ చేనేత సంఘాన్ని ఏర్పాటు చేశారు. సంప్రదాయ దుస్తుల తయారీ లక్ష్యంగా సభ్యులకు అవసరమైన మెలకువలు నేర్పారు. డిజైన్లపై ఎప్పటికప్పుడు వారికి అవగాహన కల్పిస్తున్నారు సంఘం వ్యవస్థాపకురాలు మనీషాకైరళి. వివిధ పట్టణాలు, నగరాల్లో స్టాళ్లను ఏర్పాటుచేసి తయారు చేసిన వస్త్రాలను సంఘ సభ్యులు విక్రయిస్తున్నారు. సభ్యులే పెట్టుబడి, విక్రయదారులు. ముడిపొందూర్ ఖద్దర్‌ను వినియోగించి ప్రకృతిలో లభించే ఆకులు, వేర్లు, చెట్ల బెరడు తదితర వాటితో సహజసిద్ధంగా దుస్తులు తయారు చేస్తున్నారు.



బాబిన్స్ తయారీ

చిన్నపిల్లలకు ప్రత్యేకం

సాధారణంగా చంటిపిల్లలు దుస్తుల్ని నోట్లో పెట్టుకొంటుంటారు. వాటిల్లోని హానికర రసాయన పదార్థాలతో ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. భవానీ చేనేత సంఘం మహిళలు చంటిపిల్లలకు ఎలాంటి హానికలగని ప్రత్యేకమైన నూలు వస్త్రాలు తయారు చేస్తున్నారు. చీరలు, జాకెట్లు, పలు రకాల చొక్కాలు, తువాళ్లు, దుప్పట్లు, కుర్తాలు, పైజామాలు, చిన్నారుల దుస్తులను కూడా విపణిలోకి తీసుకెళ్తున్నారు. సంఘం సభ్యులే బెంగళూరు, అనంతపురం, హైదరాబాద్ తదితర నగరాల్లో విక్రయిస్తారు. ముడినూలు దిగుమతి నుంచి వస్త్రాలు విక్రయించేదాకా సంఘ సభ్యులే అన్ని పనులు చూసుకొంటారు.



తయారు చేసిన వివిధ రకాల వస్త్రాలు

కుటుంబ పోషణకు ఆసరా

నా అన్నవాళ్ల ఆదరణకు నోచుకోక కుటుంబ పోషణకు ఇబ్బంది పడుతున్న పరిస్థితుల్లో చుట్టుపక్కలవారు ఇచ్చిన సమాచారంతో 2012లో భవానీ చేనేతసంఘంలో చేరాను. చేనేత పనికి అవసరమైన శిక్షణ ఇచ్చారు. ఆత్మస్థైర్యం పెంపొందేలా ప్రోత్సహించారు. ఈ నైపుణ్యంతో నా ఇద్దరు పిల్లలను పోషించుకొని చదివించుకోగలనన్న నమ్మకం ఏర్పడింది. సంఘం ద్వారా నెలకు రూ.నాలుగు వేలు సంపాదిస్తున్నాను.

- నాగమణి, సభ్యురాలు

సొంతంగా నిర్వహిస్తున్నాం



మేము తయారు చేసిన వస్త్రాలను మేమే విక్రయిస్తున్నాం. నూలు నుంచి అమ్మకాల వరకు ఉన్న ఒడిదొడుకులు అవగతమవుతున్నాయి. మధ్యవర్తుల ప్రమేయం లేదు. నెల సంపాదనతో అమ్మని బాగా చూసుకోవడంతోపాటు తమ్ముడిని చదివించగలుగుతున్నాను. కుటుంబ పోషణకు ఇబ్బంది పడుతున్న సమయంలో సంఘంలో చేరడంతో సాంత్వన చేకూరింది.

- సంధ్య, సభ్యురాలు

వినియోగాన్ని పెంచాలి



మన పూర్వీకులు ఎవరికి వారు ఖాదీ వస్త్రాలు తయారు చేసుకొని ధరించేవారు. ప్రస్తుతం అవి మరుగున పడిపోయాయి. సంప్రదాయ వస్త్రాలు ధరిస్తే ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి. ప్రకృతిలో లభించే పదార్థాలతో ఖాదీ వస్త్రాలు మగ్గాలపై తయారుచేసి వాటి వినియోగాన్ని పెంచటమే సంఘం లక్ష్యం. సభ్యులందరికీ ఆర్థికచేయూత దక్కేలా ప్రోత్సహిస్తున్నాం.

- మనీషాకైరళి, భవానీ చేనేత సంఘం వ్యవస్థాపకురాలు

సహజ పదార్థాలతో..

వస్త్రాలు తయారు చేసేందుకు శ్రీకాకుళం జిల్లా పొందూరు నుంచి ముడినూలు తెప్పిస్తారు. దానిని ఉడికించి ఆరబెడతారు. అనంతరం కరక్కాయలను ఉడకబెట్టి అందులో నూలు వేస్తారు. ఇలా చేస్తే నూలు ఆరిన తరువాత ఏ రంగు అద్దినా చక్కగా అతుక్కుంటుంది. అనంతరం స్పటికతో శుభ్రపరుస్తారు. తర్వాత ప్రకృతిలో సహజసిద్ధంగా లభించే చెట్లు, ఆకులు, బెరళ్లు, కాయలు, పండ్లు వంటివాటితో రంగులను తయారు చేసి అద్దుతారు. ఆపై వాటిని ఆరబెట్టి గంజి అద్దుతారు. చివరగా మగ్గంపైకి తీసుకొచ్చి కావాల్సిన వస్త్రాలు రూపొందిస్తారు.



రంగుల కోసం ఉపయోగించే పదార్థాలు

ఆ రైతు చదివింది పదో తరగతి వరకే. ఆ చదువు కూడా అర్థాంతరంగా ఆగిపోయింది. తన లాగా వ్యవసాయాన్ని నమ్ముకోకుండా కుమారులిద్దరినీ.. ఉన్నత చదువులు చదివించాలని భావించారు. తన ఆశయాన్ని పిల్లలకు వివరించారు. అందుకోసం తపించారు. వారు కూడా నాన్న కలను నిజం చేయాలని ప్రణాళికాబద్ధంగా చదివారు. అనుకున్న స్థాయికి చేరుకుని నాన్నకు ప్రేమతో వైద్య పట్టా పుచ్చుకున్నారు. కుమారులిద్దరిలో ఒకరు ఎంబీబీస్ పూర్తిచేసి ప్రస్తుతం పీజీ చదువుతుండగా.. మరొకరు ఇటీవల పశువైద్యకోర్సులో చేరారు.

- న్యూస్‌టుడే, గోరంట్ల

నాన్నకు ప్రేమతో..

● ఆశయం నెరవేర్చిన రైతు బిడ్డలు ● ఒకరు ఎంబీబీఎస్.. మరొకరు బీవీఎస్సీ

పెనుకొండ మండలం మలసముద్రం గ్రామానికి చెందిన రంగప్ప, రామాంజనమ్మ దంపతులది చిన్నకారు రైతు కుటుంబం. వీరికి ఇద్దరు కుమారులు. దశాబ్దాలుగా పుడమితల్లిని నమ్ముకుని జీవిస్తున్నారు. 15 ఏళ్లుగా వరుస కరవుతో సాగు కోసం పెట్టిన పెట్టుబడి దక్కక దంపతులు అల్లాడిపోయారు. వ్యవసాయంతో ఒరిగేది ఉండదని అనుకుని పిల్లలను విద్యావంతులను చేయాలన్న తలంపుతో వారిపై శ్రద్ధపెట్టారు. గ్రామం నుంచి మొదటి వైద్యుడు తన కుమారుడే కావాలని రంగప్ప భావించారు. అతను ఎనిమిదో తరగతి చదువుతున్న సమయంలో తన మనసులోని మాట చెప్పారు. తండ్రి నమ్మకాన్ని ఒమ్ముచేయకుండా ఇద్దరు కుమారులు పట్టుదలతో చదివి నాన్న ఆశయాన్ని నెరవేర్చారు. 'నా కొడుకులు డాక్టర్లని చెప్పుకోవడం గర్వంగా ఉందని' రంగప్ప చెబుతారు.

ఎనిమిదో తరగతిలోనే డాక్టర్ కావాలనుకుని..

రంగప్ప పెద్దకుమారుడు రామాంజనేయులు ఎనిమిదో తరగతి చదువుతున్న సమయంలోనే తండ్రి కోరిక మేరకు డాక్టర్ కావాలనుకున్నారు. గ్రామ సమీపంలోని వానవోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరు, ఏడో తరగతి చదివారు. లేపాక్షిలోని ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలలో సీటురావడంతో ఎనిమిది నుంచి పదో తరగతి వరకు అక్కడే చదివారు. మంచి మార్కులు రావడంతో చైతన్య విద్యాసంస్థవారు ఉచితంగా ఇంటర్మీడియట్ బైపీసీలో అవకాశం కల్పించారు. ఇంటర్ పూర్తవగానే ఎంసెట్ మొదటి ప్రయత్నంలో మెడిసిన్ రాలేదు. ఏడాదిపాటు శిక్షణ తీసుకున్నారు. రెండో ప్రయత్నంలో కడపలోని రిమ్స్ వైద్య కళాశాలలో సీటొచ్చింది. ఎంబీబీఎస్ పూర్తి చేసిన రామాంజనేయులుకు సంతృప్తి కలగలేదు. పీజీ చేయాలని చేసిన ప్రయత్నం ఫలించింది. ఉచిత సీటు రావడంతో ప్రస్తుతం కేరళ రాష్ట్రంలోని కొచ్చిన్‌లో ఆర్థోపెడిక్ (ఎముకలు) విభాగంలో పీజీ చేస్తున్నారు. కోర్సు పూర్తవగానే పేదలకు సేవ చేయాలన్నదే తన ధ్యేయమని ఆయన చెబుతున్నారు. కష్టపడి చదివేవాళ్లకు ఫలితం దక్కుతుందని, ఒక లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా చదివి అనుకున్నది సాధించినట్లు చెప్పారు. వైద్యవృత్తితో మంచి సేవలు చేయవచ్చని అనుకుంటున్నట్లు తెలిపారు.



తల్లిదండ్రులతో రామాంజనేయులు, విజయ్‌కుమార్

మెడిసిన్‌లో సీటు రాక పశువైద్య కోర్సులో చేరి..

విజయ్‌కుమార్ చిన్నప్పటి నుంచి చదువులో రాణిస్తున్నారు. చిత్తూరు జిల్లా సత్యవేడు ఏపీ గురుకుల పాఠశాలలో సీటురావడంతో ఆరు నుంచి పదో తరగతి వరకు అక్కడే చదివారు. ఇంటర్ విజయవాడలోని చైతన్య కళాశాలలో అభ్యసించారు. తొలిసారి ఎంసెట్ రాయగా సీటు రాలేదు. ఏడాదిపాటు ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నీట్‌లో మెడిసిన్ సీటు వస్తుందని ఎంతో ఆశ పడ్డారు. ఎంసెట్‌లో వచ్చిన 2093 ర్యాంకు ఆధారంగా పొద్దుటూరు పశువైద్య కళాశాలలో ఉచితంగా సీటు రావడంతో ప్రస్తుతం అక్కడ మొదటి సంవత్సరం బీవీఎస్సీ చదువుతున్నారు. 'పశువులకు వైద్యసేవలందించడం ద్వారా పరోక్షంగా వ్యవసాయ రంగానికి తోడ్పాడు ఇచ్చినట్లేనని అనుకుంటున్నా. అనుకున్నది సాధించాలన్న తపనతో చదవాలి. సాధారణ రైతు కుటుంబానికి చెందిన మేము వైద్యులు కావడం గొప్ప విషయం' అని విజయ్‌కుమార్ చెబుతున్నాం.

చెట్టుకో తరగతి

❒ పాఠశాల సగం కూల్చివేత

❒ మడకశిరలో రోడ్డు విస్తరణతో విద్యార్థులకు ఇక్కట్లు



గదుల కొరతతో చెట్టుకో తరగతి

బాలికలకు ఒకపూట, బాలురకు మరోపూట తరగతులు కొనసాగుతున్నాయక్కడ. మధ్యాహ్న సమయంలో బాలురు రాగానే బాలికలు ఇళ్లకి వెళ్లిపోతున్నారు. మడకశిరలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలను రహదారి విస్తరణలో కూల్చివేశారు. విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాత్కాలికంగా బాలుర ఉన్నత పాఠశాలలో తరగతులు నిర్వహిస్తున్నారు. ఇక్కడా సరైన గదులు లేకపోవడంతో ఐదు తరగతులను ఆరుబయటే చెట్టుకో తరగతి చొప్పున నిర్వహిస్తున్నామని ఉపాధ్యాయులు చెబుతున్నారు. గదులకొరతతో ఒకపూట తరగతులు బోధిస్తున్నామని తెలిపారు. ఉదయం 7.30 నుంచి మధ్యాహ్నం 12.45 వరకు బాలికలకు, ఒంటి గంట నుంచి సాయంత్రం వరకు బాలురకు తరగతులు కేటాయించినట్లు తెలిపారు. ఉదయమే గ్రామాల నుంచి రావాలంటే బాలికలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. తరగతి గదులను వంతులవారీగా ఉదయం బాలికలకు, మధ్యాహ్నం నుంచి బాలురకు ఉపయోగించినా సరిపోక ఆరుబయటే నిర్వహిస్తున్నామని చెప్పారు.

అంతా గందరగోళం...

పదోతరగతి పరీక్షల తేదీలు ప్రకటించడంతో అంతా గందరగోళంగా ఉందని, విద్యార్థులకు అవస్థ తప్పటంలేదని, రాకపోకలకు ఈ ప్రాంతం అనువుగాలేదని ఉపాధ్యాయులు అంటున్నారు. బాలుర పాఠశాల, జూనియర్ కళాశాల కావడంతో బాలికలు మరుగుదొడ్లు లేక తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. నామమాత్రంగానైనా ఇక్కడ వసతి లేకపోవడంతో ఎవరికీ చెప్పుకోలేక నరకయాతన అనుభవిస్తున్నట్లు విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 320మందికిపైగా విద్యార్థినులు ఉన్న పాఠశాలను విస్తరణ పేరుతో కూల్చివేసి ఇక్కడికి మార్చడంతో కనీసం తాగునీరు కూడా లేక అల్లాడిపోతున్నామని అంటున్నారు. పదోతరగతి పరీక్షలు ముగిసేవరకు ఓపికపట్టాలని విజ్ఞప్తిచేసినా పట్టించుకోకుండా సగం పాఠశాలను కూల్చివేశారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సౌకర్యాలు మెరుగుపర్చాల్సిందిగా కోరుతున్నారు.

- ఈనాడు, హిందూపురం



సగం వరకు కూల్చివేసిన బాలికల ఉన్నత పాఠశాల

శభాష్...చిన్నారులు

వివిధ అంశాల్లో రాణిస్తున్న సాంఘిక సంక్షేమ విద్యార్థినులు

అందుబాటులో ఉన్న అవకాశాలను అనుకూలంగా మలచుకొని విభిన్న రంగాల్లో ప్రతిభ చాటుతున్నారు ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థినులు. ఒకరు సహ విద్యార్థులకే పాఠాలు బోధించే స్థాయికి చేరుకోగా, మరొకరు డిగ్రీ, పీజీ విద్యార్థుల మధ్య అదరకబెదరక నాయకత్వ లక్షణాలపై నిర్వహించిన పోటీలో విజయం అందుకుంది. మరో విద్యార్థిని పరుగుపందెంలో దూసుకెళ్లింది. మరికొందరు వాలీబాల్ పోటీల్లో రాణిస్తూ మిగిలినవారికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

– న్యూస్‌టుడే, హిందూపురం అర్బన్

సమకాలీన అంశాలపై పట్టు

ముద్దలచెరువుకు చెందిన టి.స్వాతి ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఆంగ్లమాధ్యమంలో బైపీసీ ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. మొదటి సంవత్సరంలో 440 మార్కులకు 425 మార్కులు సాధించి కళాశాల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. జాతీయసేవా పథకం కింద గతనెల చివరివారంలో శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో నాయకత్వ లక్షణాలపై నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో డిగ్రీ, పీజీ విద్యార్థులతో కలిసి పాల్గొంది. ఈ పోటీల్లో ఇంటర్మీడియట్ నుంచి ఈ విద్యార్థిని మాత్రమే పాల్గొంది. నిర్వాహకులు అడిగిన 20 ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి ఆకట్టుకుని, జిల్లా స్థాయిలో మొదటిస్థానంలో నిలిచింది. పాఠ్య పుస్తకాలకు తోడు సమకాలీన అంశాలు, వ్యక్తిత్వ వికాస నిపుణుల పుస్తకాలు చదవటంతో పట్టు సాధించినట్లు స్వాతి వివరించింది. కార్డియాలజిస్టుగా రాణించి పేదలకు వైద్యం అందించాలన్నదే తన సంకల్పమని చెబుతోంది.



టి.స్వాతి, ద్వితీయ బైపీసీ

పరుగులో ప్రథమం



సంధ్య, 8వ తరగతి

కర్నూలు జిల్లాలోని లక్ష్మీపురంలో గత ఏడాది అక్టోబరులో ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల జోనల్‌స్థాయి పరుగు పందెం పోటీలు జరిగాయి. హిందూపురంలోని పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సంధ్య 200 మీటర్ల పరుగు పందెంలో మొటిస్థానంలో నిలిచింది. గత నెల గుంటూరులోని ఆర్‌కేపురంలో జరిగిన రాష్ట్రస్థాయి పరుగుపోటీల్లో మూడో స్థానంలో నిలిచింది. కిందటేడాది చిత్తూరు జిల్లా రామకుప్పంలో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో రన్నర్‌గా నిలిచింది. ఐపీఎస్ అధికారిగా ఎంపికై సమాజానికి సేవలు అందించాలన్నదే తన ఆశయమంటోంది.



వాలీబాల్ పోటీలో రాణించిన విద్యార్థినులు

ఆ..ఆరుగురు

ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఆంగ్ల మాధ్యమం బైపీసీ, ఎంపీసీ చదువుతున్న పవిత్ర, వినూత్న, ఎం.లలిత, కె.అనిత, బి.జయభారతి, టి.రేణుక క్రీడల్లో రాణిస్తున్నారు. జోనల్‌స్థాయిలో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో రన్నర్స్‌గా నిలిచారు. కర్నూలు జిల్లాలో 36 కళాశాలలకు చెందిన విద్యార్థులు పోటీల్లో పాల్గొనగా వాలీబాల్‌లో ఈ విద్యార్థులు సత్తాచాటారు. రెండో స్థానాన్ని దక్కించుకున్నారు. రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో రాణించాలనే సంకల్పంతో ప్రస్తుతం కళాశాలలో ప్రత్యేక శిక్షణ పొందుతున్నారు.

'మన టీవీ'లో బోధన

మేఘన ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది. ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలను చక్కగా విని తనకున్న పరిజ్ఞానంతో భౌతికశాస్త్రంలో పట్టుసాధిస్తూ వస్తోంది. ప్రభుత్వం నిర్వహించే 'మన టీవీ'లో అవకాశం దక్కించుకుంది. భౌతికశాస్త్రంలోని 'ఎలక్ట్రికల్ కండెక్టవిటీ ఆఫ్ లిక్విడ్' అనే అంశంపై ఆంగ్లంలో బోధించేందుకు ఎంపికైంది. 45 నిమిషాల పాటు ఈ అంశాన్ని ప్రత్యక్షప్రసారంలో ఆంగ్లంలో విద్యార్థులకు వివరించింది. ద్రవపదార్థాల్లో విద్యుత్తు ఎలా అందుతుందనే విషయాన్ని విశ్లేషణాత్మకంగా వివరించి అబ్బురపరచింది. రాష్ట్రంలోని 183 పాఠశాలల నుంచి జిల్లా స్థాయిలో 13మంది, జోనల్‌స్థాయిలో 6 మంది, రాష్ట్రస్థాయిలో ముగ్గురు విద్యార్థులు ఎంపికైతే అందులో మేఘన ఒకరు. ఈ పోటీలకు ఎంపికైన వెంటనే రెండు వారాలపాటు బోధనపై సాధన చేసింది. తరగతి గదిలో సహ విద్యార్థులకు భౌతికశాస్త్ర పాఠ్యాంశాలు అర్థమయ్యేలా బోధించి గురువుగా రాణిస్తోంది.



పాఠం బోధిస్తున్న మేఘన

హాయ్! బుజ్జీ!!







ఈ పిట్టలు అపార్టుమెంట్లు కట్టేస్తాయ్!

పక్షి గూళ్లు చూసే ఉంటారు... ఏ చూరుకో చెట్లపైనో కనిపిస్తుంటాయి... గుప్పెడంతే ఉంటాయా గూళ్లు... అయితే ఓ రకమైన పక్షులున్నాయి... అవి ఏకంగా అపార్టుమెంట్లు కట్టేస్తాయి... ఆశ్చర్యపరిచే ఆ సంగతులేంటో చదివేయండి మరి!

ఓ పది, ఇరవై కుటుంబాలతో మనం అపార్టుమెంట్లు కట్టుకుంటాం. ఒకే పెద్ద భవంతిలో వాటాల్ని పంచుకుంటాం. గదులు కేటాయించుకుంటాం. ఇలా చేసేది మనమేనా? సోషల్ వీవర్ పక్షులూ చేసేస్తాయి. అయితే అపార్టుమెంట్లు అనగానే మనలా ఇసుక, సిమెంటుతో కట్టినవి కాదండోయ్... చెట్లపైన చిన్న చిన్న కర్రలు... గడ్డి ఆకులు వంటి వాటితోనే. అయితే మిగతా పక్షి గూళ్లలా ఇవి చిన్నగా ఉండవు. భారీ పరిమాణంలో ఉంటాయి. లోపల అంతరాలు అంతరాలుగా వందల సంఖ్యలో గదులుంటాయి. ఒక్కమాటలో చెప్పాలంటే బోలెడు పక్షులు కలిసి ఒకే పేద్ద పక్షి గూడుని నిర్మించుకుంటాయన్నమాట.

■ ఈ గూళ్ల కొలతలు వింటే అయ్య బాబోయ్ అనేస్తారు. ఇరవై అడుగుల వెడల్పు, పది అడుగుల ఎత్తు, వెయ్యి కిలోల బరువుతో ఉంటాయివి. 100 జంటల పక్షులుండేంత పరిమాణం ఈ గూళ్లది.



“ ■ ఆశ్చర్య పరిచే సంగతి తెలుసా? చెట్లు, విద్యుత్తు స్తంభాలపై కట్టుకునే ఈ గూళ్లు గాలి వానకో, వాన నీటికో అంత సులువుగా కూలిపోవట. ఏకంగా ఏళ్లకు ఏళ్లు దృఢంగా స్థిరంగా ఉంటాయట. ”

ఈ గూళ్లతో ఏకంగా చెట్టే పడిపోగలదు.

■ అద్భుతమైన ఈ గూటికి... ఎండిపోయిన చెట్ల కొమ్మలే సిమెంట్. మనం ఇంటిని అలంకరించుకున్నట్టే ఈ పక్షులు కూడా గూటి లోపల నిర్మాణానికి గడ్డి, దూది, ఆకులు, ఈకల్ని వాడేస్తాయి. పది అంగుళాల పొడవుతో మూడు అంగుళాల వెడల్పుతో ద్వారమూ నిర్మించుకుంటాయి. వీటికి ఎంత తెలివంటే... పాముల్లాంటి శత్రువులు లోపలికి చొరబడకుండా ముళ్లతో ప్రత్యేకఏర్పాటు చేసుకుంటాయి.


■ అంతేకాదూ... ఈ గూళ్ల మధ్యలో హాలు లాంటి విశాలమైన గది దాని చుట్టూ బోలెడు బుల్లి గదులు ఉంటాయి. వీటి ప్రత్యేకతలు ఏమిటంటే... గూడు మధ్యలోని పెద్ద గది ఉష్ణాన్ని నిలిపి ఉంచుకుంటూ రాత్రుల్లో వెచ్చగా ఉంటుంది. పగటిపూట బయట వాతవరణ ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుందిగా... దానికి తగ్గట్టు చుట్టూ ఉన్న గదులు పగటిపూట 7 నుంచి 8 డిగ్రీల సెల్సియస్‌తో చల్లగా ఉంటాయట. ఏమైనా భలే ఏర్పాటులెండి.

■ వీటిని చూస్తే మనకే కాదూ ఇతర జాతి పక్షులకూ ముచ్చటేస్తుందేమో... అందుకే పిగ్మీ ఫాల్కన్, రెడ్ హెడ్డెడ్ ఫించెస్ వంటి పక్షులూ ఈ గూళ్లను ఎంచక్కా వాడేసుకుంటాయి.

■ ఐదున్నర అంగుళాల పొడవు, 26 నుంచి 32 గ్రాముల బరువుండే ఈ పక్షుల చిరునామా ఆఫ్రికా.

■ ఈ చిట్టిపొట్టి పిట్టలు... కీటకాలు, పురుగులు, విత్తనాల్లాంటివి తిని పొట్ట నింపుకొంటాయి. ఇవి నీటిని తాగవట. పదార్థాల నుంచే అవసరమయ్యే తేమను గ్రహిస్తాయట.

అంకెల్లో బొమ్మ



ఆణిముత్యం


మౌనంగా ఉండటం అంటే మనం ఇంకో మార్గం ద్వారా మన వాదనను కొనసాగించడమే

– చేగువేరా

నేర్చుకుందాం!

Lose = కోల్పోవడం
Loose = వదులుగా ఉన్న

దారేది?




బావిలో నీరు వేడిగా ఉంటుందేం?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: **బావిలో నీరు చలికాలంలో వేడిగా, వేసవి కాలంలో చల్లగా ఎందుకుంటుంది?**


జవాబు: నీటికున్న ఉష్ణ వాహకత్వ లక్షణం వల్ల ఈ తేడా వస్తుంది. నీటి ఉష్ణవాహకత చాలా తక్కువ. వేసవికాలంలో పగలు చాలా వేడిగా ఉంటుంది. అయినా ఆ వేడిని నీరు గ్రహించి వేడిగా కావడానికి సాయంత్రం వరకూ పడుతుంది. అందుకే వేసవి కాలంలో పగలు బావి నీళ్లు చల్లగా ఉంటాయి. రాత్రి పూట కాస్త వెచ్చగా అనిపిస్తాయి. అదే విధంగా చలికాలంలో పగటిపూట ఉన్న చల్లదనాన్ని మెల్లగా పొందుతాయి. కానీ పగటి పూట ఉన్న ఎంతోకొంత ఎండ వల్ల వచ్చిన వేడిని గ్రహించడానికి సాయంత్రం వరకూ పడుతుంది. ఆ వేడి మరుసటి రోజు పగటి పూట వరకూ అంతో ఇంతో ఉంటుంది. చలి కాలంలో రాత్రి పూట బయట ఉన్న చలి వల్ల, బావి నీటికున్న అధమ ఉష్ణ వాహకత్వం వల్ల తన దగ్గరున్న వేడిని అంత తొందరగా కోల్పోదు. అందువల్ల పగటి పూట బావి నీరు కొంత వెచ్చగా అనిపిస్తుంది. ఒక్కోసారి మనం బయట ఉన్న లోహ పదార్థాల్ని తాకి, బావిలో నీటిని తాకితే అవి వెచ్చగా, లోహపు వస్తువులు చల్లగా అనిపిస్తాయి. అందుకు కారణం లోహపు వస్తువు వేడిగా ఉందని, బావిలో నీరు చల్లగా ఉందని భావించకూడదు. మన శరీరం నుంచి వేడిని స్వీకరించేతత్వం లోహపు వస్తువులకు ఎక్కువగా ఉండటం వల్ల అవి చల్లగా, నీటికి ఆ తత్వం తక్కువగా ఉండటం వల్ల సాధారణంగా అలా అనిపిస్తాయి.



- ప్రొ॥ ఎ.రామచంద్రయ్య, నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

సబ్జెక్ట్ ల్యాబ్ ఇంగ్లిష్


ఆంగ్ల అచ్చులైన **a, e, i, o, u** లను బొమ్మల ఆధారంగా సరైన చోట నింపితే పదాలు అర్థవంతమవుతాయి.



స్కూల్ సవాల్

జర్మనీ రాజధాని?

1. మన దేశంలో ‘సిటీ ఆఫ్ సెవెన్ ఐలాండ్స్’ అని ఏ నగరాన్ని పిలుస్తారు?
2. ‘రాజతరంగిణి’ రాసిందెవరు?
3. జర్మనీ రాజధాని ఏది?



దారిశెట్టి సాన్వి, కృష్ణవేణి పాఠశాల, సిర్పూర్ కాగజ్‌నగర్

సబ్జెక్ట్ ల్యాబ్ - జవాబులు: 1-A 2-I 3-O 4-E 5-E 6-A 7-U 8-I

జవాబులు: స్కూల్ సవాల్: 1. ముంబయి 2. కల్హణుడు 3. బెర్లిన్



మంత్రి సునీతకు మొక్కను బహూకరిస్తున్న అధికారులు



గృహనిర్మాణశాఖ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న మంత్రి కాలవ తదితరులు



చీఫ్ విప్ పల్లె రఘునాథరెడ్డి దంపతులకు సత్కారం

రెండంకెలవృద్ధే లక్ష్యం

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న జేసీ రమామణి

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. సోమవారం మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారుల కార్యాలయాలు, నివాసాలు కిక్కిరిశాయి. నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ఉద్యోగులంతా పూల బొకేలు, పండ్లతో ఉదయాన్నే బారులు తీరారు. మంత్రులు పరిటాల సునీత, కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కలెక్టర్ వీరపాండియన్, జేసీ రమామణి, ఇతర జిల్లా అధికారులకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఉదయం 9.30 గంటలకు కలెక్టర్ నివాసానికి జేసీ రమామణి, రెండో జేసీ సయ్యద్‌ఖాజా, డీఆర్వో రఘునాథ్ చేరుకున్నారు. తొలుత కలెక్టర్ వీరపాండియన్ కేక్ కోశారు. అనంతరం పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఏడాది జిల్లా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్రభుత్వ ప్రణాళికలో భాగంగా రెండంకెలవృద్ధి సాధించేందుకు కృషి చేయాలని మంత్రులు, అధికారులు ఆకాంక్షించారు.



ఎస్పీ వసతి గృహంలో చిన్నారులతో కలిసి వేడుక జరుపుకొంటున్న ఎస్పీ



మండలి చీఫ్‌విప్ పయ్యావుల కేశవ్‌ను సత్కరిస్తూ..




జడ్పీ ఛైర్మన్‌ను సత్కరిస్తున్న జేడీ శ్రీరామమూర్తి



కేకు కోస్తున్న ఆర్డీటీ ఈడీ అన్నేఫెర్రర్

అక్రమాలపై ఉక్కుపాదం

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: నూతన సంవత్సరంలో అక్రమ ఖనిజ రవాణా, శాఖాపరమైన అక్రమాలపై మరింత నిఘా ఉంచుతామని విజిలెన్సు, నిఘా విభాగం ప్రాంతీయ అధికారి అనిల్‌బాబు తెలిపారు. 2017లో విజిలెన్సు విభాగం సాధించిన ప్రగతి నివేదికను ఆయన సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. జిల్లాలో వాణిజ్య పన్నుల విభాగంలో రూ.90.28 కోట్ల పన్నుల ఎగవేతను గుర్తించామన్నారు. ఇందులో రూ.26.88 కోట్లు వసూలు చేపట్టగా రూ.6.81 కోట్లు ప్రభుత్వ ఖాతాకు జమైందన్నారు. అభివృద్ధి పన్నుల విభాగంలో రూ.70.48 కోట్లు ఎగవేతకు గురైనట్లు గుర్తించామన్నారు. అందులో రూ.124.10 కోట్ల వసూలుకు నోటీసులు జారీ చేయగా, రూ.18.11 కోట్లు ప్రభుత్వ ఖాతాకు జమ అయినట్లు చెప్పారు. సహజ వనరుల విభాగంలో (అక్రమ ఖనిజ రవాణా) రూ.8.14 కోట్లు వాణిజ్య పన్నుల ఎగవేతకు గురైనట్లు గుర్తించామన్నారు. ఇందులో రూ.3.99 కోట్లు ప్రభుత్వ ఖాతాకు జమ చేసినట్లు పేర్కొన్నారు. 2017లో రూ.168.90 కోట్ల పన్నుల ఎగవేతను గుర్తించగా.. రూ.28.92 కోట్లు ప్రభుత్వ ఖాతాకు జమ చేశారన్నారు.



విజిలెన్సు అధికారి అనిల్‌బాబు

దాడులు.. తనిఖీలు

జిల్లాలో గతేడాది 594 వాహనాలను తనిఖీ చేసి అక్రమ రవాణాను గుర్తించాం. వీటి నుంచి రూ.3.82 కోట్లు వాణిజ్య పన్నులు, జరిమానాలు విధించినట్లు ఆయన చెప్పారు. గ్రానైట్ ఇతర ఖనిజాలు అక్రమ రవాణా చేస్తున్న 241 వాహనాలను గుర్తించి పన్నుల రూపంలో రూ.90 లక్షలు ప్రభుత్వానికి కట్టించామన్నారు. వాహనాల తనిఖీల్లో రూ.4.72 కోట్లు ప్రభుత్వ ఖాతాకు జమ చేశారన్నారు. నిత్యావసర వస్తువుల విభాగంలో 79 తనిఖీలు నిర్వహించినట్లు చెప్పారు. చౌకధరల దుకాణాలపై 45, మండల స్టాక్ పాయింట్లపై 11, మిల్లులపై 23 దాడులు చేశామన్నారు. నిత్యావసర వస్తువుల చట్టం కింద 63 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. రూ.1.17 కోట్ల విలువైన నిత్యావసర వస్తువులను సీజ్ చేసినట్లు వివరించారు.

విచారణలు

దాడులతో పాటు ప్రభుత్వ శాఖల్లో అవినీతి అక్రమాలపై కూడా విచారణలు సాగుతున్నాయన్నారు. 2017లో 8 అంశాలపై విచారణలు చేశామన్నారు. వర్షాధార పంటల సాగు వ్యవస్థపై విచారణ చేపట్టి పథకాన్ని మరింత పటిష్టం చేయాలని నివేదికను ప్రభుత్వానికి పంపినట్లు గుర్తు చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహార పంపిణీ, మన విత్తన కేంద్రాల్లో విత్తనాల సేకరణలో ఎన్జీవోల అక్రమాలపై సుదీర్ఘంగా విచారణలు నిర్వహించి, ప్రభుత్వానికి నివేదిక పంపామన్నారు. అటవీశాఖ పరిధిలో చేపట్టిన నీటి నిల్వ పనులపై విచారణ సాగుతుందన్నారు. తాడిపత్రి రైలు వంతెన, జల వనరుల శాఖలో నిర్మాణాలు, పాఠశాలల్లో భవనాల నిర్మాణాలు, లిఫ్టు ఇరిగేషన్ పథకాలపై విచారణ చేపట్టామన్నారు. కేజీబీవీల్లో అక్రమాలపై విచారణ నివేదికను మరో రెండు నెలల్లో ప్రభుత్వానికి పంపుతామన్నారు. వచ్చే ఏడాదిలో కల్తీ ఆహార పదార్థాలపై దాడులు ముమ్మరం చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీఐలు రెడ్డప్ప, శ్రీనివాసులు, అధికారులు విజయ్, ఈశ్వరయ్య, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.



బ్రాస్‌బ్యాండుతో విద్యార్థులు

సాయీ..నీ మార్గమేనోయి..

పుట్టపర్తి, న్యూస్‌టుడే: నూతన సంవత్సర పర్వదిన శోభతో ప్రశాంతినిలయం పులకించిపోయింది. సోమవారం సాయికుల్వంత్ మందిరంలో సత్యసాయి మహాసమాధిని పరిమళ భరిత, పలురంగుల పుష్పాలతో శోభాయమానంగా తీర్చిదిద్ది సత్యసాయికి పుష్ప నీరాజనం సమర్పించారు. దేశ, విదేశీభక్తులు వందలాది మంది మహాసమాధిని దర్శించుకున్నారు. ఉదయం ప్రశాంతి నిలయంలో భక్తులు సుప్రభాతం, నగర సంకీర్తన నిర్వహించారు. సాయికుల్వంత్ మందిరంలో సాయి పూర్వ విద్యార్థులు సత్యసాయి అవతార విశేషాలను మేళవిస్తూ, ఆయన నడియాడిన నేల, హితోక్తులు, బోధనలను మననం చేసుకున్నారు. విద్యార్థులు నూతన సంవత్సర వేడుకలకు బ్రాస్‌బ్యాండ్‌తో స్వాగతం పలుకుతూ.. 108 అష్టోత్తర శతనామావళిని పఠించారు. సత్యసాయి పూర్వవిద్యార్థి సురేష్‌కృష్ణ సత్యసాయితో తన అనుబంధాన్ని భక్తులతో పంచుకున్నారు. వియ్ లవ్ యూ సాయి.. నీ మార్గంలో మేం పయనిస్తాం అంటూ విద్యార్థులు సంయుక్తంగా భక్తి గీతాలను ఆలపించారు. వేలాది మంది భక్తులు సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. సాయి నామస్మరణతో మందిరం పులకించిపోయింది. సందర్శకులతో పుట్టపర్తి కిటకిటలాడింది.

చౌకలో గృహ రుణాలు

అనంతపురం (అరవిందనగర్) న్యూస్‌టుడే: ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో ఈనెల నుంచి ఫిబ్రవరి 28 వరకు గృహ రుణమేళా నిర్వహిస్తున్నామని రీజనల్ మేనేజర్ జయసింహారెడ్డి తెలిపారు. బ్యాంకు కార్యాలయంలో సోమవారం ఆర్ఎం గృహ రుణ మేళా వివరాలు వివరించారు. కొత్తగా ఇల్లు కట్టుకోవడానికి, మరమ్మతులకు రుణం మంజూరు చేస్తామన్నారు. గృహ రుణంపై అన్ని ఛార్జీల మినహాయింపు ఉందన్నారు. రూ.50 లక్షలు ఆపై రుణానికి 8.45 శాతం మాత్రమే వడ్డీ వసూలు చేస్తామన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద రూ.2.67 లక్షల వరకు వడ్డీ రాయితీ పథకం కింద రుణం అందజేస్తామన్నారు. సీనియర్ మేనేజర్లు కామేశ్వరరావు, శంకరనారాయణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఖాతాదారులకు సూచించారు.

3న ఐటీఐలో ఉద్యోగమేళా

అనంతపురం విద్య,న్యూస్‌టుడే: ఈనెల 3న అనంతపురం ప్రభుత్వ బాలుర ఐటీఐలో ఉద్యోగమేళా ఉంటుందని ప్రధానాచార్యులు ప్రసాదరావు తెలిపారు. బెంగళూరుకు చెందిన ప్రముఖ కంపెనీలో టెక్నీషియన్లుగా అవకాశం కల్పిస్తారు. ఐటీఐలో ఫిట్టర్, టర్నర్, మెషినిస్ట్ ఉత్తీర్ణులైన వారు అర్హులు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు బయోడేటా, సర్టిఫికెట్లుతో 3న ఉదయం 10గంటలకు హాజరు కావాలన్నారు.

జన్మభూమి సభల్లో పాల్గొనండి

అనంతపురం(విద్యుత్తు),న్యూస్‌టుడే : ఈ నెల 2 నుంచి ప్రారంభిస్తున్న జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో విద్యుత్తు ఏఈలు పాల్గొనాలని ఎస్పీడీసీఎల్ సీఎండీ ఎం.ఎం.నాయక్ సూచించారు. సోమవారం సీఎండీ అనంతపురం సర్కిల్‌లో పనిచేస్తున్న ఎస్ఈ వరకుమార్, డీఈలు నారాయణనాయక్, శ్రీనివాసులు, చంద్రమోహన్, నాగేంద్రకుమార్, శేషగిరిరావుతో పాటు ఏడీఈలతో వీక్షణ సమావేశం నిర్వహించారు. మండల కేంద్రాల్లోని సెక్షన్ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఏఈలు జన్మభూమి సభల్లో పాల్గొని ప్రజలు విద్యుత్తు సమస్యలపై ఇచ్చే ఫిర్యాదులను తీసుకోవాలన్నారు. వాటిని పరిశీలించి నిబంధనల ప్రకారం సత్వరం పరిష్కరించాలని తెలిపారు. మీకోసం కార్యక్రమంలో విద్యుత్తు సమస్యల పరిష్కారం గురించి ఆరాతీశారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: మంగళవారం గోంగూర దానంచేస్తే ఆర్థిక విషయాలు అనుకూలిస్తాయా?, వాస్తుదోషాలు ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: అమ్మో! ఒకటో తారీఖు (శ్రీకాంత్, రాశి).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'బెండకాయ కొబ్బరి వేపుడు', మీ చేతి వంట 'మలైకోఫ్తా కర్రీ', 'ఆలూకార్న్ సూప్', జస్ట్ ఎ మినిట్ 'గుమ్మడి పరోటా' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ: (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు(విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: జబర్దస్త్ (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్) 06-30: తేనె మనసులు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: సైసై సయ్యారే: దర్శకేంద్రుడి పాటల సందడి..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00	జబర్దస్త్ రిమిక్స్
01:00	అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15	పిట్టగోడ రిపీట్
01:30	పటాస్ రిపీట్
02:00	అల్లరే అల్లరి రిపీట్
02:30	సరదాగా కాసేపు
03:00	తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30	పోవే..పోరా రిపీట్

సాయంత్రం

04:30	నా షో నా ఇష్టం రిపీట్
05:00	జిల్ జిల్ జిగా
06:00	అమృతం రిపీట్
06:30	ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి 07:30	తారక్ మామా అయ్యోరామ
08:00	అల్లరే అల్లరి
08:30	సరదాగా కాసేపు
09:00	పటాస్
09:30	మహాతల్లి
09:45	ఫ్రూట్స్
10:00	నా షో నా ఇష్టం రిపీట్
11:00	పటాస్ రిపీట్
11:30	ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస: సాఫ్ట్ స్కిల్స్ ఎవరికి ఎంత అవసరం - పార్ట్ 1 (ఉ.6:00, రా.11:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.6:00, రా.10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)
- ★ అమృతం: వండర్ వెజిటబుల్స్ (ఉ.8:00, మ.12:30, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ.1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: మహిళల్లో గుండె జబ్బులా? ఎలా అడ్డుకుందాం? (ఉ.9:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: స్త్రీలలో మూత్రనాళ సమస్యలా? ఎటువంటి జాగ్రత్తలు అవసరం? (మ.2:00, రా.7:00)
- ★ అంతరంగం: కొత్త సంవత్సరంలో తీసుకునే సంకల్పాలను..మీరు మధ్యలోనే వదిలేయకుండా ఉండాలంటే ఏంచేయాలి? (ఉ.10:00)
- ★ అంతరంగం: మీ పిల్లల ఫోన్లను చెక్ చేయాలనుకుంటున్నారా? మరి వారిని ఎలా మ్యానేజ్ చేయాలి? (మ.2:30, రా.9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. నూతన సంవత్సరం - ఆరోగ్య సంకల్పాలు, 2. పూర్ణాయుషుకు పోషకాహారం, 3. లాలాజలం..ఓ దివ్యౌషధం (ఉ.10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. రక్తంలో పూడికలు ఏర్పడడానికి కారణాలు, 2. మనం హోటళ్లో తినగా మిగిలిన ఆహారాన్ని ప్యాక్ చేసి ఇంటికి తీసుకొని వెళ్లడం మంచిదేనా?, 3. శరీరంలో వాపుల వెనుక దాగున్న వాస్తవాలు (మ.3:00, రా.9:00)
- ★ డా. ఈటీవి: గుండె ఆరోగ్యం (ఉ.11:00)
- ★ డా. ఈటీవి: చర్మ సంరక్షణ (ఉ.11:15)
- ★ డా. ఈటీవి: మధుమేహం (మ.3:30, రా.7:30)
- ★ డా. ఈటీవి: ENT (మ.3:45, రా.7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్ 7-00: సన్‌రైజ్ సినిమా: దొంగపెళ్ళి (శోభన్‌బాబు, విజయశాంతి) 10-00: మార్నింగ్ షో: బాలమిత్రుల కథ (మాస్టర్‌దేవానంద్, మాస్టర్ సురేంద్ర) మధ్యాహ్నం: 1-00: మాటీనీ: ఘటోత్కచుడు (ఆలీ, రోజా) సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో : హృదయం (మురళి, హీరా) రాత్రి: 7-00: ఫస్ట్‌షో: బాగ్దాద్ గజదొంగ (ఎన్టీఆర్, జయలలిత) 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోడిగుడ్డు శెనగల ఛాట్ & గోధుమగడ్డి బాదం పాన్‌కేక్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (పంజాబీ క్యూసైన్) - చోలే ఆలూ ఔర్ గోబీ కా టిక్కీ ఛాట్, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - కర్డ్ అండ్ ఓట్స్ సెరియల్, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - స్పినాచ్ ఎగ్ పొంగణాలు, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - మటన్ దమ్ బిర్యానీ & కార్జం వేపుడు, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - అవలక్కి ఎర్రియప్ప, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - అరవి కబాబ్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - గుమ్మడికాయ హల్వా, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - గుమ్మడికాయ గింజలతో సూప్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పారిస్ క్యూసైన్) - పార్చ్ ఫ్రైడ్ చికెన్ & చికెన్ కర్రీ విత్ పొటాటోస్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఇండియన్ కేక్, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ - స్టఫ్డ్ ఎగ్ విత్ చికెన్ & చాక్లెట్ ఎక్లైర్స్, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - పెరుగు మర్చీ మటన్ బిర్యానీ & కాజు మటన్ ఫ్రై, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - ఉల్లి పునుగులు, మ.2.45, రా.10.30: ఎట్‌హోమ్ - మ్యాంగో స్క్వాష్ & క్లాసీ రంచ్ డ్రెస్సింగ్, మ.3.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ లక్ష్మీనారాయణ దేవాలయం, మధురవాడ, విశాఖపట్నం, 5-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ గోదారంగనాథస్వామి ఆలయం, ఎదులాబాద్, మేడ్చల్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ఈటీవీ న్యూస్, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 02-01-2018

SVBC — **ఉదయం:** 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం నిత్యపూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (అష్టాదళ పాదపద్మారాధన సేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - ఆంజనేయ స్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారికల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ +ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:**12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 భగవద్గీత - బాలవికాసం, 03-30 అద్భుత ఆలయాలు - మురుడేశ్వర్ (రిపీట్), **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 విలువలు - విజ్ఞానం, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు - భక్తిచైతన్యం, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - గుహ్య అగస్త్యేశ్వరస్వామి ఆలయం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాలకృష్ణమాచార్యులు.

భక్తి TV — **ఉదయం:** 06-00 శ్రీ లలితాసహస్రం, 06-30 హనుమాన్ చాలీసా, 07-00 అర్చన, 07-30 శ్రీ కనకధారాస్తోత్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 ఆరుద్ర దర్శనం (లైవ్), 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీ కనకధారాస్తోత్రం, 05-30 హనుమాన్ చాలీసా, 06-00 శ్రీ లలితాసహస్రం, **రాత్రి:** 07-00 భక్తి విశేషాలు, 07-30 అమృత కలశం 08-00 ఆరుద్ర దర్శన మహోత్సవం 08-30 శ్రీమద్భగవద్గీత, 09-00 దుర్గాసప్తశతి 09-30 మహా భారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తి విశేషాలు, 11-00 గోదామృతం.

జీ తెలుగు — **ఉదయం:** 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: చందమామ, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 రారండోయ్ వేడుకచేద్దాం, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 కళ్యాణ వైభోగం రిపీట్, **సాయంత్రం:** 04-00 డ్రామా జూనియర్స్ రిపీట్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 ఎవరే నువ్వు మోహిని 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్).

మా — **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: పోకిరి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లి కూతురు, 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: లీడర్, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 స్టార్ మా పరివార్ అవార్డ్స్.

GEMINI — **ఉదయం:** 06-00 టెలీషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: నేనున్నాను, 11-30 నాగిని 2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 షిరిడి సాయి, 03-00 సినిమా: శంభో శివ శంభో, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 జూలకటక, 10-30 సినిమా: మిస్టర్ ఫర్‌ఫెక్ట్.

HBO — ఉదయం: 06-00 స్నిచ్, 07-54 రాక్ ఆఫ్ ఏజెస్, 09-53 టీనేజ్ మ్యుటెంట్ నింజా టర్‌టిల్స్: ఔట్ ఆఫ్ ది షాడోస్, 11-52 300: రైజ్ ఆఫ్ యాన్ అంపైర్, మధ్యాహ్నం: 01-24 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్‌మ్యాన్: డాన్ ఆఫ్ జస్టిస్.

గులాబి పురుగును ముందే నివారించాలి

పత్తి పైరును ఆశించి తీవ్ర నష్టం కలిస్తున్న గులాబి రంగు పురుగు నివారణకు పైరు లేతదశ నుంచే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా చేజర్ల వ్యవసాయాధికారి శ్రీదేవి సూచించారు. బీటీ పత్తి రకాల సాగుతో కాయ తొలిచే పురుగులు తగ్గుముఖం పట్టినా, ఇటీవల గులాబి రంగు పురుగు, శనగపచ్చ పురుగు, పోగాకు లద్దె పురుగు ప్రస్తుతం అక్కడక్కడా కనిపిస్తున్నాయి. వీటి నివారణకు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గులాబి రంగు పురుగులు పంట చివరి దశలో గూడ, పూత, కాయలకు నష్టం కలుగజేస్తాయి.

★ గులాబి రంగు పురుగు నాలుగు దశల్లో పెరుగుతుంది. పైర్లు వేయక ముందు భూమిలో, పత్తి వ్యర్థాల్లో కోశస్థ దశలో దాగి ఉండి వర్షాలు కురిసిన వెంటనే గోధుమరంగుతో సన్నటి రెక్కల పురుగులుగా వెలువడతాయి. ఒక్కో పురుగు పత్తి మొక్కపై 400 పైగా గుడ్లు పెడుతుంది.

★ ఇవి ఎదిగి గులాబీ రంగు పురుగుల్లా మారి మొగ్గలు, లేత కాయలకు రంధ్రాలు చేసి నష్టం కలుగజేస్తాయి. పురుగులు లోపలి భాగంలో చేరిన తరువాత రంధ్రాలు మూసుకు పోవటంతో కీటకాలను గుర్తించటం కష్టం. మొక్కల్లో పదార్థాలు తినేయడం



ద్వారా పూత దశలో ఎక్కువ నష్టం కలుగుతుంది. గుడ్డిపూలు, కాయలు ఏర్పడతాయి. ఈ కీటకాలు పైరు పైభాగంలో కనిపించే అవకాశం తక్కువ. గుడ్డి కాయల్ని చీల్చి పురుగులను గుర్తించాలి.

సమష్టి యాజమాన్యం

పత్తి రైతులందరు సమష్టిగా సస్యరక్షణ చర్యలు చేపడితే పైరును ఆశించే కీటకాలు, తెగుళ్లను సులువుగా నివారించుకోవచ్చు.

★ లింగాకర్షణ బుట్టలను ఎకరానికి 4, 6 వరకు ఏర్పాటు చేయటం ద్వారా కోశస్థ దశలో ఉండే రెక్కల పురుగులు గుడ్లు పెట్టకముందే మగ పురుగుల్ని బంధించి నాశనం చేసి కీటకాల తీవ్రతను తగ్గించుకోవచ్చు. గులాబీరంగు పురుగు, పొగాకు లద్దె పురుగులకు వేర్వేరు లింగాకర్షణ బుట్టలు అమర్చుకోవాలి.

అగ్ని అస్త్ర ప్రయోగం : రైతులు తమ ఇళ్లలో దొరికే జీవ సంబంధ పదార్థాలతో తయారుచేసే ద్రావణంతో పురుగులను సమర్థంగా నివారించుకోవచ్చు. మట్టి కుండలో 10 లీటర్ల గోమూత్రంతో పాటు కిలో పొగాకు, అయిదు కిలోల వేపాకులు, అర కిలో పచ్చిమిరప కాయలు, అరకిలో వెల్లుల్లి ముద్దల్ని వేసి నాలుగుసార్లు పొంగు వచ్చేలా ఉడికించాలి. ఈ ద్రావణాన్ని 48 గంటలు చల్లార్చి వడకట్టి పిచికారీ చేయాలి. ఒక దఫాలో 3 లీటర్ల అగ్ని అస్త్రాన్ని 200 లీటర్ల నీటిలో కలిపి పైరుపై పిచికారీ చేయాలి.

తక్షణ సస్యరక్షణ: పత్తి చేలల్లో కాయతొలుచు పురుగు ఉద్ధృతి అధికంగా ఉన్నపుడు 1.5 గ్రా. థయోడికార్బ్ లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి. పైరు చివరి దశలో ఉన్నప్పుడు సైపర్‌మిత్రిన్ 1 మి.లీ లేదా లామ్డా సైహలోత్రిన్ 1 మి.లీ., లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి. సింథటిక్ పైరిత్రాయిడ్లు మొదటి దశలో వాడితే పైరుపై రసం పీల్చే పురుగులు ఆశించి నష్టం కలుగుతుంది. బీటీ పత్తికి చుట్టూ కంచెలా సాధారణ పత్తిని నాటుకోవాలని ఆమె సూచించారు.

– న్యూస్‌టుడే, చేజర్ల (నెల్లూరు జిల్లా)

కొబ్బరిలో కొమ్ము పురుగు

అన్ని ప్రాంతాల్లో కొబ్బరిని కొమ్ము పురుగు ఆశించి నష్టం చేస్తోంది. దీని నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్యానశాఖ అధికారి కోటేశ్వరరావు తెలిపారు.

లక్షణాలు: విప్పారిన ముదురు ఆకులపై 'వి' ఆకారంలో కత్తిరించినట్లు ఉంటుంది.

★ కొబ్బరి చెట్టు మొవ్వులో పురుగు తొలిచిన రంధ్రం, పురుగు వదిలిన పిప్పి ఉంటుంది. కొమ్ము పురుగు కొబ్బరి లేత మొవ్వు భాగాన్ని తొలవటం వల్ల విప్పారని లేత ఆకులు నష్టపోయి కొబ్బరి దిగుబడులు తగ్గుతాయి. చిన్న మొక్కలను ఈ పురుగు ఆశిస్తే మొవ్వు కుళ్లిపోయే ప్రమాదం ఉంది.

★ ఈ పురుగు ప్రత్యక్షంగా చేసే నష్టమే కాకుండా ఒక చెట్టు నుంచి మరొక చెట్టుకు తిరుగుతున్నప్పుడు మొవ్వుకుళ్లు తెగులును కూడా వ్యాప్తి చేస్తుంది. కొమ్ము పురుగు నష్టపరిచిన మొవ్వు భాగం నుంచి వచ్చే పులిసిన వాసనకు కొబ్బరిలో కాండం తొలిచే ఎర్రముక్కు పురుగు ఆశించే ప్రమాదం ఉంది.

నివారణ చర్యలు: కొబ్బరి తోటల్లో పడిపోయిన చెట్లను తొలగించి మొదలు (భూమిలో ఉన్న భాగం) తవ్వించి తగులబెట్టాలి. తోటలో పశువుల ఎరువు కుప్పలు ఉంచరాదు. దగ్గరలోని పశువుల ఎరువుల కుప్పలను మూడు నెలలకొకసారి తిరగేస్తూ కార్బరిల్ (50 శాతం) 3 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి. మూడు నెలలకొకసారి కొబ్బరి చెట్ల మొవ్వు ఆకుల వలయాలలో వేప పిండి లేదా వేప గింజల పొడి 100 గ్రాములను 150 గ్రాముల ఇసుకలో కలిపి వేయాలి.

– న్యూస్‌టుడే, చిత్తూరు (వ్యవసాయం)

ప్రతిభ

What was the previous name of WTO?

TENTH Social Studies

Globalisation

2 Marks Questions

Q: Why do Government try to attract more foreign investment?

A: More foreign investment helps in increasing the economic activities. This helps in employment generation. So the Government try to attract more foreign investment.

Q: Where do MNC's setup offices and factories for production? Give reason.

A: MNC's establish offices and factories for production near the markets or places where skilled and unskilled labours are available or where factors of production is available.

Q: What are the various ways in which countries can be linked?

A: The various ways in which countries can be linked are

★ The movement of goods, services, investment and technology.

★ The movement of people between countries in search of better income, better jobs, better education.

Q: The impact of globalisation has not been Uniform. Explain the statement.

A: ★ It is benifitted to rich persons in the urban areas.

★ Some large Indian companies emerged as MNCs.

★ Thousands of small producers closed their units and met losses.

★ Many employees lost their employment and workers saw their rights erode.

Q: Why do developed countries want developing countries to liberalise their trade and investment? What do you think should the developing countries in return?

A: ★ Developed countries want developing countries to liberalise their foreign trade and foreign investment.

★ So that MNC's owned by these developed countries can expand into developing countries.

★ Developed countries with huge wealth, which is greater than the budgets of many developing countries can influence the world trade balance.

Q: Appreciate the role of WTO in promoting Globalisation.

A: W.T.O. is playing a crucial role in promoting globalisation. It promotes global business and international trade. It is the process of rapid integration of the countries. It provides a global platform to the countries for smoother solution for their problems and to establish greater free trade agreements on goods, services and technology.

Q: MNCs provide better quality products. Do you agree?

A: MNCs setup offices and factories for production in regions where they can get cheap labour and other resources.

★ The production process is divided into small parts and spread out across the globe.

★ This is done so that the cost of production is low and the MNC's can earn greater Profits giving quality products.

Q: What is the difference between foreign trade and foreign investment?

A: Foreign trade: It is any kind of trade (exports & imports) with other countries of the world.

Foreign investment: Private capital investment by firms of one country into those of another country is called foreign investment.

Q: What are the problems being faced by the small producers and workers by the impact of Globalisation? (2 Marks)

A: The MNC place orders for production with small producers. The products produced are sold by the MNCs under their own brand names. The MNC's have tremendous power to determine manufacturing conditions for the local producers. The History has shown the most of the local producers have failed to compete with the MNC's. So, either they have sold their units to the MNC's or have been wiped off.

Q: Nearly all major multi nationals are American, Japanese or European such as Nike, Coca-Cola, Pepsi, Honda, Nokia. Can you guess why?

A: To start a MNC, enormous wealth is required. Only developed countries like the above can start MNC's as their wealth sometimes exceeds the entire budget of the developing countries. They are financially strong. So most of the MNC's are from America, Europe and Japan.

4 Marks Questions

Q: How has liberalisation of trade and investment policies helped the globalisation process?

A: ★ Liberalisation of trade and investment helped the Globalisation process.

★ Its policies removed many barriers and restrictions in Industrialisation.

★ Establishment of MNCs accelerated the globalisation.

★ Quality of goods increased

★ Goods and services availability is greatly increased throughout the world.

★ Due to liberalisation of trade and investment policies transport system developed well.

★ Mobile Phones, internet and computer facilities developed well.

★ We can access any information with low cost internet facilities within seconds.

Q: What were the reasons for putting barriers to foreign trade and investment by the Indian Government? Why did it wish to remove these barriers?

A: ★ To protect the producers within the country from foreign competition.

★ Industries were just coming up, with foreign competition they may not survive.

★ Foreign investment may be influence our economy.

★ Our goods quality is less than compare to foreign goods.



Writer:
K. Srinivasa Rao
Subject Expert

★ Around 1991, Indian government decided that the time had come for foreign competition.

★ It believed that competition would improve our goods quality.

★ Foreign technology help for us.

★ So it wished to removed these barriers.

Q: Globalisation will continue in the future. Can you imagine what the world would be like twenty years from now? Give reasons for your answer.

A: After 20 years the world would undergo a positive change with the features of the following.

★ Improved quality of products

★ More access to information technology

★ Healthy competition

★ Better living standards

★ Increased volume of output, income and employment.

The above changes are going to happen because-

★ Human resources are plenty.

★ Enterpreneurship will grow.

★ Domestic markets of all major countries will experience growth.

★ All major countries will have a broad resource and Industrial base.

Q: Elsewhere we read what may be development for one may be destructive for others. The setting of SEZs has been opposed by some people in India. Find out who are these people why are they opposing it.

A: ★ What may be development for one may be destructive for others.

★ The setting of Special Economic zones has been opposed by some people.

★ SEZs need not pay taxes for first five years

★ SEZs have flexible labour laws.

★ They have world class facilities

★ People are against SEZs as many companies which setup SEZs are not functioning well.

★ They were provided exemptions at the expense of other companies.

Q: How is information technology connected with globalisation? Would globalisation have been possible without the expansion of IT?

A: Information and communication technology has played a major role in spreading out production of service across countries.

★ The development in IT in the areas of computers Tele communications, internet have been changing rapidly.

★ Internet also allows us to send instant e -mail and talk across the world at negligible costs.

★ With the help of IT, Globalisation able to integrate of one's country's economy with world economy.

★ Globalisation would not have been possible without expansion of IT.

Q: Supposing you find two people arguing: One is saying that globalisation has hurt our country's development. The other is telling globalisation is helping India develop. How would you respond to these arguments?

A: Positive Impact

1) Increases in the volume of trade in goods and services.

2) Inflow of private foreign capital and export orientation of the economy.

3) Increases the volume of out put, income and employment

Negative impact

1) It may not help in achieving sustainable growth

2) It may lead to aggravation of income inequalities within countries.

3) Whatever may be the negative impacts of the globalisation I feel that it has now become a process which is catching the fancy of more and more nations. Hence we must become ready to accept globalisation with grace and also maximise economic gains from the world market.

1 Mark Questions

Q: What is Globalisation?

A: Globalisation is a major change that occurred across the globe in the late 20th century. This has political, cultural as well as economic dimensions.

Q: What is Arab spring?

A: Tunisia, Egypt were influenced by each other's revolutions and uprooting of dictators. This was called Arab spring in the media.

Q: Would you say Ford motors is an MNC? Why?

A: Yes, we can say Ford motors is an MNC, because its production units have spread over 26 countries of the world. This is the most important feature of an MNC.

Q: What was the previous name of WTO?

A: The previous name of WTO was GATT (General Agreement on Trade and Tariff)

Q: When was the W.T.O established?

A: The W.T.O was established on 01.01.1995

Q: How many countries are currently the members of the W.T.O.?

A: The W.T.O has 159 member countries as on 2.3.2013

Q: What is tariff?

A: A tax on a duty on imports which can be levied on physical units is called tariff.

Q: What is Privatisation?

A: Privatisation means encouraging private sector and discouraging public sector.

Q: Where is the Headquarters of W.T.O?

A: It is in Geneva - Switzerland.

Q: What is meant by MNC?

A: An MNC is a Multi National Corporation, owns and controls production in more than one nation.

Q: What is liberalisation?

A: Removing barriers or restrictions set by the Government is known as liberalisation.

Q: Why was World Trade Organisation setup?

A: The World Trade Organisation was setup to liberalise international trade.

Q: Define Economic reforms of New Economic Policy 1991.

A: The Economic Reforms of NEP 1991 was called liberalisation of trade and business.

Q: Expand I.B.R.D. and S.E.Z and IMF.

A: I.B.R.D: International Bank for Reconstruction and Development.

S.E.Z: Special Economic Zone

IMF: International Monetary Fund

Q: What is outsourcing?

A: Outsourcing means going out to a source outside the company to buy regular service.

Q: State the new strategies of New Economic Policy.

A: 1) Liberalisation

2) Privatisation

3) Globalisation

Q: Write any two impacts of liberalisation and globalisation in India?

A: 1) There are better services in communication sector.

2) Many food processing companies have taken over the market.

ఏపీ టెట్

శిశువికాసం, పెడగాజి

ప్రతిభ

★ అభ్యాసకుడు ఆలోచిస్తాడు, వివేచన చేస్తాడు. మొత్తాలను గ్రహించిన తర్వాత పరస్పర సంబంధాన్ని గుర్తించగలడు. సమస్యా పరిష్కార శక్తిని అంతర్గతంగా కలిగి ఉంటాడు అని తెలిపిన సిద్ధాంతం ఏది?

1) శిక్షణా సిద్ధాంతం 2) అనుకరణ సిద్ధాంతం
3) అంతర్ దృష్టి సిద్ధాంతం 4) సాంఘిక సిద్ధాంతం

జవాబు: 3

కార్యక్రమయుత అభ్యసనంలోని పరిమితి ఏది?



రచయిత
- కోటపాటి హరిబాబు
విషయ నిపుణులు

1. బి.ఎఫ్. స్కిన్నర్ అభ్యసనా సిద్ధాంతానికి సంబంధించి సత్యవాక్యాన్ని గుర్తించండి.
1) స్కిన్నర్ అభ్యసనా సిద్ధాంతం క్రియాశీలక నిబంధనం
2) ఒక జీవన వ్యవస్థతో వెలిపరిచే ఎలాంటి ప్రతిస్పందన అయినా అది పరికరాత్మక నిబంధనమే
3) పునర్బలనంతో బలపడిందే పరికరాత్మక నిబంధనం
4) పైవన్నీ

2. 'The Work of Digestive Glands' గ్రంథ రచయిత ఎవరు?
1) బి.ఎఫ్. స్కిన్నర్ 2) కోహిలర్
3) పావ్‌లోవ్ 4) థార్న్ డైక్

3. స్కిన్నర్ 'కార్యక్రమయుత అభ్యసనం'లో ఏ అంశానికి ప్రాధాన్యం లేదు?
1) బోధనాంశాలను క్లిష్టతర అంశాల ఆధారంగా అమర్చాలి
2) అభ్యాసకుడు క్రియాశీలకంగా ఉండటం జరుగుతుంది.
3) స్వీయ అభ్యసనం జరుగుతుంది
4) అభ్యసనాంశంలో బోధకుడికి అధిక ప్రాధాన్యం ఉంటుంది

4. 'అభిలషణీయమైన ప్రవర్తనను విద్యార్థుల నుంచి గుర్తించిన తర్వాత ఉపాధ్యాయుడు బహుమతి ఇవ్వడంతో ఆ ప్రవర్తన పునర్బలనం చెందేలా చేయొచ్చు' అని వివరించే అభ్యసనా సిద్ధాంతం ఏది?
1) S - R Type 2) R - Type
3) S - Type 4) R - S Type

5. నిబంధిత ప్రతిస్పందన బలపడేలా చేయడమనే ప్రక్రియ శాస్త్రీయ నిబంధనానికి ప్రధానమైంది. అయితే ఏ నియమం ఈ ప్రక్రియకు దోహదపడుతుంది?
1) పునర్బలన నియమం 2) విలుప్తీకరణం
3) అయత్నసిద్ధ స్వాస్థ్యం 4) సాధారణీకరణం

6. రాజు అనే బాలుడు ఒక మూర్తిమత్వ శోధికలోని ప్రశ్నల్లో ప్రతి 8 ప్రశ్నలు పూరించిన తర్వాత ప్రయోక్త రాజుకు మంచి బహుమతి ఇస్తున్నాడు. అయితే స్కిన్నర్ ప్రకారం ఇది ఏ రకమైన పునర్బలనం అవుతుంది?
1) స్థిరకాల పునర్బలనం 2) స్థిర నిష్పత్తి పునర్బలనం
3) చరశీల పునర్బలనం 4) నిరంతర పునర్బలనం

7. బాలుడు ఒక ప్రశ్నావళిలోని ప్రశ్నలను పూరించే సందర్భంలో ఉపాధ్యాయుడు ప్రతి 45 నిమిషాలకు ఒకసారి బాలుడిచ్చే సమాధానాలకు పొగడ్తను అందిస్తున్నాడు. అయితే ఈ ఉపాధ్యాయుడు అనుసరిస్తున్న స్కిన్నర్ సిద్ధాంతంలోని పునర్బలనం ఏది?
1) స్థిరకాల పునర్బలనం
2) స్థిరనిష్పత్తి పునర్బలనం
3) చరశీల పునర్బలనం 4) నిరంతర పునర్బలనం

8. పరికరాత్మక అభ్యసనంలో ఎలుక 'మీటను నొక్కడం' అనే చర్య దేనికి సంబంధించింది?
1) అసహజ ఉద్దీపన 2) నిర్నిబంధ ప్రతిస్పందన
3) అసహజ ప్రతిస్పందన 4) నిర్నిబంధిత ఉద్దీపన

9. పావ్‌లోవ్ నియమానికి సంబంధించి సత్యవాక్యాన్ని గుర్తించండి.
1) ఇందులో సాధారణంగా వదలబడిన ప్రతిస్పందనలు ఉంటాయి
2) ప్రతిస్పందన ఉంటేనే పునర్బలనం ఇవ్వబడుతుంది
3) జీవి ఎల్లప్పుడూ క్రియాత్మకంగా ఉంటుంది
4) జీవి ఎల్లప్పుడూ నిష్క్రియాత్మకంగా ఉంటుంది

10. కింద పేర్కొన్న వాక్యాల్లో ఏది సత్యం?
1) S-Type నిబంధనంలో కంటే R-Type నిబంధనంలో జీవి క్రియాత్మకం
2) R-Type నిబంధనంలో కంటే S-Type నిబంధనంలో జీవి క్రియాత్మకం
3) S-Type నిబంధనంలో కంటే R-Type నిబంధనంలో జీవి నిష్క్రియాత్మకం
4) S-Type, R-Type రెండు నిబంధనల్లో జీవి నిష్క్రియాత్మకం

11. Learning by doing అనే ప్రక్రియను ఇనుమడింపజేసుకున్న అభ్యసనా సిద్ధాంతమేది?
1) శాస్త్రీయ నిబంధనం 2) పరికరాత్మక అభ్యసనం
3) పరిశీలనాత్మక అభ్యసనం 4) బోధనా సిద్ధాంతం

12. ఒక ఉపాధ్యాయుడు తన పర్యవేక్షణలో ఒక విద్యార్థికి ఒక ప్రకల్పనను కల్పించి, ఆ విద్యార్థి చూపించే ప్రతిస్పందనలకు సరైన కాలంలో పునర్బలనం ఇవ్వలేదు. స్కిన్నర్ ప్రకారం దీన్ని ఏ పునర్బలనంగా పేర్కొనవచ్చు?
1) స్థిరకాల పునర్బలనం 2) స్థిరనిష్పత్తి పునర్బలనం
3) చరశీల పునర్బలనం 4) నిరంతర పునర్బలనం

13. ఒక ఉపాధ్యాయుడు సౌర కుటుంబం అనే పాఠ్యాంశాన్ని కృత్యాధార పద్ధతిలో బోధిస్తున్నాడు. ఈ బోధనకు ప్రేరేపితమైన విద్యార్థులు ఉపాధ్యాయుడు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తున్నారు. విద్యార్థులకు వెంటనే పొగడ్త కల్పిస్తున్నట్లయితే ఇది స్కిన్నర్ ఏ పునర్బలనానికి చెందింది?
1) స్థిరకాల పునర్బలనం 2) స్థిరనిష్పత్తి పునర్బలనం
3) చరశీల పునర్బలనం 4) నిరంతర పునర్బలనం

14. పావ్‌లోవ్ నియమానికి చెందనిది ఏది?
1) పునర్బలన నియమం 2) ఆక్షరీకరించడం
3) విరమణ 4) ఉద్దీపనా-సామాన్యీకరణం

15. కార్యక్రమయుత అభ్యసనంలో ఉన్న పరిమితి ఏది?
1) విద్యార్థి తన సందేహ భావనలను వ్యక్తపరచడం తక్కువ
2) సందేహ నివృత్తి జరగకపోవచ్చు
3) 1, 2
4) జీవి క్రియాత్మకంగా ఉంటుంది

16. ఏవాద అభ్యసనం అనేది పరిశీలించదగిన ప్రవర్తనలపై ఆధారపడి ఉంటుంది?
1) ప్రవర్తనా వాదం 2) నిర్మాణాత్మక వాదం
3) కార్యాత్మక వాదం 4) సంజ్ఞానాత్మకవాదం

17. విద్యార్థులందరూ పాఠశాల ఆటస్థలంలో ఆడుకుంటున్న సమయంలో ఒక విద్యార్థి 'పాము' అని అరవగా విద్యార్థులందరూ ఆ అరుపు విని పామును చూడకపోయినా పరిగెత్తారు. ఇందులో పాము అనేది?
1) నిబంధిత ఉద్దీపన 2) నిర్నిబంధిత ఉద్దీపన
3) నిబంధిత ప్రతిస్పందన 4) ఏదీకాదు

18. సంప్రదాయక నిబంధనంలో పసుపు వ్యానుకు బాలుడిని అలవాటు చేయగా, తర్వాతి రోజుల్లో ఆ బాలుడు ఏ పసుపు రంగు వ్యానును చూసినా అదేవిధంగా ప్రతిస్పందించడం అనేది?
1) ఉద్దీపన - విభేదీకరణం 2) ఉద్దీపన - విచక్షణ
3) ఉద్దీపన - సాధారణీకరణం 4) ఉద్దీపన - గుర్తింపు

19. శాస్త్రీయ నిబంధన ప్రక్రియలో అసహజ ప్రతిస్పందన క్రమంగా క్షీణించడానికి కారణం కిందివాటిలో...
1) సహజ ఉద్దీపన లేకపోవడం
2) ఉన్నత క్రమ నిబంధిత ఉద్దీపన లేకపోవడం
3) సహజ ఉద్దీపన పునర్బలనం కావడం
4) ఉద్దీపనాక్రమం ఉన్నత క్రమంగా ఉండటం

20. హరి అనే అధ్యాపకుడు కాబోయే ఉపాధ్యాయులకు 'మనోవిజ్ఞాన శాస్త్రాన్ని చక్కగా నేర్చుకుంటే ఏ విద్యార్థి ప్రవర్తనైనా అర్థం చేసుకోవచ్చు తద్వారా కీర్తిప్రతిష్ఠలు వస్తాయి' అని బోధించి ఆ శాస్త్రంపై భయాన్ని పోగొట్టడం పావ్‌లోవ్ ఏ నియమాన్ని తెలుపుతుంది?
1) అయత్నసిద్ధ స్వాస్థ్యం 2) విరమణ
3) సామాన్యీకరణం 4) పునర్బలన నియమం

21. సహకార చింతనంతో ప్రభావితమైన ఒక వ్యక్తి పునర్బలనాన్ని ఆచరించకుండా సంతృప్తి కోసం ఇతరుల ప్రవర్తనాంశాలను పునరుత్పాదన చేయడం అనేది పరిశీలన ప్రకారం ఏ పునర్బలనం అవుతుంది?
1) స్వీయ పునర్బలనం 2) ప్రత్యక్ష పునర్బలనం
3) పరోక్ష పునర్బలనం 4) ప్రతికూల పునర్బలనం

22. సంసర్గవాద సిద్ధాంత ముఖ్య లక్షణం ఏది?
1) ప్రవర్తనా ప్రక్రియను అలవాటు చేయడం
2) ప్రవర్తనా ప్రక్రియ నిబంధనం
3) జ్ఞాన నిర్మాణాత్మకం 4) ఆలోచనా ప్రక్రియ

23. కోహిలర్ అంతర్‌దృష్టి అభ్యసన సిద్ధాంతానికి సంబంధించి అసత్య వాక్యాన్ని గుర్తించండి.
1) జీవికి జ్ఞానం స్వభావసిద్ధంగా కలుగుతుంది
2) అభ్యసనం యాంత్రికంగా జరుగుతుంది
3) ఆలోచనలు జ్ఞానాత్మక స్థాయిలో ఏర్పడే నిర్మాణాలు
4) అభ్యసనం అకస్మాత్తుగా జరుగుతుంది

24. కింది భావనల్లో ఏది నిర్మాణాత్మకవాదానికి చెందింది?
1) విషయాంశాలను బట్టీ విధానంతో నేర్చి అవసరమైనప్పుడు పునఃస్మరణ చేయడం
2) పిల్లలు క్రియాశీలకంగా ఉంటూ ప్రపంచంపై తమ స్వీయ అవగాహన పెంచుకోవడం
3) ఉపాధ్యాయుడు నిరంతరం క్రియాత్మకంగా ఉండటం
4) అభ్యసనానికి అనుకరణను ఆపాదించడం

25. 'హింసాత్మక సన్నివేశాలు చూసిన పిల్లలు అదే రకమైన ప్రవర్తనలను అలవరచుకుంటారు' అనే అంశానికి అధిక ప్రాధాన్యం ఇచ్చిన శాస్త్రవేత్త ఎవరు?
1) థార్న్ డైక్ 2) ఆల్బర్ట్ బండూరా
3) పావ్‌లోవ్ 4) స్కిన్నర్

26. 'The Gestalt Psychology' గ్రంథ రచయిత ఎవరు?
1) కోహిలర్ 2) థార్న్ డైక్
3) బండూరా 4) స్కిన్నర్

27. సాంఘిక సాంస్కృతిక అభ్యసన సిద్ధాంతం ఏ అంశాన్ని వివరించింది?
1) విద్యావిధానంలో వైయక్తిక నియోజనాలకు అవకాశం ఇవ్వడం.
2) విద్యార్థికి మొదట సహకారం అందించి, ఆ తర్వాత సహకారాన్ని ఆపివేయడం.
3) విద్యార్థులు తన కంటే అల్ప ప్రజ్ఞ ఉన్నవారి నుంచి నేర్చుకోవడం.
4) అభ్యసనాన్ని భాగస్వామ్యయుతంగా పొందడం

28. దొంగతనం చేసిన ఒక బాలుడిని గమనించిన మరొక బాలుడు కూడా దొంగతనం చేసి ఆ సందర్భంలో పట్టుబడి, శిక్షకు గురయ్యాడు. తర్వాత ఆ పనిచేయడానికి ఆసక్తి చూపలేదు. అయితే ఇక్కడ పునరావృతం కాకుండా నిరుత్సాహపరిచే పర్యవసానాలను ఏమంటారు?
1) అనుకూల పునర్బలనం 2) ప్రతికూల పునర్బలనం
3) విరమణ 4) 1, 2

29. నిర్మాణాత్మక విద్యావిధానంలో అభ్యసన పరిస్థితి కల్పించడంలో ఉపాధ్యాయుడి పాత్ర ఏది?
1) నియమ నిబంధనలను అమలుపరచడం
2) జ్ఞానాన్ని ఒకరి నుంచి మరొకరికి ప్రసారం చేయడం
3) విలువలను సృష్టించడం
4) అభ్యసనానికి వీలు కల్పించడం

30. 'Social Learning and Personality Development, Aggression : A Social Learning Analysis' గ్రంథ రచయిత?
1) బండూరా 2) వైగాట్ స్కీ
3) కోహిలర్ 4) బ్రూనర్

31. వైగాట్ స్కీ ఏ అంశాన్ని పేర్కొన్నారు?
1) భాష సముపార్జనలో పాఠశాల పాత్ర ముఖ్యం
2) భాష సముపార్జన అంశం సంజ్ఞానాత్మక సామర్థ్యాల సముపార్జనకు దారితీస్తుంది
3) సంజ్ఞానాత్మక జ్ఞానం భాషా జ్ఞానాన్ని పెంపొందిస్తుంది
4) వైగాట్ స్కీకి, భాషకు సంబంధం లేదు

32. రాజు అనే బాలుడు తన స్నేహితుడు మొదటి ర్యాంక్ సాధించినందుకు ఉపాధ్యాయుడు మెచ్చుకోవడాన్ని గమనించి తద్వారా విద్యను అభ్యసించడంలో ఎన్నో విషయాలు నేర్చుకుంటే దీన్ని ఏ అభ్యసనంగా చెప్పవచ్చు?
1) గెస్టాల్ట్ అధ్యయనం
2) పరికరాత్మక అధ్యయనం
3) సాంప్రదాయ నిబంధన
4) నమూనా అభ్యసనం

33. వైగాట్ స్కీ ప్రకారం పూర్వపాఠశాల దశలో పిల్లలు వారి చింతన, ప్రవర్తనలకు మార్గదర్శకంగా ఏ భాషను ఉపయోగిస్తారు?
1) అంతరంగిక భాష 2) అహంకేంద్ర భాష
3) సామాజిక భాష 4) వ్యక్తిగత భాష

34. ఏ విషయాన్నైనా విశ్లేషణ దృష్టితో కాకుండా సంశ్లేషణ దృష్టితో చూసి అర్థవంతంగా అభ్యసించవచ్చనే అంశాన్ని ఏ సిద్ధాంతం ప్రబోధిస్తుంది?
1) పరిశీలనాభ్యసనం 2) శాస్త్రీయ నిబంధనం
3) అంతర్‌దృష్టి అభ్యసనం 4) కార్యసాధక నిబంధనం

35. వైగాట్ స్కీ ప్రకారం ZPD గా వ్యవహరించేది?
1) సమవయస్కులు 2) సాంకేతిక పరిజ్ఞానం
3) ఉపాధ్యాయులు 4) పైవన్నీ

36. తరగతి గదిలో పిల్లలు పాఠ్యాంశాన్ని అభ్యసించడంలో కింది అంశాల్లో ఏది అంతర్‌దృష్టి అభ్యసనానికి సంబంధించింది?
1) నిదానంగా అభ్యసించడం
2) అర్థవంతంగా అభ్యసించడం
3) బట్టీ పద్ధతిలో చదవడం 4) ఏదీకాదు

37. సమస్యా పరిష్కార పద్ధతి, అన్వేషణ పద్ధతి అనేవి ఏ అభ్యసనా సిద్ధాంతాన్ని ప్రోత్సహిస్తాయి?
1) శాస్త్రీయ నిబంధనం 2) యత్నదోష అభ్యసనం
3) అంతర్‌దృష్టి అభ్యసనం 4) పరిశీలనాభ్యసనం

38. కిందివాటిలో సరికాని జత ఏది?
1) మానవతావాదం - కార్ల్‌రోజర్స్
2) నిర్మాణాత్మకవాదం - పావ్‌లోవ్
3) సంజ్ఞానాత్మకవాదం - జీన్ పియాజె
4) సంసర్గవాదం - జె.బి. వాట్సన్

39. అంతర్ దృష్టికి సంబంధించి సరిపోని వాక్యమేది?
1) మెరుపులాంటి అభ్యసనం
2) సంశ్లేషణాత్మక అభ్యసనం
3) విశ్లేషణాత్మక అభ్యసనం
4) అభ్యసనం అవగాహనపై ఆధారపడుతుంది

40. వైగాట్‌స్కీ ప్రకారం...
1) వికాసం కల్పించుకున్న తర్వాత అభ్యాసం దాన్ని అనుసరిస్తుంది.
2) ముందుగా అభ్యసనం చోటు చేసుకున్న అనంతరం వికాస ప్రక్రియ దాన్ని అనుసరిస్తుంది
3) వికాసానికి, అభ్యసనానికి సంబంధం లేదు.
4) అభ్యసనం, వికాసం ఒకేసారి జరుగుతాయి.

జవాబులు

1-4	12-3	23-2	34-3
2-3	13-4	24-2	35-4
3-4	14-2	25-2	36-2
4-2	15-3	26-1	37-3
5-1	16-1	27-4	38-2
6-2	17-1	28-2	39-3
7-1	18-3	29-4	40-2
8-3	19-1	30-1	
9-4	20-2	31-2	
10-1	21-1	32-4	
11-2	22-2	33-4	

తీగలు ఊగిసలాడే.. ప్రాణం విలవిలలాడే..!

నిత్యం పొలాల్లోనే రైతులు కాలం గడుపుతుంటారు. విత్తు నాటిన మొదలు.. పంట చేతికొచ్చేవరకు అక్కడే తిరుగుతుంటారు. అలాంటి చోట విద్యుత్తు తీగలు వారిపాలిట యమపాశాలుగా మారుతున్నాయి. ఏకంగా 11 కేవీ తీగలు పొలాలల్లో వేలాడుతుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. . సంబంధిత అధికారులకు ఎన్నిమార్లు విన్నవించుకున్నా ఫలితం లేకపోవటంతో వాటిని అలాగే వదిలేశారు. యల్లనూరు మండలం గొడ్డుమర్రి గ్రామ సమీపంలోని పొలాల వెంట ఎక్కడ చూసినా ప్రధాన లైను విద్యుత్తు తీగలు కిందకు వేలాడుతూ ప్రమాదాలను తెచ్చిపెడుతున్నాయి. ఆ దారిలో రైతులు బిక్కుబిక్కుమంటూ వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

- చిత్రాలు: ఈనాడు, అనంతపురం



రహదారిపై యమపాశాలు



కర్రే ఆధారం.. విరిగితే ప్రమాదం



గాల్లో వేలాడుతున్న విద్యుత్తు తీగలు

ఆప్యాయతకు ప్రతీక శ్రీరామచంద్రులు



విద్యార్థుల నృత్యప్రదర్శన



నాటికలో ఘట్టాలు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: నేటి సమాజంలో అన్నదమ్ములు, ప్రేమ అనురాగాలు, అప్యాయతలకు దూరవుతున్నారని, ఐక్యంగా ఉంటే ఏదైన సాధించవచ్చునే సందేశాన్ని నృత్యం రూపకం ద్వారా తెలియజేశారు. సోమవారం సాయికుల్వంత్ మందిరంలో సత్యసాయి విద్యార్థులు 'ఆదర్శ సోదరులు' నృత్య రూపకం ప్రదర్శించారు. సాయి విద్యార్థులు రంగురంగుల జెండాలను చేతపట్టి ప్రదర్శనగా మందిరం చేరుకొని, వీణా, వాయిద్య కచేరీని కమనీయంగా ఆలపించారు. అన్నదమ్ముల ప్రేమ, అప్యాయతలకు శ్రీరామచంద్రులను ప్రతీక తీసుకోవాలని, తెలియజేసే ఘట్టాలను ప్రదర్శించారు. శ్రీరామచంద్రుడు, లక్ష్మణుడు, భరతుడు, శత్రుఘ్నులు సోదరభావానికి ఆదర్శం అని సందేశాన్ని తెలియజేశారు. ఐకమత్యంగా ముందుకు సాగడం కష్టమని, సంఘటితమై వెళ్తే ఏదయినా సాధించవచ్చునని, ప్రేమానురాగాలు, అప్యాయతలను ప్రతి ఒక్కరూ పెంపొందించుకోవాలనే సందేశ ఘట్టాలను ప్రదర్శించి, భక్తులను మత్రముగ్ధులను చేశారు. భక్తులు, సాయిపూర్వవిద్యార్థులు సంయుక్తంగా భక్తిగీతాలను ఆలపించారు.



శ్రీరామచంద్రులు

నారసింహా..నమో.. నమః

భక్తులతో పోటెత్తిన ఖాద్రీ ఆలయం



కొబ్బరికాయలు కొడుతున్న మహిళలు

కదిరి, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరంలో కొంగొత్త ఆశలతో అడుగిడుతున్న తమకు ఏడాదంతా అండగా నిలిచి కాపాడు నారసింహా అంటూ భక్తులు దైవదర్శనం చేసుకున్నారు. సోమవారం ప్రజలు పెద్దఎత్తున శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. భక్తులతో ఆలయ కిటకిటలాడింది. నూతన సంవత్సరం తొలిరోజున పాఠశాలలకు సెలవు ప్రకటించుకున్నారు. దీంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు, కర్ణాటక నుంచి వేలసంఖ్యలో తరలి వచ్చారు. ఉదయం ఆరు గంటల నుంచి రాత్రివరకు శ్రీవారి దర్శనం నిరంతరాయంగా కొనసాగించారు. కదిరి కోర్టు జడ్జి వాణి స్వామివారిని దర్శించుకున్నారు. సాధారణ భక్తుల వరసలో వెళ్లి స్వామిని సేవించారు. పెద్దఎత్తున హాజరైన భక్తుల కోసం ఆలయ వర్గాలు ప్రత్యేక ఏర్పాట్లను చేశాయి. క్యూలైన్లలో గంటల తరబడి వేచి ఉండకుండా ప్రత్యేక, సాధారణ దర్శన భక్తులకు వేర్వేరుగా వరసలు ఏర్పాటు చేశారు. భక్తులందరికీ ప్రసాదాలు అందజేశారు. నిత్యాన్నదానంలో అవకాశం కల్పించారు. పెద్ద సంఖ్యలో తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సోమవారం సుమారు 25 వేల మంది దర్శనం చేసుకున్నారు. ఆర్జిత అభిషేకాలు 160, 15 స్వర్ణకవచ సేవలు, ప్రత్యేక దర్శనంలో 980 టికెట్లు, అతిశీఘ్ర దర్శనానికి 750 టికెట్లు విక్రయించారు. నిత్యాన్నదానంలో 956 మందికి సదుపాయం కల్పించారు. రూ.1.05 లక్షలకు లడ్డూ ప్రసాదాలను విక్రయించారు. దర్శన కార్యక్రమ ఏర్పాట్లను ఆలయ కమిటీ ఛైర్మన్ పచ్చిపులుసు నరేంద్రబాబు, ఈవో వెంకటేశ్వరరెడ్డి, ధర్మకర్తలు మోపూరిశెట్టి చంద్రశేఖర్, రఘునాథరెడ్డి, రవికుమార్, కరె నాగరాజు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



బారులు తీరిన భక్తులు



దైవదర్శనానికి వరుసలో వెళ్తున్న జడ్జి

శ్రీఖాద్రినారసింహుడి ఆలయ సమాచారం

కదిరి పట్టణం: ధనుర్మాసం సందర్భంగా శ్రీఖాద్రీలక్ష్మీనారసింహస్వామి ఆలయంలో మంగళవారం ఉదయం 4 గంటలకు ఆలయశుద్ధి నివేదన ఉంటుంది. ఉదయం 4.30 నుంచి 7 వరకు ధనుర్మాస ప్రత్యేక అభిషేకం, స్వామివారి దర్శనం కొనసాగుతుంది. ఉదయం 7.30నుంచి 9 గంటల వరకు స్వామివారి దర్శనం నిలిపివేస్తారు. ఉదయం 9గంటల నుంచి 10.30 వరకు 15 ఆర్జిత అభిషేకాలు, మూడు స్వర్ణకవచ సేవలు జరుగుతాయి. 10.30నుంచి ఒంటిగంట వరకు స్వామివారి సర్వదర్శనం ఉంటుంది. తిరిగి సాయంత్రం 4 నుంచి రాత్రి 8వరకు స్వామివారు భక్తులకు దర్శనం ఇస్తారు. సాయంత్రం ఆలయ ఆవరణలో వెండి రథ ప్రాకారోత్సవం నిర్వహిస్తారు.

అనంతపురం

నీటిలో పడి మహిళ మృతి

రాప్తాడు, న్యూస్‌టుడే: రాప్తాడు ముస్లిం మైనారిటీ కాలనీ సమీపంలో ఉన్న చెక్‌డ్యాంలోని నీటిలో పడి మహిళ మృతిచెందినట్లు ఎస్సై ధరణిబాబు తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం మహిళ నీటిలో పడి మరణించి ఉంటుందన్నారు. మహిళ పూర్తి వివరాలు ఇంకా తెలియలేదని అన్నారు. వివరాలు సేకరిస్తున్నట్లు చెప్పారు.

నగరంలో నేటి నుంచి జన్మభూమి

అనంత నగరపాలిక, న్యూస్‌టుడే: జన్మభూమి వార్డు సభలు ఈ నెల 2వ తేదీ నుంచి 11 వరకూ నగరంలో నిర్వహించనున్నట్లు కమిషనర్ పీవీవీఎస్ మూర్తి తెలిపారు. ప్రతి రోజూ 5 డివిజన్లలో కార్యక్రమం జరుగుతుంది. అన్ని డివిజన్లలోనూ ముఖ్యమంత్రి సందేశం వీక్షించేలా ఏర్పాటు చేస్తున్నారు. ముఖ్యమంత్రి హాజరయ్యే జన్మభూమి కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం నగరంలోని కేంద్రాల్లో ప్రజలు వీక్షించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.. అదనపు కమిషనర్ కృష్ణమూర్తి, ఉప కమిషనర్ సన్యాసిరావు, ఏసీపీ ఇసాక్, టీపీఓ గుర్నాథ్, ఈఈ దుష్యంత్‌లను నోడల్ అధికారులుగా నియమించారు. 2న 1, 12, 25, 33, 45 డివిజన్లలో సభలు జరుగుతాయి. 3న 7, 15, 26, 37, 42డివిజన్లలో, 4వ తేదీన 10, 16, 27, 34, 43 డివిజన్లలో, 5న 4, 20, 28, 35, 46 డివిజన్లు, 6న 6, 19, 28, 31, 49 డివిజన్లు, 7న 2, 11, 24, 36, 44 డివిజన్లు, 8న 8, 14, 23, 40, 21 డివిజన్లు, 9న 9, 13, 22, 32,47 డివిజన్లు, 10న 3, 17, 41, 39, 50 డివిజన్లు, 11న 5, 18, 29, 38, 48 డివిజన్లలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు.

జన్మభూమి సాంస్కృతిక కేంద్రం ఏర్పాటు

జిల్లా సచివాలయం : జిల్లా కేంద్రంలో జన్మభూమి సాంస్కృతిక కేంద్రం ఏర్పాటు చేశామని రెండో జేసీ సయ్యద్‌ఖాజా తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలను 10 రోజుల పాటు కృష్ణకళా మందిరంలో నిర్వహిస్తారన్నారు. రోజూ సాయంత్రం 4.30 నుంచి 7 గంటల వరకు కూచిపూడి, భరతనాట్యం, జానపద నృత్యాలు ఉంటాయన్నారు. అనంత నగర ప్రజలు వీటిని తిలకించాలని కోరారు.



ఎస్పీని గజమాలతో సన్మానిస్తున్న నాయకులు

అడిగేదెవరు..!

● రహదారుల నిర్వహణలో చేతివాటం ● అసంపూర్తి పనులకు బిల్లు ● ర.భ.శాఖలో ఇష్టారాజ్యం



నగర నడిబొడ్డునున్న గడియార స్తంభం సమీపంలోని వంతెన ఇది. వంతెనకు ఇరువైపులా ఫుట్‌పాత్ ఇటీవల నిర్మించారు. గతంలో ఫుట్‌పాత్ తక్కువ ఎత్తులో ఉన్నందున ద్విచక్ర వాహనాలు వెళ్తున్నాయి. ఫుట్‌పాత్‌పై ప్రయాణాలతో ప్రమాదాలు జరగకూడదనే ఉద్దేశంతో ఎత్తును కొంత పెంచారు. సుమారు రూ.2 లక్షలతో పనులు చేపట్టారు. పనులు అసంపూర్తిగానే ఉన్నాయి. అయితే గుత్తేదారునికి బిల్లులు చెల్లించేశారు.



వంతెనపై ట్రాఫిక్ సూచనల కోసం రంగుల ఛారలు ఇటీవల వేశారు. రెండు వారాల్లోనే ఛారలు కనుమరుగవుతున్నాయి. కనిపించీ, కనిపించనట్లున్న పెయింటింగ్ పనులు రూ.2 లక్షలతో చేయించారు. నాణ్యత లేకపోవడంతో ట్రాఫిక్ సూచనలు కనిపించకుండా పోతున్నట్లు తెలుస్తోంది. నాణ్యత గురించి పట్టించుకోకుండా బిల్లులు చెల్లించడం విమర్శలకు దారి తీస్తోంది.

అనంత నగరపాలిక, న్యూస్‌టుడే: రహదారులు, భవనాల శాఖలో అడ్డగోలు వ్యవహారాలు బయట పడుతున్నాయి. రహదారుల నిర్వహణ పేరుతో చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు, గుత్తేదారులు కుమ్మక్కై ప్రజాధనాన్ని జేబులు నింపుకొంటున్నట్లు విమర్శలున్నాయి. అనంతపురం సర్కిల్ పరిధిలో ఇటీవల సుమారు రూ.6 లక్షలతో రహదారుల నిర్వహణ పనులు చేపట్టారు. టవర్‌క్లాక్ సమీపంలో 'వంతెనకు ఇరువైపులా ఫుట్‌పాత్‌లు, ట్రాఫిక్ గుర్తులు, కళ్యాణదుర్గం రోడ్డులో ప్రమాదాల నివారణకు రహదారి అభివృద్ధి పనులు చేయించారు. ఈ మూడు పనులు కలిపి ఒకే టెండరు ద్వారా చేశారు. అంత వరకు బాగానే ఉంది. అయితే పనులు పూర్తి కాకుండానే బిల్లులు చెల్లించడం విమర్శలకు దారితీస్తోంది. ఎవరైనా పని పూర్తయిన తర్వాత నాణ్యత పరిశీలించి బిల్లు చెల్లిస్తారు. అరకొరగా, అసంపూర్తిగా చేసిన పనులకు కూడా బిల్లు చెల్లించడం దారుణం. ర.భ.శాఖలో అన్నీ ఏకపక్ష నిర్ణయాలే. కనీసం నాణ్యతను కూడా ప్రశ్నించే వారులేరు. రహదారుల నిర్వహణకు ఏటా రూ.లక్షలు ఖర్చు చేస్తున్నారు. గుంతలు ఏర్పడిన చోట ప్యాచ్ వర్కులు చేయడం, ప్రమాద సూచికల బోర్డుల ఏర్పాటు, రహదారులపై రంగుల చారలు, ఫుట్‌పాత్‌లకు మరమ్మతులు తదితర పనులు నిత్యం జరుగుతున్నాయి. వాటిలోనే చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు తెలుస్తోంది.

నాణ్యత ప్రశ్నార్థకం

వంతెనకు ఇరువైపులా నిర్మించిన ఫుట్‌పాత్ పనుల్లో నాణ్యతా లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. క్యూరింగ్ కూడా సక్రమంగా చేయలేదు. అలాగే తుదిదశ పనులు ముగించలేదు. ఈ పనులు చేపట్టి రెండు వారాలు గడిచింది. తుది పనులు పూర్తి కాకుండానే బిల్లులు చెల్లించారు. అలాగే నాణ్యతలోపం ఉన్నా బిల్లులకు సిఫారసు చేయడం విశేషం. అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో గుత్తేదారులు ఇష్టారాజ్యంగా పనులు చేస్తున్నారు.

కొంత బిల్లు చెల్లించాం

- సంజీవయ్య, డీ.ఈ., ర.భ.శాఖ

వంతెన, రహదారుల నిర్వహణ పనులకు పార్ట్‌పేమెంట్ కింద కొంత బిల్లులు చెల్లించాం. ఫుట్‌పాత్ పనులకు ఫినిషింగ్ చేయాలని ఆదేశించాం. పూర్తి స్థాయిలో పనులు చేస్తేనే మొత్తం బిల్లు చెల్లిస్తాం. నాణ్యతలో రాజీపడే ప్రసక్తేలేదు.

క్రమశిక్షణతోనే విజయం

లక్ష్మీనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: క్రమశిక్షణతో ఉన్నతస్థాయికి చేరవచ్చని ఎస్పీ అశోక్‌కుమార్ తెలిపారు. సోమవారం పోలీస్ క్వార్టర్స్ సమీపాన ఉన్న సాంఘిక సంక్షేమశాఖ బాలుర వసతి గృహంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో ఎస్పీ పాల్గొన్నారు. విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి విద్యార్థులకు తినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తుపై ఎన్నో ఆశలు పెట్టుకుని ఉంటారని, వాటిని కలలు నెరవేర్చాలన్నారు. ప్రణాళికాబద్ధంగా చదివి విజయం సాధించాలన్నారు. మంచి నడవడిక ఉంటే సమాజంలో ఉత్తమ గుర్తింపు దక్కుతుందన్నారు. అనంతరం పూలమండీల అసోసియేషన్ నాయకులు దాదుబాషా ఆధ్వర్యంలో ఎస్పీని గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ ఐశ్వర్య రస్తోగి, డీఎస్పీ వెంకట్రావు, టుటౌన్ సీఐ ఆరోహనరావు, ఎస్ఐ శ్రీరామ్, వార్డెన్లు పాల్గొన్నారు.



కాలమానిని ఆవిష్కరిస్తున్న ఎస్ఈ సుబ్బారావు

సమాజ నిర్మాతలు ఇంజినీర్లు

మారుతీనగర్(అనంతపురం): సమాజ నిర్మాతలు ఇంజినీర్లని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం ఎస్ఈ సుబ్బారావు పేర్కొన్నారు. పంచాయతీరాజ్ ఇంజినీర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నూతన కాలమానిని సోమవారం ఎస్ఈ ఆవిష్కరించారు. నూతన సంవత్సరం సందర్భంగా ఇంజినీర్లు, కార్యాలయ సిబ్బంది ఎస్ఈకి పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపారు. ఎస్ఈ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ఇంజినీర్లు రహదారుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈలు చంద్రభాస్కర్‌రెడ్డి, కొండయ్య, భాగ్యరాజు, డీఈ ప్రభాకర్‌చౌదరి, ఇంజినీర్ల సంఘం ఉపాధ్యక్షుడు నారాయణస్వామి, ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిద్ధమైన శుద్ధ జల ప్లాంటు

రామినేపల్లి (రాప్తాడు), న్యూస్‌టుడే: రాప్తాడు పంచాయతీ రామినేపల్లిలో ప్రజలకు రక్షిత మంచి నీరు సరఫరా చేసేందుకు రూ.10 లక్షలు వెచ్చించి శుద్ధ జల ప్లాంటును నిర్మించినట్లు సర్పంచి వెంకట్రాముడు తెలిపారు. సర్పంచి మాట్లాడుతూ గ్రామంలోని ప్రజల ఆరోగ్యాలు కాపాడేందుకు గ్రామ నడిమధ్యన రక్షిత మంచి నీటి ప్లాంటును నిర్మించామన్నారు. వారం రోజుల్లో ప్రారంభించి ప్రజలకు నీరు సరఫరా చేయిస్తామని చెప్పారు. దీనికి మంత్రి పరిటాల సునీత నిధులు మంజూరు చేయించటంతో, వాటిని సకాలంలో వెచ్చించి పనులు చేయించినట్టు చెప్పారు.

అభినందనల వెల్లువ

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం కలెక్టర్‌కు శుభాకంక్షలు వెల్లువెత్తాయి. ఉద్యోగ సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు తరలివచ్చారు. దీంతో కలెక్టర్ నివాసం కిక్కిరిసింది. రెవెన్యూ ఉద్యోగుల సంఘం ముద్రించిన దైనందిని, లలితా కళా పరిషత్ సభ్యులు ముద్రించి దైనందిని, కాలమాన పట్టికను కలెక్టర్ విడుదల చేశారు. జిల్లా పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు పెద్దన్నగౌడ్, ఇతర సభ్యులు, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు బీసీఆర్ దాస్, ఇతర సభ్యులంతా కలెక్టర్‌కు బొకేలు అందజేసి, నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు జయరామప్ప, ఎల్‌కేపీ కార్యదర్శి నారాయణస్వామి, డాక్టర్ కేశన్న, వెంకటసుబ్బయ్య, ఏలూరు యంగన్న తదితరులు పాల్గొన్నారు.



కాలమానిని, దైనందిని విడుదల చేస్తున్న కలెక్టర్, ఎల్‌కేపీ సభ్యులు

సర్వతోముఖాభివృద్ధికి కృషి

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: విశ్వవిద్యాలయాల్లో నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉపకులపతులు, ఇతర అధికారులకు పుష్పగుచ్ఛాలు అందించి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో వర్సిటీ సర్వతోముఖాభివృద్ధికి ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పని చేయాలని ఉపకులపతి శ్రీనివాస్‌కుమార్ పేర్కొన్నారు. జేఎన్‌టీయూలో వర్సిటీ దైనందిని విడుదల చేశారు. రిజిస్ట్రార్ కృష్ణయ్య, విద్యాప్రణాళిక సంచాలకులు ఆనందరావు, ప్రధానాచార్యులు ప్రహ్లాదరావు, సంచాలకులు సత్యనారాయణ, ప్రశాంతి, యోహాన్, రామానాయుడు, సీఈ శశిధర్, ఉపప్రధానాచార్యులు దేవకుమార్ పాల్గొన్నారు.

ఎస్కేయూలో: ఎస్కేయూ ఆధ్వర్యంలో ముద్రించిన దైనందినిని ఉపకులపతి రాజగోపాల్ విడుదల చేశారు. బోధన, బోధనేతర ఉద్యోగులు, విద్యార్థులు ఉపకులపతికి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. రెక్టార్ లజపతి రాయ్, రిజిస్ట్రార్ సుధాకర్‌బాబులకు అభినందనలు తెలిపారు.

అక్షర ప్రగతి సాధిద్దాం

అనంతపురం విద్య: కొత్త సంవత్సరంలో అక్షర ప్రగతికి అందరూ కృషి చేయాలని డీఈఓ జనార్దనాచార్యులు పేర్కొన్నారు. సోమవారం డీఈఓ కార్యాలయంలో నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు సంఘాల కాలమానిని ఆవిష్కరించారు. పీఓ సుబ్రహ్మణ్యం, ఉపవిద్యాశాఖాధికారులు లక్ష్మీనారాయణ, మల్లికార్జునప్ప తదితరులు పాల్గొన్నారు.



జేఎన్‌టీయూ దైనందిని విడుదల



డీఈఓకు శుభాకాంక్షలు

చిరంజీవిని కలిసిన అనంత అభిమానులు

బళ్లారిరోడ్డు న్యూస్‌టుడే: కొత్త సంవత్సరం సందర్భంగా అనంతపురం చిరంజీవి యూత్ అభిమాన సంఘ రాష్ట్ర అధ్యక్షుడు షామీర్, కార్యదర్శులు చలపతి, చౌడయ్య మెగాస్టార్ చిరంజీవికి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో ఆయన నివాసంలో కలసి శుభాకాంక్షలు తెలిపినట్లు అభిమానులు తెలిపారు. తన అభిమానులుగా ఉంటూ సమాజ సేవలో పాల్గొనాలని, ప్రజల సంక్షేమానికి కొత్త సంవత్సరంలో మరింత ఉత్సాహంగా పాల్గొనాలని చిరంజీవి తెలిపినట్లు పేర్కొన్నారు.



చిరంజీవికి శుభాకాంక్షలు తెలుపుతున్న అభిమానులు

ధర్మవరం

తెదేపా జెండా కాల్చివేత

తాడిమర్రి, న్యూస్‌టుడే: దాడితోట గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి కొందరు ఆకతాయిలు మద్యం మత్తులో తెదేపా జెండాను తగులబెట్టారు. నిందితులను శిక్షించాలని తెదేపా నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై వేణుగోపాల్ గ్రామంలో పర్యటించి గ్రామంలో ఎటువంటి గొడవలు జరగకుండా పోలీసు సిబ్బందిని రక్షణగా ఏర్పాటు చేశారు.

విస్తృతంగా వాహనాల తనిఖీ

బత్తలపల్లి, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకోని యువకులు ద్విచక్ర వాహనాలతో ఇష్టారాజ్యంగా ప్రదర్శన చేపట్టడంతో పోలీసులు తనిఖీ చేపట్టారు. ఆదివారం అర్ధరాత్రి యువకులు బాణాసంచా కాలుస్తూ ద్విచక్ర వాహనాలపై తిరుగుతుండటంతో ఎస్సై హారూన్‌బాషా తనిఖీలు చేపట్టారు. మద్యం తాగిన వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేశారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ వీరపాండియన్

జన్మభూమి కార్యక్రమంపై వీడియోకాన్ఫరెన్స్

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం ఆర్డీవో కార్యాలయంలో సోమవారం జిల్లాకలెక్టర్ వీరపాండియన్, జేసీ రమామణి, జేసీ-2 ఖాజామొహిద్దీన్, ఐసీడీఎస్ పీడీ వెంకటేశం, ఆర్డీవో బాలానాయక్, జిల్లా అధికారులు సీఎం వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. జన్మభూమి కార్యక్రమంపై ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ధర్మవరం పర్యటనకు వచ్చిన సమయంలో సీఎం వీడియోకాన్ఫరెన్స్ ఉండడంతో కలెక్టర్‌తో పాటు జిల్లా అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

స్వచ్ఛ సాధనకు నిధులు

డంపింగ్‌యార్డులో పనుల పునరుద్ధరణ

ధర్మవరం పట్టణం,న్యూస్‌టుడే: పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు. అప్పుడే దేశం అన్ని విధాలుగా పురోగతిని సాధిస్తుంది. దేశ వ్యాప్తంగా స్వచ్ఛ సేవపై సర్వే నిర్వహించి పురపాలకశాఖలకు ర్యాంకులు కేటాయిస్తున్నారు. ఈ నేపథ్యంలో ధర్మవరం పురపాలక శాఖ పరిధిలోని మల్లేనిపల్లి గ్రామం వద్ద 25 ఎకరాల్లో డంపింగ్ యార్డును రూ. లక్షలు వెచ్చించి ఏర్పాటు చేశారు. వార్డుల్లో సేకరించిన చెత్తను తీసుకెళ్లి వృథాగా వేయకుండా వర్మీకంపోస్టు ఎరువును తయారు చేయడానికి సదుపాయాలు కల్పించారు.



నెర్రెలిచ్చిన సిమెంటు తొట్టెలు

రూ.8 లక్షలు కేటాయింపు

2017 డిసెంబరు 30వ తేదీన జరిగిన కౌన్సిల్ సమావేశంలో డంపింగ్ యార్డులో అభివృద్ధి పనులు చేయడానికి పురపాలక సాధారణ నిధులు రూ. ఎనిమిది లక్షలు కేటాయించారు. డంపింగ్ యార్డు వద్ద నిర్మించిన కాపలాదారుల గది, ప్రదర్శన బోర్డుకు రంగులు వేయడానికి రూ. లక్ష, వర్మీకంపోస్టు సిమెంట్ తొట్టెల పునరుద్ధరణకు రూ. లక్ష, నీటి వసతి కల్పించడానికి రూ. లక్ష, చెత్తను లెవెలింగ్ చేయడానికి రూ. నాలుగు లక్షలు, తాగునీటి సరఫరా కేంద్రం వద్ద ఉంచిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలించడానికి రూ. లక్ష చొప్పున నిధులు ఖర్చు చేయడానికి ఇంజనీరింగ్ అధికారులు ప్రణాళిక సిద్ధం చేసి కౌన్సిల్‌లో తీర్మానం చేశారు.



మల్లేనిపల్లి వద్ద ఉన్న పురపాలకశాఖ డంపింగ్‌యార్డు

వేసిన చెత్తను తొలగించడానికి మళ్లీ బిల్లులు

పట్టణంలో సేకరించిన చెత్తను డంపింగ్ యార్డులో వదలకుండా ట్రాక్టర్లు, అద్దె ఆటోలు చెత్తను తీసుకెళ్లి తిక్కస్వామి ఆలయ సమీపంలోని తాగునీటి సంపు వద్ద వేశారు. ఆ చెత్తను తరలించడానికి గతంలో పురపాలక ట్రాక్టర్లకు డీజిల్, అద్దె ఆటోలకు అద్దెల రూపేణ రూ. లక్షల్లో చెల్లించారు. మళ్లీ అదే చెత్తను తాగునీటి సంపు వద్ద లేకుండా చేయడానికి రూ. లక్ష వెచ్చించారు. అధికారులు నిర్లక్ష్యంతో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు.

నేటి నుంచి జన్మభూమి-మాఊరు

తాడిమర్రి, న్యూస్‌టుడే: మండలంలోని రామాపురం, కునుకుంట్ల గ్రామాల్లో మంగళవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్పీడీవో దివాకర్ తెలిపారు. గ్రామ సభలో అన్ని శాఖల అధికారులు పాల్గొంటారని, ప్రజలు తమ సమస్యలను వారి దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తామని ఎమ్పీడీవో పేర్కొన్నారు.

నేడు గరిశనపల్లిలో..

బత్తలపల్లి: మండలంలోని గరిశనపల్లి, దంపెట్ల గ్రామాల్లో మంగళవారం గ్రామసభలు నిర్వహిస్తునట్లు ఎమ్పీడీవో ప్రభాకర్‌గౌడ్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. మంగళవారం గరిశనపల్లి, దంపెట్ల గ్రామాల్లో గ్రామ సభలు జరుగుతాయని, ఆయా పంచాయతీ ప్రజలు ఉండి సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకు రావాలని కోరారు.

నేడు జరిగే వార్డులివే..

ధర్మవరం,న్యూస్‌టుడే: పట్టణంలో మంగళవారం నిర్వహించనున్న ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ పాల్గొననున్నారు. పట్టణంలోని 1వ వార్డు గూడ్స్‌షెడ్‌కొట్టాల మున్సిపల్ పాఠశాల, 2వ వార్డులో చంద్రబాబునగర్‌లోని రామస్వామి ఆలయప్రాంగణం, 3వ వార్డులో చంద్రబాబునగర్ చౌడమ్మ ఆలయం, 4వ వార్డులో శాంతినగర్ మున్సిపల్ పాఠశాల, 5వ వార్డులో శివానగర్ రామస్వామి ఆలయం, 6,7 వార్డులకు సంబంధించి శివానగర్ మున్సిపల్ పాఠశాల ప్రాంతాల్లో జన్మభూమి సభలు నిర్వహిస్తున్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ గుర్రం రవి సోమవారం పర్యవేక్షించారు.

నేటి నుంచి గ్రామీణ మండలంలో...

ధర్మవరం పట్టణం,న్యూస్‌టుడే: మండల పరిధిలోని 18 గ్రామ పంచాయితీల్లో నేటి నుంచి జన్మభూమి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఎంపీడీవో వెంకటరాముడు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2న సుబ్బరావుపేట, తుమ్మల, 3న ఎలకుంట్ల, నేలకోట, 4న దర్శనమల, వి. తిమ్మాపురం, 5న రావులచెరువు, దర్మపురి, 6న పోతులనాగేపల్లి, సీసీ కోట, 7న మల్లాకాలువ, 8న పోతుకుంట, రేగాటిపల్లి, 9న ఉప్పునేషనపల్లి, కుణుతూరు, 10న చిగిచెర్ల, చింతలపల్లి, 11న గొట్లూరు పంచాయతీల్లో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

మంచి ఆలోచనతో ముందడుగు వేయాలి

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: మంచి ఆలోచనతో పనులు చేస్తే అవి ఎప్పటికీ వృథా కావని గ్రామీణ ఎస్సై యతేంద్ర విద్యార్థులకు వివరించారు. సోమవారం ధర్మవరం మండలంలోని మోటమర్ల గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలిక పాఠశాలలో 2018 నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ఎస్సై ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గడిచిన క్షణాన్ని వదలివేసి, భవిష్యత్తు గురించి ఆలోచిస్తూ లక్ష్యం వైపు విద్యార్థులు అడుగులు వేయాలని సూచించారు. ప్రభుత్వం పేద బాలిక విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించడానికి మెరుగైన వసతులు కల్పిస్తోందని చెప్పారు. వీటిని సద్వినియోగం చేసుకొని ఉత్తమ విద్యార్థులుగా ఎదగాలని కోరారు. క్రీడల్లో రాణించడానికి క్రీడా సామగ్రిని అందిస్తామని చెప్పారు. అనంతరం కేక్‌కట్ చేసి విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో కేజీబీవీ ఎస్‌వో వాణిశ్రీ, ఉపాధ్యాయులు బృందం, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్సై యతేంద్ర

సమయపాలన పాటించాలి

గోరంట్ల: ఏపీటీఎఫ్ (1938) మండల శాఖ ఆధ్వర్యంలో 2018 సంవత్సర దైనందిని, కాలమానిని మండల విద్యాశాఖాధికారి కలీముల్లా ఎమ్మార్సీలో సోమవారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ సంఘాలు ఎంతో అవసరమన్నారు. విద్యార్థుల ప్రగతికి కృషి చేస్తూ సమయపాలన పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ (1938) శాఖ మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయక్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న సంఘం అధ్యక్షుడు చిట్టి

పింఛనర్లకు అన్నదానం

ధర్మవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఆరేళ్ల కిందట ప్రారంభించిన పింఛను పథకంలో ప్రస్తుతం 150 మంది లబ్ధి పొందుతున్నారని ఈ సంఖ్యను మరింత పెంచేందుకు దాతలు ముందుకు రావాలని తొగటవీధిలోని శ్రీశాంతకళ చౌడేశ్వరీదేవి ఆలయ అభివృద్ధి సంఘం అధ్యక్షుడు దాసరి చిట్టి పేర్కొన్నారు. సోమవారం ఆలయం సమీపంలోని బండిరామాలయం ఆవరణలో పట్టణంలో ఆసరా లేని వారికి నెలనెలా రూ. 200 పింఛనుగా 150మందికి పంపిణీ చేస్తున్నారు. సోమవారం చేపట్టిన ఈకార్యక్రమం సందర్భంగా వారికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సంపాదనలో కొంత సేవకు వినియోగించాలి



కొత్త కమిటీ ప్రమాణ స్వీకారం

ధర్మవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: తమ సంపాదనలో కొంతైన సేవా కార్యక్రమాలకు వినియోగించాలన్న సదభిప్రాయమే ఆదర్శసేవా సంఘం నిర్మాణానికి పునాది అయిందని ప్రభుత్వ హిందీ పండిట్ వేణుగోపాలచార్యులు పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఆదర్శసేవా సంఘం 13వ వార్షికోత్సవం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేసింది. సంఘం అధ్యక్షుడిగా శాగా సురేష్, కార్యదర్శిగా బండారు ఆదినారాయణ, కోశాధికారిగా మాయకుంట్ల సత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సంఘం వ్యవస్థాపకులు బాలం పద్మనాభయ్య, భీమిశెట్టి కృష్ణమూర్తి, రంగన కుమారస్వామి, గూడూరు మోహన్‌దాస్, పద్మశాలీయ సంఘం జిల్లా అధ్యక్షుడు మెటికల కుళ్లాయప్ప మాట్లాడారు. నూతన అధ్యక్షుడుకు చెన్నా సూర్యప్రకాష్ మొక్కను బహూకరిస్తూ మొక్కలు విస్తృతంగా నాటాలని సూచించారు. కార్యక్రమంలో తొడూరు దస్తగిరి, బండారు సూర్యనారాయణ, పామిశెట్టి రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

రెండు దుకాణాలకు నిప్పు

చాకార్లపల్లి(సోమందేపల్లి),న్యూస్‌టుడే: సోమందేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని చాకార్లపల్లి వద్ద రహదారి పక్కనే రెండు దుకాణాలకు ఆదివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టారు. గ్రామానికి చెందిన ఆదినారాయణ, బాలప్ప ప్రధాన రహదారి పక్కనే రైల్వే గేటు ఉండటంతో చెక్క పెట్టెల దుకాణాలను ఏర్పాటు చేసుకొని తినుబండారాలు, టీ, కాఫీ, వంటివి విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నారు. ప్రతిరోజులాగే ఆదివారం రాత్రి 9గంటలకు దుకాణాలకు తాళం వేసుకొని ఇళ్లకు వెళ్లారు. అర్ధరాత్రి సమయంలో రెండు దుకాణాలకు మంటలు అంటుకొని కాలిపోతున్న విషయాన్ని తెలుసుకొని వాటిని ఆర్పడానికి పలువురు ప్రయత్నించినా ప్రయోజనం లేకపోయింది. గ్యాస్ సిలిండర్లను బయటకు తీసేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. పోలీసులకు ఫిర్యాదు చేశామని బాధితులు తెలిపారు.

ధర్మవరం

విద్యతోనే అభివృద్ధి సాధ్యం

పాపిరెడ్డిపల్లి(సోమందేపల్లి): జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు నూతన సంవత్సర వేడుకలను సోమవారం రాత్రి ఏఎస్సై తిరుపాల్‌నాయక్, సిబ్బంది కేజీబీవీ విద్యార్థినుల మధ్య ఘనంగా నిర్వహించారు. కేకును కోసి విద్యార్థినులకు పంచిపెట్టారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని ఏఎస్సై ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం

వైజంక్షన్(సోమందేపల్లి): ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఏపీటీఎఫ్ పోరాడుతోందని ఆ ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రంగేష్‌కుమార్, విజయ్‌కుమార్ నాయక్ పేర్కొన్నారు. సోమవారం విద్యాధికారి ఆంజనేయులునాయక్ ఆధ్వర్యంలో సంఘం నాయకులు, ఉపాధ్యాయులు ఏపీటీఎఫ్ కాలమానిని, దైనందినిలను విడుదల చేశారు.



ఎమ్మెల్యేకు పూలమాల వేసి శుభాకాంక్షలు తెలుపుతున్న మున్సిపల్ ఛైర్మన్, వైస్‌ఛైర్మన్



ధర్మవరం: కేక్ కట్ చేస్తున్న ఆర్డీవో బాలానాయక్



ధర్మవరం: ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థినుల నృత్యం



ఎస్‌బీఐ కాలనీ: మాజీ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న నాయకులు, కార్యకర్తలు

అంబరాన్ని తాకిన నూతన సంబరం

ధర్మవరం,న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలు ప్రజలు సోమవారం ఘనంగా జరుపుకొన్నారు. ధర్మవరం ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణను తెదేపా నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతపురంలోని ఎమ్మెల్యే నివాసంలో వేడుకలను జరుపుకొన్నారు. ధర్మవరం మున్సిపల్ ఛైర్మన్ బీరే గోపాలకృష్ణ, వైస్‌ఛైర్మన్ గవ్వలబాబు, ఎంపీపీ వేణుగోపాల్‌రెడ్డి, మార్కెట్‌యార్డు ఛైర్మన్ కమతం కాటమయ్య, జడ్పీటీసీ సభ్యుడు రామాంజనేయులు, తెదేపా పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిప్పల మల్లికార్జున, పురుషోత్తంగౌడ్ పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వివిధ శాఖల అధికారులు ఎమ్మెల్యేను కలిశారు.

ఘనంగా ఆంగ్ల సంవత్సరాది వేడుకలు

ధర్మవరం,న్యూస్‌టుడే: ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో బాలానాయక్ కేక్ కట్ చేశారు. డివిజన్‌లోని తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఆర్డీవోకు శుభాకాంక్షలు తెలిపారు. ధర్మవరం తహసీల్దార్ మహబూబ్‌బాషా, ఉప తహసీల్దార్ నారాయణమూర్తి, ఆర్డీవోకు మొక్కను అందజేసి కార్యాలయం ఆవరణలో నాటించారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ లక్ష్మీకాంతరెడ్డి, కళాశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ బండి వేణుగోపాల్ కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. పట్టణ పోలీసుస్టేషన్‌లో ఇన్‌ఛార్జి డీఎస్పీ రామవర్మను సీఐ హరినాథ్, పోలీసులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే ఇంట..

ఎస్‌బీఐ కాలనీ(ధర్మవరం పట్టణం),న్యూస్‌టుడే: సోమవారం స్థానిక ఎస్‌బీఐ కాలనీలోని మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నివాసంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఆయనకు శుభాకాంక్షలు తెలపడానికి వైకాపా నాయకులు, కార్యకర్తలు వచ్చారు. అభిమానులు తెచ్చిన కేకును ఆయన కట్ చేశారు.

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో ఆదివారం రాత్రి యువత కేరింతలు కొడుతూ 2018 ఏడాదికి స్వాగతం పలికారు. సోమవారం ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. బాలుర జూనియర్ కళాశాల క్రీడామైదానంలో క్రీడాకారులు శంకర్ నారాయణ, జయచంద్రారెడ్డి, అంజి, చందు, హిదయతుల్లా, తదితర క్రీడాకారులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆదర్శ పాఠశాలలో అధ్యాపకుడు నారాయణ విద్యార్థులు చేత కేక్ కట్ చేయించి విద్యార్థులకు పంపిణీ చేశారు. ప్రభుత్వం విప్ పల్లె రఘునాథ్‌రెడ్డికి స్థానిక సాయినగర్ కాలనీలోని శ్రీ శ్రీనివాస డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ ఖాసీంపీరా, వైస్ ప్రిన్సిపల్ ముసలిరెడ్డి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

తాడిమర్రిలో

తాడిమర్రి, న్యూస్‌టుడే: తాడిమర్రిలో ప్రజలు కొత్త సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో కేకులు కోశారు. ఎస్సై వేణుగోపాల్ సిబ్బందితో కలిసి కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్యార్థినులతో కేక్ కట్ చేయించారు. కార్యక్రమంలో కేజీబీవీ ఉపాధ్యాయ బృందం, పోలీసులు పాల్గొన్నారు.



ధర్మవరం పట్టణం: ఆదర్శ పాఠశాలలో..



తాడిమర్రి: కేజీబీవీలో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న ఎస్సై వేణుగోపాల్



సువార్త కార్యక్రమంలో షిలోహు మందిరం క్రైస్తవులు

ఏసు బోధనలు ఆచరణీయం

ధర్మవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఏసుక్రీస్తు బోధించిన సూక్తులు ఆచరణీయమని, కొత్త ఏడాది అంతా వాటిని ఆచరణలో పెట్టాలని షిలోహు మందిరం సోమవారం సువార్త కార్య క్రమాన్ని నిర్వహించింది. దేవుని మార్గం గురించి క్రైస్తవ సోదరులకు వినిపించడమే సువార్త ముఖ్య లక్ష్యమని పాస్టర్ జేమ్స్ తెలిపారు. షిలోహు మందిరం వద్ద ప్రారంభమైన ప్రదర్శన ప్రధాన వీధుల్లో కొనసాగించారు. పాస్టర్‌జేమ్స్‌తో పాటు చంద్ర ఇజ్రాయిల్ తదితరులు కార్యక్రమానికి చేయూతనందించారు.

ఆలయాల్లో భక్తిశ్రద్ధలతో పూజలు

ధర్మవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పట్టణంలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. ధనుర్మాస పూజలు జరుగుతుండటం, నూతన సంవత్సరాది శుభారంభం కావడంతో ప్రతి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి దేవాలయంలో పూజలకు వేలాదిమంది భక్తులు హాజరయ్యారు. కొత్తపేట శ్రీలక్ష్మీవేంకటేశ్వరాలయం, శ్రీనివాసనగర్‌లోని వేంకటేశ్వరాలయం, సాయినగర్‌లోని షిరిడీ సాయిబాబా దేవాలయం, కొత్తపేట సీతారామాంజనేయస్వామి దేవాలయం, సాలెవీధిలోని శమీనారాయణస్వామి దేవాలయం, తొగటవీధిలోని శాంతకళ శ్రీచౌడేశ్వరీ దేవాలయం, బ్రాహ్మణవీధిలోని వెన్నముద్దల వేణుగోపాలస్వామి, శ్రీకన్యకాపరమేశ్వరి దేవాలయం, జోగోనికుంటలోని ఆంజనేయస్వామి దేవస్థానం, లక్ష్మీనగర్, గీతానగర్, శివానగర్‌లోని సీతారామాంజనేయస్వామి దేవాలయాలు, పరకాల మఠం, గాంధీనగర్ శ్రీచౌడేశ్వరీ దేవాలయం భక్తులతో కిటకిటలాడాయి.





లక్ష్మీనగర్ కోదండరామస్వామి దేవాలయంలో..

చెన్నకేశవాలయంలో భక్తుల సందడి

తెలుగునాడు ఉపాధ్యాయ సంఘ కాలమానిని ఆవిష్కరణ

ధర్మవరం, న్యూస్‌టుడే: తెలుగునాడు ఉపాధ్యాయ సంఘ కాలమానినిని సోమవారం మండల విద్యాశాఖాధికారి నూర్‌అహమ్మద్ ఆవిష్కరించారు. స్థానిక ఎమ్మార్సీ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చిత్రా ఆంజనేయులు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్లికార్జున, శ్రీనివాసులు, గౌరవాధ్యక్షుడు ఈశ్వరయ్య, డివిజన్ కార్యవర్గసభ్యులు శ్రీరాములు, నారాయణదాస్, బాలయ్య, కోశాధికారి కళావతి, నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు (నిన్నటివి కిలోల్లో)

ధర్మవరం: పచ్చిమిరప-రూ.15, టమోటా రూ.5, క్యారెట్ - రూ.50, కాకర -రూ.30, వంకాయలు - రూ.15, బీట్‌రూట్ - రూ.40, బంగాళాదుంపలు - రూ.15, చౌడేకాయలు - రూ.30, బీరకాయలు-రూ.20, ముల్లంగి - రూ.30, క్యాబేజి - రూ.30, బీన్స్-రూ.50, బెండ - రూ.20, ఉల్లిపాయలు - రూ.40.

నిత్యావసర వస్తువుల ధరలు

కందిపప్పు-రూ.65, పెసరపప్పు-రూ.75, ఉద్దిబేడలు -రూ.70, శనగబేడలు - రూ.75, బియ్యం(మేలురకం) -రూ.50, రెండోరకం - రూ.40, బెల్లం -రూ.55, చక్కెర - రూ.40, ఎండుమిరప - రూ.80, గోధుమపిండి - రూ.24, వేరుశనగ-రూ.70, చింతపండు - రూ.220.

తెరపై ఈనాడు

లక్ష్మీనారాయణ- సప్తగిరి ఎల్ఎల్‌బీ, **సిద్ధార్థ-** 2 కంట్రీస్, **వరలక్ష్మి -** ఒక్క క్షణం, **విజయలక్ష్మి-** జ్యామంజి, **లక్ష్మీచక్ర వర్తి-** రాజా ది గ్రేట్, **రంగా సినీ సెంట్రల్-** ఎంసీఏ, రాజా ది గ్రేట్, హలో, ప్రాజెక్ట్ జడ్

గ్యాస్ సమాచారం

శ్రీలక్ష్మి హెచ్‌పీగ్యాస్ ఎంటర్‌ప్రైజెస్ ఫోన్ నెం.08559-222244
నమోదు తేదీ: 01.01.2018 సరఫరా తేదీ: 02.01.2018

గుంతకల్లు

క్రీస్తు చూపిన మార్గంలో నడుద్దాం

వజ్రకరూరు, న్యూస్‌టుడే: వజ్రకరూరు సీఎస్ఐ చర్చిలో సోమవారం తెల్లవారు జామున నూతన సంవత్సర వేడుకలను వైభవంగా నిర్వహించారు. చర్చిలో ప్రార్థనలు చేసి క్రీస్తు బోధనలు సోదరి సోని క్రైస్తవులకు వివరించారు. కొత్త సంవత్సరం సమయం రాగానే కేకు కోసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. కొనకొండ్ల, చాబాల, గంజికుంట, పందికుంట, గడేహోతూరు, పీసీపీ కొత్తకోట చర్చిల్లో కూడా నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు.

విద్యాభివృద్ధికి చొరవ చూపండి

ఉరవకొండ పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ విద్యాలయాలకు వచ్చే విద్యార్థులకు గుణాత్మక విద్యను బోధిస్తూ వారి విద్యాభివృద్ధికి విద్యాధికారులు, ఉపాధ్యాయులు పూర్తి స్థాయిలో చొరవ చూపాలని ఎంపీపీ సుంకురత్నమ్మ పేర్కొన్నారు. సోమవారం ఆమెకు మండల విద్యాధికారి ఈశ్వరప్ప, ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి హనుమప్ప, రాష్ట్ర సమితి సభ్యుడు సాకే భాస్కర్ తదితరులు పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు.

అంబరాన్ని అంటిన నూతన సంబరం



గుంతకల్లు: సీపీఐ కార్యాలయంలో సంబరాలు



గుంతకల్లు: రైల్వే అధికారులకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



గుంతకల్లు: ఎమ్మెల్యేకు తీపిపదార్థాలను ఇస్తున్న నాయకులు

గుంతకల్లు, న్యూస్‌టుడే: పట్టణంలో నూతన సంవత్సర సంబరాలు సోమవారం జరిగాయి. ఎమ్మెల్యే జితేంద్రగౌడ్‌కు వివిధ శాఖల అధికారులు, తెదేపా నాయకులు, కోదండరామ స్వామి, కసాపురం ఆలయం ట్రస్టు బోర్డు ప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ అధ్యక్షురాలు అపర్ణకు మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ వివిధ శాఖల అధికారులు కలిసి శుభాకాంక్షలు చెప్పారు. డీఆర్ఎం విజయ్‌ప్రతాప్ సింగ్, ఏడీఆర్ఎం రాజు, డీఎస్పీ శ్రీధర్‌రావు, సీఐ రాజాను ఇతర శాఖల అధికారులు కలిసి శుభాకాంక్షలు చెప్పారు. సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గం కన్వీనర్ గోవిందు కేకును కట్ చేశారు. వైకాపా నియోజకవర్గ బాధ్యుడు వెంకటరామిరెడ్డికి అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం ఆసుపత్రిలో పర్యవేక్షకురాలు డాక్టర్ కమలమ్మ ఆధ్వర్యంలో సంబరాలు జరిగాయి.

కసాపురంరోడ్డు(గుంతకల్లు గ్రామీణం): పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీపీ రాయలరామయ్య, ఎంపీడీవో శంకర్ కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

గుత్తి: గుత్తిలోని మాజీ ఎమ్మెల్యే మధుసూదన్‌గుప్తా ఇంటిలో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. ఆయన్ను గజమాలతో ఘనంగా సన్మానించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ తులశమ్మ, తెదేపా రాష్ట్ర కార్యదర్శి వెంకటశివుడుయాదవ్ కేకు తినిపించుకున్నారు. ఏపీటీఎఫ్ కాలమాన పట్టికను ఎంపీపీ వీరభద్రయ్య ఆవిష్కరించారు. బలిజసంఘం నాయకులు కొత్తూరులోని ఆనాథ ఆశ్రమంలోని వృద్ధులు, పిల్లలకు మిఠాయిలు పంపిణీ చేశారు.

పామిడి: మండల కేంద్రం, గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకను మండల ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సుమిత్రమ్మ, కార్యాలయ సిబ్బంది నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కేక్‌ను కోసి సంబరాలు జరుపుకొన్నారు.



గుంతకల్లు: మున్సిపల్ అధ్యక్షురాలుకు శుభాకాంక్షలు తెలుపుతూ..



గుంతకల్లు: వెంకటరామిరెడ్డిని పూలమాలతో సత్కరిస్తూ..



గుత్తి: మధుసూదన్‌గుప్తాను అభినందిస్తున్న కార్యకర్తలు



గుంతకల్లు గ్రామీణం: కేకు తినిపిస్తున్న ప్రతినిధి

అనాథలకు అండగా నిలుస్తాం

ఉరవకొండ పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని బేతేలు ప్రార్థన మందిరంలో తెలుగునాడు విద్యార్థి సంఘం అనాథ చిన్నారుల మధ్య కొత్త సంవత్సరం వేడుకలను నిర్వహించింది. వారి మధ్యనే కేకు కోసి సంబరాలు చేసుకున్నారు. వారికి పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అనాథ చిన్నారులకు తాము అన్నదమ్ములుగా నిలుస్తూ, వారికి అండగా నిలిచే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని అక్కడ నిర్వహించినట్లు టీఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు భార్గవ రాముడు పేర్కొన్నారు.



మంకీటోపీలను పంపిణీ చేస్తున్న కేశవ్

నెట్టికంటి ఆంజనేయుడిని దర్శించుకొన్న ఎమ్మెల్సీ

కసాపురం(గుంతకల్లు), న్యూస్‌టుడే: తెదేపా నాయకుడు ఎమ్మెల్సీ పయ్యావుల కేశవ్ సోమవారం కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామిని దర్శించుకొన్నారు. ఆయన ఆలయానికి రాగానే ఆలయం అధికారులు, సిబ్బంది, వేదపండితులు, అర్చకులు స్వాగతం పలికారు. మండపం చుట్టూ ప్రదక్షిణలు చేసి మూలవిరాట్టును దర్శించుకొన్నారు. మండపంలో అర్చకులు ఆయన్ను దీవించారు. పట్టణ తెలుగు యువత నాయకుడు రామన్న ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సేవా కార్యక్రమంలో కేశవ్ పాల్గొన్నారు. ఆలయం వద్ద అనాథలకు, నిరుపేదలకు చలికాలంలో ఇబ్బంది పడకుండా ఉండేందుకు రామన్న ఇచ్చిన మంకీ టోపీలను కేశవ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.

కొలువుల సాధనకు నైపుణ్యమార్గం

కసాపురంరోడ్డు (గుంతకల్లు), న్యూస్‌టుడే : నిరుద్యోగులు వివిధ సంస్థల్లో ఉద్యోగాల్లో చేరడానికి ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఉచితంగా ఇస్తున్న శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్. ఎస్. జి. ఎస్. ఎయిడెడ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామకృష్ణ నాయుడు అన్నారు. సంస్థ ఆధ్వర్యంలో కళాశాలలో 40 రోజుల పాటు జరిగిన ఉచిత శిక్షణ సోమవారం ముగిసింది. అనంతరం మాట్లాడుతూ సంస్థలు నైపుణ్యం కల్గిన ఉద్యోగులకు అవకాశం కల్పిస్తున్నాయి కాబట్టి ఇందుకు అనుగుణంగా నిరుద్యోగులు నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలని చెప్పారు. శిక్షణ శిబిరంలో శిక్షకులు ట్యాలీ, జి. ఎస్. టి. తో పాటు పోటీ పరీక్షల అంశాల గురించి బోధించారని తెలిపారు. శిక్షణ పొందిన వారికి ఎస్. కె. విశ్వవిద్యాల అధికారులు పరీక్షలు నిర్వహించి ధ్రువీకరణ పత్రాలను ఇవ్వనున్నారని పేర్కొన్నారు. ఈ పత్రాలు ఉన్నవారికి సంస్థలు ప్రాధాన్యం ఇస్తాయన్నారు. త్వరలో రెండో బ్యాచ్ శిక్షణ తరగతులను ప్రారంభిస్తామని చెప్పారు. కార్యక్రమంలో శిక్షకులు ప్రశాంతి, అధ్యాపకులు రామాంజనేయులు, వాణిజ్య అధ్యాపకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపల్

సత్ప్రవర్తనతో నడుచుకోవాలి

నెహ్రూకాలనీ (పామిడి), న్యూస్‌టుడే: ఆ దేవుడి ఆశీర్వాదాలు ఎల్లవేళలా మనపై ఉండడం వల్లే మన జీవితాలు ఫలప్రదమవుతున్నాయని, ఆత్మప్రభోదాను సారం సత్ప్రవర్ధనతో నడుచుకోవాలని బిషప్ ఎమిరైట్స్ రైట్ రెవరెండ్ సీబీఎం పెడ్రిక్‌బాబు అన్నారు. సోమవారం స్థానిక నెహ్రూకాలనీలోని సీఎస్ఐ చర్చిలో పాస్టర్ డేవిడ్‌నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. సంఘ కార్యదర్శి పరదేశి విజయశేఖర్ రాజు, సభ్యులు ఎంసీ పాల్, సాంసన్, పీసీ రత్నరాజు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న రెవరెండ్ సీబీఎం ఫెడ్రిక్‌బాబు

రైతులకు అన్నదాత పుస్తకాలు ఎంతో ఉపయోగకరం

పామిడి, న్యూస్‌టుడే: అన్నదాత పుస్తకాలు రైతులకు ఎంతో ఉపయోగకరమని, వాటి ద్వారా పంటల సాగుకు మెరుగైన పద్ధతులను నేర్చుకోవాలని వైఎస్సార్ ఛారిటబుల్ ట్రస్టు అధినేత జీవానందరెడ్డి రైతులకు తెలియజేశారు. స్థానిక వైఎస్సార్ కార్యాలయంలో సోమవారం ఆయన ట్రస్టు సభ్యులతో కలిసి మండల రైతులకు అన్నదాత డైరీలను ఉచితంగా అందించారు. ఆయన మాట్లాడుతూ రైతులకు అన్నదాత పుస్తకాలు ఎంతో దోహదపడుతాయన్నారు. ప్రతినెలా వచ్చే పుస్తకాలను గ్రామాలకు పంపుతామని, వాటిని చదివి తెగుళ్ల నివారణకు, పంటల సాగుకు అవసరమైన సలహాలు, సూచనలు తెలుసుకొని అధిక దిగుబడులు సాధించాలన్నారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు రామకృష్ణ, నక్కానారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, మనోహర్‌రెడ్డి, మండల రైతులు పాల్గొన్నారు.



డైరీలతో జీవానందరెడ్డి, ప్రతినిధులు

గుంతకల్లు

అర్హులకు సంక్షేమ పథకాలు

(గుంతకల్లు గ్రామీణం), న్యూస్‌టుడే: నేటి నుంచి జరిగే ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో అన్నీ శాఖల అధికారులు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీపీ రాయలరామయ్య తెలిపారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించడం కోసమే జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అధికారులు, నాయకులు ప్రజలకు తెలిపి అర్హులకు అందేలా చూడాలని, కొత్తగా వచ్చిన రేషన్‌కార్డులు, ఫింఛన్లు లబ్ధిదారులకు అందించాలన్నారు.

అయ్యప్ప భక్తులకు అన్నదానం

ఉరవకొండ పట్టణం: పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. స్వామి మూల విరాట్టును ప్రత్యేకంగా అలంకరించి, పూజ నిర్వహించారు. భారీగా పాల్గొన్న దీక్షాపరులు స్వామి పాటలతో ఆలయ ప్రాంగణాన్ని హోరెత్తించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరం ప్రారంభాన్ని పురస్కరించుకుని ఆలయ శాశ్వత దాత, పట్టణంలోని త్రివేణి ఎరువుల దుకాణం యజమాని రాయల భీమన్న భక్తులకు అన్నదానం నిర్వహించారు.



నేటి నుంచి జన్మభూమి.. మాఊరు

పామిడి, న్యూస్‌టుడే: స్థానిక నగర పంచాయతీ పరిధిలోని 20 వార్డుల్లో మంగళవారం నుంచి 10వ తేదీ వరకు జన్మభూమి - మాఊరు కార్యక్రమం కొనసాగుతుందని కమిషనరు నాసిర్‌హుసేన్ పేర్కొన్నారు. అధికారులను 11 టీంలుగా ఏర్పడి అన్నీవార్డుల్లో అధికారులు నిర్వహిస్తారన్నారు. 11, 12 వార్డులకు స్థానిక తగ్గ దేవాలయ ఆవరణలో, 01, 02 వార్డులకు పి.కొండాపురం గ్రామ సుంకులమ్మ ఆలయ ఆవరణలో, 15, 16 వార్డులకు శ్రీభోగేశ్వరస్వామి ఆలయ ఆవరణలో, 03, 05 వార్డులకు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో, 06, 07 వార్డులకు శ్రీఅంబాభవానీ గుడి సమీపాన, 08 వార్డుకు విజ్ఞాన్ పబ్లిక్ పాఠశాల సమీపాన, 19వ వార్డుకు పి.కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల సమీపాన, 20వ వార్డుకు ఎద్దులపల్లిరోడ్డులోని ఎస్సీ బాలుర వసతి గృహ ఆవరణలో, 17, 18 వార్డులకు నగర పంచాయతీ కార్యాలయ ఆవరణలో, 13, 14 వార్డులకు 5వ వార్డు పాఠశాల ఆవరణలో, 04, 09, 10 వార్డులకు పామిడమ్మగుడి ఆవరణలో రోజూ జన్మభూమి - మాఊరు కార్యక్రమం ఉంటుందన్నారు. మంగవారం నుంచి గ్రామాల్లో ప్రారంభంకానున్న జన్మభూమి.. మాఊరు కార్యక్రమంలో స్వల్పంగా మార్పులు జరిగినట్లు ఎంపీడీవో రమేష్‌నాయక్ సోమవారం పేర్కొన్నారు. 2వ తేదీన టీం నెంబర్- 1 పాళ్యం, టీం-2 జి.కొట్టాల, 3న టీం-1 కత్రిమల, టీం-2 దేవరపల్లి, 4న టీం-1 ఎద్దులపల్లి, టీం-2 సొరకాయలపేట, 5న టీం-1 పాళ్యంతండా, టీం-2 ఖాదర్‌పేట, 6న టీం-1 నీలూరు, టీం-2 కండ్లపల్లి, 7న టీం-1 అనుంపల్లి, టీం-2 ఎదురూరు, 8న టీం-1 కట్టకిందపల్లి, టీం-2 వంకరాజుకాలువ, 9న టీం-1 దిబ్బసానిపల్లి, టీం-2 గజరాంపల్లి, 10న టీం-1 రామగిరి, టీం-2 రామరాజుపల్లి గ్రామాలలో ఉంటుందన్నారు. చివరిరోజు 11న స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సమావేశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. చివరి రోజు 11న స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఆటల పోటీలు, బహుమతుల అందజేస్తామని ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

గుత్తి: గుత్తి పురపాలికలోని చెట్నేపల్లి, కమాటంవీధి, గాంధీనగర్‌లో మంగళవారం జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ఇబ్రహీం తెలిపారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పింఛన్లు పంపిణీ చేస్తామన్నారు. అలాగే ప్రజల నుంచి సమస్యలపై వినతులు స్వీకరిస్తామని తెలిపారు. జన్మభూమి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గుంతకల్లు: ఐదో విడత జన్మభూమి సభలు పట్టణంలో మంగళవారం ప్రారంభం అవుతాయని మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ తెలిపారు. 27 వార్డుల్లో సభలు ఈనెల 11 వరకు జరుగుతాయని పేర్కొన్నారు. మొదట కార్యక్రమం సత్యనారాయణపేట మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో జరుగుతుందని పేర్కొన్నారు.

ఆలయాల్లో సందడి

అలంకరణలో వీరభద్రస్వామి, భద్రకాళిదేవి

ఉండబండ (విడపనకల్లు), న్యూస్‌టుడే: ఉండబండ వీరభద్రస్వామి ఆలయంలో భక్తులతో కిక్కిరిసిపోయింది. కొత్త సంవత్సరం, సోమవారం కావడంతో ఆలయంలో భక్తులతో సందడి నెలకొంది. యువత, చిన్నారులు, వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో చేరుకొని ఆలయంలోని వీరభద్రస్వామి, భద్రకాళిదేవిని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. స్వామివారికి అభిషేకాలు, పూజలు చేశారు. భక్తులకు ఆలయ కమిటీ అన్నదానం చేపట్టింది. గడేకల్లు గ్రామంలోని వేములవాడ భీమలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి జీవసమాధికి విశేష పూజలు చేశారు. గ్రామ ప్రజలు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. చేళ్లగురికి గ్రామంలోని ఎర్రితాత ఆలయం భక్తులతో పోటెత్తింది.

విజయోత్సవ ప్రదర్శన



ప్రదర్శన చేస్తున్న నాయకులు

అంబేద్కర్‌కూడలి(గుంతకల్లు), న్యూస్‌టుడే: మహారాష్ట్రలో మనువాదాన్ని బలపర్చే అగ్రవర్ణాలవారికి, దళితులకు మధ్య పోరు జరిగిందని ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ హక్కుల పోరాట కమిటీ గుంతకల్లు శాఖ అధ్యక్షుడు రమేష్, కార్యదర్శి స్వామిదాస్ అన్నారు. ఆ పోరాటంలో మూలవాసీలు విజయం సాధించారని దానికి గుర్తుగా సోమవారం పట్టణంలో విజయోత్సవ ప్రదర్శన నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు. ఇప్పటికీ దేశంలో దళితలు అవమానాలకు గురవతూనే ఉన్నారని వారు గౌరవంగా జీవించే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసరాజు, నాగేష్, మస్తాన్, సుధాకరు, బొజ్జానాయక్, నాగరాజు, భీమలింగ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

మమ్ములను చల్లగా చూడు స్వామి

కసాపురం (గుంతకల్లు), న్యూస్‌టుడే: మమ్మల్ని, పిల్లలను చల్లగా చూడు స్వామి అంటూ భక్తులు స్వామిని వేడుకొన్నారు. కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం భక్తులు పెద్దసంఖ్యలో కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయానికి వచ్చారు. వారు గర్భగుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి మూలవిరాట్టును దర్శించుకొన్నారు. సంవత్సరం ఆరంభంలో స్వామిని దర్శించుకొంటే శుభం జరుగుతుందని భక్తుల విశ్వాసం. వివిధ ప్రాంతాల నుంచి ఆలయానికి వచ్చే భక్తుల రాకపోకలతో కసాపురం - గుంతకల్లు రహదారి వాహనాలతో కిక్కిరిసిపోయింది.



భక్తులతో కిటకిటలాడుతున్న ఆలయం



పూజలో పాల్గొన్న మాలధారులు

అయ్యప్పస్వామికి అంబులం పూజ

పామిడి, న్యూస్‌టుడే: స్థానిక శ్రీభోగేశ్వరస్వామి ఆలయ ఆవరణలో సోమవారం అయ్యప్ప మాలధారుల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి అంబులం పూజను వేద పండితులు రాముస్వామి, అనీల్‌స్వామి ఘనంగా నిర్వహించారు. మాలధారులు మాట్లాడుతూ.. ప్రతి ఏడాది నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జనవరి 1న అయ్యప్ప స్వామికి అంబులం పూజను వైభవంగా చేస్తామన్నారు. పూజా కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు తీర్చుకొని తీర్థప్రసాదాలను పొందారు. భజన బృందం సభ్యులు, మాలధారులు ప్రత్యేక అభిషేకాలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు.

ఉపాధ్యాయ కాలమానపట్టిక ఆవిష్కరణ



క్యాలెండర్‌లను విడుదల చేస్తున్న ఎంపీపీ

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే: ఏపీ ఉపాధ్యాయుల ఫెడరేషన్ ఏపీటీఎఫ్ డైరీ క్యాలెండర్‌ను ఎంపీపీ చేతుల మీదుగా విడుదల చేశారు. మండలంలోని గుత్తి స్థానిక మండల కార్యాలయంలో ఎంపీపీ వీరభద్రయ్య క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులే దేశానికి అవసరమని, నూతన సంవత్సరం ప్రతి ఒకరికి కొత్త అనుభవాలను నింపాలన్నారు. దేశాన్ని ప్రగతిమార్గంలో నడిపించే వ్యక్తులను తయారు చేసే శక్తి ఒక్క ఉపాధ్యాయుడుకేనని అన్నారు. అనంతరం ఏపీటీఎఫ్ 2018 డైరీ, క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రతినిధులు రామచంద్ర, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీధర్‌గౌడ్, మధుబాబు, నాగరాజు, రాముడు, కుళ్లాయి, రవిప్రకాష్, బాలరాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కదిరి

నేటి నుంచి జన్మభూమి గ్రామసభలు

నల్లచెరువు, న్యూస్‌టుడే: మండలంలో మంగళవారం నుంచి 11 వరకు జన్మభూమి గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు ఏంపీడీవో మగ్బూల్‌బాషా తెలిపారు. ఆయా గ్రామ పంచాయతీ సచివాలయాలు, ప్రభుత్వ పాఠశాల ప్రాంతాల్లో గ్రామసభలు ఉంటాయని పేర్కొన్నారు. 2న అల్లుగుండు, జోగన్నపేట పంచాయతీల్లో, మూడున యం.అగ్రహారం, పి.కొత్తపల్లి, నాలుగున పంతులచెరువు గ్రామాల్లో ఉదయం 9 నుంచి 5 గంటల వరకు నిర్వహిస్తామని తెలిపారు.

కూరగాయల ధరలు కేజీ రూ.ల్లో

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కదిరి మార్కెట్‌లో నిన్నటి ధరలు టమోటా.10, పచ్చి మిర్చి 30, వంకాయ 20, బెండ 40, క్యారెట్ 60, ఆలుగడ్డ 20, బీట్‌రూట్ 50, బీన్స్ 40, ముల్లంగి 30, బీరకాయ 40, సీమవంకాయ 40, క్యాప్సికమ్ 80, క్యాబేజి 30, కాకర 40, కాలిఫ్లవర్ ఒక్కొటి 30, మునగకాయలు 200, గోరుచిక్కుడు 40, చిక్కుడు 50, యర్రగడ్డలు 40, తెల్లగడ్డలు 80

సాయినాథుడికి నూతన సింహాసనం



కొత్త సింహాసనంపై సాయిబాబా

కోనేరుకూడలి, (కదిరిపట్టణం), న్యూస్‌టుడే: పట్టణంలోని కోనేరు వద్ద గల షిర్డీసాయి ఆలయంలో సోమవారం బాబాకు నూతన సింహాసనం ఏర్పాటు చేశారు. ఇందుకోసం మందిరాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబుచేశారు. ఆంగ్లనూతన సంవత్సరం సందర్భంగా శ్రీఖాద్రీలక్ష్మీనరసింహ స్వామి దర్శనానికి వచ్చిన భక్తులందరూ షిర్డీసాయినాథుడిని దర్శించుకోవడానికి వచ్చారు. భక్తుల సంఖ్యపెరగడంతో ఎలాంటి ఇబ్బందిలేకుండా సేవాసమితి సభ్యులు అన్ని ఏర్పాట్లను చేశారు.

ఖాళీ బోరుబావులు అనర్థం

తనకల్లు,న్యూస్‌టుడే: ఖాళీగా ఉన్న బోరుబావులు అనర్ధదాయకమని పర్యావరణ పరిరక్షణ సమితి స్థానిక అధ్యక్షుడు రమేష్‌నాయక్ అన్నారు. మండలపరిధిలోని ఎనుములవారిపల్లిలో నిరుపయోగంగా ఉన్న బోరుబావులను గుర్తించి రాళ్లు, మట్టి వేసి పూడ్చివేశారు. మండలంలో నీరు రాని బోరుబావులు, వినియోగంలో లేని వాటిని వెంటనే పూడ్చాలని లేని పక్షంలో చిన్నపిల్లలు ప్రమాదానికి గురయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. అందువల్ల మండల ప్రజలు, రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.



బోరుబావి పూడ్చివేత

కాలమానిని జీవితంలో మార్గదర్శిని

కదిరి, న్యూస్‌టుడే: మానవ జీవితానికి కాలమానిని మార్గదర్శిగా పనిచేస్తుందని వక్తలు అన్నారు. స్థానిక రోడ్లుభవనాల అతిథి గృహ ఆవరణలో బీసీ ఉద్యోగుల సేవాసంఘ కాలమానిని ఆర్డీవో రామ్మోహన్, డీఎస్పీ శ్రీలక్ష్మి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు. కాలపట్టిక ముద్రించటం ఆ సంఘం గుర్తింపునకు నిదర్శనమని సూచించారు. కాలమానిని ప్రతి మనిషి జీవితం ముడిపడి ఉంటుందన్నారు. ఉదయం లేచినప్పటి నుంచి నిద్ర వరకు చేయాల్సిన పనులకు మంచిచెడ్డలను సూచించే విలువైన సమాచారం అందులో ఉంటుందన్నారు. అంతేకాకుండా బీసీ ఉద్యోగులు కాలపట్టికలో ముఖ్యమైన రోజుల వివరాలు, సెలవు దినాలు ప్రత్యేకంగా ముద్రించటం అందరికీ అనుకూలంగా ఉందన్నారు. భవిష్యత్తులో చేయాల్సిన కార్యక్రమాలను నిర్ణయించుకునే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ పి.వి.రమణ, సీఐలు గోరంట్ల మాధవ్, మన్సూరుద్దీన్, నాయకులు జేవీరమణ, రమేష్‌బాబు, తాహిర్‌వలి, జవహర్, ఆనంద్, వెంకటేష్, సీవీకృష్ణమూర్తి పాల్గొన్నారు.



కాలమానిని విడుదల చేస్తున్న ఆర్డీవో, డీఎస్పీ

అభిమానుల మధ్య కందికుంట జన్మదినం



కేక్‌కోస్తున్న కందికుంట

కదిరి, న్యూస్‌టుడే: నియోజకవర్గ తెదేపా బాధ్యుడు కందికుంట వెంకటప్రసాద్ జన్మదిన వేడుకలను సోమవారం అభినుమాలు సంబరంగా నిర్వహించారు. నూతన సంవత్సరం నాడే కందికుంట జన్మదినం కావటంతో వేడుకలు ఆడంబరంగా జరుపుకొన్నారు. ఆదివారం రాత్రి నుంచే ఏర్పాట్లు ఘనంగా చేశారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం అర్ధరాత్రి 12గంటల దాటిన వెంటనే ప్రారంభించారు. కోనేరు కూడలిలోని తన నివాసంలో, వలీసాబ్‌రోడ్డు, మున్సిపల్ కార్యాలయం, ఆర్‌ఎస్‌రోడ్డు, ఎక్బాల్ రోడ్డులోని కూరగాయల మార్కెట్ తదితర ప్రాంతాల్లో అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌లను కందికుంట కోసి పంచిపెట్టారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కోనేరుకూడలిలో బాణాసంచాలు పేల్చి సంబరాలు చేసుకున్నారు. రాత్రి యువత కందికుంట ప్రసాద్‌కు జన్మదిన, సతీమణి యశోదాదేవికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆపదలొస్తే మొదట స్పందించే నాయకుడిగా కందికుంట వందేళ్లు ఆరోగ్యవంతుడిగా వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. నియోజకవర్గంలో ఆయన నాయకత్వంలో పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. ఆయననివాసానికి పెద్దఎత్తున అభిమానులు, అధికారులు వెళ్లి. కేకులు కోసి సంతోషాన్ని పంచుకున్నారు. అధికారులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు ఘనంగా సత్కరించారు.



తనకల్లులో తెలుగు మహిళలు



కందికుంటను సన్మానిస్తున్న అభిమానులు



పూలమొక్క అందజేస్తున్న కమిషనర్

తనకల్లు: అనంత మహిళా మండలి కార్యాలయంలో సోమవారం తెదేపా నియోజకవర్గ బాధ్యుడు కందికుంట వెంకటప్రసాద్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షురాలు తోటసరోజమ్మ, తెలుగు మహిళలు పర్వీన్, ఇందిరమ్మ, షాహినా, విమల, పార్వతమ్మ, సరస్వతి, రాణి, జయలక్ష్మి, శోభారాణి, వరలక్ష్మి, అరుణ, తహసీన్ పాల్గొన్నారు.

తలుపుల: కందికుంట వెంకటప్రసాద్ జన్మదినం వేడుకలను ప్రధాన కూడలిలో కేక్ కోసి అందరికీ పంచిపెట్టి సందడి చేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ వీరభార్గవ్‌రెడ్డి, జయచంద్ర, ముబారక్ పాల్గొన్నారు.

సొంతంగా ఇల్లు నిర్మించుకుంటే బిల్లులు

తనకల్లు,న్యూస్‌టుడే: 2014 నుండి సొంతంగా నిర్మించుకున్న, లేక వివిధ దశల్లో ఉన్న ఇళ్లకు కూడా ఎన్‌టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద బిల్లులు మంజూరు చేయనున్నట్లు గృహనిర్మాణ శాఖ ఏఈ శేఖర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండలంలో 659 మంది ఎన్‌టీఆర్ ఇళ్లకు దరఖాస్తు చేసుకోగా 411 మందికి మంజూరయినట్లు వివరించారు. వాటిలో 261 పునాది దశలో ఉన్నాయన్నారు. మిగిలిన 180 త్వరలో ప్రారంభమవుతాయన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద మండలానికి ఒక్క ఇల్లు మాత్రమే మంజూరయినట్లు తెలిపారు. ప్రజాసాధికారిక సర్వేలో ఇళ్లు కావాలని 3126 మంది దరఖాస్తు చేసుకోగా వాటిని పరిశీలించి 1894 మందితో అర్హుల జాబితాను ఉన్నతాధికారులకు పంపినట్లు వివరించారు. ఇల్లు నిర్మించుకొన్నవారు ఎన్‌టీఆర్ పథకంలో అర్హులయ్యేందుకు ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, బ్యాంకు ఖాతాపుస్తకం, ఇంటిఫొటో, దరఖాస్తు పత్రాన్ని హౌసింగ్ కార్యాలయంలో ఇవ్వాలన్నారు.

కనుల పండువగా శ్రీగిరి రథోత్సవం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: సత్యసాయి శ్రీగిరి ప్రదక్షిణ రథోత్సవం భక్తుల సాయి నామస్మరణతో కమనీయంగా జరిగింది. సోమవారం పూలరథంపై సత్యసాయి చిత్రపటాన్ని అందంగా అలంకరించి సాయి కీర్తనలు ఆలపిస్తూ. . మంత్రోచ్చారణల మధ్య వేడుక సాగింది. ప్రతి పౌర్ణమి రోజు శ్రీగిరి ప్రదక్షిణ రథోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. సోమవారం పౌర్ణమి, నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రశాంతినిలయం ప్రధాన ద్వారం వద్ద సాయంత్రం 6.30 గంటలకు దేశ, విదేశీ భక్తుల సాయినామస్మరణతో రథోత్సవం ప్రారంభమైంది.

ముస్లింలపై తెదేపా బాధ్యతతో ఉంది

కదిరి, న్యూస్‌టుడే: ముస్లిం అభ్యున్నతికి, సంక్షేమానికి తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలే నిదర్శనమని తెదేపా బాధ్యుడు కందికుంట ప్రసాద్ తెలిపారు. ప్రభుత్వం పేద ముస్లిం యువతుల పెళ్లిళ్లకు దుల్హాన్ పథకం మంజూరు చేసిన ఆర్థిక సాయం రూ.50వేల హామీ పత్రాలను సోమవారం ఆయన, సతీమణి యశోదాదేవి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాజకీయాలు, నాయకత్వం వేర్వేరని పేర్కొన్నారు. కొందరు కేవలం ఎన్నికలప్పుడు స్వార్థానికి వచ్చి పబ్బం గడుపుకొని వెళ్తుంటారన్నారు. నాయకుడైతే ప్రజల కష్టసుఖాల్లో వెంట ఉంటాడని తెలిపారు. భాజపా, తెదేపాలు మతసామరస్య పార్టీలని పేర్కొన్నారు. దుల్హాన్ సాయం పెంపు, కడపలో హజ్‌హౌస్‌తో పాటు మైనార్టీల విద్యకు రెసిడెన్షియల్, హాస్టళ్లను తెదేపా ఏర్పాటు చేస్తోందన్నారు. తలాక్ రద్దుచట్టంతో ముస్లిం మహిళలకు న్యాయం పొందే అవకాశాన్ని కల్పించాయన్నారు. తెదేపా ముస్లింల కోసం ఎన్నో పథకాలను అమలు చేసిందన్నారు. గతంలో దుల్హాన్ కింద ఇస్తున్న సాయాన్ని రెట్టింపు చేసి రూ.50వేలు ఇస్తోందన్నారు. కొందరు రాజకీయాల కోసం మతంపేరుతో రెచ్చగొట్టి, మళ్లీ అదేపార్టీలోకి చేరిన వ్యక్తిలా ప్రజలను మభ్యపెట్టేవారిని నమ్మిమోసపోవద్దన్నారు. గతంలో మోసపోయి చేసిన తప్పిదాన్ని పురనావృతం కాకుండా జాగ్రత్తపడాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో మభ్యపెట్టే నాయకులకు అవకాశమివ్వకుండా జాగ్రత్తగా ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం నియోజకవర్గంలోని పేదముస్లిం పెళ్లిళ్లకు 151మందికి ఆర్థిక సాయం మంజూరు చేసిందన్నారు. ఇందులో ప్రస్తుతం 50మందికి హామీ పత్రాలను అందజేస్తున్నట్లు వివరించారు. అయితే ముస్లిం కుటుంబాల్లో ఆడబిడ్డలకు మంచం, బీరువా వంటివి కానుకగా ఇచ్చిపంపటం ఆనవాయితీగా ఉందని మైనార్టీనాయకులు తనతో చర్చించారన్నారు. అందుకే ముస్లిం కుటుంబాల్లో యువతులను తన ఇంటిబిడ్డలుగా భావించి 50మందికి బీరువాలను కానుకగా ఇస్తున్నట్లు కందికుంట తెలిపారు. నియోజకవర్గంపై అవగాహన, ప్రజల పట్ల బాధ్యత కలిగి కష్టాలను పంచుకునే నాయకులను ముందుకు నడిపించాల్సిన అవసరం ఉందన్నారు. యశోదాదేవి చేతుల మీదుగా పెళ్లిళ్లు చేసుకున్న ముస్లిం యువతులకు బీరువాలను అందజేశారు. కార్యక్రమంలో మహిళా కమిషన్ డైరెక్టర్ ఫర్వీన్‌బాను, ప్రభుత్వ ఖాజీ అన్సర్‌బాషా, బషీర్ పాల్గొన్నారు.



దుల్హాన్ హామీపత్రాల అందజేత

సమస్యల పరిష్కారానికి సంఘం తోడ్పాటు

ఎన్జీఓకాలనీ, కదిరి పట్టణం, న్యూస్‌టుడే: అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం రూపొందించిన కాలమానిని ఆర్డీవో రామ్మోహన్, డీఎస్పీ శ్రీలక్ష్మి విడుదలచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి సమష్టిగా ప్రయత్నించేందుకు సంఘం బలాన్నిస్తుందన్నారు. నేటికీ అన్నిరంగాలలో వెనుకబడిన ఎస్టీల విషయంలో ప్రభుత్వాలు అనుసరిస్తున్న తీరును సంఘ నాయకులు వివరించారు. సమగ్రంగా రూపొందించిన కాలమానిని ఆకట్టుకునేలా ఉందని ఆర్డీవో, డీఎస్పీ అన్నారు. కార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు రవీంద్రనాయక్, శ్రీనివాసులు, అనిల్‌నాయక్, రామచంద్ర, తిరుపాల్‌నాయక్, ఆనంద్, కృష్ణానాయక్, కేశప్ప, గోపాల్ నాయక్ పాల్గొన్నారు.



కాలమానిని విడుదల చేస్తున్న ఆర్డీవో, డీఎస్పీ

కళ్యాణదుర్గం

నేడు ఉంతకల్లుకు మంత్రి కాలవ రాక

బొమ్మనహాళ్ : మండలంలోని ఉంతకల్లులో మంగళవారం జరిగే ఐదో విడత జన్మభూమి - మాఊరు కార్యక్రమానికి మంత్రి కాలవ శ్రీనివాసులు హాజరవుతున్నట్లు తెదేపా మండల కన్వీనర్ బలరామిరెడ్డి తెలిపారు. డి. హీరేహాళ్ మండలం ఓబుళాపురంలో జరిగే జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో పాల్గొని , మధ్యాహ్నం 2 గంటలకు ఉంతకల్లులో జరిగే జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు.

4 నుంచి మూల్యాంకన పరీక్షలు

కుందుర్పి,: కుందుర్పి మండలంలో ఎంపిక చేయబడిన మలయనూరు, కొలిమిపాళ్యం ఉన్నత పాఠశాలలో, కుందుర్పి ఎస్సీ కాలనీ, ఎనుములదొడ్డి ప్రాథమిక పాఠశాలల్లో రాష్ట్ర స్థాయి మూల్యాంకన పరీక్షలను ఈ నెల 4 నుంచి నిర్వహిస్తున్నట్లు ఎంఈవో చెన్నరాయుడు తెలిపారు. గణితం, తెలుగు, ఆంగ్లం పాఠ్యాంశాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 4, 6, 9 తరగతుల విద్యార్థులకు సీఆర్పీలు పరీక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.


కళ్యాణదుర్గం : డీఎస్పీకి కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే ఉన్నం


కళ్యాణదుర్గం : ఎమ్మెల్యేకు మున్సిపల్ ఛైర్మన్ శుభాకాంక్షలు


కళ్యాణదుర్గం : కేక్ కోస్తున్న ఆర్డీవో రామకృష్ణారెడ్డి


కళ్యాణదుర్గం : భక్తిగీతాలు ఆలపిస్తున్న చిన్నారులు

కొత్త ఏడాది.. జరగాలి అందరికీ మంచి

ఘనంగా ఆంగ్ల సంవత్సర దినోత్సవం


కళ్యాణదుర్గం గ్రామీణం: విద్యార్థినులతో డీఎస్పీ, సీఐ

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే : ఈ ఏడాది అన్ని వర్గాల ప్రజలకు మంచి జరగాలని, పంటలు బాగా పండాలని ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి ఆకాంక్షించారు. సోమవారం ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు పట్టణంలో ఘనంగా జరిగాయి. మండలంలోని ఎర్రంపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే నివాసంలో నూతన సంవత్సరం వేడుకలు నిర్వహించారు. నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు ఎమ్మెల్యేను కలిసి కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. డీఎస్పీ వెంకటరమణ, ఆర్‌డీవో రామారావు వారి శాఖల సిబ్బందితో వెళ్లి శుభాకాంక్షలు చెప్పారు. మున్సిపల్ ఛైర్మన్ బిక్కి రామలక్ష్మి, ఆమె భర్త గోవిందప్ప ఎమ్మెల్యే కుటుంబానికి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు చెప్పారు. ఆర్‌డీవో కార్యాలయంలో సీడీపీవో గీతాంజలి శాఖ సిబ్బందితో కలిసి వెళ్లి ఆర్‌డీవోకు శుభాకాంక్షలు తెలిపారు. తెదేపా కార్యాలయంలోనూ నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. కేక్ కోసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు.

కళ్యాణదుర్గం : క్రైస్తవులు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. సోమవారం సీఅండ్ఐ జీఎం చర్చిలో క్రైస్తవులు కేక్ కోశారు. పాస్టర్ చార్లెస్ నాయక్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. చర్చిలో భక్తి గీతాలను ఆలపించారు. నూతన సంవత్సరం పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో కిషోర్ చౌదరి, రూపేష్, జోసఫ్ కిషోర్, పాస్టర్ ఐజయ్య, క్రైస్తవులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం గ్రామీణం : పట్టణంలోని బాలికల వసతి గృహంలో డీఎస్పీ, సీఐలు కొత్త సంవత్సర వేడుకలను జరుపుకొన్నారు. సోమవారం ఉదయం బాలికల వసతిగృహంలో కొత్త ఏడాదిని పురస్కరించుకుని కేక్‌ను డీఎస్పీ వెంకటరమణ కోసి విద్యార్థినులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటరమణ మాట్లాడుతూ పరీక్షలను గుర్తుంచుకుని చక్కగా చదువుకుని ఉన్నత ఆశయం కోసం శ్రమించాలని విద్యార్థినులకు సూచించారు.

శెట్టూరు : శెట్టూరు కేజీబీవీలో విద్యార్థినుల నడుమ సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఎస్సై శ్రీకాంత్ యాదవ్, ఉన్నత పాఠశాల హెచ్‌ఎం భాస్కర్, వెంకటేశులు, ఎస్‌వో నిర్మల జరుపుకొన్నారు. కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. మంచి లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి ఉన్నత స్థానానికి చేరుకుని పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు పేరుప్రతిష్టలు తేవాలని వారు విద్యార్థినులకు సూచించారు.

బ్రహ్మసముద్రం : 2018 నూతన సంవత్సరానికి చిన్నారులు, యువకులు, పెద్దలు ఉత్సాహంగా స్వాగతం పలికారు. కొత్త ఏడాది రోజు సోమవారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రజలు సంబరాలు జరుపుకొన్నారు. ఒకరినొకరు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేస్తూ మిఠాయిలు పంచుకున్నారు. మండలంలోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులు వేడుకలు జరుపుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.


కళ్యాణదుర్గం : చర్చిలో క్రైస్తవుల ప్రార్థన

తిమ్మాపురం (కంబదూరు) : మండలంలోని తిమ్మాపురం బాలుర ఆనంద నిలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. సోమవారం సీఐ శివప్రసాద్ చేతుల మీదుగా కేకు కోసి పిల్లలకు శుభాకాంక్షలు తెలిపారు. సీఐ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని మంచి స్థాయికి ఎదగాలని సూచించారు. వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఎస్సై నరసింహుడు, వార్డెన్ రాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కంబదూరు : స్థానిక ఎమ్మార్సీ భవనంలో ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఎంపీపీ గోవిందచౌదరి ఆధ్వర్యంలో జరిగాయి. ఎంపీపీ కేకు కోసి ఎంపీడీవో శివారెడ్డి, ఎంఈవో సాయికృష్ణకు అందజేశారు. ఉపాధ్యాయులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. అనంతరం 'అమ్మకు వందనం..', 'అందరూ చదవాలి - అందరూ ఎదగాలి' అనే పుస్తకాలను పంపిణీ చేశారు. ఏపీటీఎఫ్ అధ్యక్షుడు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎంపీ ఎర్రిస్వామి, వెంకటేశులు, ప్రభాకర్, అనీల్, కిట్టూ, బాలు తదితరులు పాల్గొన్నారు.


కంబదూరు: కేకు కోస్తున్న ఎంపీపీ గోవింద చౌదరి


శెట్టూరు కేజీబీవీలో కొత్తఏడాది వేడుకలు


కంబదూరు :కేకు కోస్తున్న సీఐ శివప్రసాద్

నేటి సమావేశానికి కదలిరండి

కంబదూరు, న్యూస్‌టుడే : కళ్యాణదుర్గం అతిథి భవనంలో మంగళవారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి అన్ని మండలాల కార్యకర్తలందరూ కదలి రావాలని పీసీసీ సభ్యుడు సుధీర్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సమావేశానికి ముందు బైకు ర్యాలీ ఉంటుందని, అందరూ తప్పక హాజరై సమావేశాన్ని, ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. ఆ పార్టీ మండల కన్వీనర్ ఈరన్న, జడ్పీటీసీ మాజీ సభ్యుడు రామాంజనేయులు, పట్టణ అధ్యక్షుడు వెంకటప్ప, నాయకులు హనుమంతరాయుడు, సత్తి, రాంభూపాల్, పోతన్న, లింగారెడ్డి, మధు, బాబు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పీసీసీ సభ్యుడు

2 నుంచి విద్యార్థులకు ఆటలపోటీలు

కుందుర్పి, న్యూస్‌టుడే : కుందుర్పి మండలంలో ఈ నెల 2 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించతలపెట్టిన జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు 9 విభాగాల్లో ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో చెన్నరాయుడు తెలిపారు. ఖోఖో, వాలీబాల్, కబడ్డీ, చెక్కభజన, తప్పెట్లు తదితర పోటీలను 2 నుంచి 5వ తేదీ వరకు పంచాయతీ స్థాయిలో, 6 నుంచి 10వ తేదీ వరకు మండల స్థాయిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గెలుపొందిన విజేతలకు 11న కుందుర్పిలో బహుమతులను అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు, పీఈటీలు ఆధ్వర్యంలో పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

శెట్టూరు, న్యూస్‌టుడే : శెట్టూరు ఎంఆర్సీ భవనంలో సోమవారం హెచ్‌ఎంలు, పీఈటీలతో ఎంఈవో శ్రీధర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమాల సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఆయా గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాలు ఉన్నప్పుడు ఈ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జన్మభూమి సభలకు హెచ్‌ఎంలు తప్పకుండా హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలు, పీఈటీలు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం

130 కొత్త రేషన్ కార్డులు మంజూరు

బ్రహ్మసముద్రం, న్యూస్‌టుడే : మండలానికి కొత్తగా 130 రేషన్‌కార్డులు మంజూరైనట్లు తహసీల్దారు వెంకటశేషు తెలిపారు. జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో ఈ కొత్త రేషన్‌కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రేషన్‌కార్డుల కోసం మొత్తం 490 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు., ఏవైనా సమస్యలుంటే జన్మభూమి గ్రామసభలో అర్జీలు ఇవ్వాలని తెలియజేశారు.

నిత్యావసర ధరలు

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే : కళ్యాణదుర్గం మార్కెట్‌లో సోమవారం ధరలు ఇలా.. (కిలో/రూ.లలో) వెల్లుల్లి - 50, కందిపప్పు - 65, వట్టిమిరప - 90, వేరు శెనగపప్పు - 80, సెనగబేడలు- 70, గోధుమపిండి - 25, ఉప్మారవ్వ - 35, కొబ్బరి - 160, చక్కెర -40, బెల్లం - 45, బియ్యం సోనామసూరి - 40 (పాతవి), సోనామసూరి - 35 (కొత్తవి), రాగులు - 24, జొన్నలు - 25, సజ్జలు - 20, పామాయిల్ - 70.

సమస్యకు పరిష్కారం ఏమిటీ..?

● కొలిక్కిరాని మార్కెట్ వ్యవహారం ● కొనసాగుతున్న నిరాహారదీక్షలు ● కూరగాయల కోసం ప్రజల అవస్థలు



మార్కెట్‌లో మూతపడిన కూరగాయల దుకాణం

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే : కళ్యాణదుర్గం కూరగాయాల మార్కెట్‌ను గత నెల 26వ తేదీన తొలగించేందుకు మున్సిపల్ అధికారులు పూనుకొన్న సమయంలో జరిగిన వివాదంలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు, వైకాపా నాయకుడు మార్కెట్ రామన్న హఠాన్మరణం చెందారు. ఆయన మృతితో మార్కెట్ తొలగింపు, వాణిజ్య సముదాయం నిర్మాణం వివాదాస్పదంగా మారింది. మార్కెట్ కమిటీ వారు రామన్న కుటుంబానికి న్యాయం చేయాలని, మార్కెట్‌ను ఇక్కడ్నుంచి తొలగించకూడదని నిరసనకు దిగారు. సంత మార్కెట్‌ను బంద్ చేశారు.

రిలే నిరాహార దీక్షలకు కూర్చున్నారు. సంత మార్కెట్ బంద్ చేయడంతో పట్టణంలో కూరగయాల విక్రయాలు పూర్తిగా స్తంభించాయి. మార్కెట్ బంద్ చేసి నేటికి వారం రోజులు కాగా ఒక్క రోజు మాత్రమే మార్కెట్‌లో కూరగాయాల విక్రయాలు జరిగాయి. పలు డిమాండ్ల సాధన కోసం మార్కెట్ వ్యాపారులందరూ దీక్షలకు కూర్చోవడంతో నిత్యవసరమైన కూరగాయాలు దొరకడం గగనమైపోయింది. కళ్యాణదుర్గం మండలంలోని దాదాపు గ్రామాలన్నింటికీ పట్టణం నుంచే కూరగాయలు వెళ్తాయి. హోల్‌సెల్ దుకాణాలు కూడా మూతపడటంతో పల్లెల్లో కూడా కూరగాయలకు కష్టకాలం వచ్చింది. ఆదివారం మున్సిపల్ ఛైర్మన్ బిక్కి రామలక్ష్మి వాల్మీకి సర్కిల్‌లో రోడ్డు పక్కన కాయగూరలను విక్రయించే ఏర్పాటు చేశారు. తమ డిమాండ్లను పరిష్కరించే వరకు ఎట్టి పరిస్థితుల్లో దీక్ష విరమించేది లేదని మార్కెట్ వ్యాపారులు దీక్షలు కొనసాగిస్తున్నారు.

60 ఏళ్లుగా కాయగూరల విక్రయాలు

అనంతపురం - రాయదుర్గం ప్రధాన రోడ్డులో మున్సిపల్ కార్యాలయం వెనకవైపు మున్సిపల్ గదులతో కలుపుకొని 72 సెంట్ల స్థలం ఉంది. ఇందులో ఏడు మండీలకు సంబంధించిన షెడ్లు, కూరగాయల విక్రయ దుకాణాలు ఉన్నాయి. ఇవి కాక మంటన్, చికెన్ దుకాణాల గదులు, రోడ్డుపై పెట్టుకుని ఆకుకూరలు, మసాల దినుసులు విక్రయిస్తున్నారు. దిన మార్కెట్‌యే కాకుండా ప్రతి శుక్రవారం వారపుసంత జరుగుతుంది. నియోజకవర్గంలోని చుట్టుపక్కల మండలాల నుంచి రైతులు పండించిన కూరగాయలను మార్కెట్‌కు తీసుకొచ్చి వారపు సంతలో విక్రయిస్తారు. అనంతపురం, బళ్లారి, కర్ణాటక తదితర ప్రాంతాల నుంచి మండీల యజమానులు కూరగాయలు తీసుకొచ్చి రిటైలర్‌కు విక్రయిస్తున్నారు. రోజూ రూ.2.50 లక్షల కూరగాయల క్రయ విక్రయాలు జరుగుతున్నాయి. శుక్రవారం మాత్రమే రూ.5 లక్షల వరకు లావాదేవీలు జరుగుతాయి. ప్రత్యేక్షంగాను, పరోక్షంగాను 200 కుటుంబాలు మార్కెట్‌పై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. వారం రోజుల నుంచి మార్కెట్ బంద్ కావడంతో వీరందరూ తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయినప్పటికీ దివంగత రామన్న కుటుంబానికి న్యాయం జరగాలని, మార్కెట్‌ను తొలగించకూడదని నిరాహారదీక్షలో వీరు కూడా పాల్గొనడం విశేషం.

సమస్య ఎక్కడ మొదలైంది

మున్సిపాలిటీ పాలకవర్గం ఏర్పడిన తరువాత పట్టణంలో రోడ్డు విస్తరణకు పూనుకున్నారు. ఈ క్రమంలో ప్రస్తుతం మున్సిపాలిటీ, మార్కెట్ స్థలంలో వాణిజ్య సముదాయం నిర్మించి రోడ్డు విస్తరణలో ఉపాధి కోల్పోయిన వారికి గదులు కేటాయించాలని భావించారు. అందులో భాగంగా మార్కెట్‌ను ఇక్కడి నుంచి తొలగించాలనే ప్రస్తావన ప్రారంభమైంది. దీంతో మార్కెట్‌నే నమ్ముకుని జీవనం సాగిస్తున్న వ్యాపారులు మార్కెట్‌ను ఇక్కడ్నుంచి తొలగించకూడదని కోర్టుకు వెళ్లి స్టే తీసుకొచ్చారు. కొన్నేళ్ల నుంచి ఇక్కడే మార్కెట్‌ను నమ్ముకుని వందల కుటుంబాలు జీవనం సాగిస్తుంటే ఉన్నఫలంగా ఇక్కడ్నుంచి వెళ్లమంటే ఎక్కడికి వెళ్తామని వ్యాపారులు అంటున్నారు. దిన మార్కెట్, వారపు సంతకు సంబంధించి పన్నుల రూపంలో ఏటా రూ.లక్షల్లో మున్సిపాలిటీకి ఆదాయం వస్తోంది. ఈ క్రమంలోనే డిసెంబరు 26న మున్సిపల్ భవనాన్ని పొక్లెయిన్లతో తొలగించే ప్రయత్నం చేయగా మార్కెట్ రామన్న తీవ్ర ఉద్రేకానికిలోనై గుండెపోటుతో మృతి చెందారు. మార్కెట్‌ను ఇక్కడ్నుంచి తొలగించరాదని వ్యాపారులు పలు డిమాండ్లతో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు.



నిరాహారదీక్షల్లో కూర్చున్న వ్యాపారులు

కూరగాయల ధరలకు రెక్కలు

సంత మార్కెట్ లేకపోవడం, వీధుల్లోకి కూరగాయలు రాకపోవడంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో మున్సిపాలిటీ, పోలీసు అధికారుల సహకారంతో రోడ్డు పక్కన కూరగాయలు విక్రయించుకోవచ్చని ప్రకటించారు. మార్కెట్ లేకపోవడంతో ప్రజలు తప్పని పరిస్థితుల్లో రోడ్డు పక్కన ఉండే దుకాణాల్లో కొనుగోలు చేస్తున్నారు. మార్కెట్ బంద్ నేపథ్యంలో కూరగాయల వ్యాపారం చేసే వారు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. 20 రూపాయాలు కిలో ఉన్న పచ్చిమిరపకాయలు రూ.50, ఉల్లి ధర కిలో రూ.40 ఉండగా రూ.50, రూ.60కు విక్రయిస్తున్నారు. బంద్ కావడంతో అటు మార్కెట్ వ్యాపారులు, కూలీలు నష్టపోతుండగా ప్రజలు అధిక ధరలకు కూరగాయలు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా వ్యాపారులు సమాలోచన చేసి సమస్యను సానుకూలంగా పరిష్కరించకుంటే ఇటు ప్రజలు, అటు వ్యాపారులు తీవ్ర నష్టపోయే అవకాశం ఉంది.

స్థలం నుంచి వెళ్లడం కుదరదు



గత 50, 60 ఏళ్ల నుంచి మార్కెట్‌పై ఆధారపడి జీవనం సాగిస్తున్నాం. ఇప్పుడు ఇక్కడ కాకుండా మరోచోట వ్యాపారం చేసుకోమంటున్నారు. వలస జీవుల్లాగా అక్కడక్కడా తిరుగుతూ ఉండాల్సిందేనా. మేము పంచాయతీకి, ఇప్పుడు మున్సిపాలిటీకి పన్నులు కడుతున్నాము. మార్కెట్ నుంచి ఆదాయం కూడా వస్తోంది. అభివృద్ధికి మేము అడ్డుకాదు. రామన్న కుటుంబానికి న్యాయం చేయాలి. మార్కెట్‌లో కొంత స్థలాన్ని మార్కెట్‌కే కేటాయించి వాణిజ్య సముదాయం నిర్మించుకోవాలి.

- బాలాజీ, లోకేష్, వ్యాపారులు

చర్చించి న్యాయం చేస్తాం



దిన మార్కెట్ బంద్ కావడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల ఇక్కట్లను గుర్తించి ప్రత్యామ్నాయంగా తోపుడు బండ్లలో కూరగాయలను విక్రయించుకోవాలని చెప్పాము. వ్యాపారులు దిగివచ్చి మాట్లాడితే న్యాయ పరిష్కారం చేయడానికి కృషి చేస్తాను.

- రామకృష్ణారెడ్డి, ఆర్డీవో

నేటి నుంచి జన్మభూమి - మా ఊరు

కళ్యాణదుర్గం గ్రామీణం : కళ్యాణదుర్గం మండలంలో జన్మభూమి - మాఊరు కార్యక్రమం మంగళవారం నుంచి ప్రారభమవుతున్నట్లు ఎంపీడీవో షెహన్‌షా తెలిపారు. 2న గోళ్ల, 3న బోరంపల్లి, మానిరేవు, 4న దురదకుంట, కొండాపురం, 5న పాలవాయి, ముద్దినాయనపల్లి, 6న తూర్పుకోడిపల్లి, తిమ్మసముద్రం, 7న భట్టువానిపలి, 8న చాపిరి, హులికల్లు, 9న గరుడాపురం, 10న కొత్తూరు, నారాయణపురం, 11న బోయలపల్లి గ్రామాల్లో జన్మభూమి - మాఊరు గ్రామసభలు జరుగుతాయన్నారు.

శెట్టూరు : మండలంలో ఈ నెల 2 నుంచి 11వ తేదీ వరకు జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రామచంద్ర, తహసీల్దారు సుబ్రహ్మణ్యం తెలిపారు. 2న ఐదుకల్లు, యాటకల్లు, 3న చిన్నంపల్లి, బచ్చేహళ్లి, 4న చెర్లోపల్లి, కైరేవు, 5న మాకొడికి, కనుకూరు, 6న చింతర్లపల్లి, అయ్యగార్లపల్లి, 7న అనుంపల్లి, తిప్పనపల్లి, 8న ములకలేడు, 9న పెరుగుపాళ్యం, 10న లక్ష్మంపల్లి, 11న శెట్టూరులో జన్మభూమి - మా ఊరు గ్రామసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

కుందుర్పి : మండలంలో ఈ నెల 2 నుంచి 11వ తేదీ వరకు ఐదో విడత జన్మభూమి - మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఇన్‌ఛార్జి ఎంఈవో ఆరాధ్య తెలిపారు. 2న ఎనుములదొడ్డి, 2న తెనగల్లు, తూమకుంట, 4న కరిగానపల్లి, 5న బెస్తరపల్లి, 6న అపిలేపల్లి, 7న మహంతపురం, జంబగుంపల, 8న బసాపురం, యర్రగుంట, 9న మలయనూరు, 10న నిజవళ్లి, 11న కుందుర్పి గ్రామంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నేడు కాంగ్రెస్ పార్టీ సమావేశం

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే : కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం ఈ నెల 2వ తేదీన నిర్వహిస్తున్నట్లు పీసీసీ సభ్యులు బాలా నరేంద్రబాబు, సుధీర్, పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు నాగరాజు, అశోక్ తెలిపారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కళ్యాణదుర్గం భవన్‌లో సమావేశం జరుగుతుందన్నారు.



కాలమానిని, దైనందినిలను ఆవిష్కరిస్తున్న ఎంఈవో, ఉపాధ్యాయులు

ఎస్టీయూ కాలమానిని ఆవిష్కరణ

కుందుర్పి, న్యూస్‌టుడే : కుందుర్పిలోని వనరుల కేంద్రం వద్ద సోమవారం ఎస్టీయూ సంఘం కాలమానిని, దైనందినిలను ఎంఈవో చెన్నరాయుడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ సంఘం నాయకులు సుబ్రహ్మణ్యం, రాధాకృష్ణమరాజు, రేవణ్ణ, కృష్ణమూర్తి, చెన్నరాయుడు, జయరాములుతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ కాలమానిని ఆవిష్కరణ

కళ్యాణదుర్గం: ఏపీటీఎఫ్ కాలమానిని ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి ఆవిష్కరించారు. సోమవారం ఎర్రంపల్లి గ్రామంలో కార్యక్రమం జరిగింది. ఆ సంఘం నాయకులు ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన సంవత్సర కాలమానిని ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్, అధ్యక్షులు తిమ్మప్ప, రవి, రాష్ట్ర కౌన్సిలర్లు చంద్రరాజు, పాతిరెడ్డి, చెన్నకేశవ, నారాయణస్వామి, గంగిరెడ్డి, ఎమ్మెల్యే తనయులు మారుతిచౌదరి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం



ఆలయంలో హోమం నిర్వహిస్తున్న భక్తులు

నూతిమడుగు (కంబదూరు), న్యూస్‌టుడే : మండలంలోని నూతిమడుగులో వెలసిన అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కన్య స్వాములకు కన్యపూజ, గురుస్వామికి గురుపూజ సంప్రదాయబద్ధంగా చేశారు. గణపతి, అయ్యప్పస్వామి, సుబ్రహ్మణ్యస్వామి, లక్ష్మీ విగ్రహాలకు అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప మాలధారణ భక్తులు ఆలయ ఆవరణలో హోమం నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. సాయంత్రం చిన్నారుల చేత పూర్ణకుంభాలతో స్వామి విగ్రహాల రథం ముందర స్వాగతం పలుకుతూ పురవీధుల గుండా ఊరేగింపు చేశారు. భక్తాదులు మొక్కుబడులు తీర్చుకున్నారు.



అవార్డు అందుకుంటున్న కానిస్టేబుల్ బాబు

ఉత్తమ సేవలకు ప్రశంసలు

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే : వృత్తిపై అంకితభావంతో పని చేసి ఉత్తమ సేవలు అందించినందుకు పలువురు కానిస్టేబుళ్లకు రివార్డు, ఉత్తమ సేవ ప్రశంసా పత్రాలను ఇచ్చి ప్రోత్సహించారు. పట్టణంలో ఏఎస్సై తులసన్న, కానిస్టేబుల్ బాబు, హోమ్‌గార్డులు బాబు, నిత్యానందరెడ్డిలకు అవార్డులు ఇచ్చాయి. సోమవారం డీఎస్పీ వెంకటరమణ, సీఐ శిప్రసాద్ చేతుల మీదుగా రివార్డును, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. మరింతగా సేవలందించి పేరు తెచ్చుకోవాలని డీఎస్పీ కానిస్టేబుళ్లకు సూచించారు.

మడకశిర

ఘనంగా బహుజనుల దినోత్సవం

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: బహుజనుల దినోత్సవాన్ని సోమవారం ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా స్థానిక బీఎస్పీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. పార్టీ సమన్వయకర్త శ్రీరాములు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు అనుచరులు బ్రిటీష్ వారిని తరిమికొట్టి బహుజనులకు స్వేచ్ఛ ప్రసాదించారన్నారు.

5 నుంచి గాయత్రీ మహాయజ్ఞం

హిందూపురంఅర్బన్: అమరావతి సమీపంలోని మంగళగిరిలో నిర్వహించే అశ్వమేథ గాయత్రీ మహాయజ్ఞానికి ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని స్థానిక గాయత్రీ పరివార్ ప్రతినిధులు తెలిపారు. 5 నుంచి 8 వరకు మంగళగిరిలోని ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాల ప్రాంగణంలో కొనసాగుతుందన్నారు. హరిద్వార్, ఉత్తరాఖండ్‌కు చెందిన వారు మహాయజ్ఞం నిర్వహిస్తున్నట్లు వివరించారు.

సందడే...సందడి



మడకశిరలో సీఐ శుభకుమార్, యువకులు

మడకశిర, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం అర్ధరాత్రి నీలకంఠాపురంలో పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి కేక్ కోశారు. పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో సీఐ శుభకుమార్ కేక్ కోసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు స్వచ్ఛత కార్యక్రమాల్లో పాల్గొనాలని, రహదారి నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.

గుడిబండ: మండలంలో కొత్త ఏడాది వేడుకలు ఘనంగా సాగాయి. మల్లేశ్వరస్వామికి విశేష పూజలు నిర్వహించారు. విద్యార్థులు గుడిబండ కొండను ఎక్కి కోట, బురుజుల వద్ద సందడి చేశారు.

అగళి: మండలంలోని యువత ఆదివారం అర్ధరాత్రి కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ బాణసంచా కాల్చారు. కేక్ కోసి మిఠాయిలు పంచారు.

మడకశిర, న్యూస్‌టుడే: వృద్ధాశ్రమంలో సోమవారం సీడీపీవో ఇందిరాదేవి, అంగన్‌వాడీ కార్యకర్తలు వృద్ధులకు దుస్తులు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఎలాంటి ఆదరణలేని వృద్ధుల మధ్య కొత్త సంవత్సరం జరుపుకొంటే వారు సంతోషంగా ఉంటారన్నారు. వృద్ధాశ్రమానికి అన్ని విధాలా సాయం అందిస్తామని తెలిపారు. వివిధ ప్రాంతాల్లోని ఆలయాల్లో విశేష పూజలు జరిగాయి.



వృద్ధాశ్రమంలో సీడీపీవో, అంగన్‌వాడీలు



ప్రత్యేక అలంకరణలో వెంకటేశ్వరస్వామి


ఆలయాల్లో ప్రత్యేక పూజలు

రొళ్ల: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మండలంలో పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. కొత్తపాళ్యం వెంకటేశ్వరస్వామి, రొళ్ల లక్ష్మీనరసింహస్వామి, రత్నగిరి కొల్లపురి మహలక్ష్మి, కాకి మల్లేశ్వరస్వామి, కె.బ్యాడిగెర వీరభద్రేశ్వరస్వామి తదితర ఆలయాల్లో సోమవారం విశేష కార్యక్రమాలు నిర్వహించారు. కొత్తపాళ్యం వెంకటేశ్వరస్వామికి సుప్రభాతసేవ, అభిషేకం నిర్వహించారు.

హలో ఈనాడు

రొళ్ల: 8008612143

ఉదయం 11 నుంచి 12 గంటల వరకు





రోడ్డుపైన ఉలవ పొట్టు

❖ **సమస్య:** రొళ్ల-అగళి ప్రధాన రహదారి ఆర్.వడ్రహట్టి మలుపు సమీపంలో రైతులు ఉలవ పంటను రోడ్డుపై వేసి నూర్పిడి చేస్తున్నారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ప్రమాదాలు జరగకుండా నియంత్రించాలి. **- లక్ష్మీపతి, ఆవినకుంట**

సమాధానం: రోడ్లపై పంట నూర్పిడి చేయకుండా రైతులకు అవగాహన కల్పిస్తాం. **- ముంతాజ్, సర్పంచి, రొళ్ల**

❖ **సమస్య:** వన్నార్నపల్లిలో విద్యుత్తు సరఫరా కోసం ఏర్పాటుచేసిన నియంత్రికలో సమస్యతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లోవోల్టేజీతో మోటారు పనిచేయటంలేదు. అధిక సామర్థ్యం ఉన్న నియంత్రికను ఏర్పాటు చేయాలి. **- నంజేగౌడ్, రొళ్ల**

సమాధానం: క్షేత్రస్థాయిలో సమస్యను పరిశీలించి అవసరమైతే అధిక సామర్థ్యం ఉన్న విద్యుత్తు నియంత్రికను అమర్చుతాం. **- సంజీవప్ప, విద్యుత్తు ఏఈ, రొళ్ల**

❖ **సమస్య:** గుడ్డగుర్కి గొల్లహట్టి గ్రామంలో కాలువలు ఏర్పాటు చేయకపోవడంతో దోమల బెడద అధికమైంది. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోయింది. **- కుమార్, జి.గొల్లహట్టి**

సమాధానం: సిమెంటు రహదారుల నిర్మాణంతో కాలువల ఏర్పాటు ఆలస్యమవుతోంది. వెంటనే నిర్మించేలా చర్యలు తీసుకుంటాం. **- వెంకటేష్, సర్పంచి, గుడ్డగుర్కి**

❖ **సమస్య:** రొళ్ల-మడకశిర ప్రధాన రహదారి నుంచి రొళ్లకొండ గ్రామం వరకు ఉన్న మట్టిరోడ్డును తారురోడ్డుగా మార్చాలి. **- రంగప్ప, ఆర్.కొండ**

సమాధానం: మండలంలోని మట్టిరోడ్లను తారురోడ్లుగా మార్చడానికి ప్రతిపాదనలు పంపాం. అనుమతులు వచ్చాయి. నిధులు మంజూరవగానే తారురోడ్లుగా మారుస్తాము. **- నాగరాజు, ఎంపీపీ, రొళ్ల**

కార్యకర్తల సంక్షేమానికి చర్యలు



ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ తిప్పేస్వామి

మడకశిర, న్యూస్‌టుడే: కార్యకర్తల సంక్షేమానికి తెదేపా ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే ఈరన్న, ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. పట్టణంలోని యాదవ కళ్యాణ మండపంలో సోమవారం నియోజకవర్గ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకెళుతున్నారన్నారు. వ్యవసాయ, మహిళా సంఘాల రుణాలు మాఫీ చేశారన్నారు. కార్యకర్తల సంక్షేమానికి అవసరమైన నిధులు, ఆస్పత్రుల్లో చికిత్సకు ఖర్చుచేసిన మొత్తాలను సీఎం సహాయనిధి నుంచి ఇస్తున్నారని తెలిపారు. కార్యకర్తలకు అన్ని విధాలా సాయం చేసేందుకు కొత్త కార్యక్రమాలు తీసుకొస్తున్నారన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు కోట్లాది రూపాయలు ఇచ్చారని పేర్కొన్నారు. అభివృద్ధిని ఓర్వలేక కాంగ్రెస్, వైకాపాలు విమర్శలు చేస్తున్నాయని, ప్రజలు వాటిని నమ్మరన్నారు. తొలుత పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి అక్కడి నుంచి ద్విచక్రవాహనాల్లో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నారాయణరెడ్డి, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, సర్పంచిలు, పట్టణ అధ్యక్షులు, వివిధ మండలాల నుంచి వచ్చిన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ ఎమ్మెల్యేను కార్యకర్తలు సన్మానించారు.



ప్రదర్శనగా వస్తున్న తెదేపా కార్యకర్తలు



ఊరేగిస్తున్న భక్తులు

వైభవంగా పడిపూజ

అగళి, న్యూస్‌టుడే: అగళి శంకరలింగేశ్వరస్వామి ఆలయంలో అయ్యప్పమాలధారులుస్వాములు పడిపూజ మహోత్సవాన్ని సోమవారం రాత్రి వైభవంగా జరుపుకొన్నారు. పురవీధుల్లో స్వామివారి రథాన్ని ఊరేగించారు. వివిధ గ్రామాల నుంచి అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు, భజనలు చేశారు. పంచామృతాభిషేకం, మహామంగళారతి, తీర్థప్రసాద వినియోగం చేశారు. బుధవారం శబరిమలకు బయలుదేరనున్నట్లు భక్తులు వివరించారు.

హామీల అమలు మరిచారు

మడకశిర, న్యూస్‌టుడే: ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలకు మోసపూరిత హామీలను ఇచ్చి తెదేపా అధికారంలోకి వచ్చిందని, ప్రజల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు పరిష్కరించలేదని పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి ఆరోపించారు. సోమవారం పట్టణంలోని సిద్ధార్థ విద్యానికేతన్ పాఠశాల ఆవరణలో కాంగ్రెస్ ఏర్పాటుచేసిన నియోజకవర్గ కార్యకర్తలు, నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు పాదయాత్ర చేపట్టిన చంద్రబాబు అధికారంలోకి వస్తే ఇంటికో ఉద్యోగం, యువకులకు నిరుద్యోగ భృతి తదితర హామీలు ఇచ్చారని, ప్రస్తుతం వాటిని నెరవేర్చలేదన్నారు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. రాష్ట్ర విభజనకు లేఖ ఇచ్చిన చంద్రబాబు దానిని మరిచి ఇప్పుడు కాంగ్రెస్‌ను విమర్శిస్తున్నారన్నారు. సమావేశానికి ముందు పట్టణంలోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలువేసి ప్రదర్శనగా బహిరంగ సమావేశానికి వచ్చారు. నాయకులు దొడ్డయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.సుధాకర్, పార్టీ కన్వీనర్లు, సీనియర్ నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో రఘువీరారెడ్డి సతీమణి సునీతరఘువీర్, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, నరసింహమూర్తి, నాగేంద్ర, మంజునాథ్, నాగరాజు, ఈశ్వరన్న, సురంగాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు. కేక్ కోసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



ప్రసంగిస్తున్న రఘువీరారెడ్డి

నేటి నుంచి జన్మభూమి

అమరాపురం, న్యూస్‌టుడే: అమరాపురం మండలంలో మంగళవారం నుంచి జన్మభూమి మాఊరు ప్రారంభమవుతుందని ఎంపీడీఓ రామారావు, ఇన్‌ఛార్జి ఎంపీపీ గోవిందరాయ తెలిపారు. 2న తమ్మడేపల్లి, 3న ఆలదపల్లి, బసవనపల్లి, 4న వలస, అగ్రహారం, 5వ తేది మద్దనకుంట, 6న హేమావతి, 8న నిడ్రఘట్ట, 9న శివరం, 10న హాలుకూరు, 11న అమరాపురం పంచాయతీ కేంద్రాల్లో జన్మభూమి కార్యక్రమం ఉంటుందన్నారు.

గుడిబండ: మండలంలో జన్మభూమి కార్యక్రమాల వివరాలను ఎంపీడీవో శివయ్య వెల్లడించారు. 2న శంకరగల్లు, 3న కేఎన్.పల్లి, చిగతుర్పి, 4న మోరుబాగల్, గుణేమోరుబాగల్, 5న కొంకల్లు, ఎస్.రాయాపురం, 6న కరికెర, 7న రాళపల్లి, 8న ముతుకూరు, 9న మందలపల్లి, 10న జంబులబండ, 11న గుడిబండ పంచాయతీ కేంద్రాల్లో ఉంటుందన్నారు.

రొళ్ల: మండలంలోని వట్టెబెట్టలో 2న జన్మభూమి ప్రారంభమవుతుందని ఎంపీడీవో సరస్వతి తెలిపారు. 3న హులికుంట, 4న గుడ్డగుర్కి, 5న దొడ్డేరి, 6న కాకి, 7న రత్నగిరి, 8న బీజీ.హళ్ళి, 9న మల్లినమడుగు, 10న ఎం.రాయాపురం, 11న రొళ్ల పంచాయతీ కేంద్రాల్లో కార్యక్రమాలు ఉంటాయన్నారు.

మడకశిర

తెదేపాలో చేరిక

గుడిబండ: మండలంలోని సింగేపల్లి గ్రామానికి చెందిన వైకాపా నాయకులు, కార్యకర్తలు తెదేపాలో చేరారు. చిక్కన్న, కృష్ణప్ప, నాగరాజు, రంగన్న తదితరులను ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఎమ్మెల్యే ఈరన్న కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జడ్పీటీసీ శ్రీనివాస్‌మూర్తి, కన్వీనర్ మద్దనకుంటప్ప, ఎంపీపీ సన్నీరప్ప, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి విరాళం

ఆమిదాలగొంది(మడకశిర): మండల పరిధిలోని ఆమిదాలగొంది శ్రీవెంకటేశ్వరస్వామి వృద్ధాశ్రమానికి గుత్తేదారు గుండుమల జయప్ప తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని రూ.5వేలు విరాళాన్ని అందించారు. వృద్ధులకు పండ్లు, రొట్టెలు అందించారు. వృద్ధాశ్రమ నిర్వాహకుడు తిమ్మారెడ్డి, గ్రామస్థులు భాస్కర్‌రెడ్డి, మల్లిఖార్జున్, రంగధామప్ప తదితరులు పాల్గొన్నారు.

బకాయిల చీకట్లు



రాజీవ్‌గాంధీ కూడలిలో అంధకారం

❖ విద్యుత్తు బిల్లులు చెల్లించక వెలగని వీధిదీపాలు ❖ మడకశిర ప్రజలకు తప్పని అవస్థలు



చీకటిగా ఉన్న గాంధీబజారు

మడకశిర, న్యూస్‌టుడే: మడకశిర మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో రాత్రిళ్లు చీకట్లు కమ్ముకుంటున్నాయి. వీధిదీపాలు వెలగక ప్రజలు నానా అసవ్థలు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2012 ఆగస్టులో మడకశిరను మున్సిపాలిటీగా మార్చింది. అంతకుముందు నుంచి 2017 మార్చి వరకు విద్యుత్తు బిల్లులు రూ.5.97 కోట్లు చెల్లించాల్సి ఉంది. ప్రస్తుత ఛైర్‌పర్సన్ శరణ్య 2017 మార్చి నుంచి నెలకు రూ. లక్ష, రూ.2 లక్షల చొప్పున ఇప్పటివరకు రూ.14 లక్షలు మాత్రం చెల్లించారు. బకాయిలు తీరాలంటే ప్రతినెలా రూ. 14లక్షల చెల్లించాలని విద్యుత్తుశాఖ అధికారులు చెబుతున్నారని ఆమె తెలిపారు. మున్సిపాలిటీకి సంవత్సరానికి రూ.90 లక్షలు వివిధ బిల్లుల రూపంలో వస్తాయని అందులో ఉద్యోగుల వేతనాలు, ఇతరవాటికి ఖర్చు చేస్తున్నామన్నారు.

ఎల్‌ఈడీలున్నా...

అన్ని వార్డుల్లోని 1160 స్తంభాలకు పూర్తిస్థాయిలో ఎల్‌ఈడీ బల్బులు బిగించారు. బకాయిలు చెల్లించని నేపథ్యంలో విద్యుత్తు అధికారులు వీధిదీపాలకు సరఫరా నిలిపివేశారు. రాత్రిపూట బయటకు రావాలంటే స్థానికులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయని ఎక్కడ ఎలా ఉందో తెలియటంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విషపురుగులు సంచరిస్తుంటాయని, కుక్కల బెడద అధికంగా ఉందని దీపాలు లేకపోవటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నామన్నారు. గతంలో వీధిదీపాలకు సరఫరా నిలిపివేయడంతో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ఉన్నతాధికారులతో మాట్లాడి సరఫరా చేయించారని కౌన్సిలర్లు తెలిపారు. మళ్లీ ఇప్పుడు ఆపేశారన్నారు. గతంలో ప్రతినెలా రూ.1.50లక్షకుపైగా బిల్లు వచ్చేదని ఎల్‌ఈడీల ఏర్పాటుతో కార్యాలయం, ఇతర వాటివి కలిపి రూ.90వేల వరకు వస్తోందని మున్సిపల్ అధికారులు తెలిపారు.

విషపురుగులు సంచరిస్తున్నాయి



సాయంత్రం 6 దాటితో చీకట్లు కమ్ముకుంటున్నాయి. వీధి దీపాలు లేకపోవడంతో చాలాఇబ్బందిగా ఉంది. ఇంటికి వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నా. విషపురుగులు సంచరిస్తున్నాయి. పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. ఎక్కడ గుంతలున్నాయో తెలియటంలేదు. పడిపోతానని ఆందోళనగా ఉంది.

-లక్ష్మీనరసమ్మ, పూలవ్యాపారి, పెనుకొండ రోడ్డు

కౌన్సిలర్లకు విన్నవించినా...



పట్టణంలోని ఎక్కడా వీధిదీపాలు వెలగకపోవడంతో బయటకు వచ్చేందుకు ఇబ్బంది పడుతున్నాం. సమస్యను కౌన్సిలర్లకు విన్నవించినా పట్టించుకోవడంలేదు. ప్రజల నుంచి అన్ని రకాల పన్నులు వసూలు చేస్తున్నారు. విద్యుత్తు బిల్లులు ఎందుకు చెల్లించటంలేదో తెలియటంలేదు. ఎల్‌ఈడీ దీపాలు బిగించినా ప్రయోజనం లేదు. వెలిగేలా చూడాలి. **-బాలశంకర్, గాంధీబజార్**

ఆదాయం తక్కువ

మున్సిపాలిటీలోని వీధి దీపాలకు విద్యుత్తు సరఫరా నిలిపివేశారని తెలిసిన వెంటనే ఆ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడాం. ప్రతినెలా రూ.14లక్షలు కట్టాలంటే ఇబ్బందిగా ఉంది. కొత్తగా మున్సిపాలిటీ అయిన మడకశిరకు అన్ని విధాలా ఆదాయం తక్కువగా ఉంది. ప్రజలు కూడా పూర్తిస్థాయిలో పన్నులు కట్టడంలేదు. వీధిదీపాల సమస్యను పరిష్కరిస్తాం.

-గుండుమల తిప్పేస్వామి, ఎమ్మెల్సీ; ఈరన్న, ఎమ్మెల్యే

పల్లె కబుర్లు

● **రొళ్లకొండ:** రొళ్లకొండ సమీపంలోని శివాలయం ఎదుట వంతెన వద్ద మడకశిర- రొళ్ల ప్రధాన రహదారి కోతకు గురై పెద్దగుంత ఏర్పడింది. వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. రాత్రివేళ ఎలాంటి వీధి దీపాలు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. సంబంధిత అధికారులు గుంతను పూడ్చి ప్రమాదాలు జరగకుండా చూడాలని వాహన చోదకులు కోరుతున్నారు.

● **కొడగార్లగుట్ట కాలనీ:** మండలంలోని కొడగార్లగుట్టకాలనీలో ప్రధాన రహదారికి ఆనుకుని పశువుల తాగునీటి తొట్టె ఏర్పాటు చేశారు. నీటిని నింపేందుకు పైప్ అమర్చారు. గేట్‌వాల్వ్ అమర్చకపోవడంతో నీటితొట్టె నిండి రోడ్డుపైకి చేరుతోంది. వృథాకు అడ్డుకట్ట వేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

● **ఎస్ఎస్‌బీ నగర్:** మండలంలోని భాజయ్యపాళ్యం ఎస్ఎస్‌బీ నగర్‌లో మట్టిరోడ్లు ఉన్నాయి. వర్షపునీటికి గుంతలు ఏర్పడి వాహనాల రాకపోకలకు, ప్రజలు తిరిగేందుకు ఇబ్బందిగా ఉంది. ద్విచక్రవాహనం వెళ్లినా రోడ్డులో దుమ్ము లేస్తోంది. సిమెంట్ రహదారిగా మార్చాలి.

● **గొట్టుగుర్కిగొల్లహట్టి:** మండల పరిధిలోని గొట్టుగుర్కిగొల్లహట్టిలో కాలువలు లేకపోవడంతో మురుగు ఇళ్ల ముందు నిల్వ ఉంటోంది. తాగునీటిని అందించేందుకు ఏర్పాటుచేసిన కొళాయి పైపులు పలుచోట్ల లీకవుతున్నాయి. మురుగు ఎక్కడపడితే అక్కడ నిల్వ ఉంటోంది. కాలువ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

- రొళ్ల, న్యూస్‌టుడే

మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు



ఎమ్మెల్యే ఈరన్నను పూలమాలతో సత్కరిస్తున్న నాయకులు

అమరాపురం: ఎమ్మెల్యే ఈరన్న నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ నాయకులు పేర్కొన్నారు. అమరాపురంలో సోమవారం ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఉదయం స్థానిక నాయకులు నరసింహమూర్తి, శివరుద్రప్ప, ఉగ్రనరసింహ, కాంతరాజు, కృష్ణమూర్తి, మారుతిప్రసాద్ తదితరులు ఈరన్నకు గజమాల వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సీడీపీఓ ఇందిరాదేవి, సీఐ శుభకుమార్, అగళి, రొళ్ల, గుడిబండ, మడకశిర మండలాల నుంచి జడ్పీటీసీలు, ఎంపీపీలు, నాయకులు అధికసంఖ్యలో తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

అగళి: ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను స్థానిక ఆర్‌కే కళ్యాణ మంటపంలో నిర్వహించారు. నాయకులు రామకృష్ణయాదవ్, బసవరాజు ఆధ్వర్యంలో కేక్ కత్తిరించి మిఠాయిలు పంచారు. అనంతరంగా ద్విచక్రవాహనాలపై ప్రదర్శనగా మడకశిరలో జరిగే తెదేపా విస్తృత స్థాయి సమావేశానికి తరలివెళ్లారు. కార్యక్రమంలో సర్పంచి శివలింగప్ప, కంబన్న, పుట్టనరసప్ప, ఎంపీటీసీ సభ్యులు నంజుండప్ప, సత్రప్ప, మల్లప్ప, నాయకులు హులియప్ప, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

భాజపాకు పట్టం కట్టండి

తుమకూరు, న్యూస్‌టుడే: రానున్న ఎన్నికలో భాజపాకు అధికారం కట్టబెడితే.. వెనుకబడిన వర్గాల సంక్షేమాలకు పాటుపడుతున్న మఠాలకు రూ.వెయ్యి కోట్లు కేటాయించనున్నట్లు మాజీ ముఖ్యమంత్రి, భాజపా రాష్ట్రాధ్యక్షుడు బి.ఎస్. యడ్యూరప్ప హామీ ఇచ్చారు. నగర శివారులోని కైదాళలో అఖిలకర్ణాటక విశ్వకర్మ మహాసభ ఆధ్వర్యంలో నిర్వహించిన 5వ రాష్ట్రస్థాయి అమరశిల్పి జక్కణాచార్య సంస్కరణా దినోత్సవాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెనుకబడిన వర్గాల మఠాల నిర్వహణ బాధ్యతలను కె.పి. నంజుండికి అప్పగించనున్నట్లు చెప్పారు. అధికారం చేపట్టిన మొదటి బడ్జెట్‌లోనే ఈ హామీని నెరవేర్చనున్నట్లు పేర్కొన్నారు. విశ్వకర్మ సముదాయం వారు మూడు ముఖ్యమైన కోర్కెలు అందిచారని, వాటిని నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. జనవరి 1న ప్రభుత్వమే అమరశిల్పి జక్కణాచార్యుని జయంతిని ఏర్పాటు చేస్తుందన్నారు.



మాట్లాడుతున్న ఏఎస్ఐ రాజ్‌కుమార్

రోడ్డు భద్రతపై అవగాహన

అగళి, న్యూస్‌టుడే: అగళి ఆదర్శ పాఠశాలలో సోమవారం పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు పంచసుత్రాలపై అవగాహన కల్పించారు. ఏఎస్ఐ రాజ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు గ్రామాల్లో నిరక్ష్యరాసులకు రోడ్డు భద్రతపై అవగాహన పెంచాలన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కత్తిరించి విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ తిప్పేస్వామి, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్రానికి సిఫారసు చేశా: యడ్యూరప్ప

తుమకూరు: నగర శివారులోని సిద్ధగంగా మఠాధిపతి, శతాయిషీ డా.శివకుమారస్వామీజీకి భారతరత్న ప్రదానంపై ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసినట్లు కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, భాజపా రాష్ట్రాధ్యక్షుడు బి.ఎస్. యడ్యూరప్ప తెలిపారు. సోమవారం నగర శివారులోని కైదాళలో విలేకరులతో మాట్లాడారు. భాజపా నాయకుడు శ్రీనివాస్ ప్రసాద్, కేంద్ర మంత్రి అనంత్‌కుమార్ హెగ్డేను దుయ్యబట్టడాన్ని ప్రశ్నించగా.. ఎవరైనా ప్రజలను బాధ కల్గించేలా మాట్లాడరాదని చెప్పారు. తాను చేసిన తప్పుకు అనంతకుమార్‌హెగ్డే క్షమాపణ చెప్పారని తెలిపారు.

యూటీఎఫ్ దైనందిని విడుదల



కాలమానిని విడుదల చేస్తున్న ఎమ్మెల్సీ, నాయకులు

మడకశిర, న్యూస్‌టుడే: యూటీఎఫ్ నూతన సంవత్సరం దైనందిని, కాలమాని పట్టికను సోమవారం ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి విడుదల చేశారు. పట్టణంలోని తెదేపా కార్యాలయంలో యూటీఎఫ్ అధ్యక్షుడు కె. భూతన్న ఆధ్వర్యంలో నాయకులతో కలిసి విడుదల చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దాలని కోరారు. పాఠశాలల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకొంటామన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మాలింగప్ప, రాష్ట్ర కౌన్సిలర్ నరసింహప్ప, ప్రధాన కార్యదర్శి జోగప్ప, ఉపాధ్యక్షుడు ఈశ్వరప్ప, శివణ్ణ, గిరిజమ్మ, మూడ్లగిరియప్ప, వై.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం: అమరాపురం జిల్లా స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయ సంఘం కాలమాని పట్టికను సోమవారం ఎమ్మెల్యే ఈరన్న విడుదల చేశారు. ఉపాధ్యాయ సంఘం నాయకులు రమేష్, తిప్పేస్వామి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ

గంగమ్మకు ప్రత్యేక పూజలు

చిలమత్తూరు, న్యూస్‌టుడే: ఏట్టిగడ్డ గంగమ్మకు సోమవారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఉదయం సుప్రభాత సేవ, పంచామృతాభిషేకాలు, కుంకుమార్చన, మహామంగళారతి, వివిధ పూలతో అలంకరించారు. నూతన సంవత్సరం మొదటిరోజు కావడంతో భక్తులు పెద్దసంఖ్యలో వచ్చారు.

5 నుంచి గాయత్రీ మహాయజ్ఞం

హిందూపురంఅర్బన్: అమరావతి సమీపంలోని మంగళగిరిలో నిర్వహించే అశ్వమేధ గాయత్రీ మహాయజ్ఞానికి ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని స్థానిక గాయత్రీ పరివార్ ప్రతినిధులు తెలిపారు. 5 నుంచి 8 వరకు మంగళగిరిలోని ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాల ప్రాంగణంలో కొనసాగుతుందన్నారు. హరిద్వార్, ఉత్తరాఖండ్‌కు చెందిన వారు మహాయజ్ఞం నిర్వహిస్తున్నట్లు వివరించారు.


కేక్‌కట్ చేస్తున్న పెనుకొండ డీఎస్పీ కరీముల్లా షరీఫ్


ఎమ్మెల్యే బీకే పార్థసారథికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఆర్డీవో


ఆర్డీవో రామమూర్తికి శుభాకాంక్షలు తెలుపుతున్న తెదేపా నాయకులు


పెనుకొండ ఎంపీడీవో కార్యాలయంలో..

వాడ వాడలా నూతన వేడుక

ఆంగ్ల సంవత్సరాది జనవరి ఒకటో తేదీ సోమవారం అంతటా పండగ వాతావరణం నెలకొంది. పల్లె, పట్టణం తేడా లేకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులు, పిల్లలు ఇలా అన్ని వర్గాలు సంబరాలు చేసుకున్నారు. ఒకరికొకరు కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసుకొన్నారు. యువత, విద్యార్థులు 2018 సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలుకుతూ కేకులు కోసి అందరికీ పంచిపెడుతూ ఆనందోత్సవాలతో వేడుకలు జరుపుకొన్నారు. పలు దేవాలయాలకు వెళ్లి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు మండలాల తెదేపా నాయకులు, అధికారులు అనంతపురంలోని ఇంటివద్ద ఎమ్మెల్యే బీకే పార్థసారథిని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

- న్యూస్‌టుడే, పెనుకొండ బృందం


గోరంట్లలో పిల్లలకు కేకు తినిపిస్తున్న ఎస్సై


జడ్పీ ఛైర్మన్ పూల నాగరాజును సన్మానిస్తున్న రొద్దం నాయకులు


కొరియా దేశస్తునికి మిఠాయిలిస్తున్న చిన్నారులు


మంత్రి సునీతకు పుష్పగుచ్ఛం ఇస్తున్న డీసీ ఈశ్వరయ్య


పెనుకొండ బైబిల్‌మిషన్ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న పాస్టర్ సుధాకర్

చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు

సోమందేపల్లి: సోమందేపల్లి, పలు గ్రామాల్లోని చర్చిల్లో క్రైస్తవులు సోమవారం చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. స్థానిక సీఎస్ఐ చర్చిలో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఆదివారం అర్ధరాత్రి, సోమవారం మధ్యాహ్నం పాస్టరు రవికుమార్, బైబిలమ్మ సుదర్శనమ్మ, బ్యాంకు మేనేజర్లు వంశీనాథన్, స్వరూపరాణి, గీతా తదితరులు కేకును కోసి అందరికీ పంచిపెట్టారు.

పెనుకొండ: స్థానిక సీఅండ్ఐజీ, బైబిల్‌మిషన్ చర్చిల్లో పాస్టర్లు, క్రైస్తవ సోదరులు సోమవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

రొద్దం: రొద్దంలోని మూడు చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కేకు కోసి సంబరాలు చేసుకున్నారు.


ఎమ్మెల్యేకు పూలమాల వేస్తున్న తెలుగు యువత నాయకులు


రొద్దం ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో..


శుభాకాంక్షలు తెలియజేసుకొంటున్న చిన్నారులు

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి


దైనందిని, కాలమానిని ఆవిష్కరిస్తున్న నాయకులు

గోరంట్ల, న్యూస్‌టుడే: ఏపీటీఎఫ్ (1938) మండల శాఖ ఆధ్వర్యంలో 2018 సంవత్సర దైనందిని, కాలమానిని మండల విద్యాశాఖాధికారి కలీముల్లా ఎమ్మార్సీలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ సంఘాలు ఎంతో అవసరమన్నారు. విద్యార్థుల ప్రగతికి కృషి చేస్తూ సమయపాలన పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ (1938) శాఖ మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయక్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యాయులు శ్రీధర్‌రావు, నారాయణస్వామి, శ్రీధర్, శ్రీనివాసులు, నాగరాజు, తిరుపాల్‌నాయక్, శ్రీరాంనాయక్, వెంకటనరసప్ప, రాందాసునాయక్, హేమ్లానాయక్, అశోక్, గంగిరెడ్డి, రామచంద్రప్ప పాల్గొన్నారు.

రెండు దుకాణాలకు నిప్పు


దుకాణాల్లో కాలిపోయిన ఫ్రిజ్, సరకులు

చాకార్లపల్లి(సోమందేపల్లి),న్యూస్‌టుడే: సోమందేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని చాకార్లపల్లి వద్ద రహదారి పక్కనే రెండు దుకాణాలకు ఆదివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టారు. గ్రామానికి చెందిన ఆదినారాయణ, బాలప్ప ప్రధాన రహదారి పక్కనే రైల్వే గేటు ఉండటంతో చెక్కపెట్టెల దుకాణాలను ఏర్పాటు చేసుకొని తినుబండారాలు, టీ, కాఫీ, వంటివి విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నారు. ప్రతిరోజులాగే ఆదివారం రాత్రి 9గంటలకు దుకాణాలకు తాళం వేసుకొని ఇళ్లకు వెళ్లారు. అర్ధరాత్రి సమయంలో రెండు దుకాణాలకు మంటలు అంటుకొని కాలిపోతున్న విషయాన్ని తెలుసుకొని వాటిని ఆర్పడానికి పలువురు ప్రయత్నించినా ప్రయోజనం లేకపోయింది. గ్యాస్ సిలిండర్లను బయటకు తీసేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. దుకాణాల్లో ఉన్న సరకులు, ఫ్రిజ్‌లు, గ్యాస్ పొయ్యి తగలబడిపోవడంతో రూ. రెండు లక్షల వరకు నష్టపోయామని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. సమాచారంతో ఎస్సై ప్రసాద్ సిబ్బందితో చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. పోలీసులకు ఫిర్యాదు చేశామని బాధితులు తెలిపారు.

పెనుకొండ

వైభవంగా పడిపూజ

అగళి, న్యూస్‌టుడే: అగళి శంకరలింగేశ్వరస్వామి ఆలయంలో అయ్యప్ప మాలధారులుస్వాములు పడిపూజ మహోత్సవాన్ని సోమవారం రాత్రి వైభవంగా జరుపుకొన్నారు. పురవీధుల్లో స్వామివారి రథాన్ని ఊరేగించారు. వివిధ గ్రామాల నుంచి అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పంచామృతాభిషేకం, మహామంగళారతి, తీర్థప్రసాద వినియోగం చేశారు. బుధవారం శబరిమలకు బయలుదేరనున్నట్లు భక్తులు వివరించారు.

సేంద్రియసాగు శ్రేయస్కరం

హిందూపురం గ్రామీణం,న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో సేంద్రియసాగు పెంపొందించేందుకు యువరైతులు కృషిచేయాలని ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవసాయ విభాగం జిల్లా సమన్వయకర్త జి.శ్రీనివాస్ పేర్కొన్నారు. చిన్నమార్కెట్‌లోని ఆర్ట్‌ఆఫ్‌లివింగ్ సమావార కేంద్రంలో సోమవారం సంస్థ సేవా కర్తలు, యువ రైతులతో ఆయన మాట్లాడారు. రసాయనిక ఎరువులు విరివిగా ఉపయోగిస్తే తెగుళ్ల ప్రభావంతో పంట దిగుబడి తగ్గుతోందన్నారు.

గ్రామాలకు తారు కళ

- మెరుగుపడిన రవాణా సౌకర్యం
- ఏడాదిలో అభివృద్ధి పనులు


సుద్దకుంటపల్లి గ్రామానికి నిర్మించిన రహదారి

సోమందేపల్లి, న్యూస్‌టుడే: జిల్లాలో వెనుకబడిన పెనుకొండ నియోజకవర్గంలోని మొత్తం ఐదు మండలాల్లోని గ్రామాలకు సరైన రహదారుల సౌకర్యం లేక ప్రజలు అవస్థలు పడ్డారు. ప్రస్తుతం అనేక గ్రామాలకు తారు రహదారులు, గ్రామాల్లో విరివిగా సిమెంటు రహదారుల నిర్మాణాలతో ప్రజలకు సదుపాయాలు మెరుగుపడ్డాయి. పెనుకొండకు ప్రపంచ స్థాయి కార్ల కంపెనీ, గొల్లపల్లి జలాశయానికి నీరు సరఫరాతో పెనుకొండ దిశ-దశ మారనుంది. పెనుకొండ నియోజకవర్గంలో సోమందేపల్లి, పెనుకొండ, రొద్దం, గోరంట్ల, పరిగి తదితర ఐదు మండలాల్లో 299 గ్రామాలున్నాయి. 79 గ్రామ పంచాయతీల్లో మొత్తం 2.83 లక్షల మంది జనాభా ఉన్నారు. వెనుకబడిన నియోజకవర్గం కావడంతో గ్రామాల ప్రజలు పలు ఇక్కట్లు ఎదుర్కొన్నారు. మండలాల్లోని సగం గ్రామాలకు..ఇక రొద్దం, సోమందేపల్లి మండలాల్లో అధిక గ్రామాలకు తారు రహదారుల సౌకర్యంతో ప్రజల రాకపోకలకు రవాణా వ్యవస్థ మెరుగుపడింది.

112 కిలోమీటర్లు పూర్తి..

నియోజకవర్గంలో ఐదు మండలాల్లోని అన్ని గ్రామాల్లో 2017-18కు గాను మొత్తం 112 కిలో మీటర్ల మేర సిమెంటు రహదారులను ప్రభుత్వం నిర్మించింది. ఏడాదిలో 1,605 సిమెంటు రహదారుల పనులు మంజూరు కాగా, రూ.69.72 కోట్లు విడుదలయ్యాయి. ఈ నిధులతో మొత్తం 216 కిలో మీటర్ల రహదారులు నిర్మించాల్సి ఉంది. ప్రస్తుతం 754 పనులతో 112 కి.మీ రహదారులు పూర్తయ్యాయి. ఇందుకు రూ.8.86 కోట్లు వ్యయమయ్యాయి. మరో 123 పనులు కొనసా..గుతున్నాయి. దీంతో మరో 28.మీ మేర సిమెంటు రహదారుల సౌకర్యం పలు గ్రామాల ప్రజలకు కలుగుతుంది. 727 పనులు ప్రారంభానికి నోచుకోలేదు. పూర్తయిన పనులతో సోమందేపల్లి మండలంలో 22.81 కిలోమీటర్లు రహదారి, రొద్దంలో 19.86 కి.మీ, పెనుకొండలో 17.93 కి.మీ, పరిగిలో 23.26 కి.మీ, గోరంట్ల మండలంలో 28.21 కిలోమీటర్లు సిమెంటు రహదారుల సదుపాయం ఏర్పడింది.

రూ.56 కోట్లతో రహదారులు

నియోజకవర్గానికి గతంలో ఎన్నడూ లేనంతగా 2017-18లో బీటీ(తారు) రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.56 కోట్లు విడుదల చేసింది. మట్టిదారులకు తారు రహదారుల మోక్షం లభించింది. ప్రస్తుతం మరో రూ.70కోట్లు తారు రహదారుల నిర్మాణానికి మంజూరయ్యాయి. రొద్దం మండలంలోనే రూ.43 కోట్లతో ఏడు రహదారులు, సోమందేపల్లి మండలంలో నాలుగు రహదారులకు రూ.6.30 కోట్లు, పరిగి మండలంలో రూ.3.30 కోట్లతో మూడు రహదారులు, పెనుకొండ మండలంలో రూ.మూడు కోట్లు చొప్పున బీటీ రహదారుల సౌకర్యంతో పలు గ్రామాల ప్రజలకు ఎంతో అనుకూలంగా మారింది.


స్నేహలతానగర్‌లో సిమెంటు రహదారి పనులు

700 కుటుంబాలకు గృహ వసతి

నియోజకవర్గంలో సొంతిళ్లు లేని మొత్తం 700 పేద కుటుంబాలకు ప్రభుత్వం ఎన్టీఆర్ గృహ వసతి కల్పించింది. 2016-17కు గాను మొత్తం 1,532 గృహాలను మంజూరు చేసింది. ఒక్కో గృహానికి రూ.1.50 లక్షలు చొప్పున బిల్లుల రూపంలో విడుదల చేసింది. మరో 500 గృహాలు వివిధ దశల్లో పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. 2017-18కు నియోజకవర్గానికి 1050 గృహాలు మంజూరయ్యాయి. చురుగ్గా నిర్మాణ పనులు చేపడుతూ సొంతింటి కలను నెరవేర్చుకొనేందుకు లబ్ధిదారులు శ్రమిస్తున్నారు.

కియాతో దశ తిరిగింది

ప్రపంచ స్థాయి కార్ల కంపెనీ 'కియా' రావడంతోనే వెనుకబడిన పెనుకొండ నియోజకవర్గం దశ తిరిగింది. రూ.100 కోట్లతో నీరు-చెట్టు పనులు పూర్తయ్యాయి. 2018లో రూ.320 కోట్లతో గొల్లపల్లి జలాశయం నుంచి పైపులైన్ ద్వారా నియోజకవర్గంలోని ఐదు మండలాల ప్రజలకు తాగునీరు అందించనున్నాం. శెట్టిపల్లి వంతెన నిర్మాణానికి రూ.ఏడు కోట్లు, గోనిపెంటకు రూ.6.40 కోట్లు మంజూరుతో చురుగ్గా పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే నియోజకవర్గంలో సగం గ్రామాలకు తారు రోడ్ల సౌకర్యం కల్పించాం. ప్రభుత్వం ప్రస్తుతం మరో రూ.70 కోట్లు విడుదల చేసింది. పెనుకొండ కొండపైకి రహదారికి రూ.14 కోట్లు, విద్యుత్తు, తాగునీటి సౌకర్యం కోసం రూ.రెండు కోట్లు విడుదలతో పనులు చేపడుతున్నారు. పెనుకొండకు రూ.మూడు కోట్లు, పరిగి, రొద్దంకు రూ.రెండు కోట్లు చొప్పున సిమెంటు రహదారుల నిర్మాణానికి మంజూరు చేశాం. **- బీకే పార్థసారథి, పెనుకొండ ఎమ్మెల్యే**


కాలమానిని విడుదల చేస్తున్న ఎంఈవో ఆంజనేయులునాయక్, ఉపాధ్యాయ సంఘం నాయకులు

ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం

వైజంక న్(సోమందేపల్లి),న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఏపీటీఎఫ్ పోరాడుతోందని ఆ ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రంగేష్‌కుమార్, విజయ్‌కుమార్ నాయక్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎమ్మార్సీ వద్ద విద్యాధికారి ఆంజనేయులునాయక్ ఆధ్వర్యంలో సంఘం నాయకులు, ఉపాధ్యాయులు ఏపీటీఎఫ్ కాలమానిని, దైనందినిలను విడుదల చేశారు. సంఘం నాయకులు ప్రసాద్‌నాయక్,మధు,నాగరాజు,దస్తగిరి, శ్రీనివాసులు, లక్ష్మానాయక్, మల్లికార్జున,బాబు, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.


వేడుకలు జరుపుకొంటున్న పోలీసులు

విద్యతోనే అభివృద్ధి సాధ్యం

పాపిరెడ్డిపల్లి(సోమందేపల్లి): జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు నూతన సంవత్సర వేడుకలను సోమవారం రాత్రి ఏఎస్సై తిరుపాల్‌నాయక్, సిబ్బంది కేజీబీవీ విద్యార్థినుల మధ్య ఘనంగా నిర్వహించారు. కేకును కోసి విద్యార్థినులకు పంచిపెట్టారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని ఎస్సై ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రత్యేకాధికారిణి అనిత, విద్యాలయం సిబ్బంది పోలీసు సిబ్బంది వెంకటేశులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

పశుగ్రాసం కాల్చివేత

బొమ్మిరెడ్డిపల్లి(రొద్దం), న్యూస్‌టుడే: మండలంలోని చోళేమర్రిలో అంజనరెడ్డికి చెందిన పది ట్రాక్టర్ల జొన్నకు సంబంధించిన పశుగ్రాసాన్ని గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టడంతో కాలిబూడిదైంది. రూ.50 వేల వరకు నష్టం జరిగిందని బాధితుడు తెలిపారు. సోమవారం అతను తెలిపిన వివరాల మేరకు పశువుల మేత కోసం ఖరీఫ్‌లో 10 ఎకరాల్లో జొన్న సాగు చేశామన్నారు. మూడు రోజుల కిందట జొన్న గ్రాసాన్ని కోసి కుప్పలు వేశామన్నారు. దాదాపు ఆరు ఎకరాల పొలంలో కోత చేసిన గ్రాసం దిగుబడిని గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారని తెలిపారు. వేసవి కోసం నిల్వ ఉంచుకోవడానికి తీసిన గ్రాసం మొత్తం కాలిబూడిదయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. రొద్దం పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు.


కాలిపోయిన పశుగ్రాసం చూపిస్తున్న రైతు

నేడు జన్మభూమి- మా ఊరు

గుట్టూరు(పెనుకొండ పట్టణం), న్యూస్‌టుడే: ఐదో విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమం మంగళవారం గుట్టూరు, మునిమడుగు గ్రామాల్లో ప్రారంభం కానుంది. ఆయా గ్రామాల్లోని చావడి, రచ్చకట్టల వద్ద ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహిస్తారు. గుట్టూరులో నిర్వహించే కార్యక్రమానికి పెనుకొండ ఎమ్మెల్యే బి.కె.పార్థసారథి హాజరవుతున్నట్లు తెదేపా మండల కన్వీనర్ శ్రీరాములు పేర్కొన్నారు. మునిమడుగులో ఎంపీడీవో శివశంకరప్ప అధ్యక్షత, గుట్టూరులో తహసీల్దార్ హసీనసుల్తానా అధ్యక్షతన జరగనుంది.

సోమందేపల్లి: ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని మంగళవారం నుంచి ఈనెల 11వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ప్రత్యేకాధికారి కృష్ణానాయక్, ఎంపీడీవో నాగన్న, తహసీల్దార్ రామాంజనేయ రెడ్డి తెలిపారు. ప్రతిరోజు ఎంపీడీవో, తహసీల్దార్ల ఆధ్వర్యంలో రెండు బృందాలు రెండు గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహిస్తారని చెప్పారు. ప్రతిరోజు మధ్యాహ్నం 2.30 గంటలకు ముఖ్యమంత్రి జన్మభూమిపై ప్రసంగం ఉంటుందని, రోజుకో కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మంగళవారం గుడిపల్లి, నాగినాయనిచెరువు, 3న తుంగోడు, వెలిదడకల, 4న నడింపల్లి, కేతగానిచెరువు, 5న చాలకూరు, బ్రాహ్మణపల్లి, 6న ఈదుల బళాపురం, జూలుకుంట, 8న బ్రహ్మసముద్రం,మండ్లి, 9న చల్లాపల్లి,మాగేచెరువు, 10న పందిపర్తి, 11న సోమందేపల్లి తదితర గ్రామ పంచాయతీల్లో కార్యక్రమం జరుగుతుందన్నారు.

కార్యక్రమంలో స్వల్ప మార్పు

రొద్దం: మండలంలో మంగళవారం నుంచి ఈనెల 11వ తేదీ వరకు నిర్వహించే జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో సల్ప మార్పు జరిగిందని ఎంపీడీవో యాదవేంద్ర సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తొలుత తాడంగిపల్లి, ఎంకొత్తపల్లి, నారనాగేపల్లిలో కార్యక్రమం జరగాల్సి ఉంది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్వల్ప మార్పు చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. మంగళవారం చోళేమర్రి, నల్లూరు గ్రామాల్లో తహసీల్దారు, ఎంపీడీవో అధికారులు రెండు బృందాలుగా కార్యక్రమాన్ని ఆయా పంచాయతీల్లో నిర్వహిస్తారు. మూడో తేదీన చిన్నమంతూరు, చెరుకూరు, 4న కోగిర, బొక్సంపల్లి, 5న కంబాలపల్లి, నారనాగేపల్లి, 6న తురకలాపట్నం, సానిపల్లి, 7న తాడంగిపల్లి, ఎంకొత్తపల్లి, 8న బూచెర్ల, ఆర్‌లోచెర్ల 9న పెద్దమంతూరు, కలిపి, 10 దొడగట్ట, రెడ్డిపల్లి, 11న రొద్దం గ్రామ పంచాయతీల్లో జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

పర్యాటకుల సందడి

లేపాక్షి, న్యూస్‌టుడే: వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పర్యాటకులతో లేపాక్షి సోమవారం కిటకిట లాడింది. ఉదయం నుంచే ఆలయం వీదిలో సందడి నెలకొంది. ఇతర రాష్ట్రాల నుంచి అధికసంఖ్యలో పర్యాటకులు తరలివచ్చి ఆలయాన్ని సందర్శించారు. వీరభద్రస్వామి, దుర్గాదేవి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేయించి అనంతరం ఆలయ ప్రాంగణంలోని ఉద్యానవనాల్లో సేదతీరారు. వాహనాల పార్కింగ్‌ను నందివిగ్రహం వెనుక వైపు, ఆలయంతూర్పు ద్వారం వద్ద ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బంది తలెత్తలేదు.


ఏడు శిరస్సుల నాగేంద్రుని దర్శించుకుంటున్న పర్యాటకులు

కుక్కల దాడిలో గొర్రెల మృతి

శాసనకోట(పరిగి),న్యూస్‌టుడే: పరిగి మండలం శాసనకోటలో ఆదివారం రాత్రి కుక్కలదాడిలో గొర్రెలు మృత్యువాతపడ్డాయి. గ్రామానికి చెందిన నరసింహప్ప గొర్రెల పెంపకాన్ని చేపడుతూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం రాత్రి రొప్పంలోని మందపై కుక్కలు దాడి చేసి 11 గొర్రెలను చంపివేశాయి. పరిహారం అందించి ఆదుకోవాలని బాధిత రైతు ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులను విన్నవించారు. ఊటుకూరు పశువైద్యాధికారిణి డా.సరిత గ్రామానికి వెళ్లి మృతిచెందిన గొర్రెలను పరిశీలించారు. సాయం అందేలా చూస్తామని స్థానిక సర్పంచి శారదమ్మ, ఎంపీటీసీ శ్రీనివాసులు హామీ ఇచ్చారు.

పుట్టపర్తి

ఆలయాల్లో పూజలు

అమడగూరు: అమడగూరు, జౌకలకొత్తపల్లి, చినగానిపల్లి, శీతిరెడ్డిపల్లి, మహమ్మదాబాద్ తదితర గ్రామాల్లోని చౌడేశ్వరి, సాయిబాబా, రామాలయం, ఆంజనేయ ఆలయాల్లో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం అర్ధరాత్రి వివిధ గ్రామాల్లో యువకులు కేకు కోసి వేడుకలను చేసుకొన్నారు. అమడగూరు ఎస్సీ బాలుర వసతి గృహంలో ఎస్సై చలపతి కేక్ కోసి పంచిపెట్టారు.

కూరగాయల ధరలు

కొత్తచెరువు, న్యూస్‌టుడే: కొత్తచెరువు దినసంతలో నిన్నటి ధరలు. టమోటా 10, పచ్చిమిరప 30, వంకాయలు 20, బెండ 40, ఉల్లిపాయలు 50, బంగాళా దుంపలు 20, కాప్సికం 60, ముల్లంగి 20, బీరకాయలు 40, కాకర 40, క్యారెట్ 60, బీన్స్ 40, చిక్కుడు కాయలు 40, క్యాబేజి 20, అల్లం 60, బీట్‌రూట్ 40, కాలీఫ్లవర్ 30, మునగకాయలు 60, వెల్లుల్లి 60.

కొత్త ఆకాంక్షలతో స్వాగతోత్సవం


రత్నాకర్‌కు గజమాలతో సత్కారం


వేడుకలు జరుపుకొంటున్న ఛైర్మన్, కమిషనర్


చీఫ్‌విప్‌కు గజమాలతో సత్కారం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలను నియోజకవర్గం వ్యాప్తంగా ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. సోమవారం ఉదయం 6గంటల నుంచే ప్రజాప్రతినిధులు, అధికారుల నివాసాలు, కార్యాలయాలు సందడిగా కన్పించాయి. సత్యసాయి ట్రస్టు సభ్యుడు ఆర్.జె.రత్నాకర్‌కు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రశాంతినిలయంలో ట్రస్టు సభ్యులు ప్రసాదరావు, చక్రవర్తిలకు శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణంలో నగర పంచాయతీ ఛైర్మన్ బెస్తచలపతి, పుడా ఛైర్మన్ కడియాలసుధాకర్‌నాయుడు, కమిషనర్ విజయభాస్కర్‌రెడ్డి, డీఎస్పీ రామవర్మ, సీఐ ఆంజనేయులు, ఆర్టీసీ డీఎం రమణయ్య, వైద్యులు నాగరాజునాయక్, నీటిపారుదలశాఖ డీఈ రమేష్ చంద్ర, పంచాయతీరాజ్ డీఈ రామసుబ్బారెడ్డి, జాతీయ చేనేత మండలి సభ్యుడు కేఎన్‌మూర్తి, తదితర కార్యాలయాల్లో కేకును కోసి, శుభాకాంక్షలు తెలియజేశారు. సత్యసాయి విద్యాసంస్థల్లో, సంస్కృతి విద్యాసంస్థల్లో విద్యార్థులు వేడుకలను సందడిగా జరుపుకొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మంత్రి పరిటాల సునీతకు తెదేపా నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.


వసతిగృహంలో డీఎస్పీ రామవర్మ

బుక్కపట్నం, న్యూస్‌టుడే : మండలంలో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఆనందోత్సాహాల మధ్య సంబరాలు జరుపుకొన్నారు. అధికారులు, ఉన్నతాధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలుపుకొన్నారు. సోమవారం బుక్కపట్నం వచ్చిన చీఫ్‌విప్ పల్లె రఘునాథ్‌రెడ్డికి తెదేపా నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఎమ్మెల్యే దంపతులను గజమాలలతో సత్కరించారు. అనంతరం నూతన సంవత్సర కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమాల్లో తెదేపా నాయకులు ఎంపీపీ చింతకాయల రవి, సర్పంచి యశోద, మండల కన్వీనర్ వెంకటనారాయణరెడ్డి, నాయకులు గంగాదర్, నారాయణస్వామి, రవీంద్రరెడ్డి, సయ్యద్‌బాషా, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. పల్లె ఇంటికి నాయకులు, కార్యకర్తలు వెళ్లి శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు.


వృద్ధులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉద్యోగులు

కర్నాటకనాగేపల్లి(పుట్టపర్తిగ్రామీణం)న్యూస్‌టుడే: ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఉద్యోగులు వృద్ధాశ్రమంలో నూతన సంవత్సవర వేడుకలను జరుపుకొన్నారు. సోమవారం ఎనుములపల్లి పీహెచ్‌సీ ఉద్యోగులు, సిబ్బంది వైద్యుడు నాగరాజునాయక్‌తో వెళ్లి ఆశ్రమంలో వృద్ధుల యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యపరంగా ఇబ్బందులను ఆరాతీశారు. ఆరోగ్యపరంగా సమస్యలుంటే నేరుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలని అక్కడ ఉచితంగా వైద్యం, మందులు ఇస్తామని చెప్పారు. అనంతరం వృద్ధులకు దుప్పట్లు, పండ్లు అందజేశారు. వైద్యుడి సూచన మేరకు ఉద్యోగులు, సిబ్బంది, వైద్యుడు అందరు తమ వంతు సాయంగా దుప్పట్లు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు కోటేశ్వర్‌నాయుడు, గోవిందమ్మ, చెన్నకేశవులు, లక్ష్మి, అరుణ, అజీజ్, చిన్నాగమ్మ, గోపి, సిబ్బంది మురళి, శివ, సువర్ణాదేవి, పుష్ప, అమృత, జ్యోతి, శ్యామల, రాధా పాల్గొన్నారు.

ఓబుళదేవరచెరువు, న్యూస్‌టుడే: కస్తూరిబా విద్యాలయంలో, ప్రభుత్వ కార్యాలయల్లో నూతనసంవత్సర వేడుకలను ఉత్సాహంగా జరుపుకొన్నారు. కస్తూరిబా విద్యాలయంలో ఎస్సై రాజశేఖర్‌రెడ్డి కేకు కోసి విద్యార్థులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ధనలక్ష్మి, ఉపాధ్యాయులు చంద్రకళ, సుజాత, ప్రమీల, రూపారాణి, భాగ్యమ్మ పాల్గొన్నారు. అలాగే తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎల్.రెడ్డి, మండల కార్యాలయంలో ఎంపీపీ ఇస్మాయిల్, ఎంపీడీఓ నాగరాజు కేకులు వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు.


విద్యార్థికి కేకు తినిపిస్తున్న ఎస్సై రాజశేఖర్‌రెడ్డి

బాలికలు బాగా చదువుకుని ఎదగాలి

కొత్తచెరువు, న్యూస్‌టుడే: స్థానిక బాలికల వసతిగృహంలో పుట్టపర్తి డీఎస్పీ రామవర్మ, సి.ఐ రవికుమార్ బాలికలతో కేక్ కోయించి అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బాలికలు బాగా చదువుకుని వారి తల్లితండ్రుల ఆశలను నెరవేర్చాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి లక్ష్యం నిర్ణయించుకోవాలని సూచించారు. పట్టుదలతో చదువును కొనసాగిస్తే భవిష్యత్తులో అనుకున్న లక్ష్యం చేరుకుంటారని ఉజ్వల భవిష్యత్తుతో జీవితంలో స్థిర పడతారన్నారు. ఎస్ఐలు రాజేష్, వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ వెంకీ, జమేదార్లు నాగేశ్వరరెడ్డి, ఓబిలేసు, బాలకృష్ణ, రాము, హరికృష్ణ పాల్గొన్నారు.


బాలికల వసతిగృహంలో కేకు కోస్తున్న బాలిక

నేటి నుంచి జన్మభూమి సభలు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: నగర పంచాయతీలో జన్మభూమి మాఊరు కార్యక్రమం మంగళవారం నుంచి చేపడుతున్నట్లు కమిషనర్ విజయభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని 1వార్డు సాయినగర్‌లో 2వవార్డు జెండా కట్టవద్ద జన్మభూమి సభ జరుగుతుందన్నారు. 11వతేది వరకు కార్యక్రమం జరుగుతుందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులందరు తప్పక హాజరుకావాలని ఆయన కోరారు.

నల్లమాడ న్యూస్‌టుడే: మండలంలో జన్మభూమి సభలు మంగళవారం నుంచి ప్రారంభమవుతాయని ఎంపీడీవో రాబర్ట్‌విల్సన్ తెలిపారు. ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డి అధ్యక్షతన గ్రామసభలు జరుగుతాయని పేర్కొన్నారు. 2న చారుపల్లి,యర్రవంకపల్లి, ,3న వేల్లమద్ది, వంకరకుంట, 4న రెడ్డిపల్లి, 5న పాతబత్తలపల్లి, 6న పులగంపల్లి, 8న కురుమాల, మసకవంకపల్లి, 9న దొన్నికోట, 10న గోపేపల్లి, 11న నల్లమాడ పంచాయతీల్లో సభలు జరుగుతాయన్నారు.

అమడగూరు: మండలంలోని పూలకుంటపల్లి గ్రామ సచివాలయం వద్ద మంగళవారం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో చంద్రారెడ్డి తెలిపారు. గత జన్మభూమిలో వచ్చిన వినతులు, వాటి పరిష్కారం, జన్మభూమి ప్రాముఖ్యతను తెలియజేయడానికి, సీఎం సందేశం వీక్షించడానికి తెర ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యలను అధికారులకు తెలియజేయాలన్నారు. మండల, గ్రామ స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు అందరూ తప్పక హాజరుకావాలన్నారు.

డబ్భై ఏళ్ల కల నెరవేరిన వేళ

పుట్టపర్తిగ్రామీణం,న్యూస్‌టుడే: మండలంలోని అమగొండపాళ్యం గ్రామ ప్రజలు 70 ఏళ్ల నాటి తారు రోడ్డు కల ఎట్టకేలకు నెరవేరింది. దశాబ్దాలుగా గ్రామానికి రహదారి లేక అభివృద్ధికి దూరంగా ఉన్న గ్రామం ఇప్పుడిప్పుడే ప్రగతి దిశగా అడుగులు వేస్తోంది. మొన్నటి వరకు 8.2 కి.మీ మేర అటవీ ప్రాంతంలో సాగిన ఆ గ్రామస్థుల ప్రయాణం ఇక తారు రోడ్డున సులువుగా సాగనుంది. 2012లో రహదారి పనులు చేపట్టినా అటవీ శాఖ అడ్డంకులు, ప్రభుత్వ పాలనా అనుముతుల వంటి కారణాలతో ఐదేళ్లపాటు గ్రహణం పట్టింది. పలు దఫాలు ప్రజాప్రతినిధులు, అధికారులను గ్రామస్థులు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు జన్మభూమి, ఇతరత్రా గ్రామ సభల బహిష్కరణ, గ్రామంలోకి రాకుండా అడ్డుకోవడం వంటి సంఘటనలు ఎదురు కావడంతో పనులపై కదలిక వచ్చింది. మంత్రిగా ఉన్న పల్లె చొరవ చూపి 2016 నవంబరులో రహదారి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఆ తరువాత రెండు నెలలు జాప్యం చోటు చేసుకుంది. మరోసారి ప్రజల నిరసన ఎదురు కావడంతో పనులకు ఉపక్రమించారు. గతంలో 3 కి.మీ తారు రోడ్డు పూర్తి చేసుకోగా, ప్రస్తుతం 5.20కి.మీ మేర చేపట్టిన మట్టి రోడ్డు పనులు, మెటల్, తారు రోడ్డు పనులు పూర్తి చేసుకుని తారు రోడ్డు పూర్తయింది. రోడ్డు పొడవునా 15 చోట్ల కల్వర్టులు నిర్మించగా, 1.2 కి.మీ మేర సీసీ రోడ్డు పనులు పూర్తి చేశారు. ప్రభుత్వ చీఫ్‌విప్ పల్లెరఘునాథరెడ్డి మంగళవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా రహదారిని ప్రారంభించనున్నారు. మొత్తం రూ. 4.20 కోట్లు ప్రభుత్వం ఇందుకు ఖర్చు చేసింది.


పూర్తయిన రహదారి

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎనుములపల్లి(పుట్టపర్తిగ్రామీణం)న్యూస్‌టుడే: నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని నగరపంచాయతీ, పుడ ఛైర్మన్లు బెస్తచలపతి, కడియాల సుధాకర్‌నాయుడు పేర్కొన్నారు. సోమవారం ఎనుములపల్లి చౌక దుకాణంలో సంక్రాంతి కానుక సరుకులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సరకులు నాణ్యంగా లేకపోతే సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, డీలరు రాజేశ్వరి, కౌన్సిలర్లు ఆదినారాయణమ్మ, చెన్నకృష్ణమ్మ పాల్గొన్నారు.


సంక్రాంతి కానుక అందజేస్తున్న ఛైర్మన్లు

పుట్టపర్తి

మరుగుదొడ్లకు నిధుల గ్రహణం

పుట్టపర్తిగ్రామీణం,న్యూస్‌టుడే: మరుగుదొడ్ల నిర్మాణాలకు నిధుల గ్రహణం పట్టుకుంది. మండలంలో దాదాపు రూ.10 లక్షల వరకు బిల్లులు బకాయి పడింది. దీంతో అప్పు చేసి కట్టుకున్న పేదలు అవస్థ పడుతున్నారు. మండలంలో 13 పంచాయతీల్లో 2300 మరుగుదొడ్లు మంజూరవగా 1067 పూర్తి చేసుకున్నాయి. వీటికి వివిధ దశల్లో నిర్మాణాలకు బిల్లుల రూపంలో రూ.10 లక్షల వరకు లబ్ధిదారులకు చెల్లించాల్సి ఉంది.

గడ్డివాములకు నిప్పు

ఇరగంపల్లి (కొత్తచెరువు), న్యూస్‌టుడే: మండలంలోని ఇరగంపల్లిలో గడ్డివాములకు అర్ధరాత్రి నిప్పుపెట్టడం స్థానికంగా కలకలం రేపింది. గ్రామ కూడలికి పక్కనే ఉన్న గడ్డివాముల్లో మంటలు ఎగిసిపడ్డాయి. నూతన సంవత్సరానికి స్వాగతం పలికి అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ఇళ్లకు వెళుతున్న యువకులు కేకలు వేయడంతో ఉలిక్కిపడిన గ్రామస్థులు ప్రమాదాన్ని గుర్తించేలోపు రెండు గడ్డివాముల్లో మంటలు ఎగిసిపడుతున్నాయి. వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించి మంటలను అదుపుచేయడానికి ప్రయత్నించారు. అంకె శ్రీనివాసులు, రామన్నలకు చెందిన దాదాపు 10 ట్రాక్టర్ల వేరుసెనగ కట్టె, జొన్న గడ్డి కాలిబూడిదయ్యాయి. ఇటీవల జొన్న గ్రాసం కోసి గడ్డివాముకి చేర్చడానికి రూ. 20వేల కూలీ, రవాణా ఖర్చులయ్యాయని శ్రీనివాసులు వాపోయాడు. వేసవిలో మూడు పాడిపశువుల పోషణ ఎలా అని ఆందోళన వ్యక్తం చేశాడు. అలాగే రైతు రామన్న గొర్రెల మేతకోసం నాలుగు ట్రాక్టర్ల వేరుసెనగ కట్టె కొనుగోలు చేశానని కళ్లెదుటే కాలి బూడిదైందని వాపోయాడు. పుట్టపర్తి నుంచి అగ్నిమాపక యంత్రం వచ్చి మంటలను ఆర్పినా మిగిలిన గ్రాసం కూడా పొగచూరిన వాసనకు పశువులు మేయడంలేదని వాపోయారు. అలాగే నిప్పంటుకున్న రెండు గడ్డి వాములకు మధ్యలో ఒక గడ్డివాము వదిలేయడాన్ని బట్టి కక్షతోనే దుశ్చర్యకు పాల్పడినట్లు స్థానికులు భావిస్తున్నారు. ఇద్దరు రైతులకు రూ. లక్షకు పైగా నష్టం వాటిల్లిందని పేర్కొంటున్నారు. ఏఎస్ఐ వెంకటనారాయణ పరిశీలించి కారణాలపై స్థానికులను విచారించారు.

రైతులకు చేయూతనందిస్తాం

బుక్కపట్నం, న్యూస్‌టుడే : బుక్కపట్నం గ్రామంలో రైతులు దాదాపు 9 కిలోమీటర్ల మేర స్వయంగా చందాలు వేసుకుని పొలాలకు వెళ్లేందుకు మట్టి రోడ్డు ఏర్పాటు చేసుకున్నారు. ఈ రోడ్డును సోమవారం చీఫ్‌విప్ పల్లె రఘునాథ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కొన్నేళ్లుగా పొలాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవాళ్లం. దాదాపు 500 ఎకరాలకు దారిలేక ఇబ్బంది పడ్డామన్నారు. దాంతో రూ.లక్ష వెచ్చించి రోడ్డు ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు. ఇందుకు స్థానిక నాయకులు కొంత సహాయం అందించారని, ఇది వెయ్యిమందికి ఉపయోగకరమన్నారు. రైతుల ఈ కృషి పలువురికి ఆదర్శమని వారిని ఎమ్మెల్యే అభినందించారు. ఇప్పటి వరకు రైతులు పెట్టిన మొత్తాన్ని తానే ఇస్తానని హామీ ఇచ్చారు. అలాగే మూడు చోట్ల కల్వర్టులు ఏర్పాటు చేయాలని, ఉపాధి హామీ పథకంలో రోడ్డుకు గరుగు వేయించాలని రైతులు కోరారు. కల్వర్టులకు, పూర్తి మట్టిరోడ్డు ఏర్పాటుకు తోడ్పడతామని, ప్రతిపాదనలు పంపి పనులు పూర్తి చేయిస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.



మట్టిరోడ్డును ప్రారంభిస్తున్న పల్లె

ఆరు నెలల్లో పదివేల ఇళ్లు పూర్తి

పుట్టపర్తి: పుట్టపర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చీఫ్‌విప్ పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణ పార్టీ కార్యాలయం వద్ద అభిమానుల మధ్యకేకుకోసి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా నిరుపేదలకు 10వేల ఇళ్లు మంజూరు చేశామని, ఆరు నెలల్లో అన్ని పూర్తి చేస్తామన్నారు. 60శాతం సీసీ రహదారులు పూర్తి చేశామని త్వరితగతిన మిగిలిన 40శాతం పూర్తి చేస్తామన్నారు. నిత్యం ప్రజలు,రైతులకు అందుబాటులో ఉంటూ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మంగళవారం నుంచి జరగనున్న జన్మభూమి కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ బెస్తచలపతి, పుడా ఛైర్మన్ కడియాల సుధాకర్‌నాయుడు, జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నకేశవులు, జిల్లా అధికారప్రతినిధి ఆదినారాయణరెడ్డి, కన్వీనర్ విజయకుమార్, శ్రీరాంరెడ్డి, గుడూరు ఓబిలేసు, మాజీ కన్వీనర్ ఆంజనేయులు, సురేష్, నాయకులు బీవీప్రసాద్, పుల్లప్ప, గంగాద్రి, పోతన్న, శ్రీనివాసరెడ్డి, చింతాదామోదర్, మనోహర్, వేమన్న, కోనంకిశేఖర్ పాల్గొన్నారు.

11న బుక్కపట్నంకు ముఖ్యమంత్రి రాక

బుక్కపట్నం, న్యూస్‌టుడే:. బుక్కపట్నంలో భవన నిర్మాణ కార్మికుల కార్యాలయాన్ని సోమవారం చీఫ్‌విప్ పల్లె రఘునాథ్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు గత జన్మభూమి సభలో హంద్రీనీవా ద్వారా బుక్కపట్నం చెరువుకు నీరందిస్తామని హామీ ఇచ్చి, నెరవేర్చిన అపర భగీరథుడు అని ఆయనకు తన జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. మరో పదిరోజుల్లో చెరువు మరువ పోయేంత వరకు నీరు అందించనున్నామన్నారు. 11న బుక్కపట్నం చెరువును పరిశీలించడానికి ముఖ్యమంత్రి రానున్నారన్నారు. ఇక్కడి భవన నిర్మాణ కార్మికులు చిత్తశుద్ధితో పనిచేస్తారని అభినందించారు. వీరికి బీమాను వర్తించేందుకు ప్రీమియం తాను చెల్లిస్తానని హామీ ఇచ్చారు. భవన నిర్మాణ కార్మికుల సంఘ గౌరవాధ్యక్షుడు ఎంకే లక్ష్మినారాయణను సన్మానించారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు తోరం రాజు, ఎంపీపీ చింతకాయలరవి, సర్పంచి యశోద, తెదేపా మండల అధ్యక్షుడు లక్ష్మినారాయణ, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పెదరాసు సుబ్రమణ్యం, భవన నిర్మాణ కార్మికుల సంఘ అధ్యక్షుడు నారాయణస్వామి, ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, సంఘ సభ్యులు, తెదేపా మండల కన్వీనర్ వెంకటనారాయణరెడ్డి, సుబ్బారెడ్డి, రామకృష్ణ, మాజీ ఎంపీపీ బాలు, సయ్యద్ బాషా, జయరామ్, నాగేంద్ర, రాయుడు, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చీర అందిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్త

భక్తితో సత్యసాయి భజన

చౌడేపల్లి(ఓబుళదేవరచెరువు), న్యూస్‌టుడే: మండలంలోని చౌడేపల్లిలో సోమవారం పుట్టపర్తి సత్యసాయిబాబా నారాయణసేవ కార్యక్రమంలో భాగంగా భజనమండలి సభ్యులు బాబాను స్మరిస్తూ పురవీధుల్లో భజనలు చేశారు. నారాయణసేవలో భాగంగా స్వచ్ఛత కోసం గ్రామంలోని పలువీధులను శుభ్రంచేశారు. గ్రామరహదారికి ఇరువైపులా ఉన్న ముళ్లపొదలను శ్రమదానంతో తొలగించారు. ఈ సందర్భంగా భజనమండలి సభ్యులు భక్తులకు అన్నదానం చేశారు. స్థానిక అంగన్‌వాడీకార్యకర్త నారాయణమ్మ పలువురు వృద్ధమహిళలకు చీరలను అందజేశారు.

పాడి రైతులకు చేయూత

కొత్తచెరువు, న్యూస్‌టుడే: మండలంలోని తలమర్ల పాడి రైతులకు హెరిటేజ్ డెయిరీ ఆధ్వర్యంలో పాలసరఫరా క్యాన్లను పంపిణీ చేశారు. డెయిరీ మేనేజరు సుధాకర, గ్రామీణ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ మణికంఠ, స్థానిక పాలసేకరణ ప్రతినిధి లక్ష్మీనారాయణరెడ్డి హాజరయ్యారు. అధిక పాలదిగుబడులు సాధించడానికి ప్రోత్సాహకంగా స్టీలు క్యాన్ల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. 150 మంది పాడి రైతులకు వీటిని పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు కందుల ఓబిరెడ్డి, బాలక్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.



క్యాన్లు పంపిణీ చేస్తున్న ప్రతినిధులు

కనుల పండువగా శ్రీగిరి రథోత్సవం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: సత్యసాయి శ్రీగిరి ప్రదక్షిణ రథోత్సవం భక్తుల సాయి నామస్మరణతో కమనీయంగా జరిగింది. సోమవారం పూలరథంపై సత్యసాయి చిత్రపటాన్ని అందంగా అలంకరించి సాయి కీర్తనలు ఆలపిస్తూ.. మంత్రోచ్చారణల మధ్య వేడుక సాగింది. ప్రతి పౌర్ణమి రోజు శ్రీగిరి ప్రదక్షిణ రథోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. సోమవారం పౌర్ణమి, నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రశాంతినిలయం ప్రధాన ద్వారం వద్ద సాయంత్రం 6.30 గంటలకు దేశ, విదేశీ భక్తుల సాయినామస్మరణతో రథోత్సవం ప్రారంభమైంది. ప్రశాంతినిలయం నుంచి గోకులం, గణేష్‌కూడలి, పెట్రోల్‌బంకు, చింతతోపు, గోవిందపేట, పెద్దబజార్, శివాలయం రహదారుల మీదుగా కనులపండువగా సాగింది. భక్తుల సాయినామస్మరణతో పులకించిపోయింది. భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.



పాల్గొన్న భక్తులు

పేదల సంతృప్తికోసమే..



వృద్ధులకు దుస్తులను అందిస్తున్న సర్పంచి బాబా

కొత్తచెరువు, న్యూస్‌టుడే: స్థానిక మేజరు పంచాయతీ సర్పంచి మాణిక్యం బాబా ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా పింఛను లబ్ధిదారులకు దుస్తులను పంపిణీ చేశారు. పంచాయతీ సిబ్బంది, వందలాది మంది పింఛన్ల లబ్ధిదారుల మధ్య నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. పురుషులకు ధోవతి, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా పేదల సంతృప్తి కోసమే దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు సర్పంచి తెలిపారు. పంచాయతీ కార్యాలయ ఆవరణలోనే భోజన వసతి కల్పించారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి గూడెన్న, పులివెదుల లక్ష్మీనారాయణరెడ్డి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

బేకరీల్లో తూకో అధికారుల తనిఖీలు

కొత్తచెరువు, న్యూస్‌టుడే: గ్రామంలోని బేకరీ దుకాణాల్లో తూనికలు, కొలతల అధికారులు తనిఖీలు నిర్వహించారు. సోమవారం తూనికలు, కొలతల శాఖ హిందూపురం ఇన్‌స్పెక్టర్ వైజి. శంకర, వినియోగదారుల రక్షణ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురేష్‌కుమార్ బేకరీల్లో తయారుచేసిన కేకుల బరువును తనిఖీ చేశారు. అరకిలో కేక్‌లో 75 నుంచి 100 గ్రాములు, కిలో కేక్‌లో 200 నుంచి 250 గ్రాముల వరకూ బరువు తక్కువ ఉన్నట్లు గుర్తించారు. కేక్ కింద అట్ట తొలగించి తూకంవేస్తే కిలోకు 250 గ్రాములకు పైగా తక్కువ వచ్చిందన్నారు. ఒక కంపెనీ బిస్కెట్ ప్యాకెట్లపై గడువు తీరినట్లు గుర్తించారు. వీటిపై కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. హిందూపురం, అనంతపురంలలో తనిఖీలు నిర్వహించి 40 కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే వినియోగదారులు చెల్లిస్తున్న ధరకు నాణ్యమైన, తగిన పరిమాణంలో వస్తువులు ఉన్నాయా లేదా, ఆహార పదార్థాల తయారు తేదీ, తుది గడువు తప్పనిసరిగా చూడడం బాధ్యతగా అలవరచుకోవాలని కోరారు. దుకాణ దారులు మోసాలకు పాల్పడుతున్నట్లు గుర్తిస్తే తూనికలు, కొలతల శాఖకు ఫిర్యాదు చేయాలని కోరారు



880 గ్రాములు చూపుతున్న కేకు

సాంస్కృతిక సంరంభం

పుట్టపర్తిగ్రామీణం,న్యూస్‌టుడే: శిల్పారామంలో నూతన సంవత్సర వేడుకలను ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా జరుపుకొన్నారు. సోమవారం సాయంత్రం ప్రభుత్వ చీఫ్‌విప్ పల్లెరఘునాథరెడ్డి, పుడా, నగర పంచాయతీ ఛైర్మన్లు కడియాల సుధాకర్‌నాయుడు, బెస్త చలపతి సమక్షంలో కేకు కోసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భగా ఏర్పాటు చేసిన సాంస్రృతిక కార్యక్రమాలు అలరించాయి. సినీ, సంప్రదాయ, జానపద గీతాలకు చిన్నారులు చేసిన నృత్యాలు ఆహుతులను మైమరిపించాయి. కార్యక్రమాలను తిలకించడానికి ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. ప్రభుత్వ చీఫ్‌విప్‌తోపాటు కౌన్సిలర్లు, నాయకులు సాంస్రృతిక కార్యక్రమాలను తిలకించారు. అనంతరం చిన్నారులకు ప్రోత్సాహక బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఉత్సవాలను కొండసాని సురేష్‌రెడ్డి, శిల్పరామం ఏవో రమేష్‌రెడ్డి నిర్వహించారు.



చిన్నారుల నృత్యం

రాయదుర్గం

ఉత్తమ సేవలకు ప్రశంసలు

కళ్యాణదుర్గం: వృత్తిపై అంకితభావంతో పని చేసి ఉత్తమ సేవలు అందించినందుకు పలువురు కానిస్టేబుళ్లకు రివార్డు, ఉత్తమ సేవ ప్రశంసా పత్రాలను ఇచ్చి ప్రోత్సహించారు. పట్టణంలో ఏఎస్సై తులసన్న, కానిస్టేబుల్ బాబు, హోమ్‌గార్డులు బాబు, నిత్యానందరెడ్డిలకు అవార్డులు ఇచ్చాయి. సోమవారం డీఎస్పీ వెంకటరమణ, సీఐ శివప్రసాద్ చేతుల మీదుగా రివార్డును, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. మరింతగా సేవలందించి పేరు తెచ్చుకోవాలని డీఎస్పీ కానిస్టేబుళ్లకు సూచించారు.

వసతిగృహంలో వేడుకలు

కళ్యాణదుర్గం గ్రామీణం: పట్టణంలోని బాలికల వసతిగృహంలో డీఎస్పీ, సీఐలు కొత్త సంవత్సర వేడుకలను జరుపుకొన్నారు. సోమవారం ఉదయం బాలికల వసతిగృహంలో కొత్త ఏడాదిని పురస్కరించుకుని కేకును డీఎస్పీ వెంకటరమణ కోసి విద్యార్థినులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటరమణ మాట్లాడుతూ పరీక్షలను గుర్తుంచుకుని చక్కగా చదువుకుని ఉన్నత ఆశయం కోసం శ్రమించాలని విద్యార్థినులకు సూచించారు.



డైనందినిని ప్రారంభిస్తున్న మంత్రి

ఎంపీఈవోల సంక్షేమానికి కృషి

రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే : వ్యవసాయ శాఖలో కీలకంగా వ్యవహరించే బహుళ విస్తరణాధికారుల (ఎంపీఈవో) సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని మంత్రి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. అనంతపురంలో మంత్రి కాలవ తన స్వగృహంలో సోమవారం సాయంత్రం రాష్ట్ర ఎంపీఈవోల సంఘం డైనందినిని ఆవిష్కరించారు. కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఎంపీఈవోల సంఘం అధ్యక్షుడు నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు (రాయదుర్గం), కోశాధికారి భాస్కర్‌నాయక్, నాయకులు తిమ్మారెడ్డి, అనిల్‌కుమార్, లక్ష్మీనారాయణ, శివ, రామమూర్తి, నరసింహులు పాల్గొన్నారు.

నేడు ఉంతకల్లుకు మంత్రి కాలవ రాక

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే : మండలంలోని ఉంతకల్లులో మంగళవారం జరిగే ఐదో విడత జన్మభూమి - మాఊరు కార్యక్రమానికి మంత్రి కాలవ శ్రీనివాసులు హాజరవుతున్నట్లు తెదేపా మండల కన్వీనర్ బలరామిరెడ్డి తెలిపారు. డి.హీరేహాళ్ మండలం ఓబుళాపురంలో జరిగే జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో పాల్గొని , మధ్యాహ్నం 2 గంటలకు ఉంతకల్లులో జరిగే జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. ఉంతకల్లు ప్రధాన రహదారి నుంచి ఉంతకల్లు గ్రామానికి రూ. 50 లక్షలతో జరిగే తారు రోడ్డు పనులను మంత్రి ప్రారంభిస్తారన్నారు. అలాగే ఉంతకల్లులో సామాజిక భవనం, రుక్మిణీ పాండురంగస్వామి ఆలయంలో నూతన అతిథి గృహసముదాయానికి ఆయన ప్రారంభోత్సవం చేస్తున్నట్లు తెలిపారు.

వృద్ధాశ్రమానికి గాలిపంకాల పంపిణీ



గాలిపంకాలు, గీజర్‌ను అందిస్తున్న స్టోన్ వ్యాలీ పాఠశాల యాజమాన్యం

రాయదుర్గం, న్యూస్‌టుడే : పట్టణంలోని రామకృష్ణ వృద్ధాశ్రమానికి స్టోన్ వ్యాలీ పాఠశాల యాజమాన్యం సోమవారం మధ్యాహ్నం గాలిపంకాలు, గీజర్, అనాథ విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, దుస్తులను పంపిణీ చేశారు. రామకృష్ణ వృద్ధాశ్రమంలో ఈ సందర్భంగా వృద్ధుల మధ్య ఉపాధ్యాయులు, విద్యార్థులు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా అన్నదానం చేశారు.

వట్లకుంటలో దుర్వాసన

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే : పట్టణంలోని తహసీల్దారు రోడ్డులోని వట్లకుంటలో పెంచుతున్న చేపలు మృతి చెందడంతో ఆ ప్రాంతమంతా దుర్గంధమయంగా ఉందని వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. గతంలో ఈ వృథా నీటిలో చేపపిల్లలు వదిలారు. గుర్తుతెలియని వ్యక్తులు క్రిమిసంహారక మందు చల్లడంతో చేప పిల్లలు మృతి చెంది నీటిపై తేలాడుతున్నాయి. దీంతో కుళ్లిన చేపల వాసన భరించలేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

రూపు మారనున్న గ్రామీణ రహదారులు

రూ.45 కోట్లతో 29 రోడ్లకు ప్రతిపాదనలు

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే : రాయదుర్గం నియోజకవర్గంలోని అధ్వానంగా ఉన్న గ్రామీణ రహదారులు రూపురేఖలు మారనున్నాయి. నియోజకవర్గంలో గ్రామీణ రహదారులను తారు రోడ్లుగా మార్చడానికి ఏఐఐబీ పథకం కింద 29 రోడ్లను 85 కిలోమీటర్ల మేర తారు రోడ్లుగా మార్చడానికి రూ. 45 కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు పంచాయతీరాజ్ ప్రాజెక్టు డీఈఈ శ్రీనివాసులు తెలిపారు. మంత్రి కాలవ శ్రీనివాసులు నియోజకవర్గంలో బాగా దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులు చేసి ప్రజలకు తారు రోడ్ల సౌకర్యాన్ని కల్పించడానికి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. 'ఈనాడు'లో పలుమార్లు గ్రామీణ రహదారుల దుస్థితిపై కథనాలు ప్రచురితం అయిన విషయం తెలిసిందే. దీంతో మంత్రి స్పందించారు. బొమ్మనహాళ్ మండలంలోని లింగదహాళ్ గ్రామానికి 1.5 కిలోమీటరు తారు రోడ్డుకు రూ. 60 లక్షలు, కృష్ణాపురం గ్రామానికి రెండు కిలోమీటర్ల రోడ్డు అభివృద్ధికి రూ. కోటి, దేవగిరి గ్రామానికి 4.2 కిలోమీటర్ల రోడ్డుకు రూ. 2.10 కోట్లు, 5 కిలో మీటర్ల గొనూరు రోడ్డుకు రూ. 2.5 కోట్లు, కొలగానహళ్లి - మైలాపురం గ్రామాల మధ్య 3.7 కిలోమీటర్లకు రూ. 1.90 కోట్లు, సోమలాపురం, కనాపురం, రోడ్డుకు రూ. 2 కోట్లు, గోనేహాళ్ ఎస్సీ కాలనీ అప్రోచ్ రోడ్డుకు రూ. 75 లక్షలకు ప్రతిపాదనలు పంపారు. డి.హీరేహాళ్ మండలంలో మల్లికేతి కిలోమీటరు రోడ్డుకు రూ. 80 లక్షలు, 4.8 కిలో మీటర్ల జాజరకల్లు రోడ్డుకు 2.40 కోట్లు, గొడశలపల్లి - కుడ్లూరు రోడ్డుకు రూ. 2.25 కోట్లు ఉలికల్లుకు రూ. 50 లక్షలు, కాదలూరు రోడ్డుకు రూ. 2.80 కోట్లు, కణేకల్లు మండలం కొండాపురం - పూలచెర్ల రోడ్డుకు రూ. 3 కోట్లు, గనిగెర రోడ్డుకు రూ. 80 లక్షలు, గోపులాపురం రోడ్డుకు రూ. 1.30 కోట్లు, అంబాపురం రోడ్డుకు రూ. 1.2 కోట్లు, నల్లంపల్లి రోడ్డుకు రూ. 60 లక్షలు, గంగలాపురం రోడ్డుకు రూ. 2 కోట్లకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అలాగే గుమ్మఘట్ట మండలంలో పూలకుంట రోడ్డుకు రూ. 60 లక్షలు, గుమ్మఘట్ట - కోనాపురం రోడ్డుకు రూ. 2.50 కోట్లు, ఎర్రంపల్లి రోడ్డుకు రూ. కోటి రూపాయలు, గొనికుంట రోడ్డుకు రూ. 2.50 కోట్లు, రాయదుర్గం మండలంలోని డి.కొండాపురం అప్రోచ్ రోడ్డుకు రూ. 25 లక్షలు, గ్రామదట్ల రోడ్డుకు రూ. 1.5 కోట్లు, కదరంపల్లి రోడ్డుకు రూ. 50 లక్షలతో రోడ్ల అభివృద్ధికి ప్రతిపాదనలు పంపారు.



రూపు మారనున్న కొలగానహళ్లి - మైలాపురం రోడ్డు

నేడు కాంగ్రెస్ పార్టీ సమావేశం

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే : కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం ఈ నెల 2వ తేదీన నిర్వహిస్తున్నట్లు పీసీసీ సభ్యులు బాలానరేంద్రబాబు, సుధీర్, పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగరాజు, అశోక్ తెలిపారు. మంగళవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కళ్యాణదుర్గం భవన్‌లో సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. సమావేశానికి ఏపీ పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి హాజరవుతారని, నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తప్పక హాజరుకావాలని తెలియజేశారు.

ప్రభుత్వం సీపీఎస్ విధానం రద్దు చేయాలి

రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న కాంట్రిబ్యూషనరీ పెన్షన్ స్కీంను వెంటనే రద్దు చేయాలని రాయదుర్గం మండలం ఎస్టీయూ అధ్యక్ష, కార్యదర్శులు కొండారెడ్డి, రంగనాథ్‌లు డిమాండు చేశారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం సాయంత్రం ఎస్టీయూ సమావేశం జరిగింది. కాంట్రిబ్యూషనరీ పెన్షన్ స్కీంను రద్దు చేస్తేనే రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో మద్దతు తెలుపుతామని లేని పక్షంలో ఉపాధ్యాయ, ఉద్యోగుల మద్దతు కోల్పోతారని ఎస్టీయూ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా



మాట్లాడుతున్న ఎస్టీయూ నూతన అధ్యక్షుడు కొండారెడ్డి

రాయదుర్గం రూరల్ ఎస్టీయూ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాయదుర్గం మండలం ఎస్టీయూ నూతన కార్యవర్గం అధ్యక్షుడిగా కొండారెడ్డి, ఉపాధ్యక్షులుగా శివశంకరప్ప, లావణ్య, సుధారాణి, తిప్పేస్వామి, నారాయణస్వామి, ఎంకే నాయక్, ప్రధాన కార్యదర్శిగా రంగనాథ్, అదనపు కార్యదర్శులుగా ఎర్రిస్వామి, గురుస్వామి, అసోసియేట్ అధ్యక్షులుగా రాము, మునీశ్వర్, కార్యదర్శులుగా సంతోష్‌కుమార్, శ్రీహరి, ప్రసాద్, కృష్ణమూర్తి, విజయభారతి, కోశాధికారిగా చక్రప్ప, పరమేశ్వరప్ప, జిల్లా కౌన్సిలర్లుగా తాడెప్ప, ఈశ్వరరావు, సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

జన్మభూమి - మాఊరు ఏర్పాట్లు పూర్తి

కణేకల్లు, న్యూస్‌టుడే : మండలంలో మంగళవారం నుంచి జరిగే ఐదో విడత జన్మభూమి - మాఊరు గ్రామసభలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపీడీవో రెహానాబేగం, తహసీల్దారు వాణిశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సభలకు చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. గ్రామ సభలో ఇబ్బందులు రాకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మండలంలోని 43 ఉడేగోళంలో ఉదయం 9.30 గంటలకు, బ్రహ్మసముద్రంలో మధ్యాహ్నం 2 గంటలకు గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామ సభ ప్రారంభానికి ముందు ముఖ్యమంత్రి ప్రసంగం ప్రజలు వీక్షించేలా ఎల్‌ఈడీ తెరలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయా గ్రామాల్లో ముందుగా ఆరోగ్య, పశువైద్య శిబిరాలు నిర్వహించేలా వైద్య, ఆరోగ్య, పశువైద్య అధికారులకు సమాచారం అందినట్లు చెప్పారు. గ్రామ, రెవెన్యూ కార్యదర్శులతో పాటు అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. ప్రజలు విశేషంగా జన్మభూమి - మాఊరు గ్రామ సభలలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే : ఎయిడ్స్‌పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఐసీటీసీ సమన్వయకర్త కృష్ణమూర్తి, మాస్ ఎడ్యుకేషన్ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ ఎర్రిస్వామి తెలిపారు. ఎయిడ్స్ నియంత్రణ మాసోత్సవాలలో భాగంగా స్థానిక మాస్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో సోమవారం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణం, డి.హీరేహాళ్, గుమ్మఘట్ట మండలాల్లో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించినట్లు చెప్పారు. వివిధ ప్రాంతాల్లో సర్వే నిర్వహించగా చదువుకున్న వారే ఈ వ్యాధి బారిన పడుతున్నట్లు తేలిందని చెప్పారు. ఈ వ్యాధి సోకిన వారిని బాధించే పదాలు వాడరాదని, వ్యాధి సోకినా జీవిత కాలం పొడిగించుకునే వీలుందని అవగాహన కల్పించాలన్నారు. ఎయిడ్స్ సోకితే ప్రభుత్వం వారికి రహస్యంగా రూ. 1000 పింఛను బ్యాంకు ఖాతాకు జమచేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో క్షేత్ర స్థాయి సిబ్బంది వరలక్ష్మి, లక్ష్మి, రాధ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు విడుదల చేస్తున్న మాస్ ఎడ్యుకేషన్ సిబ్బంది, తదితరులు

ఇన్‌ఛార్జి సీడీపీవోగా ధనలక్ష్మి



ధనలక్ష్మి

రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే : రాయదుర్గం ఇన్‌ఛార్జి ఐసీడీఎస్ సీడీపీవోగా ధనలక్ష్మి సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఆమె కృష్ణా జిల్లా గుడివాడ సీడీపీవోగా విధులు నిర్వహించారు. అయితే ఆమె రాయలసీమ జోనల్‌కు చెందిన వారు కావడంతో ఈ ప్రాంతానికి బదిలీ చేయాలని నిర్ణయించారు. కానీ అనంతపురం జిల్లాలో సీడీపీవో పోస్టు ఖాళీలు లేకపోవడంతో ధనలక్ష్మిని తాడిపత్రి ఇన్‌ఛార్జి సీడీపీవోగా నియమించారు. రాయదుర్గం సీడీపీవోగా పనిచేస్తున్న సరోజమ్మ డిసెంబరు 31న ఉద్యోగ విరమణ చేయడంతో ధనలక్ష్మిని ఇన్‌ఛార్జి సీడీపీవోగా నియమిస్తూ ఐసీడీఎస్ పీడీ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఆమె సోమవారం బాధ్యతలు స్వీకరించారు.

రాయదుర్గం

నేటి నుంచి జన్మభూమి - మా ఊరు

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే : కళ్యాణదుర్గం నియోజకవర్గంలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నారు. నేటి నుంచి 11వ తేదీ వరకు జరగనుంది. మున్సిపాలిటీ పరిధిలో రోజుకు మూడు వార్డుల్లో కార్యక్రమం జరగనుంది. 2వ తేదీన 12, 13, 14వ వార్డుల్లో నిర్వహించనున్నారు. ఆయా వార్డులోని జన్మభూమి కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని మున్సిపల్ ఛైర్మన్ బిక్కి రామలక్ష్మి పిలుపునిచ్చారు.

ఏపీటీఎఫ్ కాలమానిని ఆవిష్కరణ

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే : ఏపీటీఎఫ్ కాలమానిని ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి ఆవిష్కరించారు. సోమవారం ఎర్రంపల్లి గ్రామంలో కార్యక్రమం జరిగింది. ఆ సంఘం నాయకులు ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన సంవత్సర కాలమానిని ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.


రాయదుర్గం : డీఎస్పీకి కేక్ తినిపిస్తున్న మంత్రి కాలవ


రాయదుర్గం : మంత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రజలు


రాయదుర్గం : మంత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఉద్యోగులు


రాయదుర్గం : మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డికి గజమాలతో సత్కారం


రాయదుర్గం : జడ్పీ ఛైర్మన్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

కొత్త ఏడాది.. సంబరాల సందడి

◆ ఘనంగా నూతన ఏడాది వేడుకలు

◆ ఉల్లాసంగా గడిపిన విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు

కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ.. సోమవారం రాయదుర్గం నియోజకవర్గంలోని ప్రజలు వాడవాడలా సంబరాలు చేసుకున్నారు. నూతన ఏడాదినాడు యువకులు.. విద్యార్థులు.. ఉద్యోగులు.. సామాన్య ప్రజలు ఎంతో ఉల్లాసంగా గడిపారు. ఈ ఏడాదంతా మంచే జరగాలని కోరుతూ ఉదయాన్నే ఆలయాలకు వెళ్లి పూజలు చేశారు. తమ స్నేహితులను.. బంధువులను.. ఇరుగుపొరుగు వారిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. మంత్రి కాలవ శ్రీనివాసులు కార్యాలయంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, ఉద్యోగులు, సామాన్యులు, విద్యార్థులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. నేమకల్లులో ఆంజనేయ స్వామిని దర్శించుకునేందుకు భక్తులు బారులుదీరారు. డి.హీరేహాళ్, బొమ్మనహాళ్, రాయదుర్గం, కణేకల్లు, గుమ్మఘట్ట మండల కేంద్రాల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో కేకు కోసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకొన్నారు. కింది స్థాయి ఉద్యోగులు పై స్థాయి అధికారుల ఇళ్లకు.. కార్యాలయాలకు వెళ్లి శుభాకాంక్షలు చెప్పారు. కొత్త ఏడాదినాడు అంతా ఉత్సాహంగా.. ఉల్లాసంగా.. సందడిగా అన్ని వర్గాల ప్రజలు గడిపారు.

- న్యూస్‌టుడే, రాయదుర్గం బృందం


బొమ్మనహాళ్ : నేమకల్లు అంజన్నకు ప్రత్యేక పూజలు


కణేకల్లు : ఎంపీపీ ఇంట్లో నూతన సంవత్సర వేడుకలు


రాయదుర్గం పట్టణం : బాలికల వసతి గృహంలో కేకు కోస్తున్న సీఐ


రాయదుర్గం పట్టణం : బాలికల సందడి


బొమ్మనహాళ్ : ఆరోగ్య కేంద్రంలో వేడుకలు జరుపుకొంటున్న ఉద్యోగులు


కణేకల్లు : సొసైటీలో కాలమానిని ఆవిష్కరణ

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని 74 ఉడేగోళం, బీఎన్‌హళ్లి, వడ్రవన్నూరు, రాయంపల్లి, జుంజురాంపల్లి, కెంచానపల్లి, మలకాపురం, కెంచానపల్లి, వేపరాళ్ల, నాగిరెడ్డిపల్లి, ఆవులదట్ల, టి.వీరాపురం, ఆర్బీవంక, పల్లేపల్లి, చదం, మల్లాపురం తదితర గ్రామాల ప్రజలు నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకొన్నారు. ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పిల్లలు, పెద్దలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. 74 ఉడేగోళం మద్దానేశ్వరస్వామి, పశుపతినాథుని ఆలయం, విప్రమలై లక్ష్మీనరసింహస్వామి, మల్లేశ్వరస్వామి, రామలింగేశ్వరస్వామి ఆలయాలు కొత్త సంవత్సరం వేడుకల సందర్భంగా భక్తులతో కిటకిటలాడాయి.


పూజలందుకుంటున్న మద్దానేశ్వరస్వామి

నేడు నాలుగు వార్డుల్లో జన్మభూమి..

రాయదుర్గం: పట్టణంలో మంగళవారం నాలుగు వార్డుల్లో జన్మభూమి - మాఊరు కార్యక్రమం వార్డు సభలను నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎం.కృష్ణ తెలిపారు. 1వ వార్డు గ్రామసభను కూనానాగప్ప - సుంకమ్మ పాఠశాల వద్ద, 30వ వార్డు సభను బాలగంగాధరతిలక్ పాఠశాల వద్ద ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు 31వ వార్డు సభను జమ్మిచెట్టు వద్ద, 2వ వార్డు సభను కళ్లిమఠం పాఠశాల వద్ద నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. నాలుగు వార్డులకు చెందిన పింఛన్ల పంపిణీ జరుగుతుందన్నారు. మున్సిపల్ కౌన్సిలర్‌లు, ప్రజలు, ఆయా శాఖల అధికారులు వార్డు సభల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేడు కణేకల్లు చెరువుకు చేరనున్న జలాలు

కణేకల్లు, న్యూస్‌టుడే : తుంగభద్ర జలాశయం వద్ద హెచ్చెల్సీకి ఆదివారం రాత్రి తిరిగి నీటిని విడుదల చేసినట్లు డీఈ రామసంజన్న తెలిపారు. 1500 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో సోమవారం రాత్రికే ఆంధ్రా సరిహద్దు దాటి, మంగళవారం ఉదయానికల్లా కణేకల్లు చెరువును తాకనున్నాయని చెప్పారు. దీంతో నీటి విడుదల ఎప్పుడా అని ఆశగా ఎదురు చూస్తున్న రైతులకు ఊరట కలగడంతోపాటు పంటలు జీవం పోసుకోనున్నాయి. చివరి దశలో పంటలకు నీటి సమస్య తలెత్తకుండా ఉండేలా గత నెల 20న తుంగభద్ర జలాశయం వద్ద హెచ్చెల్సీకి 10 రోజుల పాటు నీటిని నిలుపుదల చేసిన విషయం తెలిసిందే. తిరిగి 31న జలాశయం నీటిని విడుదల చేయడంతో సోమవారం రాత్రికే ఆంధ్రా సరిహద్దును దాటి కణేకల్లు చెరువులోకి చేరనున్నాయని అధికారులు చెప్పారు. హెచ్చెల్సీ వాటా కింద 17.4 టీఎంసీల నీరు కేటాయించగా ఇప్పటికే 14.4 టీఎంసీల నీరు వచ్చి చేరినట్లు డీఈ తెలిపారు. మిగిలిన 3 టీఎంసీల నీరు మన వాటాగా రానున్నాయని చెప్పారు. అవసరాన్ని బట్టి జలాశయం వద్ద నీటిని తగ్గించి ఫిబ్రవరి 10వ తేదీ వరకు కాలువలో ప్రవహించేలా చర్యలు తీసుకొంటున్నట్లు వివరించారు.


హెచ్చెల్సీలో నీటి ప్రవాహం

ఈయూ గౌరవ అధ్యక్షుడిగా కాపు

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే : ఏపీఎస్ ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ డిపో గౌరవ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డిని ఎన్నుకున్నట్లు డిపో కార్యదర్శి రామలింగ తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, వారికి అండగా ఉంటానని రామచంద్రారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వలి, శ్రీరాములుతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

వైద్యుడి నియామకం

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే : స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు వైద్యుడు సతీష్ కుమార్‌రెడ్డి సోమవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఏపీ జెన్‌కోలో ఐదు సంవత్సరాలు పని చేసి, ప్రస్తుతం రాయదుర్గం చంద్రన్న 104 సంచార వైద్యచికిత్సల కేంద్రంలో పని చేస్తున్నారాయన. తన ఉద్యోగానికి రాజీనామా చేసి జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో విధుల్లో చేరారు.


డాక్టర్ సతీష్‌కుమార్‌రెడ్డి

రాప్తాడు

వృద్ధుడికి చేయూత

సిండికేట్‌నగర్: అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధుడి గోపాల్‌కు అండగా ఉంటామని సంజీవిని హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు తెలిపారు. గుత్తికి చెందిన గోపాల్ అనే వృద్ధుడు నిస్సహాయుడిగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతుంటే సంస్థ సభ్యులు కావలసిన మందులను సోమవారం అందజేశారు. ఆయనకు కావలసిన మరిన్ని సంస్థ ఆధ్వర్యంలో అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సభ్యులు రమణరెడ్డి, హేమంత్, సూర్యశేఖర్ పాల్గొన్నారు.

నేడు భోగినేపల్లిలో జన్మభూమి

భోగినేపల్లి (రాప్తాడు), న్యూస్‌టుడే: రాప్తాడు మండలంలోని భోగినేపల్లి, పాలచెర్ల గ్రామాల్లో జన్మభూమి- మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసులు, తహసీల్దార్ నాగభూషణం తెలిపారు. గ్రామ సభలకు ప్రజలు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తెలియజేస్తామన్నారు.

సిద్ధమైన శుద్ధ జల ప్లాంటు



రామినేపల్లిలో కొత్తగా నిర్మించిన నీటి ప్లాంటు

రామినేపల్లి (రాప్తాడు), న్యూస్‌టుడే: రాప్తాడు పంచాయతీ రామినేపల్లిలో ప్రజలకు రక్షిత మంచి నీరు సరఫరా చేసేందుకు రూ.10 లక్షలు వెచ్చించి శుద్ధ జల ప్లాంటును నిర్మించినట్లు సర్పంచి వెంకట్రాముడు తెలిపారు. సర్పంచి మాట్లాడుతూ గ్రామంలోని ప్రజల ఆరోగ్యాలు కాపాడేందుకు గ్రామ నడిమధ్యన రక్షిత మంచి నీటి ప్లాంటును నిర్మించామన్నారు. వారం రోజుల్లో ప్రారంభించి ప్రజలకు నీరు సరఫరా చేయిస్తామని చెప్పారు. దీనికి మంత్రి పరిటాల సునీత నిధులు మంజూరు చేయించటంతో, వాటిని సకాలంలో వెచ్చించి పనులు చేయించినట్లు చెప్పారు.

గ్రామీణులకు చేరువలో బ్యాంకు సేవలు

రామగిరి, న్యూస్‌టుడే

బ్యాంకు సేవలు పొందాలంటే ఇదివరకు ప్రధాన గ్రామాలకు వెళ్లాల్సి వచ్చేది. నగదు తీసుకోవాలన్నా, బ్యాంకులో జమ చేయాలన్నా గ్రామీణులు గంటల కొద్దీ నిరీక్షించాల్సిన పరిస్థితి ఉండేది. అలాంటి కష్టాలకు చెక్ పెడుతూ ప్రస్తుతం బ్యాంకులే నేరుగా ఖాతాదారుల ముందుకు వెళుతున్నాయి. దీంతో బ్యాంకు కార్యకలాపాలు మరింతగా పెరిగాయి. గ్రామాల్లో బ్యాంకులకు అనుసంధానంగా ఏర్పాటుచేసిన బిజినెస్ కరస్పాండెంట్ల సేవలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ప్రధాన బ్యాంకుల వద్ద రద్దీ తగ్గడంతో పాటు ఉన్న ఊరిలోనే లావాదేవీలు నిర్వహించుకునే వెసులుబాటు ఏర్పడింది. రామగిరి మండలంలోని వివిధ బ్యాంకులకు సంబంధించి సుమారు 10 మంది బిజినెస్ కరస్పాండెంట్లు విధులు నిర్వర్తిస్తున్నారు.

రాత్రి ఎనిమిది గంటలవరకు సేవలు

ప్రతి ఒక్కరికీ నిత్యం బ్యాంకింగ్ సేవలు నేడు అవసరంగా మారాయి. మహిళల్లో పొదుపును ప్రోత్సహిస్తూ ఏర్పాటుచేసిన డ్వాక్రా సంఘాలు కూడా బ్యాంకుల ద్వారానే ఆర్థిక లావాదేవీలు నిర్వహించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఖాతాదారుల సేవా కేంద్రాలను గ్రామాల్లోనే ఏర్పాటు చేయటం వల్ల స్వయం సహాయక సంఘాల సభ్యులు క్రమం తప్పకుండా పొదుపు, రుణ ఖాతాలను నిర్వహించుకుంటున్నారు. ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు బిజినెస్ కరస్పాండెంట్లు సేవలు అందిస్తున్నారు. ఏటీఎంలలో నగదు పరిమితి కంటే ఎక్కువ సార్లు కార్డును వినియోగిస్తే రుసుము కింద అదనంగా నగదు వసూలు చేస్తారు. సీఎస్‌పీ కేంద్రాల్లో ఈ సమస్య ఉండదు. గ్రామాల్లో ఉండటం, వెళ్లిన వెంటనే పని పూర్తవుతుండటంతో ఏటీఎంలపైన ఖాతాదారులు ఎక్కువగా ఆధారపడుతున్నారు. బ్యాంకులకు వెళ్లి సేవలు పొందాలంటే అక్కడ అవసరమైన పత్రాలు పూర్తి చేయాల్సి ఉంటుంది. ముఖ్యంగా నిరక్షరాస్యులు చాలా ఇబ్బందులు పడేవారు. ప్రస్తుతం బ్యాంకులు ఏర్పాటుచేసిన ఖాతాదారుల సేవా కేంద్రాల వల్ల వారి ఇబ్బందులు తొలగిపోయాయి. గ్రామాల్లోనే సేవలు అందుబాటులోకి వచ్చాయి. వీటిలో పనిచేసే వారు కూడా స్థానికులే కావడంతో సేవలు పొందడం మరింత సులువుగా మారింది.



ఖాతాదారుల సేవాకేంద్రంలో సేవలు పొందుతున్న స్వయం సహాయక సంఘం సభ్యులు



ప్రయోజనాలు ఇలా..

- జీరో బ్యాలెన్స్ ఖాతాలు తెరచుకోవచ్చు
- రోజుకు రూ.10 వేలు వరకు నగదు వేయడం, తీసుకోవటం, బదలాయింపులు చేయడం చేయవచ్చు.
- పింఛను, రేషన్ తీసుకునేందుకు వీలుగా ఖాతాలు ప్రారంభించవచ్చు.
- విదేశాల్లో ఉండే వారు గ్రామంలోని తల్లిదండ్రులకు నగదు వేయడం, బదలాయించడం చేయవచ్చు.
- గ్రామంలో బిజినెస్ కరస్పాండెంట్ ఏ బ్యాంకుకు చెందిన వ్యక్తి అయినా, ఏ బ్యాంకు ఖాతాదారుడైనా ఆధార్ అనుసంధానంతో నగదు తీసుకోవచ్చు.

అవస్థలు తప్పాయి

బ్యాంకులకు వెళ్లాలంటే రోజులో సగం సమయం వృథా అయ్యేది. పని వదులుకొని వెళ్లి ఇబ్బందులు పడేవాళ్లం. ఇటువంటి సమయంలో బిజినెస్ కరస్పాండెంట్ సేవలను సద్వినియోగం చేసుకుంటున్నాం. కూలి కూడా నేరుగా ఖాతాలో జమ అవుతుండటంతో బయటకు వెళ్లకుండా గ్రామంలోనే తీసుకునే అవకాశం ఉంది. అన్ని గ్రామాల్లో ఇలా ఏర్పాటుచేస్తే ప్రజలకు బ్యాంకు సేవలు మరింత చేరువవుతాయి.

\- సుబ్రమణ్యం, ఉపాధి కూలీ

పెరుగుతున్న అవగాహన

బ్యాంకు ఖాతాదారుల సేవా కేంద్రాలపై గతం కంటే అవగాహన పెరిగింది. వినియోగించుకునే వారి సంఖ్య పెరుగుతోంది. ఇక్కడ అందుతున్న బ్యాంకు సేవలపై నమ్మకం లేక ప్రధాన బ్యాంకుకు వెళ్లి ఇబ్బందులు పడేవారు. ఇప్పుడు సమీపంలో అందుతున్న సేవలు తెలుసుకుని బ్యాంకుకు వెళ్లకుండా ఇక్కడే వినియోగించుకుంటున్నారు. ఈ కేంద్రాలకు బ్యాంకు సేవలను మరిన్ని పెంచితే బాగుంటుంది.

\- సాలమ్మ, ఎంసీ పల్లి, బిజినెస్ కరస్పాండెంట్

పల్లె కబుర్లు

- **గంతిమర్రి:** మండల పరిధిలోని గంతిమర్రి గ్రామంలో మంగళవారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు స్థానిక సర్పంచి నాగరాజు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకూ గ్రామంలోని రచ్చకట్ట వద్ద కార్యక్రమం ఉంటుందని పంచాయతీ పరిధిలోని పెనుబోలు, కలికివాండ్లపల్లి, గంతిమర్రి గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.
- **రామగిరి:** మండల పరిధిలోని కనగానపల్లి గ్రామంలోని ఎన్టీఆర్ భరోసా పింఛన్ల లబ్ధిదారులు ప్రతి నెల రామగిరి రావాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. గ్రామంలో బయోమెట్రిక్ యంత్రానికి సిగ్నల్స్ అందటం లేదని, దీంతో ప్రతి నెల రామగిరికి వచ్చి తీసుకెళ్లాల్సి వస్తోందన్నారు. అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.
- **రామగిరి:** మండల కేంద్రంలోని శ్రీషిర్డీసాయి విద్యానికేతన్‌లో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో మంత్రి పాల్గొని చిన్నారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, రామగిరి

కుమార్తె మృతిని చూసి ఆగిన తల్లి గుండె

చెన్నేకొత్తపల్లి: కుమార్తె మృతిని జీర్ణించుకోలేక తల్లి మృతిచెందిన ఘటన చెన్నేకొత్తపల్లి మండలంలోని దామాజిపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు స్థానికురాలైన లక్ష్మమ్మకు ముగ్గురు సంతానం ఉన్నారు. ప్రస్తుతం ఆమె ఎనిమిది నెలల బాలింత. కొద్దిరోజులుగా అనారోగ్యం సమస్యతో ఆసుపత్రుల్లో చికిత్స తీసుకుంటున్నా ఎటువంటి ఫలితం లేకపోయింది. క్రమంగా ఆరోగ్యం పూర్తిగా క్షీణించి ఆదివారం సాయంత్రం మృతిచెందింది. విషయం తెలుసుకున్న తల్లి పాతమ్మ(58) బెంగళూరు నుంచి సోమవారం ఉదయం కుమార్తె అంత్యక్రియల కోసం వచ్చింది. కళ్లెదుట కూతురు విగతజీవిగా పడి ఉండటాన్ని చూసి తట్టుకోలేకపోయింది. అంత్యక్రియల కోసం శ్మశానవాటిక వద్దకు వెళతుండగా ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. కంగారుపడిన కుటుంబ సభ్యులు పాతమ్మను చెన్నేకొత్తపల్లి సీహెచ్‌సీకి తీసుకువచ్చారు. అప్పటికే ఆమె మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కొన్నేళ్ల క్రితం భర్తను కోల్పోయిన ఆమె, ఇప్పుడు కూతురిని కూడా కోల్పోవడంతో తట్టుకోలేక మృతిచెందిన ఆ వృద్ధురాలిని చూసి పలువురు కంటతడి పెట్టారు.

నీటిలో పడి మహిళ మృతి

రాప్తాడు, న్యూస్‌టుడే: రాప్తాడు ముస్లిం మైనారిటీ కాలనీ సమీపంలో ఉన్న చెక్‌డ్యాంలోని నీటిలో పడి మహిళ మృతిచెందినట్లు ఎస్సై ధరణిబాబు తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం మహిళ నీటిలో పడి మరణించి ఉంటుందన్నారు. మహిళ పూర్తి వివరాలు ఇంకా తెలియలేదని అన్నారు. వివరాలు సేకరిస్తున్నట్లు చెప్పారు.

క్రీడల్లో విద్యార్థి ప్రతిభ

రుద్రంపేట(అనంతపురం): శ్రీబాలాజీ కళాశాల విద్యార్థి కార్తికేయన్ జేఎన్‌టీయూ పరిధిలో జరిగిన క్రికెట్, సాఫ్ట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ మస్తుదేశ్వర రెడ్డి తెలిపారు. వైజాగ్‌లో జరిగే సౌత్‌జోన్ క్రికెట్, పంజాబ్‌లో జరిగే సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. సోమవారం కళాశాలలో విద్యార్థిని అభినందించారు.

పీవీకేకే ఐటీ ప్రిన్సిపల్ చేరిక

రుద్రంపేట(అనంతపురం): పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాల నూతన ప్రిన్సిపల్‌గా బండి రమేష్‌బాబు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ పీవీకేకే కళాశాల, క్రమశిక్షణ, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి పెంచే విధంగా 30 ఏళ్ల అనుభవం కలిగిన రమేష్‌బాబు ప్రిన్సిపల్‌గా బాధ్యతలు తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు.

నిర్మాణాల వేగవంతంపై శ్రద్ధ

రామగిరి, న్యూస్‌టుడే: గ్రామంలో చేపట్టిన వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరగా పూర్తిచేయాలని ఎంపీడీవో పూల నరసింహులు తెలిపారు. సోమవారం మండల పరిధిలోని గాదికుంట గ్రామంలో జరుగుతున్న వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్మించిన మరుగుదొడ్లను పరిశీలించి, నిర్మాణాలకు సహకరించిన లబ్ధిదారులను అభినందించారు. ఇదే స్ఫూర్తితో మరుగుదొడ్ల వినియోగం ఉండాలని సూచించారు. అనంతరం గ్రామంలో చేపట్టిన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించి, లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. రెండు రోజుల్లో పింఛన్ల పంపిణీని ముగించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఏపీవో సుజాత, సీసీ రాధమ్మ పాల్గొన్నారు.



గాదికుంటలో పింఛన్లు అందజేస్తున్న ఎంపీడీవో నరసింహులు

ప్రతి ఒక్కరూ సేవాభావంతో మెలగాలి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: పేదలకు అన్నివిధాలుగా సేవలు చేస్తూ ప్రతి ఒక్కరూ సేవాభావంతో మెలగాలని కందుకు ఓబుళపతి పేర్కొన్నారు. మండలం కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో ఆదివారం పింఛను తీసుకోవటానికి వచ్చిన వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేని వారికి సహాయం చేస్తే వచ్చే పుణ్యం, తృప్తి ఎందులోనూ ఉండదని అన్నారు. ప్రతి నెలా 1న పింఛను తీసుకోవడానికి వచ్చిన వృద్ధులు, వికలాంగులు తమ వంతు కోసం వేచి ఉంటారన్నారు. వారి ఆకలి తీర్చటం కోసం ప్రతి నెల అన్నదాన కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశోక్ బాబు, అక్కులన్న తదితరులు పాల్గొన్నారు.



వృద్ధులకు భోజనాన్ని వడ్డిస్తున్న దాతలు

రాప్తాడు

నేటి నుంచి టెట్ శిక్షణ తరగతులు

అశోక్‌నగర్, న్యూస్‌టుడే: లయన్స్‌క్లబ్ మెయిన్ ఆధ్వర్యంలో టెట్ అభ్యర్థులకు మంగళవారం నుండి ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. స్థానిక లిటిల్‌ఫ్లవర్ కళాశాలలో ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 వరకూ 40 రోజులపాటు నిష్ణాతులైన అధ్యాపకులచే టెట్, డీఎస్సీ అభ్యర్థులకు తరగతులు నిర్వహించనున్నారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

సమాజ నిర్మాతలు ఇంజినీర్లు

మారుతీనగర్(అనంతపురం): సమాజ నిర్మాతలు ఇంజినీర్లని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం ఎస్ఈ సుబ్బారావు పేర్కొన్నారు. పంచాయతీరాజ్ ఇంజినీర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నూతన కాలమానిని సోమవారం ఎస్ఈ ఆవిష్కరించారు. నూతన సంవత్సరం సందర్భంగా ఇంజినీర్లు, కార్యాలయ సిబ్బంది ఎస్ఈకి పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపారు.

సమస్యల తోరణం..

స్పందించాలి సత్వరం

- న్యూస్‌టుడే, రాప్తాడు

వాట్సాప్ ఉందా.. స్పందించండి

మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి. యంత్రాంగం దృష్టికి తీసుకువెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తోంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫోటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి వాట్సాప్ ద్వారా మీ పేరుతో సహా పంపడమే.

కింది నంబరుకు పంపొచ్చు

రాప్తాడు: 80089 02801



వ్యవసాయ పొలంలో ఉన్న గొర్రెలు

● **సమస్య:** మండలంలోని పాడిరైతులు గొర్రెల పెంపకం చేపడుతున్నారు. గొర్రెలు అనారోగ్యానికి గురవుతున్నాయి. అధికారులు గ్రామాల్లో పర్యటించి గొర్రెలకు మందులు పంపిణీ చేయాలి. **- వీరనారప్ప, బొమ్మేపర్తి**

● **సమాధానం:** గ్రామాల్లోని గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేస్తున్నాం. మరో మారు మందులు సేకరించి వైద్యులకు తెలియజేసి పాడి రైతులకు అందజేస్తాం.

- గురుమూర్తి, ప్రత్యేకాధికారి, రాప్తాడు

● **సమస్య:** మండలంలో అయ్యవారిపల్లిలో నివాసాల నడుమ నిర్మించిన మురుగుకాల్వల్లో మురుగు పారటం లేదు. దీంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. ఇకనైనా మురుగు కాల్వలు శుభ్రం చేయించాలి.

- రామ్మోహన్, అయ్యవారిపల్లి

● **సమాధానం:** గ్రామాల్లో నిర్మించిన మురుగుకాల్వల్లో నిల్వ ఉన్న మురుగు తొలగించేందుకు కూలీలను నియమిస్తున్నాం. వచ్చే వారంలో గ్రామంలో పర్యటించి సమస్యను పరిష్కరిస్తాం.

- విజయలక్ష్మి, ఈవోఆర్డీ, రాప్తాడు



అయ్యవారిపల్లిలో నిల్వ ఉన్న మురుగునీరు



బుక్కచెర్ల సమీపంలో మరమ్మతు చేయని నీటిట్యాంకు

● **సమస్య:** మండలంలోని బుక్కచెర్ల సమీపంలో నిర్మించిన నీటిట్యాంకు పగిలిపోయింది. నీటి సరఫరాలో అంతరాయం వస్తోంది. నీటి ట్యాంకును మరమ్మతు చేయించాలి. **- ఆంజనేయులు, బుక్కచెర్ల**

● **సమాధానం:** గ్రామంలోని నీటిట్యాంకు మరమ్మతుకు పంచాయతీ నిధులు వెచ్చించి పనులు చేయిస్తున్నాం. వచ్చే వారంలో ట్యాంకు చుట్టూ పనులు చేయించి అందుబాటులోకి తీసుకువస్తాం.

- మధుసూదన్‌రెడ్డి, సర్పంచి, బుక్కచెర్ల

● **సమస్య:** మండలంలోని రాప్తాడు చెరువుకు నీరు సరఫరా చేసే పిల్లకాల్వలో పిచ్చి మొక్కలు పెరిగాయి. దీంతో నీటి సరఫరా సమయంలో ఇబ్బందులు ఎదురవుతాయి. కాల్వకు తగిన మరమ్మతు పనులు చేయించాలి.

- రామాంజనేయులు, రాప్తాడు

● **సమాధానం:** గ్రామంలోని చెరువులకు నీరు సరఫరా చేసే పిల్ల కాల్వలు మరమ్మతు చేయించాలని పలుమార్లు విన్నవించాం. మరో మారు సమస్యను తెలియజేసి నిధులు మంజూరు చేయించి మరమ్మతు చేయిస్తాం. **- వెంకట్రాముడు, సర్పంచి**



రాప్తాడుకు నీరు సరఫరా చేసే పిల్ల కాల్వ

సంబరాలతో స్వాగతం

ఆత్మకూరు, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ యువత ఉర్రూతలూగారు. ఆదివారం అర్ధరాత్రి 12 గంటలకు యువతీయువకుల కొత్త సంబరాలు అంబరాన్నంటాయి. మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో యువత పెద్దఎత్తున బాణసంచా కాలుస్తూ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా మండలంలోని అన్ని పాఠశాలలకు ఆప్షనల్ హాలిడే ప్రకటించారు. పలువురు ప్రముఖులు పెద్దఎత్తున కేకులు కోసి, మిఠాయిలు పంచుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకొన్నారు. మండలంలోని ప్రభుత్వాసుపత్రిలో వైద్య సిబ్బంది ఘనంగా నూతన సంవత్సర వేడుకను నిర్వహించారు. ఆసుపత్రిని ఒక దేవాలయంగా భావించి సిబ్బంది సేవలు అందించాలని వైద్యాధికారి పంకజాక్షి కోరారు.



నూతన సంవత్సర వేడుకల్లో ఆత్మకూరు వైద్య సిబ్బంది

అవగాహన లేమితో ప్రమాదం

గ్రామీణ ప్రాంతాల్లోనూ గ్యాస్ వినియోగం పెరిగినా.. సిలిండర్ల నిర్వహణ విషయంలో పలువురికి సరైన అవగాహన ఉండటం లేదు. మండల కేంద్రం ఆత్మకూరులోని యాలేరు రోడ్డులో నిండు సిలిండర్‌ని రోడ్డుపై తన్నుకుంటూ తీసుకువెళుతుండటం కనిపించింది. అలా రోడ్డుపై తన్నుకుంటూ వెళుతున్న సమయంలో పొరబాటున సిలిండర్ మధ్యలో వెల్డింగ్ దెబ్బతింటే లోపల ఉన్న గ్యాస్ ఎక్కువ పీడనంతో ఒక్కసారిగా బయటకు వచ్చి ప్రమాదానికి ఆస్కారం అధికంగా ఉంటుంది. నిండు గ్యాస్ సిలిండర్‌ను ఇలా తీసుకువెళ్లకూడదన్న చైతన్యం పెరగాల్సిన అవసరం ఉంది.

– న్యూస్‌టుడే, ఆత్మకూరు



గ్యాస్ సిలిండర్‌ను ప్రమాదకరంగా తీసుకువెళుతున్న వ్యక్తి

కొత్త సంవత్సర కోలాహలం



మంత్రితో కేక్ కోయిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

రామగిరి, న్యూస్‌టుడే: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని వెంకటాపురంలో కోలాహలం నెలకొంది. సోమవారం ఉదయాన్నే జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో పరిటాల అభిమానులు, తెదేపా శ్రేణులు వెంకటాపురం విచ్చేసి మంత్రి పరిటాల సునీత, శ్రీరామ్‌కు పుష్పగుచ్ఛాలు, మొక్కలు, పండ్లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు మంత్రి సునీత, శ్రీరామ్, జ్ఞానలతో కలసి పరిటాల ఘాట్‌కు నివాళి అర్పించారు. కొత్త ఏడాదిలో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అభిమానులు, అధికారులు తెచ్చిన కేక్‌లను మంత్రి సమక్షంలో కోసి పంచిపెట్టారు. ఓఎస్డీ రామచంద్రారెడ్డి, ధర్మవరం ఆర్డీవో బాలనాయక్, ఎంపీడీవో పూల నరసింహులు, తహసీల్దార్ ఆదినారాయణ, సీఐ యుగంధర్, ఎస్సైలు విజయ్‌కుమార్, మహ్మద్ రఫీలు మంత్రికి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రామగిరి ఎంపీపీ పరంధామ యాదవ్ ఆధ్వర్యంలో మంత్రితో కేకు కోయించారు. కార్యక్రమంలో ఏపీవోలు సుజాత, జయమ్మ, తెదేపా నాయకులు పరిటాల మహేంద్ర, రామ్మూర్తినాయుడు, నారాయణచౌదరి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

రాప్తాడు: మంత్రి పరిటాల సునీతకు ఎంపీపీ దగ్గుపాటి ప్రసాద్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రాప్తాడు నియోజకవర్గానికి హంద్రీనీవా నీరు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేశారన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు మంజూరు చేయించి సౌకర్యాలు కల్పిస్తామన్నారు. రాప్తాడు మండల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



శుభాకాంక్షలు తెలుపుతున్న ఆర్డీవో బాలనాయక్, తహసీల్దార్ ఆదినారాయణ

పెనవేసుకున్న పేగు బంధం

ఆత్మకూరు, న్యూస్‌టుడే: మండలంలోని కస్తూర్బా విద్యాలయం ఆవరణ విద్యార్థుల తల్లితండ్రులతో కిటకిటలాడింది. నూతన సంవత్సరం సందర్భంగా తమ బిడ్డల కోసం వచ్చిన తల్లితండ్రులు వారికి సపర్యలు చేపట్టారు. కొత్త సంత్సరాది నాడు తమ పిల్లలు కూడా సంతోషంగా ఉండాలన్న భావనతో ఇంటి నుంచి వంటకాలను తెచ్చి, వారికి కొసరికొసరి తినిపించారు. అప్పటికప్పుడు వండి తెచ్చినవే తినిపించాలని ఎస్‌వో లలిత విద్యార్థుల తల్లితండ్రులకు సూచించారు. చిరుతిళ్లుగా తెచ్చుకున్న ఆహార పదార్థాలు ఎక్కువ రోజులు నిల్వ ఉంటే పాడైపోయి ఆరోగ్యానికి హాని కలిగిస్తాయని గుర్తించాలన్నారు.



తల్లిదండ్రులతో ఉల్లాసంగా గడుపుతున్న విద్యార్థినులు

శింగనమల

3న దంతలపల్లికి ప్రభుత్వ విప్

యల్లనూరు: దంతలపల్లి, శింగవరం గ్రామాల్లో జరిగే జన్మభూమి - మా ఊరు కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యామినీబాల హాజరవుతున్నట్లు తెదేపా మండల నాయకుడు భోగాతిప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 11న గొడ్డుమర్రి, చింతకాయమంద గ్రామాల్లో జరిగే గ్రామసభలకు హాజరవుతారన్నారు. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు హాజరుకావాలని కోరారు.

వృద్ధుడికి చేయూత

సిండికేట్‌నగర్: ఆనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధుడి గోపాల్‌కు అండగా ఉంటామని సంజీవిని హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు తెలిపారు. గుత్తికి చెందిన గోపాల్ అనే వృద్ధుడు నిస్సహాయుడిగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతుంటే సంస్థ సభ్యులు కావలసిన మందులను సోమవారం అందజేశారు. ఆయనకు కావలసిన మరిన్ని సంస్థ ఆధ్వర్యంలో అందిస్తామని పేర్కొన్నారు. సభ్యులు రమణరెడ్డి, హేమంత్, సూర్యశేఖర్ పాల్గొన్నారు.

శిరస్త్రాణం ప్రాణానికి రక్ష

మడ్డిపల్లి (పుట్లూరు), న్యూస్‌టుడే: ద్విచక్ర వాహన చోదకులు ప్రమాదాలకు గురైనప్పుడు శిరస్త్రాణం ప్రాణానికి రక్షగా ఉంటుందని అమ్మానాన్న సొసైటీ అధ్యక్షుడు చాలవేముల బాబు పేర్కొన్నారు. మండలంలోని మడ్డిపల్లిలో అమ్మానాన్న సొసైటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా సంస్థ అధ్యక్షుడు విద్యార్థులతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల పేరుతో ఎంతో డబ్బును యువతీ యువకులు వృథాగా ఖర్చు చేస్తున్నారు. అందుకు బదులుగా రెండు మంచి పనులు చేద్దాం.. ఆనందిద్దామని తెలిపారు. విద్యార్థులతో కలసి ఇంటింటికీ తిరిగి శిరస్త్రాణం ధరించాలని ద్విచక్ర వాహనదారులను కోరారు. గ్రామంలోని అన్ని వీధుల్లో తిరిగి శిరస్త్రాణం ధరించి ప్రమాదాలను నివారించాలని కరపత్రాలను పంపిణీ చేశారు. గ్రామంలోని పేదరైతు వెంకటరెడ్డి కుటుంబాన్ని పరామర్శించి రూ.2400 నగదు అందించి నూతన సంవత్సర వేడుకలు జరుపుకొన్నారు.



సంజీవపురంలో తాగునీరు వృథా..



కెకె.అగ్రహారం గ్రామ పంచాయతీ సంజీవపురం గ్రామ నడిబొడ్డున ఆంజనేయస్వామి దేవాలయం వద్ద ఉన్న తాగునీటి కొళాయిల నుంచి నీరు వృథాగా పోతోంది. కొళాయికి బిరడా లేకపోవడంతో నిత్యం నీరంతా రోడ్డుపాలవుతోంది. దీంతో పరిసరాలు అపరిశుభ్రమై దోమలు పెరిగి జ్వరాలు విజృంభిస్తున్నాయి. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి తాగునీటి కొళాయిలకు బిరడాలు ఏర్పాటు చేసి తాగునీరు వృథా కాకుండా చర్యలు చేపట్టాలి.

- న్యూస్‌టుడే, బుక్కరాయసముద్రం

గోతులు పూడ్చండి సారూ..

మండల పరిధిలోని పసలూరు గ్రామ పంచాయతీలో పంచాయతీ తాగునీటి కొళాయిల్లో నీరు తక్కువగా వస్తోంది. దీంతో గ్రామ ప్రజలు తాగునీరు పట్టుకోవడానికి కొళాయిలను ధ్వంసం చేసి ఐదడుగుల లోతుగా గోతులు తీసి గోతుల్లో నీరు పట్టుకుంటున్నారు. అయితే ఈ గోతులు గ్రామం మొత్తం ఉండటంతో చిన్నారులు ఆడుకుంటూ ఈ గోతుల్లో పడుతున్నారు. పంచాయతీ అధికారులు గ్రామంలో తాగునీటి సమస్య తీర్చడంతో పాటు ఇళ్లముందు ప్రమాదకర గోతులు పూడ్చాలి.

- న్యూస్‌టుడే, బుక్కరాయసముద్రం



మండలాల వారీగా.. వాట్సాప్ నెంబర్లు

శింగనమల:	99897 94244
నార్పల:	77992 37827
బుక్కరాయసముద్రం:	97043 50984
యల్లనూరు:	76759 19020
గార్లదిన్నె గ్రామీణం:	98666 59688
గార్లదిన్నె:	80085 73059
పుట్లూరు:	98495 53767

30 డ్రంక్‌అండ్‌డ్రైవ్ కేసుల నమోదు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: బీకేఎస్ మండలంలో ఆది, సోమవారాల్లో నిర్వహించిన డ్రంక్‌అండ్‌డ్రైవ్ స్పెషల్ డ్రైవ్‌లో 30 మంది చోదకులపై కేసులు నమోదు చేసి వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలు మద్యం తాగి ప్రమాదాలకు గురికాకూడదనే ఉద్దేశంతో మండలంలో మూడు పోలీసు బృందాలతో డ్రంక్‌అండ్‌డ్రైవ్ తనిఖీలు చేశామన్నారు. మద్యం తాగి వాహనాలు నడపకూడదని సూచించినా ఏ మాత్రం మార్పు రాలేదన్నారు. ఇకపై ఇలాంటివి పునరావృతమైతే ద్విచక్రవాహనాన్ని జప్తు చేస్తామని హెచ్చరించారు.



చోదకుడిని తనిఖీ చేస్తున్న ఎస్సై

ప్రమాదకరంగా స్టార్టరు పెట్టె

కొర్రపాడు గ్రామ పరిధిలోని చెత్తనుంచి సంపద తయారీ కేంద్రానికి సమీపంలో గ్రామ పంచాయతీ తాగునీటి మోటారు ఉంది. అయితే ఈ మోటారు పనిచేయడానికి ఏర్పాటు చేసిన విద్యుత్తు స్టార్టరు పెట్టెను అధికారులు నేలపైనే ఏర్పాటు చేశారు. సమీపంలో ప్రభుత్వ పాఠశాల ఉండటంతో చిన్నారులు నిత్యం ఇటువైపు వచ్చి ఆడుకుంటున్నారు. చిన్నారులు తెలియక స్టార్టరుని తాకితే ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయి. అధికారులు స్పందించి స్టార్టరుని వీలైనంత ఎత్తులో ఏర్పాటు చేయాలి.

- న్యూస్‌టుడే, బుక్కరాయసముద్రం



నేటి నుంచి జన్మభూమి మాఊరు

పుట్లూరు, న్యూస్‌టుడే: మండలంలో నేటి నుంచి జరగనున్న 5వ విడత జన్మభూమి - మాఊరు కార్యక్రమంపై ఎంపీడీఓ కార్యాలయంలో ఈఓఆర్డీ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామాల్లో అనుసరించాల్సిన ప్రణాళికలను వివరించారు. గ్రామాల సమాచారమంతా అధికారుల వద్ద కచ్చితంగా ఉంచుకుని గతంలో చేసినవి, ప్రస్తుతం చేయాల్సిన అంశాలు తదితర విషయాలపై చర్చించారు. సమావేశంలో సాంకేతిక సహాయకులు, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్రస్థాయి సహాయకులు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మారిన ప్రణాళిక

మండలంలో నేటి నుంచి జరిగే జన్మభూమి కార్యక్రమంలో స్వల్ప మార్పులు చేసినట్లు ఈఓఆర్డీ తెలిపారు. అధికారులు మూడు బృందాలుగా ఏర్పడి గ్రామసభలను నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ నెల 2న ఎ.కొండాపురం, కోమటికంట్ల 3న శనగలగూడూరు, 4న కందికాపుల, అరకటవేముల, ఎస్.కొండేపల్లి, 5న కుమ్మనమల, బాలాపురం, గరుగుచింతలపల్లి, 6న చాలవేముల, సూరేపల్లి, గాండ్లపాడు, 7న కడవకల్లు, దోసలేడు, రంగరాజుకుంట, 8న చెర్లోపల్లి, మడుగుపల్లి, తక్కళ్లపల్లి, 9న జంగంరెడ్డిపేట, మడ్డిపల్లి, 10న సి.వెంగన్నపల్లి, ఎల్లుట్ల, 11న పుట్లూరు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

యల్లనూరు: మండల పరిధిలోని నీర్జాంపల్లి, వెంకటాంపల్లి గ్రామాల్లో మంగళవారం జన్మభూమి - మా ఊరు గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు నాగరాజు, ఎంపీడీఓ విష్ణుప్రసాద్ పేర్కొన్నారు. తహసీల్దారు ఒక బృందం, ఎంపీడీవో మరో బృందంగా ఏర్పడి గ్రామసభలకు హాజరవుతారన్నారు. ఒకే పంచాయతీలో 10 రోజుల పాటు అధికారులు గ్రామసభలను నిర్వహించి సమస్యలను పరిష్కరించేందుకు ప్రణాళికలను తయారు చేశారు. పింఛన్లు, రేషన్, ఎన్టీఆర్ గృహాలు, తాగునీరు, అంగన్‌వాడీ, రెవెన్యూ తదితర సమస్యలపై ప్రజలు గ్రామసభలో అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.



పుట్లూరు: సిబ్బందికి సూచనలిస్తున్న ఈఓఆర్డీ

తరిమెల (శింగనమల): జన్మభూమి - మా ఊరు 5వ విడత కార్యక్రమాన్ని మంగళవారం నుంచి ప్రారంభిస్తున్నట్లు ఎంపీడీవో జయరాం తెలిపారు. ఈ నెల 2 నుంచి 11వ తేదీ వరకు ఈ కార్యక్రమం మండలంలో జరుగుతుందన్నారు. మంగళవారం తరిమెల, రాచేపల్లి, 3న ఉల్లికల్లు, పెరవలి, 4న లోలూరు, ఆకులేడు, 5న సోదనపల్లి, పెద్దమట్లగొంది, 6న నిదనవాడ, నాయనవారిపల్లి, 7న చక్రాయిపేట, వెస్టునరసాపురం, 8న జూలకాల్వ, కొరిపల్లి, 9న కల్లుమడి, 10న సలకంచెరువు, 11న శింగనమల గ్రామ పంచాయతీ కేంద్రాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వివరించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి ఏవైనా సమస్యలుంటే పరిష్కరిస్తామని చెప్పారు.

నేడు నాయనపల్లిలో ..

నార్పల గ్రామీణం, న్యూస్‌టుడే: ఐదో విడత జన్మభూమి కార్యక్రమాలు మంగళవారం నుంచి నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సాల్మన్‌రాజు తెలిపారు. పంచాయతీకి ఒకరు చొప్పున ప్రత్యేక అధికారులను నియమించామని వీరి ఆధ్వర్యంలో ఉదయం 9 నుంచి సాయంత్రం 6 వరకు ప్రజల నుంచి వచ్చే వినతులు స్వీకరిస్తామని చెప్పారు. మండల స్థాయి అధికారులు రెండు బృందాలుగా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. మంగళవారం ఎంపీడీవో ఆధ్వర్యంలో నాయనపల్లి, తహసీల్దారు బృందం వెంకటాంపల్లిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నేడు రెండు గ్రామాల్లో ..

ఇల్లూరు (గార్లదిన్నె గ్రామీణం), న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఇల్లూరు, కల్లూరు గ్రామాల్లో మంగళవారం ఐదోవిడత జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఇల్లూరులో తహసీల్దారు గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో, కల్లూరులో ఎంపీడీవో భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అన్నిశాఖల అధికారులు హాజరుకావాలని కోరారు.

జన్మభూమిలో వైద్య సేవలు

శింగనమల, న్యూస్‌టుడే: జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా గ్రామసభల్లో ప్రత్యేక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు మండల వైద్యాధికారి రమణనాయక్ తెలిపారు. ఆయా గ్రామాల్లో ఉచిత ఆరోగ్య పరీక్షలు, వైద్య సేవలు అందిస్తామన్నారు. గ్రామీణ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఏపీటీఎఫ్ బలోపేతం కావాలి

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: నూతన సంవత్సర సందర్భంగా బీకేఎస్ ఎంఈఓ కార్యాలయంలో ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు ఎంఈఓ గురుప్రసాద్ ఆధ్వర్యంలో కాలమానిని, దైనందిని ఆవిష్కరించారు. ఎంఈఓ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు మండలంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి కృషి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ప్రభాకర్, వేణుగోపాల్, వన్నప్ప తదితరులు పాల్గొన్నారు.



కాలమానిని ఆవిష్కరిస్తున్న నాయకులు

శింగనమల

గ్రామసభలకు సమాయత్తం

గార్లదిన్నె, న్యూస్‌టుడే: మండల తహసీల్దారు గోపాల్‌రెడ్డి, ఎంపీడీవో భాస్కర్‌రెడ్డి సారథ్యంలో మంగళవారం నుంచి ఇల్లూరు, కల్లూరు గ్రామాల్లో జరిగే సభలను విజయవంతం చేసేందుకు సోమవారం ఆయాశాఖల సంబంధించిన అధికారులతో ఎంపీడీవో భాస్కర్‌రెడ్డి చర్చించారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు వివరించేందుకు సంబంధించిన రికార్డులను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.

పేదలకు మెరుగైన విద్య

తాడిపత్రి పట్టణం: ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ మెరుగైన విద్యను అందిస్తున్నారని కౌన్సిలరు బాలసుబ్రహ్మణ్యం అన్నారు. సోమవారం స్థానిక శ్రీనివాసపురంలోని రోటరీ మున్సిపల్ పాఠశాలలో విద్యార్థులకు సమరూప దుస్తులను అందించారు. ప్రభుత్వం ప్రతి విద్యార్థికి దుస్తులు, మధ్యాహ్న భోజనం, అనుభవం కల్గిన ఉపాధ్యాయులతో బోధన వంటి సౌకర్యాలను కల్పిస్తోందని చెప్పారు.



కబడ్డీలో తలపడుతున్న విద్యార్థినులు



వేడుకల్లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



మాజీ మంత్రి శైలజానాథ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రజలు



నార్పల: వృద్ధురాలికి కేకు తినిపిస్తున్న సర్పంచి నాగలలిత

ఉత్సాహంగా గ్రిగ్స్ పోటీలు

నార్పల గ్రామీణం, న్యూస్‌టుడే: నార్పల మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జరుగుతున్న మిల్కాసింగ్ 9వ జోనల్ గ్రిగ్స్ క్రీడాపోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. ఈ పోటీల్లో సోమవారం బాలికలకు సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో వేర్వేరుగా టెన్నీస్, వాలీబాల్, ఖోఖో, చెస్ క్రీడలను నిర్వహించారు. నియోజకవర్గం పరిధిలోని నార్పల, బుక్కరాయసముద్రం, శింగనమల, గార్లదిన్నెలతో పాటు ఆత్మకూరు, కూడేరు మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థినుల హోరాహోరీగా తలపడ్డారు. పీడీ నగేష్, ఇతర వ్యాయామ ఉపాధ్యాయులు పోటీలను పర్యవేక్షించారు.



పోటాపోటీగా వాలీబాల్

ఆనందం నింపాలి.. అభిమానం పంచాలి



గార్లదిన్నెలో మిఠాయిలు పంచుకుంటున్న చిన్నారులు

శింగనమల, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరం 2018కి నియోజకవర్గ ప్రజలు స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలను తెలుపుకొన్నారు. స్థానిక ఎమ్మెల్యే యామినీబాల, ఎమ్మెల్సీ శమంతకమణి, తెదేపా నియోజకవర్గ సమన్వయ కర్త అశోక్‌కు నియోజకవర్గ ప్రజలు, అధికారులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివెళ్లి పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు. వైకాపా నియోజకవర్గ బాధ్యురాలు జొన్నల గడ్డ పద్మావతికి, జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు ఆలూరు సాంబశివారెడ్డికి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మిఠాయిలతో శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి శైలజానాథ్‌కు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు వివిధ పార్టీలకు చెందిన వారు పెద్దఎత్తున తరలివచ్చి పుష్పగుచ్ఛాలు అందించారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి ఆలం నరసనాయుడుకు, అనంతపురం మేయర్ స్వరూపకు, ఏడీసీసీ బ్యాంకు మాజీ ఛైర్మన్ తరిమెల కోనారెడ్డికి నియోజకవర్గ అధికారులు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. భవిత కార్యాలయంలో వికలాంగుల నడుమ భవిత అధికారులు అక్కమ్మ, భాగ్యలక్ష్మి కేక్‌ను కట్ చేసి వేడుకలను జరుపుకొన్నారు.

పుట్లూరు: మండలంలోని తెదేపా నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే యామినీబాల, ఎమ్మెల్సీ శమంతకమణిలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. మండల కన్వీనరు బాలరంగయ్య, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సుదర్శననాయుడు, తదితర నాయకులు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు తెలిపి మండల అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లాని కోరారు.

వైకాపా ఆధ్వర్యంలో: మండలంలోని పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో మాజీ ఎంపీ అనంత వెంకటరామిరెడ్డి, ఆలూరు సాంబశివారెడ్డిలను కలుసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

బుక్కరాయసముద్రం: మండలంలో తెదేపా నాయకులు అశోక్, నారాయణస్వామి తదితర నాయకులు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

నార్పల గ్రామీణం: నూతన సంవత్సర వేడుకలను యువతీ, యువకులు ఆనందోత్సాహాల నడుమ జరుపుకొన్నారు. ప్రధాన రహదారులపై వచ్చి బాణసంచా కాలుస్తూ కేకులు కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. నార్పల పంచాయతీ కార్యాలయంలో సర్పంచి ఆకుల నాగలలిత వృద్ధులతో కలసి కేకు కట్‌చేసి మిఠాయిలు పంచారు.



నార్పల: దివ్యాంగురాలికి కేకు తినిపిస్తున్న జడ్పీటీసీ శిరీష

కొత్త సంవత్సరంలో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. పంచాయతీ కార్యదర్శి సతీష్‌కుమార్, బాలుర ఉన్నత పాఠశాల ఛైర్మన్ శివయ్య తదితరులు పాల్గొన్నారు.

బొందలవాడ (నార్పల గ్రామీణం): మండల పరిధిలోని బొందలవాడలో జడ్పీటీసీ సభ్యురాలు ఆలం శిరీష దివ్యాంగులతో కలసి సోమవారం కొత్తసంవత్సర వేడుకలు జరుపుకొన్నారు. వెంకట్ ఫౌండేషన్ ఛైర్మన్ ఆలం వెంకటనరసానాయుడు, గంగనాయుడు తదితరులు పాల్గొన్నారు.

గార్లదిన్నె, గార్లదిన్నె గ్రామీణం: మండలంలోని పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు అనంతపురంలోని వారి వారి పార్టీల జిల్లా నాయకులకు పుష్పగుచ్ఛాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర వేడుకల్లో చిన్నారులు సంబరాలు జరుపుకొన్నారు.

ఆసుపత్రి ఉద్యోగికి సన్మానం

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పనిచేస్తున్న డిప్యూటీ పారామెడికల్ అధికారి సుబ్బారావు పదవీవిరమణ సందర్భంగా సోమవారం ఆసుపత్రి సిబ్బంది ఆయన్ను ఘనంగా సన్మానించారు. ఆసుపత్రి వైద్యులు వెంకటరమణయ్య, ప్రసూన, ఆరోగ్యవిస్తరణాధికారి మక్బుల్, సీహెచ్‌వో విజయ, సూపర్‌వైజర్లు శ్రీనివాసులు, రమా, ఆరోగ్య, ఆశా, కార్యకర్తలు సిబ్బంది ఆయన చేసిన సేవలను కొనియాడారు. కుష్టువ్యాధి నిర్మూలనకు సుబ్బారావు చేసిన కృషి ఎనలేనదన్నారు. అనంతరం ఆయన్ను పూలమాలతో ఘనంగా సత్కరించారు.

మహాసభలను జయప్రదం చేయండి

తాడిపత్రి పట్టణం, న్యూస్‌టుడే: సీపీఐ కార్యవర్గ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీష్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలు, ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఫిబ్రవరి 1, 2 తేదీల్లో అనంతపురం జిల్లా కేంద్రంలో మహాసభలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సభలకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, పలువురు రాష్ట్ర నాయకులు పాల్గొంటారన్నారు. జిల్లాలోని సీపీఐ మండల నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని సభలను జయప్రదం చేయాలని కోరారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి రంగయ్య, పట్టణ కార్యదర్శి చిరంజీవి పాల్గొన్నారు.

నేటి నుంచి టెట్ శిక్షణ తరగతులు

అశోక్‌నగర్ (అనంతపురం) : లయన్స్‌క్లబ్ మెయిన్ ఆధ్వర్యంలో టెట్ అభ్యర్థులకు మంగళవారం నుండి ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. స్థానిక లిటిల్‌ఫ్లవర్ కళాశాలలో ప్రతిరోజు సాయంత్రం 6 నుండి 8వరకూ 40 రోజులపాటు నిష్ణాతులైన అధ్యాపకులచే టెట్, డీఎస్సీ అభ్యర్థులకు తరగతులు నిర్వహించనున్నారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

క్రీడల్లో విద్యార్థి ప్రతిభ

రుద్రంపేట(అనంతపురం) : శ్రీబాలాజీ కళాశాల విద్యార్థి కార్తీక్‌పవన్ జేఎన్‌టీయూ పరిధిలో జరిగిన క్రికెట్, సాఫ్ట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ మన్మథేశ్వరరెడ్డి తెలిపారు. వైజాగ్‌లో జరిగే సౌత్ జోన్ క్రికెట్, పంజాబ్‌లో జరిగే సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. సోమవారం కళాశాలలో విద్యార్థిని అభినందించారు. కార్యక్రమంలో యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, ఎస్ఓ శ్రీనివాసులురెడ్డి, ఏఓ ధనుంజయరెడ్డి, విభాగాధిపతులు కబీర్ భాష, సర్ఫరాజ్ పాల్గొన్నారు.

పట్టుపరిశ్రమశాఖ జేడీ బాధ్యతల స్వీకరణ

కమలానగర్, న్యూస్‌టుడే: జిల్లా పట్టుపరిశ్రమశాఖ జేడీగా సుబ్బరామయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మొదట కార్యాలయంలో సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో జేడీగా బాధ్యతలు స్వీకరించినందుకు ఆనందంగా ఉందన్నారు. పట్టు పరిశ్రమ అభివృద్ధి, మల్బరీసాగు రైతుల కోసం మరింత కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జేడీ అరుణకుమారి, ఏడీలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్

ప్రజల సమస్యలను పరిష్కరించాలి

తాడిపత్రి పట్టణం, న్యూస్‌టుడే: జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను క్షుణ్ణంగా పరిశీలించాలని తాడిపత్రి మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ అధికారులను సూచించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన అధికారులతో సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ అర్జీ అందించిన ప్రతి వ్యక్తికి రసీదు అందించాలని తెలిపారు. అలాగే జన్మభూమి కార్యక్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అధికారులకు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ యల్లారెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షకుడు నరసింహారెడ్డి, పలువురు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

క్రమశిక్షణతోనే విజయం

లక్ష్మీనగర్(అనంతపురం): క్రమశిక్షణతో ఉన్నతస్థాయికి చేరవచ్చుని ఎస్పీ అశోక్‌కుమార్ తెలిపారు. సోమవారం పోలీస్ క్వార్టర్స్ సమీపాన ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో ఎస్పీ పాల్గొన్నారు. విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి విద్యార్థులకు తినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తుపై ఎన్నో ఆశలు పెట్టుకుని ఉంటారని, వాటిని కలలు నెరవేర్చాలన్నారు. ప్రణాళికాబద్ధంగా చదివి విజయం సాధించాలన్నారు. మంచి నడవడిక ఉంటే సమాజంలో ఉత్తమ గుర్తింపు దక్కుతుందన్నారు. అనంతరం పూలమండీల అసోసియేషన్ నాయకులు దాదుబాషా ఆధ్వర్యంలో ఎస్పీని గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ ఐశ్వర్య రస్తోగి, డీఎస్పీ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ

పంటలకు పూజలు

విడపనకల్లు, న్యూస్‌టుడే: జనవరి వచ్చిందంటే వివిధ రకాల పంటల కోత దశలో ఉంటాయి. కరకముక్కల గ్రామంలో రైతులు పిండివంటలను చేసుకొని పొలాలకు వెళ్లి భూదేవికి నైవేద్యం సమర్పించి పూజలు నిర్వహించారు. అన్నదాతలు సంప్రదాయంగా పంటలు మంచి దిగుబడులు ఇవ్వాలని భక్తిశ్రద్ధలతో పొలి చేపట్టారు.

మమ్ములను చల్లగా చూడు స్వామి

కసాపురం (గుంతకల్లు): మమ్మల్ని, పిల్లలను చల్లగా చూడు స్వామి అంటూ భక్తులు స్వామిని వేడుకొన్నారు. కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని సోమవారం భక్తులు పెద్దసంఖ్యలో కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయానికి వచ్చారు. వారు గర్భగుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి మూలవిరాట్టును దర్శించుకొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి ఆలయానికి వచ్చే భక్తుల రాకపోకలతో కసాపురం - గుంతకల్లు రహదారి వాహనాలతో కిక్కిరిసిపోయింది.

మెరుగైన సేవలతో.. ప్రయాణికులకు సౌకర్యాలు

'న్యూస్‌టుడే'తో ఆర్టీసీ డీఎం

ఉరవకొండ పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఆర్టీసీ డిపో ద్వారా ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తూ, వారిని ఆకట్టుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఆ డిపో మేనేజరు రాంబాబు అన్నారు. డిపోలో 61 షెడ్యూల్స్ ఉండగా, 58 సర్వీసులను నడుపుతున్నామని తెలిపారు. వాటిలో 47 వరకు గ్రామీణ ప్రాంతాలకు నడిచే తెలుగువెలుగు బస్సులు ఉండగా, మిగిలినవి సుదూర ప్రాంతాలకు నడిచే బస్సులు ఉన్నాయన్నారు. అవి రోజుకు 24వేల కిలో మీటర్లు నడుస్తుండగా, సుమారు లక్ష మంది ప్రయాణికులను గమ్యాలకు చేరుస్తున్నామని వివరించారు. ప్రస్తుతం చలికాలం కావడంతో రహదారులపై బస్సుల దీపాల నుంచి వచ్చే వెలుతురు సరిపోక ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకుని దూర ప్రాంతాలకు నడిచే బస్సులకు ఫాగ్ లైట్లను అమర్చుతున్నట్లు చెప్పారు. ఆర్టీసీలోని సమస్యలు, సర్వీసులపై డీఎం రాంబాబుతో 'న్యూస్‌టుడే' ముఖాముఖి.



డీఎం రాంబాబు

ముఖాముఖి

న్యూస్‌టుడే: డిపో నష్టాల బాటలో ఉంది కదా? వాటిని తగ్గించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

డీఎం: డిపో నష్టాల బాటలో ఉన్న మాట వాస్తవమే. అయితే తాము పాటిస్తున్న ప్రత్యేక కార్యాచరణ ద్వారా అవి తగ్గుముఖం పట్టాయి. గత ఏడాది ఈ సమయానికి రూ.4.01కోట్లు నష్టాలు ఉండగా, ఈ ఏడాది రూ.2.54కోట్లు నష్టాలు మాత్రమే ఉన్నాయి. అంటే 52శాతం నష్టాలు తగ్గాయి. ప్రస్తుతం కిలో మీటరుకు రూ.2.50 నష్టం వస్తోంది. వీటిని మరింత తగ్గించడానికి ప్రధానంగా కార్మికులు, గ్యారేజీ కార్మికులకు సమావేశాల ద్వారా చైతన్యం తీసుకొస్తున్నాం.



న్యూ: ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల సంఖ్యను పెంచుకోవడానికి ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

డీఎం: ఈ మధ్య కాలంలో ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించడానికి ఆసక్తి చూపుతున్నారు. ఈ తరుణంలో ఎక్స్‌ప్రెస్ బస్సులను అల్ట్రాటెక్ బస్సులుగా మారుస్తున్నాం. దీంతో సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులు ఎక్కువగా ఆదరిస్తున్నారు. సెలవులు, పండగ రోజుల్లో ప్రత్యేక బస్సులను నడపడం కారణంగా కూడా వారిని ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లో నడిచే బస్సుల్లో ప్రతి స్టేజీలోనూ కనీసం ఐదుగురు ప్రయాణికులను అదనంగా ఎక్కించుకునేలా కార్మికులకు చైతన్యం కల్పించాం.

న్యూ: గ్రామీణ ప్రాంతాలకు నడిచే బస్సులు సమయపాలనకు నడవడం లేదు కదా?

డీఎం: కొన్ని గ్రామీణ రహదారుల్లో ఆ సమస్య ఉన్న మాట వాస్తవమే. అలాంటి రహదారుల్లో తాము ప్రత్యేకంగా పర్యటిస్తున్నాము. ఆయా గ్రామాల్లో ప్రజల అభిప్రాయాలను సేకరిస్తున్నాం. వారికి ఏఏ సమయాల్లో బస్సులు నడిస్తే అనుకూలంగా ఉంటుందో తెలుసుకుంటున్నాం. వారు ఇస్తున్న దరఖాస్తుల పైనా స్పందిస్తున్నాం. అన్ని గ్రామీణ బస్సులను సమయపాలనకు నడిపేలా చర్యలు చేపట్టి, ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటాం.

న్యూ: ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణాన్ని డిపో వద్దే కొనసాగిస్తారా?

డీఎం: ఇప్పటికే అన్ని బస్సులు ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలోకి వచ్చేలా చర్యలు చేపట్టాం. పట్టణంలో నాలుగు వరసల రహదారి నిర్మాణం కారణంగా ఇక్కడి నుంచే పూర్తి స్థాయిలో నడుపుతున్నాం. భవిష్యత్తులో ఇక్కడి నుంచే కొనసాగించే ఆలోచన ఉంది. కాని ఎక్కువగా జనసమూహం గడియార స్తంభం ప్రాంతంలో ఉంటారు. అక్కడి నుంచి ప్రయాణ ప్రాంగణానికి వారు రావడం కాస్త ఇబ్బంది. అందుకని బస్సులు పట్టణంలోకి వెళ్లి వచ్చేలా సహకరించాలని పోలీసు అధికారులతోనూ చర్చిస్తున్నాము.

న్యూ: ప్రైవేట్ వాహనాలను కట్టడి చేయడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?


డీఎం: ఏఏ గ్రామాల వైపు నుంచి ప్రయాణికులు ఎక్కువగా వస్తున్నారో గుర్తిస్తున్నాం. అలాంటి రహదారుల్లో ప్రైవేట్ వాహనాలను కట్టడి చేయడానికి మోటారు వాహనాల తనిఖీ అధికారులతో కలిసి తనిఖీ చేస్తున్నాం. ప్రయాణికులంతా ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించేలా తనిఖీల సమయంలో చైతన్యం కల్పిస్తున్నావ

న్యూ: డిపో వద్ద మహిళా కార్మికులకు విశ్రాంత గదులు లేక ఇబ్బంది పడుతున్నారు కదా?

డీఎం: ఈ మాట వాస్తవమే. ఈ విషయాన్ని తాము ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుపోగా, విశ్రాంత గదులను మంజూరు చేశారు. వారికి ఇబ్బంది లేకుండా వాటిని త్వరలోనే ఏర్పాటు చేస్తాము.

సంగమేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు


కూడేరు, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని ప్రసిద్ధిచెందిన జోడులింగాల సంగమేశ్వరస్వామికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా కూడేరులో పలువురు భక్తులు ఆలయానికి చేరుకొని టెంకాయలను సమర్పించి స్వామిని దర్శించుకున్నారు. ఒక వైపు అయ్యప్ప భక్తులు, మరొక వైపు శివ భక్తులు ఆలయంలో మండల భక్తులు హాజరై దర్శించుకున్నారు. కార్యక్రమంలో అర్చకుడు మహేష్, అయ్యప్ప భక్తులు, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.




అలంకరణలో జోడులింగాల స్వామి

ఆలయాల్లో సందడి

ఉండబండ (విడపనకల్లు), న్యూస్‌టుడే: ఉండబండ వీరభద్రస్వామి ఆలయంలో భక్తులతో కిక్కిరిసిపోయింది. కొత్త సంవత్సరం, సోమవారం కావడంతో ఆలయంలో భక్తులతో సందడి నెలకొంది. యువత, చిన్నారులు, వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో చేరుకొని ఆలయంలోని వీరభద్రస్వామి, భద్రకాళిదేవిని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. స్వామివారికి అభిషేకాలు, పూజలు చేశారు. భక్తులకు ఆలయ కమిటీ అన్నదానం చేపట్టింది. గడేకల్లు గ్రామంలోని వేములవాడ భీమలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి జీవసమాధికి విశేష పూజలు చేశారు. గ్రామ ప్రజలు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. చెళ్లగురికి గ్రామంలోని ఎర్రితాత ఆలయం భక్తులతో పోటెత్తింది.





అలంకరణలో వీరభద్రస్వామి, భద్రకాళిదేవి

స్వచ్ఛ ఆసుపత్రి ఇలాగేనా?

కొనకొండ్ల (వజ్రకరూరు), న్యూస్‌టుడే: ముప్పై పడకల ఆస్పత్రి ఇంత అధ్వానంగా ఉంటే వైద్యం కోసం రోగులు ఎలా వస్తారని జిల్లా వైద్యాధికారి అనిల్‌కుమార్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని కొనకొండ్ల ఆస్పత్రిని సోమవారం మధ్యాహ్నం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు పట్టికను చూసిన అనంతరం భవనాల చుట్టు ఉన్న చెత్తచెదారం, పిచ్చిమొక్కలను చూసి ఇదేనా స్వచ్ఛఆస్పత్రి అంటూ నిలదీశారు. మరోసారి తనిఖీలకు వస్తానని, స్వచ్ఛత లేకపోతే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. శిథిల భవనాలను పరిశీలించి నిధుల మంజూరుకు కృషి చేస్తామని చెబుతూనే మందులిచ్చే గదిని పరిశీలించారు. వైద్యుల కొరత లేకుండా త్వరలోనే నియామకానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. గదుల్లో అపరిశుభ్రత ఉండటాన్ని చూసి శుభ్రపరచాలని సూచించారు. ఉన్న నిధులతో కాన్పుల గదితో పాటు ఇతర వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామన్నారు. ఉన్నంతలోనే వైద్యులు, సిబ్బంది మెరుగైన వైద్యం అందించటానికి చూడాలని, వసతులు లేవని సాకులు చెప్పడం మంచిది కాదన్నారు. సీఎం పర్యటన అనంతరం ఇక్కడికి వచ్చి ఉన్న నిధులతో ఏయే అభివృద్ధి పనులు చేపట్టాలో నిర్ణయిస్తామన్నారు.



సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న డీఎంహెచ్‌ఓ అనిల్‌కుమార్

10న టెంకాయల విక్రయ హక్కుకు వేలం

రామసాగరం (బెళుగుప్ప), న్యూస్‌టుడే: మండలంలో రామసాగరం బూదిగుమ్మ ఆంజనేయ స్వామి, వెంకటరమణ స్వామి వార్ల దేవాలయాల ప్రాంగణంలో టెంకాయలను అమ్మటానికి హక్కు కోసం ఈ నెల 10 తేదిన బహిరంగా వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారి ఈశ్వర్‌రెడ్డి తెలిపారు. బూదిగుమ్మ రామసాగరం గ్రామంలో ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వేలం నిర్వహించనున్నట్టు చెప్పారు. ఆసక్తి ఉన్న వ్యాపారులు రూ.వెయ్యి డిపాజిట్ చేసి వేలంలో పాల్గొనాలని సూచించారు. వేలం పాట దక్కించుకున్నవారికి సంవత్సరం పాటు పూజాసామగ్రిని అమ్మేందుకు అనుమతులు ఇస్తామని చెప్పారు.

భవన కార్మికుల సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలి

వజ్రకరూరు, న్యూస్‌టుడే: భవన కార్మికుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా సంక్షేమ నిధిని ఏర్పాటుచేసి సహజ, ప్రమాదవశాత్తూ మరణిస్తే వెంటనే ఆ కుటుంబానికి ఆర్థికసాయం అందేలా చేయాలని సీపీఐ అనుబంధ భవన కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ కోరారు. మండల కేంద్రంలోని భోగేశ్వరాలయంలో సోమవారం మండల భవన కార్మికుల సంఘం ఐదో వార్షికోత్సవ సభకు భవన కార్మికుల సంఘం అధ్యక్షుడు వీరన్న అధ్యక్షత వహించారు. సభలో రామకృష్ణ మాట్లాడుతు జిల్లాలో కార్మిక శాఖ కార్యాలయాల్లో అధికారులు దళారులను ప్రోత్సహిస్తున్నారని దీంతో నిజమైన కార్మికులకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దళారుల జోక్యంపై కలెక్టర్ చొరవ తీసుకొని కార్మికులకు న్యాయంగా అందాల్సిన సాయం వచ్చేలా చూడాలని కోరారు. వజ్రకరూరు భవన కార్మికుల సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక సేవతో పాటు కార్మికులు చనిపోతే సంఘం సొంతంగా సాయం అందించటాన్ని అభినందించారు. తెదేపా వైద్య విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగభూషణం మాట్లాడుతూ ఎమ్మెల్సీ, చీఫ్‌విప్ పయ్యావుల కేశవ్ సహాకారంతో భవన కార్మికులను సీఎం కలిసేలా చేసి ప్రత్యేక నిధి ఏర్పాటు చేసేలా కృషి చేస్తామన్నారు. దళిత సంఘాల నాయకులు బెంజిమన్, బాలరామాంజనేయులు, వరప్రసాదు, భాజపా నాయకులు రఘురాములు, సీపీఐ నాయకులు రామాంజనేయులు, చెన్నరాయుడు, నాయిబ్రాహ్మణ సంఘం నాయకుడు రవీంద్ర తదితరులు మాట్లాడారు. అనంతరం ఐదో వార్షికోత్సవం, కొత్త సంవత్సరం వేడుకల్లో భాగంగా కేకును కోసి పంచారు. కార్యక్రమంలో భవన కార్మికుల సంఘం నాయకులు గోపాల్, శీనా, ప్రదీప్, ముని, కార్మికులు ఉన్నారు.



తెదేపా నాయకుడికి కేకు తినిపిస్తున్న భవన కార్మిక సంఘం నాయకులు

అయ్యప్ప భక్తులకు అన్నదానం

ఉరవకొండ పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. స్వామి మూల విరాట్టును ప్రత్యేకంగా అలంకరించి, పూజ నిర్వహించారు. భారీగా పాల్గొన్న దీక్షాపరులు స్వామి పాటలతో ఆలయ ప్రాంగణాన్ని హోరెత్తించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరం ప్రారంభాన్ని పురస్కరించుకుని ఆలయ శాశ్వత దాత, పట్టణంలోని త్రివేణి ఎరువుల దుకాణం యజమాని రాయల భీమన్న భక్తులకు అన్నదానం నిర్వహించారు. అంతకు ముందు ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. ఆయన్ను ఆలయ కమిటీ అధ్యక్షుడు రాజశేఖర్ ప్రసాద్, ప్రతినిధులు అభినందించారు. కార్యక్రమంలో గురుస్వాములు, తెదేపా ప్రతినిధి మోపిడి ఎర్రిస్వామి, కానిస్టేబుల్ బాలు తదితరులు పాల్గొన్నారు.



భక్తులకు భోజనాన్ని వడ్డిస్తున్న దాత భీమన్న

ఉరవకొండ

నేడు జన్మభూమి- మా ఊరుకు ఏర్పాట్లు

కూడేరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని గొట్కూరు, కమ్మూరు గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు అధికారులు వివరించారు. గొట్కూరులో తహసీల్దార్ వసంతలత, కమ్మూరులో ఎంపీడీవో లక్ష్మినారాయణ హాజరై ఉదయం 9 గంటలకు కార్యక్రమం చేపట్టనున్నారు.

విడపనకల్లు: మండలంలో తొలిరోజున పెద్దకొట్టాలపల్లి, చీకలగురికి గ్రామాలలో ఉంటుందని ఎంపీపీ ప్రతాప్‌నాయుడు, ఎంపీడీవో షకీలాబేగం తెలిపారు.

అభివృద్ధి దిశగా సమష్టిగా అడుగులు



కేక్ కోస్తున్న ఎమ్మెల్సీ పయ్యావుల కేశవ్, కూడేరు నాయకులు

ఉరవకొండ పట్టణం, న్యూస్‌టుడే: నూతన సంవత్సర ప్రారంభ వేళ నియోజకవర్గ అభివృద్ధికి రూపొందించిన కార్యాచరణను సమర్థంగా అమలు చేయటానికి అందరూ సమిష్టిగా అడుగులు వేద్దామని శాసనమండలి చీఫ్ విప్ పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. సోమవారం ఆయనకు శుభాకాంక్షలు చెప్పడానికి వచ్చిన తెదేపా శ్రేణులతో మాట్లాడారు. ఈ ఏడాది నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగనున్నట్లు తెలిపారు. దీనికి అందరి సూచనలు, సలహాలు తీసుకుంటూ సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతామని చెప్పారు. నియోజకవర్గంలోని తెదేపా శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లి రాత పుస్తకాలను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. పూలమాలలు వృథా అవుతాయన్న ఉద్దేశంతో ఆయన కార్యకర్తలు రాత పుస్తకాలను తీసుకొచ్చే విధంగా చొరవ చూపారు. వాటిని పేద విద్యార్థులకు అందించి, విద్యాభివృద్ధికి తోడ్పాటును అందించాలన్నది ఆలోచన. వారితో పాటుగా ఈ ప్రాంతానికి చెందిన అన్ని శాఖల అధికారులు కూడా ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి ఛైర్మన్ యేళ్ల శంకరప్ప, వైస్ ఎంపీపీ రాజేష్, తెదేపా మండల కన్వీనరు విజయ భాస్కర్, పట్టణ అధ్యక్షుడు రామాంజనేయులు, నాయకులు రేగటి నాగరాజు, లాయరు శీనప్ప, బాబు, హాసీఫ్, యూనుస్‌తో మండలానికి చెందిన తెదేపా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కూడేరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని అరవకూరు, పి.నాగిరెడ్డిపల్లి, గొట్కూరు, కూడేరు, చోళసముద్రం, శివరాంపేట తదితర గ్రామాల నుంచి మండల నాయకులు నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్సీ పయ్యావుల కేశవ్‌కు శుభాకాంక్షలను తెలిపారు. అరవకూరుకు చెందిన పుట్టా నరేష్ కేకు తెచ్చి ఆయనతో కోయించి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో కూచే నాగరాజు, మాజీ ఎంపీపీ బ్రహ్మయ్య, కురుగుంట మలోబులు, కుసాల నాగరాజు, ప్రధాన కార్యదర్శి శివయ్య, ఎం.శివ, భాస్కర్, జయప్రకాష్ గౌడ్, మురళి, తదితర నాయకులు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చాబాల (వజ్రకరూరు), న్యూస్‌టుడే: కొత్త సంవత్సరంలో మండల ప్రజలు అందరూ సుఖశాంతులతో ఉండాలని శాసనమండలి చీఫ్‌విప్ పయ్యావుల కేశవ్ అన్నారు. మండల పరిధిలోని చాబాల గ్రామ సర్పంచి ఎర్రిస్వామి, తెదేపా నాయకులు సోమవారం కేశవ్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గడేహోతూరు, పీసీపీ కొత్తకోటకు చెందిన నాయకులు వన్నూరుస్వామి, సుంకన్న, సుధాకర్, చాపిరి వెంకటేశులు కలిసి శుభాకాంక్షలు చెప్పారు.

బెళుగుప్ప, న్యూస్‌టుడే: ఆంగ్ల నూతన సంవత్సరం వేడుకల సంధర్భంగా సోమవారం ఎమ్మెల్సీ పయ్యావుల కేశవ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు మండలంలోని తెదేపా నాయకులు, కార్యకర్తలు అనంతపురంకు తరలి వెళ్లి ఆయన నివాసంలో కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. తెదేపా మండల కన్వీనర్ ప్రసాద్, ఉమామహేశ్వరనాయుడు, తిప్పయ్య, నరసాపురం మురళి, మల్లి తదితరులు పాల్గొన్నారు.



ఎంపీపీకి శుభాకాంక్షలు తెలుపుతున్న విద్యాధికారి, ఏపీటీఎఫ్ ప్రతినిధులు

విద్యాభివృద్ధికి చొరవ చూపండి

ఉరవకొండ పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ విద్యాలయాలకు వచ్చే విద్యార్థులకు గుణాత్మక విద్యను బోధిస్తూ వారి విద్యాభివృద్ధికి విద్యాధికారులు, ఉపాధ్యాయులు పూర్తి స్థాయిలో చొరవ చూపాలని ఎంపీపీ సుంకురత్నమ్మ పేర్కొన్నారు. సోమవారం ఆమెకు మండల విద్యాధికారి ఈశ్వరప్ప, ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి హనుమప్ప, రాష్ట్ర సమితి సభ్యుడు సాకే భాస్కర్ తదితరులు పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆమె వారితో మాట్లాడారు. చదువుతోనే అభివృద్ధి సాధ్యమని, దానిని దృష్టిలో ఉంచుకుని విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ ప్రతినిధులు తంబన్న, కిషోర్, సలీమ్, వైబీ చౌదరి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



వసతి గృహ విద్యార్థుల సమక్షంలో కేకు కోస్తున్న జమేదారు

వసతి గృహంలో కొత్త సంవత్సర వేడుక

వజ్రకరూరు, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో సోమవారం పోలీసులు కొత్త సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎస్సై జనార్దననాయుడు ఆధ్వర్యంలో జమేదారు మహమ్మద్, పోలీసు నాగరాజు, సిబ్బంది వసతి గృహానికి వెళ్లి బాలికల సమక్షంలో కేకును కోసి సంబరాలు చేసుకున్నారు. హాస్టల్‌లో ఉండి చదువుకుంటున్న బాలికలు కొత్త సంవత్సర వేడుకలకు గ్రామాలకు వెళ్లకుండా ఇక్కడే ఉంటున్న నేపథ్యంలో ఎస్పీ ఆదేశాలతో పోలీసులు వెళ్లి వేడుకలు నిర్వహించారు.

అనాథలకు అండగా నిలుస్తాం

ఉరవకొండ పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని బేతేలు ప్రార్థన మందిరంలో తెలుగునాడు విద్యార్థి సంఘం అనాథ చిన్నారుల మధ్య కొత్త సంవత్సరం వేడుకలను నిర్వహించింది. వారి మధ్యనే కేకు కోసి సంబరాలు చేసుకున్నారు. వారికి పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అనాథ చిన్నారులకు తాము అన్నదమ్ములుగా నిలుస్తూ, వారికి అండగా నిలిచే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని అక్కడ నిర్వహించినట్లు టీఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు భార్గవ రాముడు పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ వారి అభివృద్ధికి విద్యార్థులుగా, యువతగా సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఆ సంఘ ప్రతినిధులు శ్రీహరి, జ్ఞానేశ్వర్, సాయి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



చిన్నారుల మధ్య వేడుకలను జరుపుకొంటున్న టీఎన్ఎస్ఎఫ్ ప్రతినిధులు

క్రీస్తు చూపిన మార్గంలో నడుద్దాం



మాట్లాడుతున్న పాస్టర్ ప్రమీల జోసఫ్, ప్రసంగీకుడు సంతోష్‌బాబు

ఉరవకొండ పట్టణం, న్యూస్‌టుడే: ప్రతి మనిషికి ఒక ప్రణాళిక ఉంటుందని, దానిని విజయవంతంగా పూర్తి చేసుకోవడానికి దేవుడు మరో ఏడాదిని అందిస్తూ, మంచి సదవకాశాన్ని అందించాడని పట్టణంలోని సీఎస్ఐ చర్చి పాస్టర్ ప్రమీల జోసఫ్, అతిథి ప్రసంగీకుడు రెవరెండ్ సంతోష్‌బాబు పేర్కొన్నారు. పట్టణంలోని ఆ చర్చిలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ వారి సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వీటిలో పట్టణ పరిసర ప్రాంతాలకు చెందిన క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ యేసుక్రీస్తు ఆశీస్సులతో ఈ ఏడాది తమ పనులను విజయవంతంగా పూర్తి చేసుకోవాలన్నారు. నూతన సంవత్సరం ప్రారంభం నుంచే అందరికీ మంచి జరగాలని ప్రార్థించారు. కరుణ, దయ చూపుతూ క్రీస్తు అందరిని మంచి మార్గంలో నడిపిస్తున్నాడని చెప్పారు. కార్యక్రమంలో సీఎస్ఐ చర్చి కమిటీ ప్రతినిధులు డేవిడ్, పీఆర్ భాస్కర్ బాబు, షాహిన్ తదితరులు పాల్గొన్నారు.



సీఎస్ఐ చర్చిలో కేకు కోస్తున్న సోదరి సోని

వజ్రకరూరు, న్యూస్‌టుడే: వజ్రకరూరు సీఎస్ఐ చర్చిలో సోమవారం తెల్లవారు జామున నూతన సంవత్సర వేడుకలను వైభవంగా నిర్వహించారు. చర్చిలో ప్రార్థనలు చేసి క్రీస్తు బోధనలు సోదరి సోని క్రైస్తవులకు వివరించారు. కొత్త సంవత్సరం సమయం రాగానే కేకు కోసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. కొనకొండ్ల, చాబాల, గంజికుంట, పందికుంట, గడేహోతూరు, పీసీపీ కొత్తకోట చర్చిల్లో కూడా నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు ఆలయాల్లో పూజలు చేసి గ్రీటింగులను పంచుకున్నారు.